౫౫౪

సంపుటము - VII
నెం. 3

3 మే, 1995,
బుధవారము,
(శక సం. 1917,
వైశాఖం-13).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజి. నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. | .. | 319 |
| 2. | ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు. | .. | 320 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. | 360 |
| 4. | సభా కార్యక్రమము. | .. | 366 |
| 5. | అర్జీల సమర్పణ. | .. | 375 |
| 6. | 17 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను మళ్లీ ఒకరోజు సస్పెండు చేయుట గురించి. | .. | 378 |
| 7. | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము : విశాఖ జిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మలపాడు గ్రామంనుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి. | .. | 385 |
| 8. | ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయములు : (1) గుంటూరు జిల్లా, సత్తెనపల్లిలోని శాతవాహన స్పిన్నింగు మిల్లు మూసివేయుటను గూర్చి | .. | 400 |


(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | శ్రీ ఎం. రాజయ్య |
| | శ్రీమతి వై. సీతాదేవి |
| | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉపకార్యదర్శులు | శ్రీ ఎన్. స్టైలాస్ |
| | శ్రీ బి. సుబ్బారావు |
| | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | శ్రీ ఇ. నరసయ్య |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(రెండవ సమావేశము : ఇరవై-ఏడవ రోజు)

బుధవారము, 3 మే, 1995

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్····

శ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, ప్రకాశం జిల్లా అద్దంకి మండలం లోని వెంకటాపురం గ్రామంలో హరిజనుల సోషల్ బాయ్‌కాట్ జరిగింది· దాని గురించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం. రూల్ 304 క్రింద కూడా నోటీసు ఇచ్చాం····

Mr. Speaker:- I have received one Adjournment Motion regarding social boycot of Harijans in Venkatapur village in Prakasam district since 6th March, 1995. It has been disallowed. I have also received a notice under Rule 304 which is under examination.

(All the C.P.I. and C.P.I.M. Members on their legs)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- గత రెండు నెలలుగా సోషల్ బాయ్‌కాట్ జరుగుతోంది, దయచేసి రేపైనా అవకాశం ఇవ్వండి

*An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker:- I have received a notice under Rule 304 which is under examination. I have received your Adjournment Motion and it has been disallowed. Question No. 754.

(Repeated Interruptions)

Please hear me. Without hearing me, why do you make noise? Your Adjournment Motion has been disallowed. I have received a notice under Rule 304 on the same subject. It is under examination. Tomorrow, I will try.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### గాలేరు-నగరి ప్రాజెక్టు

222-

*754- శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రత్యేక అధికారి శ్రీ రామిరెడ్డి సర్వే నివేదిక ఆధారంగానే గాలేరు-నగరి ప్రాజెక్టు చేపట్టడం జరిగినదా లేక దానిలో ఏమైనా మార్పులు చేయడం జరిగినదా;

(ఆ) సదరు ప్రాజెక్టు క్రీ.శ. 2000 సంవత్సరాంతంలోగా పూర్తయ్యే అవకాశం గలదా;

(ఇ) అయినచో, సదరు ప్రాజెక్టుకు ఏ విధంగా నిధులు సమకూర్చబడుతున్నవి?

చిన్నతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ ఎం. పెద రత్తయ్య):- (అ) లేదండి. 1989 లో ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌ను అనుసరించాలని నిర్ణయించడ మయింది. 1990 లో రూపొందించిన ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి సమర్పించడమయింది.

(ఆ), (ఇ) క్రీ.శ. 2000 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నించగలదు. కృష్ణా బేసిన్‌లో ప్రాజెక్టులకోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వివిధ ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించడమవుతున్నది.

శ్రీ జి. వీరశివారెడ్డి:- అధ్యక్షా, గాలేరు-నగరి ప్రాజెక్టు విషయంలో 1989లో ఒక రిపోర్టు ఉంది, అదేవిధంగా ప్రత్యేక అధికారి రామిరెడ్డిగారు ఇచ్చిన రిపోర్టు ఉంది. అయితే మొదటి రిపోర్టులో ఎన్ని జలాశయాలు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది, రెండవ

రిపోర్ట్సులో ఎన్ని జలాశయాలు నిర్మించాలనే ప్రతిపాదన ఉంది? ఇక గండికోట ప్రాజెక్టును నిర్మిస్తున్నారా లేదా? ప్రస్తుతం 10 కోట్ల రూపాయల వర్క్స చేయడానికి టెండర్స్ పిలిచారు, ఆ టెండర్స్ ఖరారు అయినాయా లేదా? ఆ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు? బచావత్ ఎవార్డ్ ప్రకారం 2000 సంవత్సరం వరకు మనం కృష్ణా జలాలను వాడుకోవాలంటే 2000 సంవత్సరం వరకు ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి ప్రతి సంవత్సరం ఎంత మొత్తం కేటాయిస్తారు? ప్రతి సంవత్సరం అదనపు నిధులు కనక కేటాయించకపోతే 2000 సంవత్సరం నాటికి పూర్తి కాదు. కాబట్టి దీని గురించి ప్రభుత్వానికి నిర్దిష్టమైన కార్యక్రమం ఉందా? అందుకు ఎక్కడినుంచి నిధులు కేటాయిస్తారు? వరల్డ్ బ్యాంక్‌నుంచి లేదా విదేశీ సంస్థలనుంచి ఈ ప్రాజెక్టుకొరకు నిధులు సమకూర్చుకొనే అవకాశం ఉందా? ఈ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం అనుమతి లభించడానికి సత్వర చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ ఎం. పెదరత్తయ్య:– అధ్యక్షా, మొదటి నివేదిక ప్రకారం 18 జలాశయాలు ఉన్నాయి, రెండవ నివేదిక ప్రకారం 5 జలాశయాలు ఉన్నాయి. ఇక గండికోట రిజర్వాయరు గురించి మొదటి నివేదికలో లేదు కాబట్టి గండికోట రిజర్వాయర్‌ను టేకప్ చేయడం లేదు. ఇక సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ కొరకు అడిగితే వారు కొన్ని వివరాలు అడగడం జరిగింది, ఆ వివరాలను త్వరలోనే పంపించడం జరుగుతుంది. ఇక నిధుల గురించి ఇందాకా చెప్పాను. వరల్డ్ బ్యాంక్‌నుంచి గానీ లేక ఇతర అనేక మార్గాలద్వారా నిధులకొరకు ప్రయత్నించడం జరుగుతుంది. వీలైనంతవరకూ 2000 సంవత్సరంలోపల పూర్తిచేయాలన్న ఉద్దేశంతో ఉన్నాం, అందువల్లే ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది, అందులో వెనక్కుపోయే ప్రశ్నే లేదు. ఇక దీనికి ఈ సంవత్సరం రూ. 25 కోట్లు కేటాయించడం జరిగింది.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– అధ్యక్షా, 2000 సంవత్సరం లోపల పూర్తి చేయాలంటే ఏ విధంగా చేయాలనుకొంటున్నారు, ప్రతి సంవత్సరం ఎంతెంత కేటాయించాలను కొంటున్నారు అనే విషయం దయచేసి తెలియచేయాలి. దీనికి ఎప్పుడు ఫౌండేషన్ స్టోన్ వేశారు, గత 5 సంవత్సరాలుగా బడ్జెట్‌లో ఎంత ఎలొకేషన్ జరిగింది, అందులో ఎంత డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా మంత్రిగారు ఆల్టర్నేటివ్ ఫండ్స్‌కోసం ఆలోచిస్తామన్నారు.

శ్రీ ఎం. పెదరత్తయ్య:– అధ్యక్షా, ఫారిన్ ఎయిడ్ తీసుకోవడం, బాండ్స్ కాల్‌ఫర్ చేయడం లేకపోతే ప్రైవేటైజేషన్‌కు ఏమైనా వీలుందా అనేది – ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని దానిగురించి చాలా తీవ్రంగా ఆలోచించడం జరుగుతుంది. ఇంతవరకూ దానిమీద ఖర్చు పెట్టింది ఏమీలేదు.

శ్రీ జి. వీరశివారెడ్డి:– గత సంవత్సరం పేరుకు మాత్రమే ఎలోకేషన్ చేశారు తప్ప ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు....

మిస్టర్ స్పీకర్:- మీకు తరువాత అవకాశం ఇస్తాను....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, 1989 లో దీని ఎస్టిమేట్ తయారుచేశారు. ఎన్ని టి.ఎం.సి.ల నీటికి గాను ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు? ఇక కేంద్ర జల సంఘానికి 1990 లో పంపించారు, అంటే ఇప్పటికి 5 సంవత్సరాలు అయింది. ఇప్పటికీ కేంద్ర జల సంఘంనుంచి అనుమతి ఎందుకు లభించడం లేదు? అందుకు కారణాలేమిటో వివరాలు చెపుతారా?

శ్రీ ఎం. పెద రత్తయ్య:- మొదటి నివేదిక ప్రకారం 42 టి.ఎం.సి.ల నీరు వినియోగించడం జరుగుతుంది. ఇక సి.డబ్ల్యు.సి. నుంచి కొన్ని కామెంట్స్ ఉన్నాయని చెప్పాను. The poject report is based on incomplete survey and investigations. The command area survey and soil survey were not taken up. The project report be re-submitted duly establishing the availability of water on long term basis and completing the investigations as per the Central Water Commission's guidelines.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, గాలేరు-నగరి ప్రాజెక్టుకు మొత్తం అంచనా ఎంత? ఈ సంవత్సరం ఎంత కేటాయించారు? ప్రస్తుతం కేటాయిస్తున్న పద్ధతిలోనే నిధులు కేటాయిస్తూ పోతే ఈ ప్రాజెక్టు 2000 సంవత్సరం నాటికి పూర్తి అయ్యే అవకాశం ఉందా? ఇకపోతే 1994, ఆగస్టు నెలలో గండికోట రిజర్వాయరుకు ప్రధానమంత్రి చేత శంఖుస్థాపన చేయించాలని గత ప్రభుత్వం ఆలోచించి సాంకేతిక లోపాల వల్ల ఫౌండేషన్ స్టోన్ వేయించలేకపోయారు. అయితే మంత్రిగారేమో ఇప్పుడు ఆ ప్రతిపాదన లేదంటున్నారు. ఏ కారణం చేత ఆ ప్రతిపాదన లేకుండా పోయిందో మంత్రిగారు తెలియచేయాలి. గండికోట రిజర్వాయరు లేనిదే గాలేరు-నగిరినుంచి కడప, చిత్తూరు జిల్లాలకు ఇరిగేషన్ కొరకు నీరు వచ్చే అవకాశం లేదు. కాబట్టి తప్పనిసరిగా గండికోట రిజర్వాయరు నిర్మాణాన్ని చేపట్టాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. పెద రత్తయ్య:- అధ్యక్షా, రెండవ నివేదిక ప్రకారం అయితే రిజర్వాయరు హెడ్ రీచ్‌లోనే ఉంటుంది. అక్కడినుంచి కెనాల్ లెంగ్త్ దాదాపు 400 కిలోమీటర్లు తీసుకు వెళ్ళాలంటే ప్రాబ్లం అవుతుంది. రెండవ నివేదిక ప్రకారం అయితే కెనాల్ సిస్టం పొడవునా ఎక్కడికక్కడ 18 రిజర్వాయర్స్ కడితే ఏ ట్యాంకుకు సఫిషియంట్ వాటర్ సప్లయ్ చేయడానికి వీలు అవుతుంది అనేది ఒకటి. ఏరియా ఆఫ్ ఇమ్మర్షన్‌గానీ, విలేజెస్‌ను ఖాళీ చేయించడంగానీ చూస్తే మొదటి నివేదిక ప్రకారం చేసే దానికంటే రెండవ నివేదిక ప్రకారం చేస్తే ఎక్కువగా ఉంటుంది. సబ్‌మర్షన్ ఎక్కువ ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మొదటి నివేదిక ప్రకారమే టేకప్ చేయాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా, గాలేరు–నగరి చాలా ముఖ్యమైంది. ఈ ప్రాజెక్టు చాలా ముఖ్యమైందని ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు కూడా చెప్పారు. నేను స్పెసిఫిక్‌గా అడిగేది ఏమిటంటే గాలేరు–నగరి టోటల్ ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? దీని క్రింద ఎన్ని వేల ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది? ఫండ్స్ లేనందువల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయిందా? లేక కేంద్ర జల సంఘం వారు ఆమోదం ఇవ్వకపోవడం వల్ల ఆగిందా? అందుకు కారణం ఏమిటి? రెండు వేల సంవత్సరం నాటికి దీనిని పూర్తి చేస్తామన్నారు, అప్పటిలోగా పూర్తిచేయడానికి మీరు తీసుకొంటున్న చర్యలేమిటి?

8.40 ఉ. శ్రీ ఎం. పెదరత్తయ్య:– 1989వ సంవత్సరం ఎస్.ఎస్.ఆర్. ప్రకారం రూ. 1296.25 కోట్ల అంచనా. ఆయకట్టు 3.25 లక్షల ఎకరాలు. సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ లేక మొదలు పెట్టలేదు. దానికి రూ. 25 కోట్లు కేటాయించడం జరిగింది. మిగతా నిధుల గురించి కూడా ఇంకా తీవ్రంగా ఆలోచన చేయడం జరుగుతుంది. ఇవన్నీ ఫైనల్ అయితే వీలైనంత వరకు 2 వేల సంవత్సరాల లోపల పూర్తిచేయాలనే పట్టుదలతో ప్రభుత్వం వున్నది.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):– అధ్యక్షా, తమరి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. సప్లమెంటరీస్‌కు అవకాశం ఇస్తున్నారు. ప్రశ్నలు వేస్తున్నారు కానీ మంత్రిగారి దగ్గరనుంచి సరైన సమాధానం రావడం లేదు. ప్రశ్న వేసిన తరువాత సరైన సమాధానం రాకపోతే మాకు లాభం ఏమిటి? 40 టి.ఎం.సి.ల వాటర్ అన్నారు కాబట్టి ఈ సర్‌ప్లస్ వాటర్ ద్వారా కట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా? సర్‌ప్లస్ వాటరా, లేక ఎస్యూర్డ్ వాటరా? కేంద్రం సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ యివ్వడం లేదని చెప్పగలరా?

శ్రీ ఎం. పెదరత్తయ్య:– ప్రశ్నకు జవాబు ఇవ్వకపోవడం ఏమిటి? సభ్యులు అడిగిన ప్రతి దానికి సమాధానం ఇస్తున్నాను. సర్‌ప్లస్ వాటర్ గురించి ఇంతకుముందు అడగలేదు. దీని కన్‌స్ట్రక్షన్ సర్‌ప్లస్ వాటర్‌తోటి జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, దీని విషయం సభకు వివరించాలి. యదార్థంగా మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మనం ఏమి చేస్తున్నాం అనేది ఆలోచించాలి. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ ప్రాజెక్టులు రావడం సంభవించిందని సవినయంగా మనవిచేస్తున్నాను. గాలేరు–నగరి, హంద్రీ–నీవా, తెలుగుగంగా, శ్రీశైలం ఎడమ కాలువ ఇవన్నీ రావడం జరిగింది. ఎందుకంటే వారు బచావత్ అవార్డు ప్రకారంగా కృష్ణా నదిలో 2 వేల టి.ఎం.సి. వాటర్ ప్రవహిస్తున్నదని తేల్చారు. దానిలో 700 టి.ఎం.సి.

వాటర్ కర్నాటకకు, 520 టి.ఎం.సి.ల వాటర్ మహారాష్ట్రకు, మిగతా 800 టి.ఎం.సి. వాటర్ మన ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడం జరిగింది. దాని ప్రకారంగా 75 శాతం డిపెండబిలిటీ - 100 సంవత్సరాలలో 75 సంవత్సరాలే వర్షపాతం వుంటుంది. 20 సంవత్సరాలు వర్షపాతం లేకపోవచ్చు అనే అంశం మీద ఏదయినా మిగులు జలాలు గనుక వుంటే అవి వృధాగా సముద్రంలోకి వెడితే నష్టపోయేది ఆఖరు స్టేట్ ఆంధ్రప్రదేశ్ కాబట్టి, దానిని 2 వేల సంవత్సరాల వరకు కూడా పూర్తిగా ఉపయోగించుకునే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు వున్నదని నిర్వచించడం జరిగింది. కాబట్టి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని పరిశీలించినట్లయితే అక్కడ విజయవాడ వాళ్ళ లెక్కల ప్రకారంగా సంవత్సరానికి 320 టి.ఎం.సి.ల వాటర్ వృధాగా సముద్రంలోకి పోతుందని తేలింది. కాబట్టి 320 టి.ఎం.సి.ల వాటర్ వృధాగా పోయే దానికంటే కూడా మనకు హక్కు వున్నది కాబట్టి దానిని మనం త్రాగే నీటికి కానీ, వ్యవసాయానికి కానీ ఉపయోగించుకుందాము. మన రాష్ట్ర సంవృద్ధి కోసం ఏ విధంగా పాటుపడాలని ఆనాడు పరిశీలించడం జరిగింది. దాని వలననే ఈ ప్రాజెక్టులు అన్నీ రావడం జరిగింది. అప్పటి నుంచే కూడా ఏ విధంగా కృషి చేయాలనే విధానంలో కృషి చేయడం జరుగుతోంది. ఇవన్నీ సాధించుకోవాలన్న భావంతో, వాటిని నిర్మించుకోవాలన్న ధ్యేయంతో పని చేయడం జరుగుతోంది. ఈనాడు రూ. 15 వేల కోట్లు అయితే కానీ ఈ ప్రాజెక్టు నిర్మించుకోడానికి వీలులేదు. 2 వేల సంవత్సరం లోపల ఇవన్నీ పూర్తి చేసుకోవాలి. కాబట్టి వ్యవధి వున్నది. డబ్బు ఎంత అవుతుంది, ఏ విధంగా దీనిని ముడి పెట్టాలి, ఏ విధంగా సాధించాలి అనేది తప్ప కేవలం రూ. 10 కోట్లు, 15 కోట్లు, 20 కోట్లతో ఏమీ ప్రయోజనం లేదు. కాబట్టి మొత్తంగా పరిశీలించి ఏ విధంగా మనం చేస్తే మన రాష్ట్రం సంవృద్ధి అవుతుందనేది ఆలోచించాలి. ఈనాడు త్రాగే నీటికి కూడా ఇబ్బందిపడుతున్నాం. వ్యవసాయానికి ఇక చెప్పవలసిన అవసరమే లేదు. ప్రతిదీ కూడా ఇబ్బందిగానే వున్నది కాబట్టి ఒక ప్రక్కన పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలకు కూడా నీరు లభ్యం కావడం లేదు. అందుచేత మన రాష్ట్రం సంవృద్ధి కోసం మనం పాటుపడాలనే ధ్యేయంతో వీటన్నిటిని కూడా పరిశీలించడం జరుగుతోంది. ఏ విధంగా డబ్బు తేవాలి, ఏ విధంగా వినియోగించుకోవాలి, ఏ విధంగా 2 వేల సంవత్సరం లోపల ఇవన్నీ పూర్తి చేసుకోవాలనే ధృఢనిశ్చయంతో వున్నాము. ఆ విధంగా ప్రయత్నం చేయడానికి కూడా ఆల్‌రెడీ బచావత్ నిర్ణయం చేసి మాకు ఇచ్చింది. కాబట్టి రెండు వేల సంవత్సరం వరకు కూడా ఆ నీటిని వాడుకునే హక్కు మనకు వున్నది. కాబట్టి మనం వాడుకుంటామనే భావంతో దీని విషయంలో కూడా కృషి చేయడం జరుగుతోంది. కాబట్టి అందరికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఏదయినా మంచి భావన వుంటే చెప్పండి. ఈ 15 వేల కోట్ల రూపాయలు ఏ విధంగా తెచ్చుకుందాము, ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చేద్దామనే విషయం మీద వివరించండి తప్ప దానికి ఎంత, దీనికి ఎంత అనే దానికంటే మనం అన్నీ పూర్తి చేసుకోవాలి. ఒకటి కాదు, రెండు కాదు అన్ని ప్రాంతాలకు పనికి వచ్చే విధంగా మనం ఉపయోగించుకోవాలి. అందుచేత ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నది. మేము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అయింది. 5 సంవత్సరాల క్రితం వరకు ప్రభుత్వం పని చేసింది. నేను పేరు చెప్పడం లేదు. క్రితం ప్రభుత్వం అనే చెప్పాను. వారు ఎంతవరకు సాధించారనేది దయచేసి గమనిస్తే బాగుంటుంది. ఏ విధంగా సాధించాలనే ధ్యేయాన్ని మనసులో పెట్టుకుని కృషి చేస్తున్నాము. కాబట్టి దయచేసి శాసన సభ్యులందరు కూడా

మన రాష్ట్రాన్ని గుర్తించాలి. ఏ విధంగా మనం ఏర్పరచుకుందామనేది ఆలోచించండి. సలహా చెప్పండి. మంచి సలహాలు ఇస్తే స్వీకరించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. రాష్ట్రం మనది. రాష్ట్ర శాసన సభ్యులం మనం. కాబట్టి ప్రభుత్వానికి బేధ భావం వుందని అనుకోవద్దు. అన్ని విషయాలు అందరికి చెప్పాను. రెండువేల సంవత్సరం వరకు మనం పూర్తి చేసుకోవలసిన అవసరం వున్నది. వారు చెబితే మేము కాదన లేదు. మా ధ్యేయం ఇది, మా ఉద్దేశ్యం ఇది, మా ఆచరణ ఇది, మా భావం ఇది అని అందరికి స్పష్టం చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, రెండు వేల సంవత్సరం లోపు సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ ఇచ్చినా, వేలాది కోట్ల రూపాయలు మనకు లభించితేనే మనం ఆ ప్రాజెక్టులను చేపట్టడానికి అవకాశం వుందనే విషయం వారు చెప్పారు. ఇంకా ఏమయినా సలహా వుంటే ఇవ్వమని అన్నారు. మా అందుబాటులో ఏ సలహా కనిపించడం లేదు. సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ రెండు వేల సంవత్సరం లోపు వస్తుందా? ఒకవేళ తెలుగుగంగ ప్రాజెక్టు మాదిరి సెంట్రల్ వాటర్ కమీషన్ క్లియరెన్స్ యివ్వనప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగించడం కోసం ప్రభుత్వం సిద్ధంగా వున్నాదా? ప్రపంచ బ్యాంక్ సహాయం కానీ, ఇతర సంస్థల సహాయం కానీ లభించే అవకాశం వున్నదా?

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, మొన్న మేము ఢిల్లీ వెళ్లిన సందర్భంలో రంగయ్యనాయుడుగారిని కలవడం జరిగింది. వారికి ఈ విషయం పూర్తిగా చెప్పడం జరిగింది. అది గమనించి మాకు క్లియరెన్స్ యివ్వాలని వారికి చెప్పడం జరిగింది. వాతావరణ విషయంలో రిపోర్టు పంపించమని వారు చెప్పడం జరిగింది. రిపోర్టు పంపించిన వెంటనే దాని విషయంలో తగిన విధంగా సహాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి అది ఆచరిస్తాము. మా ప్రభుత్వం వున్నప్పుడు గతంలో రూ. 340 కోట్లు వ్యవసాయానికి శాంక్షన్ చేశాము. ఈ సంవత్సరం రూ. 1200 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. అందుచేత చేయగలిగినంత చేస్తున్నాం. ఇంకా ఏ విధంగా చేయవలయునో చెప్పండి. సలహా ఇవ్వండి. అందరం కలసి చేద్దాము. ఇది రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి మేము చేసేది చేస్తున్నాం. వారిని కూడా సహాయం చేయ మంటున్నాను, ఆలోచన చేయమని అంటున్నాను. రాష్ట్ర అభ్యుదయానికి పాటుపడమని సవినయంగా మనవిచేస్తున్నాను. వెంటనే దీని విషయంలో అధికారులకు ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ప్రాజెక్టు క్లియరెన్స్ కోసం వారు ఎప్పుడయితే నాకు చెప్పారో వెంటనే రిప్లయ్ ఇవ్వమని వారికి చెప్పాను. I have asked them to give the report immediately so that we can get the clearance.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వారి ఉద్దేశ్యాన్ని చెప్పారు. కర్నాటక ప్రభుత్వం ప్రజల నుంచి బాండ్లు తీసుకుని కృష్ణా నది మీద వున్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలనే ప్రయత్నంలో వున్నది. అదే విధంగా ఆంధ్రదేశంలో కూడా బాండ్ల ద్వారా కొంత ధనం సేకరించడానికి ప్రయత్నం చేసి రెండు వేల సంవత్సరం

లోపు చేస్తారా? ఒక క్యాబినెట్ హోదా గల మంత్రిని కానీ, మరి ఎవ్వరిని అయినా నియమించి పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటినీ చూసి వెళ్లి ఎప్పటికప్పుడు వారు అడిగిన సమాచారం అందించి క్లియరెన్స్ తెచ్చుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

8.50 ఉ. శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, మూడు విధాలుగా ప్రయత్నం చేస్తున్నాము. బాండ్స్ విధానంగా పెట్టి తరువాత లోన్ తెచ్చుకోవడం ఒకటి. వ్యవసాయ అభివృద్ధి కోసం, ఏ జలాల కోసం ఖర్చు పెడుతున్నామో, ఆ ఖర్చు లోను విధంగా సహాయం చేస్తే, వారికి వడ్డీ ముట్టచెప్పడం ఒక ప్రయత్నం. తరువాత బెటర్‌మెంట్ ఛార్జెస్ కూడా – ఎందుకంటే ఈనాడు పొలాలు బీడు గడ్డలుగా వున్నాయి. రేపు నీరు రావడం వల్ల దానికి అభివృద్ధి జరుగుతుంది. 30 లేక 40 బస్తాల ధాన్యం పండడానికి అవకాశం వుంటుంది కాబట్టి వారికి ఆ ప్రోత్సాహం కానీ, ఆ లాభం కానీ అందరికి జరుగుతుంది కాబట్టి వారందరు ముందుకు వస్తేనే మనం చేయగలుగుతాము. నిస్వార్థంగా మన యొక్క అభివృద్ధి కోసం పాటుపడాలనే భావంతో వ్యవసాయదారులు ముందుకు వచ్చి ఇది మన రాష్ట్రం అనే విధానంలో వారు గమనిస్తే మనం చేయడానికి వీలు అవుతుంది కాబట్టి వారందరికి ఈనాడు ఈ శాసనసభ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. ~~ఇది కేవలం ప్రభుత్వం~~ కోసం కాదు, మరొకరి కోసం కాదు. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్రంలోని వ్యవసాయం కోసం, అందరు దయచేసి ముందుకు వస్తే వారి బీడు గడ్డలను ఈనాడు పంట పండే పొలాలుగా వృద్ధి చేసుకోవచ్చు. దానికి మాత్రం ఏదయినా సరే వారి శక్త్యానుసారం – నిర్ణయించిన కాంట్రిబ్యూషన్ ప్రకారం దయచేసి యివ్వమని సభాముఖంగా ప్రార్థిస్తున్నాను. ఎన్ని విధాల సాధ్యమో అంతా పూర్తిగా ప్రయత్నించడం జరుగుతుందని, ఈనాడు ఇది అందరి యొక్క విధానం అని మనవిచేస్తున్నాను. ఇది మా ఒక్కరి విధానం కాదు. రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా అందరం కృషి చేస్తాము. ఈ ప్రభుత్వం పూర్తిగా ఈ విధానానికి అంకితమై పని చేస్తుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో క్యాబినెట్ హోదా గల మంత్రిని నియమిస్తే బాగుంటుందని చెప్పాము.

శ్రీ ఎన్.టి. రామారావు:– నేను వాగ్దానం చేశాను. ఫండ్స్ కానీ, లోన్స్ కానీ ప్రత్యేకంగా తీసుకోవడం జరుగుతుంది. అదే రైతులకు కూడా అప్పీల్ చేస్తున్నాను. ఈనాడు బీడు గడ్డలుగా వున్న భూమి రేపు సస్య శ్యామలం కాబోతున్నది. ఫలితం అందరికి దక్కుతుంది. మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి మీరందరు మరొక విధానంగా అనుకోకుండా ప్రభుత్వం ఏదో అడుగుతుందని భావించకుండా వారి భూమి అభివృద్ధి కోసం వారందరు దయచేసి పాటుపడాలని ప్రతి రైతుకు కూడా నేను ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. క్యాబినెట్ హోదా అన్నారు. గవర్నమెంట్ ఆఫీసర్ ప్రత్యేకంగా దీని విషయంలో ఒక డెవలప్‌మెంట్ అధికారిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వారందరు అక్కడ కూర్చుని క్లియరెన్స్ తేవాలి. ఇక్కడ కేవలం హైదరాబాద్‌లో కూర్చుని కబుర్లు చెప్పవద్దని కూడా ఆదేశించడం జరిగింది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, మిగులు జలాల ఆధారంగా నిర్మితమైన ప్రాజెక్టులకు ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ లోన్స్ యివ్వడం లేదు అనే విషయం వాస్తవమేనా? గాలేరు – నగరికి ఎన్ని టి.ఎం.సి.ల నీరు కావాలి? గండికోట రిజర్వాయర్ను ప్రపోజ్ చేశారు. దానిని త్వరగా ఇన్వెస్టిగేట్ చేసి ఆ రిజర్వాయర్ కెపాసిటీ 45 టి.ఎం.సి.లు పెట్టి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్గా కట్టాలనే నిర్ణయం తీసుకున్నారు. మరి ఎందుకు గండికోట రిజర్వాయర్ను సి.డబ్ల్యు.సి.కి పంపించిన రిపోర్టుల్లో చేర్చలేదు?

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, విధానాలను ఆలోచించడం జరిగింది. వారు చెప్పారు. తప్పకుండా గుర్తిస్తాము. దాని విషయంలో వెంటనే ఆలోచిస్తామని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. వారు ఏమి చెప్పినా సరే ఆలోచించడం జరుగుతుందని చెబుతున్నాను. అది కాదు, లేదు అనడం నా అభిప్రాయం కాదు. అభిమతం కాదని కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్రెడ్డి (ఖైరతాబాద్):– మిగులు జలాలకు వరల్డ్ బ్యాంక్ లోను ఇస్తుందా అంటే దానికి జవాబు చెప్పలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:– వరల్డ్ బ్యాంక్ వాళ్ళు లోను యివ్వరు. సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తుంది. మా అంతట మేము తేసుకురావడానికి వీలులేదు. వాళ్ళ అనుమతి కోసం మేము ఎదురు చూస్తున్నాము. మాకు ఇంత డబ్బు కావాలని కూడా చెప్పాము. దయచేసి వారు కూడా కనుక్కొని మాకు సహాయం చెయ్యాలి. ప్రజలను కాపాడండి.

శ్రీ పి. జనార్ధన్రెడ్డి:– మేము అడిగిన దానికి సరిగ్గా సమాధానం చెప్పకుండా ఏదో ఒక దానికి ఉపన్యాసం ఇస్తే దానికి, దీనికి సంబంధం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– డీటైల్స్ సంబంధిత మంత్రిగారు చెప్పారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లుగా రెండువేల సంవత్సరం వరకు మనం ఈ ప్రాజెక్టులను పూర్తి చేసు కోవడమో, లేక పూర్తి చేసుకునే దశలోకి చేరుకోవడమో చాలా అవసరంగా వున్నది. ఇప్పటికే మనం ప్రాజెక్టుల పైన ఏమీ ఖర్చు పెట్టడం లేదు. దానికి ప్రారంభ దశలో వున్నాము కాబట్టి యుద్ధప్రాతిపదికపైన – ఇది మిగులు జలాలకు సంబంధించినది కాబట్టి కేంద్ర జల విద్యుత్ సంఘం అనుమతికొరకు దరఖాస్తు పెట్టాము. ప్రధాన కృషి చేస్తూనే వున్నాము. అది అలా వుంచుకుంటూ మనం ప్రపంచ బ్యాంక్కే కాదు, మరొకటే కాదు, ప్రపంచ వ్యాపితంగా వున్న అనేక ఆర్థిక సంస్థలతో సంబంధం పెట్టుకుని, రైతుల సహకారం కొరకు ముఖ్యమంత్రిగారు చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కానీ అది సరిపోదు. పేద రైతులు మన దేశంలో ఈ రోజులలో లేరు. పేద రైతులు పండించే పంటలు తప్పకుండా అవసరమే కానీ, ఇతర బృహత్తర ప్రాజెక్టులకు సరిపోదు కాబట్టి

ప్రపంచ వ్యాప్తంగా వున్న వాణిజ్య, వ్యాపార, ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు చేసి ప్రత్యేక ప్రయత్నం చేసి ఈ వాటర్ పవర్ కమీషన్ పర్మిషన్ వచ్చిందా, లేదా అనే దానితో నిమిత్తం లేకుండా కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తారా? రెండవది గండికోట ప్రాజెక్టు ఇందులో అవిభాజ్యం అయినది. అవి ఇవ్వలేనిది ప్రయోజనం పూర్తిగా సాధ్యం కాదు: ఇది వరకు రిపోర్టులో కూడా చెప్పడం జరిగింది. దయచేసి దానిని కూడా ఆలోచించి ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్ణయం చేస్తారా?

9.00 ఉ. శ్రీ ఎన్.టి. రామారావు:- అన్ని విధాలా ప్రయత్నం చేస్తాము అని సవినయంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈ కాంట్రాక్టులు ఇచ్చే దానిలో 80 శాతం 100 శాతం 120 శాతం ఎస్కలేషన్‌తో డబ్బు వారి మొహాన పోసే దానికంటే ప్రజలు ముందుకు వస్తే వారే తీసుకుని వారి విధానాన్ని నిర్మించుకోవాలని అన్నది ప్రభుత్వ ధ్యేయం. పూర్తిగా వారికే డబ్బు ఇస్తాము. కాలువలు త్రవ్వుకునే విషయంలో ఈ విధంగా చేద్దాము. పెద్ద పెద్ద విషయాలు ఇంజనీర్లు చూసుకుంటారు. సామాన్య విషయాలలో ఎవరికి వారే ముందుకు రావాలి. సామాన్యంగా ఏ విధంగా రేటు ఉంటుందో దాని ప్రకారం వేసుకుని ఆ పనులు బాగా చేసుకోవచ్చు అనేదానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ విధానాన్ని కూడా పరిశీలిస్తాము అని వారికి మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఫండింగ్ విషయంలో అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ఎన్ని విధాలుగా తెచ్చుకునే అవకాశం ఉంటుందో అన్ని విధాలా తెచ్చుకోడానికి ప్రయత్నం చేస్తాము. గండికోట ప్రాజెక్టు విషయం చెప్పారు. దీని విషయంలో పూర్తిగా పరిశీలించడం జరుగుతుంది. ఏదయినా సరే, నీరు ఉంటే ప్రతి చుక్క, ప్రతి బొట్టు కూడా పూర్తిగా జన సంక్షేమం, రైతు సంక్షేమం కోసం, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలనే ధ్యేయంతో అన్ని విధాలా కృషి చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఆవేదన చాలా బాగా ఉంది. వారికి రాయలసీమ మీద ఉన్న అభిమానాన్ని వారి మాటలద్వారా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమైన విషయాలు రెండున్నాయి. ఒకటి గండికోట ప్రాజెక్టు లేకుండా అసలు సంపూర్ణంగా ఉంటుందా? రెండోది. ఫైనాన్స్ విషయం వచ్చేసరికి ప్రపంచ బ్యాంకు వారు సహాయం చేస్తారా, లేదా అనేది స్పష్టంగా చెప్పడం లేదు. అన్ని విధాలా డబ్బు రాబట్టే ప్రయత్నం చేస్తున్నాము అంటూ బెటర్‌మెంట్ ఛార్జెస్ అనే మాట అన్నారు. రాయలసీమ కరువు ప్రాంతం. త్రాగడానికి గుక్కెడు నీరు లేదు. తినడానికి పిడికెడు అన్నం లేని పరిస్థితిలో బెటర్‌మెంట్ ఛార్జెస్ ఇవ్వడానికి వారు ముందుకు వచ్చే అవకాశం ఉందా? ఇవ్వగలరా? ప్రాక్టికల్‌గా ఆలోచించాలి. అట్లా కాకుండా ఊరికే ఏదో ఉపన్యాసం ఇస్తే లాభం ఉండదు. కడప జిల్లాలో గాలేరు-నగరి మీద గత ప్రభుత్వం టెండర్స్ పిలిచిందా? పిలిస్తే దానిని అమలుచేస్తున్నారా? క్యాన్సిల్ చేశారా?

శ్రీ ఎన్·టి· రామారావు:– అధ్యక్షా, ఇవన్నీ కనిపెట్టిందే తెలుగుదేశం ప్రభుత్వం· ఈ ప్రాజెక్టులు అన్నీ తెచ్చిందే తెలుగుదేశం· మరొక అర్థం వారు చేసుకోకుండా ఉంటే, సోదర భావంతో చూస్తే – 5 సంతవ్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఏం పనులు చేశారు? ఈ రాష్ట్రానికి ఏం తెచ్చారు? వారేం సాధించారు? అప్పుడే ఈ గండికోట ప్రాజెక్టు ఎందుకు తేలేదు? ఈనాడు విన్నవించాలని కాదు కానీ ఆనాడే ఎందుకు తేలేదని నేను సవినయంగా మనవిచేస్తున్నాను·

(అధికార పక్షంనుండి కేకలు)

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా·····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సర్, సర్·····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నేను ఎలవ్ చెయ్యడం లేదు· కూర్చోండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి· సి·ఎం·గారికి మైక్ ఇచ్చి, ఆయన మాట్లాడితే అయిపోయిందా? మాకూ అవకాశం ఇవ్వండి· 5 సంవత్స రాలలో ఏం చేశామో చెబుతాము· ఇది పద్ధతికాదు·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నో· నేను ఎలవ్ చెయ్యను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఇది పద్ధతికాదు· మీరు వన్ స్పైడెడ్‌గా పోతున్నారు·

Mr. Speaker:- No. You have asked permission and I have given you. You have expressed your view. Please hear me. You asked last supplementary and I have given you permission. The Government has given some reply with which I am not concerned. I am concerned with the time of the House. On your request only I have given permission to you as last supplementary. నెక్స్టు క్వశ్చన్· మినిస్టర్ ఫర్ రెవిన్యూ·

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు):– అధ్యక్షా,····

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకట రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చేసిన ఆరోపణలకు మేము సమాధానం చెప్పక్కరలేదా?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌరవ సభ్యులు లేచి నిలబడి, అంతరాయం కలిగించసాగారు)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– సి.ఎం.గారు చెప్పారు. ఇవి వారు ప్రారంభించిన ప్రాజెక్టులన్నారు. ఇందులో వివాదం ఏమీ లేదు. నేను కాదనడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒప్పుకోండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, వారు ఎనౌన్స్ చేశారు.

(అధికారపక్షం నుండి అంతరాయం)

చెప్పనివ్వండి. సి.ఎం.గారు ఫౌండేషన్స్ వేశారు. ఒక్కొక్క కాలువకు మూడు, నాలుగు చోట్ల రూ. 10 లక్షలు చొప్పున పెట్టి ప్రారంభోత్సవం చేసిన మాట వాస్తవం. కానీ ఎక్కడా కూడా వారు ఇన్వెస్టిగేట్ చెయ్యలేదు. కేవలం పేపర్స్ మీదనే రెండు గీతలు గీసి, గాలేరి–నగరి, హంద్రీ–నీవా అని అన్నారు. నేను సూటిగా ఒకటి ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. గండికోట రిజర్వాయరు ఉందా, లేదా? బెటర్‌మెంట్ ఛార్జెస్ వసూలు చేస్తామంటున్నారు. రాయలసీమలో ఇది సాధ్యమా? గత ప్రభుత్వం ఈ గాలేరు–నగరికి కడప జిల్లాలో టెండర్స్ పిలిచిన మాట వాస్తవమేనా? పిలిస్తే వర్క్ మొదలు పెట్టారా? లేక స్టాప్ చేశారా? క్లియర్‌గా అడుగుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, యదార్థం మాట్లాడితే కోపం వస్తుంది. మేము రూ. 10 కోట్లు పెట్టాము. 5 సంవత్సరాలలో వారెంత పెట్టారో చెప్పమనండి. ఆనాడు ఎందుకు వీళ్ళు అడగలేదు? వారి ప్రభుత్వంలో ఎందుకు చెయ్యలేకపోయారు? ప్రజలను ఏ విధంగా మభ్యపెట్టారు? దయచేసి చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

అన్ని ప్రయత్నాలు చేస్తాము. ఏ విధంగా వనరులు చేకూర్చాలో ప్రయత్నం చేస్తాము. బాండ్స్ అమ్మడమా, ఏ విధంగా అప్పులు ప్రజల నుంచి తేవడానికి పూర్తిగా ప్రయత్నం చేసి అది చాలకపోతే, ఏ విధంగా వాటర్ ఛార్జెస్–బెటర్‌మెంట్ గురించి విషయం ఆలోచించడం జరుగుతుంది కానీ ముందు అన్ని విధాలా ప్రయత్నం చేస్తాము. అది ఆఖరి రిసార్ట్ మాత్రమే. రైతులకు ఏ విధంగా సంక్షేమం చెయ్యాలో పూర్తిగా ఆ విధంగా సహాయ పడతాము. నేనూ అక్కడి శాసనసభ్యుడినే. నాకూ బాధ్యత ఉంది. నేను కూడా అనంతపూర్

జిల్లా నుంచి వచ్చిన వాడినే. అక్కడి శాసనసభ్యుడిగా ప్రత్యేకంగా అక్కడి అభివృద్ధికి ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను. అనుమానం అవసరం లేదు. You know very well that though I hail from Krishna I belong to Rayalaseema also. రాయలసీమ దత్తపుత్రుడిని అంటూ అభిమానిస్తారు. దానికి ఏ విధంగా ఋణం తీర్చుకోవాలో నాకు తెలుసు. తీరుస్తాను అని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- Last supplementary. I cannot allow more than this.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మనవిచేసేది ఏమంటే ఈ ప్రాజెక్ట్సు అన్నీ సి.ఎం.గారు ఇంతకుముందు 7 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు సెంట్రల్ వాటర్ కమీషన్‌తో కానీ ప్లానింగ్ కమీషన్‌తో కానీ డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ లేకుండా, వాటి అప్రూవల్ లేకుండా, కేవలం దత్తపుత్రుడిని అని ఊరికే శంఖుస్థాపన చేశారు. ఎటువంటి మొత్తాన్నీ కూడా కేటాయించలేదనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. అదే కాదు. హైదరాబాదుకు కృష్ణా జలాలను రప్పించే విషయంలో కూడా సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ లేకుండా, ఊరికే శంఖుస్థాపన చేసి వదిలివేయారు. మళ్ళీ 5 సంవత్సరాలలో మేము దానికి అప్రూవల్ చేయించి టెండర్స్ పిలిచాము. వారు 7 సంవత్సరాలుండి ఊరికే శంఖుస్థాపన చేసి, ప్రొలాంగ్ చేస్తూ పోయారు. ఇప్పుడు అంటున్నారు, బాండ్స్ అనీ అదీ, ఇదీనీ. ఈ ప్రభుత్వానికి ఇంతకుముందూ చిత్తశుద్ధి లేదు, ఇప్పుడు కూడా లేదు. ఊరికే టైం పాస్ చెయ్యడం తప్ప, వేరేం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- అపహాస్యం చెయ్యవద్దు. ప్రజలకు తెలుసు. అందరికీ తెలుసు. ఈనాడు రూ. 1200 కోట్లు, ఎప్పుడు లేని విధంగా రాష్ట్రాభివృద్ధికి గాను పెట్టాము. ప్రజలకు తెలుసు. నేను చెప్పను. ఏదయినా కానీ-They know it better The people know it better. They know how to answer it also. 5 సంవత్సరాలలో ఏమీ లేనిది, చేతిలో అప్పుడు అధికారం ఉంచుకుని ఏమీ చెయ్యలేదేం?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రాజెక్ట్సు అన్నీ కూడా ప్రయివటైజ్ అంటున్నారు ...

శ్రీ ఎన్.టి. రామారావు:- 5 సంవత్సరాలు చేతిలో అధికారం పెట్టుకుని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యలేని వారు ఈనాడు ఏదో చేస్తామంటే ఎవరు నమ్ముతారు సార్.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 7 సంవత్సరాలలో నానబెట్టారు. చేసిందేమీ లేదు. ఉపన్యాసాలు తప్ప ఏం లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, ప్రశ్నకు సమాధానం చెప్పరా? తప్పించుకోవద్దు. ఆరోపణలు చేసి, తప్పించుకోవద్దు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I do not allow, please. Pending projects are coming up for discussion. You discuss then. నెక్స్టు క్వశ్చన్. చంద్రమోహన్‌రెడ్డి .....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వ్హైట్ పేపర్ పబ్లిష్ చెయ్యమనండి.

Mr. Speaker:- No. I am not allowing. Please take your seats.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రజలు డిసెంబర్ 5న తీర్పు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి ఫేవర్‌గా ఇచ్చారు. గత 5 సంవత్సరాలలో ఏమీ జరిగిందో, జరగలేదో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా తెలుసుకున్నారు. శేషన్‌గారు బై ఎలక్షన్స్‌కు ఆదేశించారు. మే నెలలో 27వ తేదీన జరగబోతున్నాయి. అవకాశం ఇచ్చారు. అప్పుడు ప్రజలు తేలుస్తారు. ఇక్కడ వాదన వద్దు. దయచేసి మరొక ప్రశ్నకు వెళ్ళండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఒక్క విషయం వినండి

Mr. Speaker:- What is your submission?

9.10
ఉ
(ఇంటరప్షన్స్)

(కాంగ్రెసుపార్టీ సభ్యులంతా లేచి క్లారిఫికేషన్ కావాలని కోరిరి)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వ్హైట్ పేపర్ పెట్టమనండి? ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇది సభ్యత కాదు అసెంబ్లీలో. ఏమి మాట్లాడారు? ఒక క్వశ్చన్‌కు 40 నిముషాలు తీసుకున్నారు. మీరు చేసిన వైఫల్యాలకు భయపడుతున్నారు. మేము రెడిగా వున్నాం.

(ఇంటరప్షన్)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరిరి)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ప్రశ్నకు కావలసినంత సమయం యిచ్చారు. ముఖ్య మంత్రిగారు కూడా ఓపిగ్గా సమాధానం యిచ్చారు. ఏమి చేశారు? ఏమి చేశారు అంటే, నేను అడుగుతున్నాను. 47 సంవత్సరాలలో మీరు ఏమి చేశారు? ఈ రకమైన పద్ధతి మంచిది కాదు. సమాధానం చెప్పుకునే పద్ధతి వుండాలి. ఇంకా వేరే వారికి అవకాశం ఇవ్వకుండా చేయకూడదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ .....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను మనవి చేసేది ఏమిటంటే, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసినవారు, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంత డబ్బు ఖర్చు చేశారు? కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంత ఖర్చు చేశారు. వైట్ పేపర్ పెట్టండి. నిజానిజాలు బయటపడతాయి. ఒట్టి ఉపన్యాసాలతో పని కాదు. రాయలసీమ ప్రజల కడుపులు నిండవు. సభను, ప్రజలను తప్పు దోవ పట్టించి ముఖ్య మంత్రిగారు వెళ్ళిపోయారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– కీప్ సైలెన్సు ... టేక్ యువర్ సీట్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గత ప్రభుత్వంలో మీరు కూడా మంత్రిగా వున్నారు. అన్ని విషయాలు మీకు కూడా తెలుసు. తెలుగుదేశం పార్టీ 10 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. 1988–89లో రూ. 10 కోట్లు కేటాయించాము. మీరు ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఒక్క పైసా కూడా దీనిపై గాలేరు నగరిపై పెట్టలేదు. వైట్ పేపరు అవసరం లేదు. ప్రజలకు తెలుసు. కావాలంటే, రికార్డ్సు వెరిఫై చేసుకోవాలని మీద్వారా తెలియచేస్తున్నాను. మీరు కూడా ఫ్లోర్ లీడర్‌గా, ఒక పార్టీ లీడర్‌గా వున్నారు. పార్టీ లీడర్‌గా యీ మాత్రం ఇన్‌ఫర్‌మేషన్ లేకుండా మాట్లాడడం భావ్యం కాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఒ. జనార్ధన్‌రెడ్డి:- టెండర్సు పిలవడం జరిగింది. డబ్బులు కేటాయించి ...

(ఈ సందర్భంలో కాంగ్రెసు పార్టీ సభ్యులు మరియు ఉభయ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు వాగ్వివాదం చేసుకోసాగారు)

మిస్టర్ స్పీకర్:- ఐ రిక్వెస్టు ఆల్ ది మెంబర్స్ టు టేక్ యువర్ సీట్స్. అయాం నాట్ ఎలౌవింగ్ ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా ...

(Interruptions)

Mr. Speaker:- This is not good Janardhana Reddy Garu ... I cannot give ... I request all the members to take their seats. You cannot compel me....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా

Mr. Speaker:- No, I don't re-open the subject. I request all the members to take their seats.... I am appealing to everybody ... Pending projects subject is coming... You can discuss then. I am not allowing...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము వెళ్ళిపోతాముసార్ ... అవకాశం యివ్వండి?

Mr. Speaker:- I have no objection. You have requested that Sri Diwakara Reddy might be permitted to put one supplementary .....

(Interruptions)

Please hear me ... I am not concerned with your satisfaction.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- యీ విధంగా ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం సరైన పద్ధతి కాదు. 45 నిముషాలు అయింది. జనార్ధన్‌రెడ్డిగారికి అప్పీలు చేస్తున్నాను. మొట్ట మొదటి పొరపాటు - ముఖ్యమంత్రిగారి మూడ్‌ను అర్థం చేసుకోకుండా ప్రశ్నల పరంపర

వేయడం పొరపాటు. గాలేరు-నగరికి మీరు ఎంత కేటాయించారు, మేము ఎంత కేటాయించాము అనేది యిప్పుడు కాదు. మనం ఆ ప్రాజెక్టు గురించి మంత్రిగారు సదావేశం పెడితే చర్చించుకోవచ్చునని రిక్వెస్టు చేస్తున్నాను. పదే పదే అడగడం సబబు కాదు. తెలిసిన తరువాత, ఏదో పొరపాటు చేశాము కాబట్టి తప్పించుకోవడానికి పదే పదే ప్రశ్నించడం పొరపాటు. తెలుగుదేశం పార్టీ వారు ఏమి చేశారు, మేము ఏమి చేశామని అనడం కూడా సమంజసంగా లేదు. ఏమి చేయకపోతే, ఐదు సంవత్సరాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మార్చుకున్నారు. సామాన్యమైన విషయం కాదు. గాలేరు నగరి, పెన్నా, అహోబిళం రిజర్వాయరు గురించి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి - He went on record saying that there was no availability of water. అనంతపూర్‌లో రూరల్ వాటర్ సప్లయి స్కీమ్, మునిసిపాలిటీలో రక్షిత మంచినీటి పథకానికి నీరు, క్వాలిటీ లేదని తీసుకోవడానికి వీలు లేదని అన్నారు. అలాంటప్పుడు ప్రశ్నలు వేయడం సరైన పద్ధతి కాదు. వేరే ప్రశ్నకు పోండి? ఇలాగే కొనసాగించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు టైమ్ ఇవ్వండి ..

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్ ... I have already gone to the other question... I have given 45 minutes time ...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, నేను ఇన్ని ఆరోపణల విషయాలు గురించి మాట్లాడి జవాబు చెప్పడానికి తయారుగా లేను. చాలా ఆరోపణలు చేశారు. నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు హౌస్ విడిచిపెట్టి పోయారు. ఇక్కడ వుండి సమాధానం చెప్పాలి.

(ఇంటరప్షన్)

9.20 ఉ. అధ్యక్షా, మా పైన సి.ఎం.గారు మేము అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చెయ్యలేదు? అని అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు నాదే అన్నారు. ఉపన్యాసం ఇచ్చి బయటకు వెళ్లిపోయారు. వారిని సూటిగా అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడుగారు అయినా సరే చెప్పాలి. మీరు అవకాశం ఇచ్చారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల వారు, బి.జె.పి. వారు మమ్మల్ని విమర్శించారు. మాకు అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వాన్ని కూడా ఏం చేశారు, చేస్తున్నారు అని అడుగుతాము. నేను సూటిగా అడుగుతున్నాను. మీరు అధికారంలో ఉన్నప్పుడు, 1983 నుంచి 1989 వరకూ ఉన్నారు కదా, అప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టు, మిగతా ప్రాజెక్ట్సుకి కానీ ఎంత ఖర్చు చేశారు? కేటాయింపులు కాదు అడిగేది.

మిస్టర్ స్పీకర్:– అది వేరు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– తరువాత మేము 1989లో అధికారానికి వచ్చినప్పుడు 1994 వరకు ఆ ప్రాజెక్టు మీద ఎంత ఖర్చు అన్నది – ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు కనుక వైట్ పేపర్ రేపటికి ఈ సభలో దమ్ముంటే పెట్టమనండి. ఈ విధంగా విమర్శించడం, తప్పుకోవడం మంచిది కాదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉండి జవాబు చెప్పాలి కానీ మమ్మల్ని విమర్శించి వెళ్ళడం కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కోదండరెడ్డిగారు చాలా ఎమోషనల్‌గా మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో ఉండి 5 సంవత్సరాలు పరిపాలించారు.

(ఇంటరప్షన్స్)

తెలుగుదేశం ప్రభుత్వంలోనే తెలుగుగంగ, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, ఎస్.ఎల్.బి.సి. ఇవన్నీ ప్రారంభించడం జరిగిందని మా నాయకులు చెప్పారు. బడ్జెటులో ఆ రోజున రూ. 10 కోట్లు పెట్టారు. గతంలో మీరు చేసిన తప్పులు మా మీద వెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది. కోదండరెడ్డిగారు అడిగారు, ఏమేమి పర్మిషన్స్ వచ్చాయి. ఎందుకు రాలేదు అన్నారు. 5 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. కేంద్రంలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. ఒక్క క్లియరెన్స్ తెప్పించలేక, ఇంకా మాట్లాడుతారు? అంటే ఇదంతా రాజకీయం కాదా?

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

వినండి చెప్పేది. గాలేరు–నగరికి రూ. 10 కోట్లు పెట్టాము. మీరు 5 సంవత్సరాలలో ప్రతి సారీ రూ. 20 లక్షలో, రూ. 30 లక్షలో పెట్టి, 30 పైసలు కూడా ఖర్చు చెయ్యలేదు. ఈ రోజును మేము పెట్టింది చాలదు అంటున్నారు. 5 సంవత్సరాలలో చాలా చేశామని ఎగిరెగిరి పడుతున్నారు. రూ. 1200 కోట్లు ఇవ్వడం చరిత్రలో ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో ఇరిగేషన్‌కు పెట్టిన ఘనత రామారావుగారికే దక్కుతుంది. అటువంటి ఘనత ఈ రాష్ట్రంలో ఎవరికీ రాలేదు. ఆ రోజున పి.వి. నరసింహారావుగారు నంద్యాలలో పోటీ చేసినప్పుడు, ఎవరికీ మా పార్టీపరంగా కంటెస్ట్ చెయ్యడానికి పెట్టలేదు. ఎందుకంటే రాయలసీమకు మంచి జరుగుతుందని అనుకున్నాము కానీ ఏ ప్రాజెక్టుకీ క్లియరెన్స్ చెయ్యలేదు. ఈ రాష్ట్రానికి మంచి చెయ్యలేదు. దయచేసి కోఆపరేట్ చేయ్యండి. అన్ని ప్రాజెక్టులకు క్లియరెన్స్ చేసి, నిధులు కేటాయించుకుందాము. ఏ విధంగానైనా అన్నీ కంప్లీట్ చేసుకుందాము. తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరుగుతుంది. జరిగితే మా పీరియడ్‌లోనే జరగాలి తప్ప ఇంకేం జరగదు. అన్నీ చేస్తాము. కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– వారి టైంలో ఎంత ఖర్చు చేశారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, ...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ప్రజలకు తెలియాలి. అసెంబ్లీకి తెలియాలి. ఎవరు ఎంత చెసింది తెలియాలి. చెప్పనివ్వండి.

(ఈ దశలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సభలోకి ప్రవేశించారు)

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, 1947లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే 1983 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. వారు ఒక్క ప్రాజెక్టు తెచ్చారా? మేమూ తెచ్చింది. కాబట్టి ప్రజల కోసం మేము అంకితం అయినాము హంద్రీ–నీవా కానీ గాలేరు–నగరి కానీ, తెలుగుగంగ ఏం తెచ్చారో చెప్పమనండి. 47 సంవత్సరా లయింది. 47 సంవత్సరాలు పరిపాలన చేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– నాగార్జునసాగర్ ఎక్కడిది? శ్రీశైలం ఎక్కడిది? ....

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, అధ్యక్షా .....

మిస్టర్ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్...

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ...

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– నాగార్జున సాగర్ ఎవరు కట్టారు? శ్రీశైలం ఎవరు కట్టారు? అడగండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. జనార్థన్‌రెడ్డి, శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ ఇ. ప్రతాపరెడ్డి, శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ జె.సి. దివాకరరెడ్డి తదితరులు తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం పెట్టసాగారు.)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి. ఈ ఒక్క ప్రశ్నకే చాలా సమయం ఇచ్చాను. నెక్స్టు క్వశ్చన్.

## నెల్లూరు జిల్లాలో డ్రయినేజ్ సెస్ వసూలు

223–

*752–శ్రీ ఎన్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి):– ఆర్థిక, రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లాలో ఎకరానికి 430 రూపాయల చొప్పున 10 సంవత్సరముల డ్రయినేజ్ సెస్‌ను వసూలు చేయమని ప్రభుత్వం ఆదేశించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణములెవ్వి?

ఆర్థిక, రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, 10 సంవత్సరాల నుంచి డ్రయినేజ్ సెస్సు బకాయీలు కట్టాలని రెవిన్యూ అధికారులు రైతులను వేధిస్తున్నారు. 1984 సంవత్సరంలో రైతు సంఘం హైకోర్టుకు పోయి స్టే తెచ్చుకుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్.

### మండల ప్రజాపరిషత్ కార్యాలయములకు భవనాలు

224–

*671–సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి, ఎన్. వరదరాజులరెడ్డి, వై.ఎస్.వివేకానందరెడ్డి (పులివెందుల):– పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు భవనాలను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తమెంత; ఈ సంవత్సరంలో ఎన్ని భవనాలను చేపట్టు అవకాశమున్నది?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. మండల ప్రజాపరిషత్తులకు కార్యాలయాలు ఖచ్చితంగా కడతామని అన్నారు. మంత్రిగారు ప్రశ్నలో ఉత్పన్నం కాదన్నారు. సి.ఎం.గారు క్లారిఫై చెయ్యాలి.

శ్రీ కరణం రామచంద్రరావు:– నేను చెబుతాను. గతంలో 1983–88 మధ్యలో 351 మండల భవనాలకు మంజూరు ఇచ్చాము. దానిలో 110 భవనాలు అసలు స్టార్ట్ కాలేదు.

139 భవనాలు అయినాయి. కంప్లీట్‌గా స్టాప్ చేసినవి ఇన్‌కంప్లీట్‌గా ఉన్న 72/241 భవనాలకు రూ. 22 కోట్లు ఎస్టిమేషన్ వేశాము. 1995–96 బడ్జెటులో రూ. 10 కోట్ల 50 లక్షలు పెట్టాము. ఇన్‌కంప్లీట్‌గా ఉండి సరిపోదు. అన్ని మండలాలలో భవనాలకు చాలదు కనుక లేదు అని జవాబులో చెప్పాను. 5 సంవత్సరాలలో పూర్తి చేస్తాము.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ఇన్‌కంప్లీట్ భవనాలకు కొంత మొత్తం పెట్టామన్నారు. ఈ విధంగా అయితే అన్ని మండలాలలో భవనాలను పూర్తి చెయ్యాలంటే వందల సంవత్సరాలు పడుతుంది. పాతవి ఉండగానే క్రొత్తవి కూడా కొన్ని తీసుకుంటే కానీ ఈ భవనాల నిర్మాణానికి అవకాశం లేదు. తప్పకుండా కొన్ని క్రొత్తవి ఈ సంవత్సరం పెట్టాలి. తెలుగుదేశం విధానమే మండల విధానం అంటున్నారు. మంత్రిగారు పాత వాటితోనే పరిమితం కాకుండా, ఈ సంవత్సరం 300 మండలాలలో బిల్డింగ్స్‌ను ప్రారంభించాలి. కొన్ని మండలాలలో డబ్బులు కొరత, కొన్ని చోట్ల స్థలం కొరత వల్ల నిర్మాణాలు ఆగిపోయాయి. వెంటనే భవన నిర్మాణం అన్ని మండల కార్యాలయాలకు చెయ్యకపోతే పరిపాలన సవ్యంగా జరగడానికి అవకాశం లేదు.

శ్రీ కరణం రామచంద్రరావు:– అధ్యక్షా, స్టాప్ చేసినవి 72 భవనాలు ప్రోగ్రెస్‌లో 30 ఉన్నాయి. బేస్‌మెంట్ లెవెల్, ఫౌండేషన్ స్టేజ్‌లో ఉన్నాయి. వాటికి ప్రాధాన్యతనివ్వాలి. మిగతావి ఫేజ్డ్ మేనర్‌లో తీసుకోవాలి. గత 5 సంవత్సరాలలో కట్టలేకపోయారు. ఇప్పుడు తీసుకున్నాము. పూర్తి కానివి ముందు పూర్తి చేసి, తరువాత మిగతావి తీసుకుంటాము. ఫేజ్డ్ మేనర్‌లో తీసుకుంటాము. మొత్తం పూర్తి చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మండల ప్రజాపరిషత్తు భవనాలు అన్నీ ఒకేసారి కట్టడం సాధ్యం కాదు. అన్ని మండలాలలో కావాలి.

(కాంగ్రెస్ పార్టీ గౌ. సభ్యుల నుండి అంతరాయం)

కాంగ్రెస్ వారి కాలంలో ఏమీ కాలేదన్నారని వారి అభిప్రాయం. అసలు ప్రాజెక్టులే రాలేదా అని అడుగుతున్నారు. ఎవరన్నారు ఆ మాట? నాగార్జున సాగర్, శ్రీశైలం కట్టారు. కానీ ఈ మధ్య కాలంలో వారు చేపట్టిన దానికంటే తెలుగుదేశం వారు చేపట్టినవి ఎక్కువ. పదే పదే వారు మేము మాట్లాడుతుంటే అడ్డం వస్తున్నారు. భావ్యం కాదు. మండల ప్రజా పరిషత్తులకు కార్యాలయాలను ఫేజ్డ్ మేనర్‌లో కట్టాల్సిన అవసరముంది. దేర్ మస్ట్ బి

9.30 ఉ. సమ్ స్కెంటిఫిక్ బేసిస్. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక మండల ప్రజా పరిషత్‌కు అయినా భవనాలను కట్టించాలి. అలా కాకుండా ఒకే జిల్లాలో లేకపోతే వరసగా ఒకే జిల్లాలో అన్ని మండలాల్లోనూ కడుతూపోతే, వేరే నియోజకవర్గాలలోని మండలాలకు బిల్డింగ్స్ ఉండవు. ఖమ్మం రూరల్ ప్రాంతంలో చింతకానికి ఎప్పుడో వెనుకటి సమితి కార్యాలయం తప్ప ఒక్క మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బిల్డింగ్స్ కట్టలేదు. ఆంధ్రదేశంలో ఎక్కడకు పోయినా ఉంటే ఒకే ఏరియాలో ఇష్టం వచ్చిన చోట కట్టుకొంటూపోయారు. కాబట్టి ఆ విధంగా కాకుండా స్కెంటిఫిక్ అవుట్‌లుక్‌తో కనీసం మీ

హయాంలోనైనా ప్రతి నియోజకవర్గంలో ఒక మండలప్రజా పరిషత్‌కు బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు:– అధ్యక్షా, కొత్త పంచాయితీ సమితి భవనాలు 290 ఉన్నాయి. అందులో 110 పూర్తి అయిపోయాయి. మొత్తం రాష్ట్రంలో 1104 మండలాలున్నాయి. దానిలో ప్రోగ్రెస్‌లో ఉన్నవి 30. బేస్‌మెంట్‌ను స్టార్ట్ చేసినవి 72 ఉన్నాయి. ఈ 72, 30 వాటికి ముందు ప్రాధాన్యత ఇచ్చి చేపట్టడం జరుగుతుంది. జిల్లాలవారీగా శాంక్షన్ చేసిన వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మొత్తం 45 మండలాలుంటే, 11 పాత పంచాయితీ సమితి భవనాలుంటే, 18 గతంలో శాంక్షన్ చేయడం జరిగింది. దాంట్లో 7 పూర్తయ్యాయి. 7 అబోవ్ బేస్‌మెంట్ లెవెల్‌లో ఉన్నాయి. 3 బేసెమెంట్ లెవెల్‌లో ఉన్నాయి. 7 స్టార్ట్ కాలేదు. గౌరవ సభ్యులు సూచించినట్లుగా అన్ని నియోజకవర్గాలకు వచ్చే మాదిరిగా ప్రయత్నం చేస్తాం. మొదట ఇన్‌కంప్లీట్ బిల్డింగ్స్ పూర్తి చేసి, ఈవెన్ డిస్ట్రిబ్యూషన్ చేసి, వీలైనంత త్వరగా, ఇప్పటికే 50 శాతం అయిపోయాయి, మిగతా 50 శాతాన్ని కూడ పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. -

శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):– అధ్యక్షా, పంచాయితీ సమితులు 1959 సంవత్సరంలో ప్రారంభమయ్యాయి. సమితి హెడ్ క్వార్టర్స్ అన్ని కూడ 1959 నుండే ఉన్నాయని మనకందరికి తెలుసు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సమితి హెడ్‌క్వార్టర్స్‌లో కూడ బిల్డింగ్స్ కట్టలేదు. అవి ఇప్పుడు మండల కేంద్రాలు అయిపోయాయి. ఉదాహరణకు మర్కాపురం, తుర్లపాడు ఈ రెండు కూడ ఎప్పటి నుండో పంచాయితీ సమితులుగా ఉన్నప్పటికీ బిల్డింగ్స్ లేవు. అట్లాగే నా నియోజకవర్గంలో అర్ధవీడును మోడల్ మండలం అని చెప్పి, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 'డిక్లేర్ చేసినా, ఇప్పటి వరకు కూడ భవనాలు కట్టలేదు. కాబట్టి వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం భవనాలు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తుందా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:– అధ్యక్షా, పాత పంచాయితీ సమితి కేంద్రాలు కానివ్వండి, ఆదర్శ మండలాలు సెలక్టు చేసినవి కానివ్వండి, వాటి అన్నిటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వాటితోబాటు మిగతా చోట్ల కూడ అన్ని మండల కేంద్రాలలో భవన సముదాయాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వపరంగా కృషి చేయడం జరుగుతుంది.

## "గంగా స్టీల్స్" చెల్లించవలసిన బకాయిలు

225–

*28–శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు తరలించిన "గంగా స్టీల్స్" రీరోలింగ్ మిల్లు ఎస్.ఎఫ్.సి., ఎ.పి.ఎస్.ఇ.బి., ఇతర ఆర్థిక సంస్థలకు అనేక లక్షల రూపాయల బకాయిలను చెల్లించవలసి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) సంబంధిత అధికారుల లాలూచీతో యాజమాన్యం బాకీలను చెల్లించకుండా తప్పించుకుంటున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, బకాయిలను వసూలు చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) గంగాస్టీల్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ ఒకేసారి పరిష్కారం కోసం సంప్రదింపులు జరుపుతున్నాయి. సదరు సంస్థ కోరినట్లుగా ఆ కంపెనీ రూ. 12.00 లక్షల మొత్తాన్ని డిపాజిటు చేసింది. ఈ విషయం పరిశీలనలో ఉంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ వివాదంలో ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకై హైకోర్టులో తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఎటువంటి వివాదాలు లేని మొత్తాల విషయంలో, రెవిన్యూ వసూళ్ల చట్టంలోని నిబంధనల క్రింద చర్యను తీసుకోవడం జరుగు తున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గంగా స్టీల్ రీ-రోలింగ్ ఫ్యాక్టరీ కోసం ఏ.పి.ఎస్.ఎఫ్.సి. మరియు ఏ.పి.ఎస్.ఇ.బి. వారు ఇచ్చిన లోన్ అమౌంట్స్ ఎంత? అదే విధంగా ఈ కంపెనీ పై రెండు సంస్థలకు ఎంత బాకీ పడి ఉంది? మూడవది, గంగాస్టీల్స్ ఫ్యాక్టరీ అసలు కరీంనగర్‌లో లేని మాట వాస్తవమేనా?

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు:- గంగాస్టీల్ ఫ్యాక్టరీ లిమిటెడ్ ముందు కరీంనగర్‌లో స్థాపించబడింది. 16-9-1986న ఎస్.ఎఫ్.సి. వారు 60 లక్షల రూ.ల లోన్ శాంక్షన్ చేస్తే, అందులో నుండి రూ. 59.27 లక్షలు రిలీజ్ చేశారు. ఈ కంపెనీ సంవత్సరానికి 9600 మెట్రిక్ టన్నుల స్టీల్‌ను తయారుచేస్తుంది. 1987, డిసెంబర్‌లో ప్రొడక్షన్ స్టార్ట్ అయింది. కరీంనగర్ జిల్లాలో రీ-రోలింగ్ మెషిన్స్ వస్తాయని చెప్పి, అక్కడ స్టార్ట్ చేయడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు, అక్కడ ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్ ఉండటం వల్ల రీ-రోలింగ్ మిషన్స్ రాలేదు. దాని తరువాత సదరు కంపెనీని నష్టాలు రావడంతో, మెదక్ జిల్లా తూప్రాన్‌పేట మండలం, ముప్పారెడ్డిపల్లికి షిఫ్ట్ చేశాకొంటామని వారు చెప్పితే, 1990లో పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఎస్.ఎఫ్.సి. వారు మరో 20 లక్షల రూ.లు. ఇచ్చారు. మొత్తం రూ. 79.27 లక్షలు లోన్ ఇవ్వడం జరిగింది. మెదక్ జిల్లాలో 1991 ఏప్రిల్ నుండి ప్రొడక్షన్ ప్రారంభమైంది. తరువాత 1991 అక్టోబరులో

అక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ కావడం వల్ల నిలిచిపోయింది. 1992లో ఏమయిందంటే, స్టీల్ రేషన్ వచ్చింది. అంతేకాకుండా ఈ గంగా స్టీల్ తయారుచేసే రా–మెటీరియల్‌నే విశాఖ స్టీల్ ప్లాంట్ వారు కూడ తక్కువ రేటుతో తయారుచేయడంతో ఈ కంపెనీ వయబుల్ కాదని తేలింది. అంతేకాకుండా 1994 జూలైనెలలో వర్షా కాలంలో గాలి, వానల వల్ల అది అంతా కూలిపోయింది ఇప్పటికీ మెషినరీ అంతా అదే స్థితిలో ఉంది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఏమి చేయలేదు దానికి

ఇక బకాయిల విషయానికి వస్తే, గంగా స్టీల్ కంపెనీ ఎపిఎస్ఎఫ్‌సి కి రూ. 1,60,65,000,ఎపిఎస్ఇబి కి రూ. 1,68,46,000 లు, ఇతర బ్యాంక్‌లకు ఇవ్వ వలసింది రూ. 1,58,00,000. రీ–కాల్–కమ్ సేల్ నోటీసును ఎస్ఎఫ్‌సి వారు ఇచ్చారు. వారు ఒన్–టైమ్ సెటిల్‌మెంట్ కోసం అడిగారు. 12 లక్షలు రూ.లు కూడ డిపాజిట్ చేశారు. ఈ విషయమై, బోర్డులో ఒక అఫీషియల్ కమిటీని 30–3–1995న కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీ 29–4–1995న సమావేశమై, ఒక స్పెషల్ ఇన్‌స్పెక్షన్ కమిటీని, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఛైర్మన్‌గా ఒక కమిటీని వేశారు. ఈ కమిటీ వాల్యుయేషన్ ఆఫ్ ~~ఎసెట్స్ గాని, స్టేటస్ ఆఫ్ ది~~ యూనిట్ గాని, ఇన్‌స్యూరెన్స్ క్లెయిమ్ కోసం పరిశీలిస్తుంది. బోర్డు తిరిగి 13–5–1995వ తేదీన సమావేశమయ్యేటప్పుడు ఈ అంశం ముందుకు వస్తుంది. అదే విధంగా ఎలక్ట్రిసిటీ బోర్డుకి సంబంధించి కొంత డిస్‌ప్యూటెడ్ అమౌంట్ ఉంది. దాదాపు 130 లక్షలు రూ.ల డిస్‌ప్యూటెడ్ అమెంట్ ఉంది. అన్‌డిస్‌ప్యూటెడ్ అమౌంట్ 24 లక్షల, 15 వేల రూ.లు ఉంది. అదే విధంగా మంత్లీ మినిమమ్ బిల్స్ వచ్చి 13 లక్షల 91 వల రూ.లు ఉంది. డిస్‌ప్యూటెడ్ అమౌంట్ కోసం హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఎపిఎస్ఇబి అడ్వకేట్‌ను యాక్టివేట్ చేయమని చెప్పి కోరడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సదరు సంస్థ కోరినట్లుగా 12 లక్షల రూ.లు డిపాజిట్ చేశామని, ఒన్–టైమ్ సెటిల్‌మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మంత్రిగారు దాదాపు గంగా స్టీల్ ఫ్యాక్టరీ ఓనర్‌గా పాపం చాలా సింపథిటిక్‌గా మాట్లాడారు. అందులో తప్పు ఏమిలేదు. ఎందుకంటే ఏ ఇండస్ట్రీస్ అయినా బాగా నడవాలి. ప్రభుత్వానికి తిరిగి డబ్బు పే చేయాలి అనే సదుద్దేశ్యంతో చెప్పవచ్చు. కాని మీకు మనవి చేసేదేమిటంటే, సదరు కంపెనీ ఎస్.ఎఫ్.సి. మరియు ఎ.పి.ఎస్.ఇ.బి. మరియు ఇతర సంస్థల నుండి తీసుకొన్న అప్పు దాదాపు 4 కోట్ల రూ.లు ఉంటే, మహా రాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ధర్మాబాద్‌లో ఇదే కంపెనీ వయనేర్స్ డిస్టిలరీస్ అనే మరో సంస్థ ఏర్పాటు చేస్తున్నది. మన రాష్ట్రానికి రావలసిన బకాయిలకు మాత్రం ఎగనామం పెడుతున్నది. కేవలం అధికారుల లాలూచీ వల్ల ఇన్ని కోట్ల రూపాయలను ఈనాడు ఈ ప్రభుత్వం వసూలు చేసుకోలేకపోయింది. మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, వెంటనే ఒక ఉన్నతాధికారిని నియమించి, ఈ సంస్థ చెల్లించవలసిన మొత్తం డబ్బును ప్రభుత్వానికి కట్టించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:— విద్యాసాగరరావుగారు చెప్పినట్లు వాళ్ళ దగ్గర నుండి రికవరీ చేయవలసిన డబ్బును తప్పకుండా రికవర్ చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆల్‌రెడీ ఒక హై లెవెల్ కమిటీని కానిస్టిట్యూట్ చేశారు. అయితే సదరు కంపెనీ నాంధేడ్‌లో మరో సంస్థను ప్రారంభిస్తున్న విషయం నా దృష్టికి రాలేదు. ఎస్.ఎఫ్.సి. మరియు ఎలక్ట్రిసిటీ బోర్డుకు సదరు కంపెనీ చెల్లించ వలసిన బకాయిలను రికవర్ చేయడానికి ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకొనేందుకు వారిని ఆదేశించడం జరిగింది.

## నియోజకవర్గ అభివృద్ధి నిధి

226—

*134—(బి)—సర్వశ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), బి. సత్యానందరావు (కొత్తపేట), ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెల్పెదరా:

(అ) అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి 50 లక్షల రూపాయిలు మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అన్ని నియోజకవర్గాలలో ఆ సొమ్ము వినియోగింపబడినదా;

(ఇ) లేనిచో, అందుకుగల కారణములేవి?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక, రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు):— (అ) అవునండీ.

(ఆ) జిల్లా కలెక్టర్ల నుండి అందిన నివేదికల ప్రకారం ఈ కార్యక్రమం క్రింద కేటాయించిన రూ. 14,750.00 లక్షల మొత్తం పైకానికిగాను, నిర్వహణ ఏజెన్సీలకు రూ. 14,646.53 లక్షల మొత్తాన్ని ఇదివరకే విడుదల చేయడమయింది. రూ. 103.47 లక్షల మొత్తాన్ని ఇంకా విడుదల చేయవలసి ఉంది. నిర్వహణ ఏజెన్సీలు ఇంతవరకు రూ. 12,866.75 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. కొన్ని పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

(ఇ) ముఖ్యంగా, ఈ క్రింది కారణాలవల్ల కొన్ని మొత్తాలు వినియోగింపబడకుండా మిగిలి వున్నాయి:

1. కొన్ని నియోజకవర్గాలలో శాసనసభ నియోజకవర్గం అభివృద్ధి సంఘాలను ఆలస్యంగా ఏర్పాటు చేయడం; 2. సంబంధిత శాసనసభ్యులు లేదా శాసనసభ నియోజక వర్గం అభివృద్ధి సంఘాల కన్వీనరు నుండి ప్రతిపాదనలు ఆలస్యంగా అందడం లేదా అందక

పోవడం; 3. ఇటీవలే రాష్ట్ర శాసనసభకు దరిమిలా స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల కార్యకలాపాలలో నిర్వహణ ఏజెన్సీలతోసహా చాలా మంది సిబ్బంది నిమగ్నమై ఉండడం. అయితే ఈ కార్యక్రమం క్రింద మిగిలిపోయిన మొత్తాలను వినియోగించుకొని, పనులను పూర్తిచేసే నిమిత్తం వ్యవధిని 30.6.1995 తేదీవరకు ఇటీవలనే పొడిగించడం జరిగింది.

9.40 ఉ. శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- నియోజకవర్గ పనుల నిమిత్తం రెవిన్యూ మంత్రిగారు చెప్పిన నిధులు నా నియోజకవర్గంలో కొన్ని కారణాల వల్ల ఖర్చు కాకపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో పేపర్సు సమర్పించడం జరిగింది. మా వద్ద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అవకతవకలకు పాల్పడి, తన యిష్టం వచ్చినట్లు ఎవరికో పనులు అప్పజెప్పారు. టెండర్లు చాలా పిలిచారు. అలా టెండర్లు పిలవడం సమంజసమా? ఆ విధంగా చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పై తగు చర్య తీసుకోవాలి. ఖర్చు కాని మొత్తాలను వినియోగించుకోడానికి యిచ్చిన వ్యవధిని 30-6-95 వరకూ కాకుండా దానిని 30-9-95 వరకూ పొడిగించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవి 1992-93 ఫండ్సు. 1995-96 వరకూ వచ్చాము. 1995-96 వరకు వచ్చేక కూడా ఖర్చు పెట్టలేమంటే బాగా లేదు.

(అంతరాయం)

అలా *** కాదు. మనీ రెడీగా వుంది. సబ్జెక్టు వుంటే మాట్లాడాలి. నేను మనీ ప్రొపేర్డుగా వుందని చెబుతున్నాను.

మిస్టర స్పీకర్:- ఆ మాట రికార్డులోనికి పోదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ పనుల నిమిత్తం రూ. 17 కోట్ల 79 లక్షలు ఫండ్సు కేటాయించడం జరిగింది. నేను విజ్ఞప్తి చేసేదేమంటే, టైము కావాలంటే రెండు, మూడు నెలలు పొడిగించుకుందాం, వచ్చేది వర్షాకాలం. అందువల్ల అందరు గౌరవ సభ్యులూ కోఆపరేట్ చేసి వీలయినంత త్వరగా వీటిని క్లియర్ చేయాలని కోరుతున్నాను. తొందరగా పూర్తి చేయాలని ప్రతి గౌరవసభ్యునికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మంత్రిగారు పనులు త్వరగా చేయాలని చెబుతున్నారు. ఇదే పద్ధతిన ప్రతి నియోజకవర్గంలో రూ. 50 లక్షలు కేటాయించేదానికి మంత్రిగారు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ రూ. 50 లక్షలతో నియోజకవర్గాలు బాగా అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది. గతంలో కాంగ్రెసు ప్రభుత్వం యిచ్చింది. కొత్తగా మంత్రిగారు ఏం చర్య తీసుకుంటారు ఈ విషయంలో?

*** Expunged as ordered by the Chair.

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు సార్· చంద్రబాబునాయుడుగారు చెప్పారు· 10 – 15 రోజుల క్రితం ఈ విషయం కన్సిడరేషనులో వుందని ఈ పథకం తప్పకుండా ప్రవేశపెడతామని అన్నారు· డి·టి·ఎస్·పి· మెంబర్సు కూడా అడుగుతున్నారు· సభ్యులందరూ ఆశతో వున్నారు అధ్యక్షా· చంద్రబాబునాయుడుగారు మాట నిలబెట్టుకుంటారని, 1995–96 బడ్జెటులో తలా రూ· 50 లక్షలూ ఎం·ఎల్·ఎ· లకు కేటాయించి, రూరల్ ఏరియాస్ అభివృద్ధికి యివ్వాలని కోరుతున్నాను· అందరూ ఎంత ఆశగా వున్నారో చూడండి· దయచేసి ఈ కేటాయింపు చేయాలని మీ ద్వారా కోరు తున్నాను సార్·

మిస్టర్ స్పీకర్:– అర్బన్ ఏరియాస్‌తో కలుపుకుని·

Sri P. Nageswara Rao:- Sir, I request the Hon'ble Finance Minister to react properly during the Appropriation Bill. అన్నీ చేస్తాం, చూస్తాం అనకుండా, ఎల్లుండి ఎప్రాప్రియేషను బిల్లు నాడు చెప్పమనండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అదే విషయం చెబుతున్నాను అధ్యక్షా· మొన్న మంత్రిగారు చెప్పారు· ఆ విషయం పరిశీలిస్తున్నామన్నారు· వారు విత్తమంత్రిగా తప్పని సరిగా స్పందించి ఆ ప్రకటన చేస్తారని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పారు· చాలా మంది సభ్యులు అడుగుతున్నారు· గత శాసనసభలో లేని వారు యిప్పుడు వున్నారు· మంత్రిగారు నియోజక అభివృద్ధి కొరకు ఎం·ఎల్·ఏ·లకు రూ· 50 లక్షల చొప్పున యివ్వాలని కోరు తున్నాను· ఎం·ఎల్·ఏ· పేరు పెట్టకండి· చంద్రబాబునాయుడుగారు గతంలో కోర్టుకు పోయారు· దయచేసి మళ్లీ పోకండి· మళ్లీ మా హక్కులకు భంగం రానివ్వకండి· గతంలో రూ· 50 లక్షలు అని అందులో రూ· 25 లక్షలు తగ్గించారు· ఆ విధంగా కాకుండా ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి నిమిత్తం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):– నియోజకవర్గం అభివృద్ధికి రూ· 50 లక్షల చొప్పున గతంలో యిచ్చారు· ఈ విషయంలో నా సూచన ఏమిటంటే బాగా అభివృద్ధి చెందిన నియోజకవర్గాలు, ఏ మాత్రం అభివృద్ధి చెందని నియోజకవర్గాలు కూడా వున్నాయి· వాటిని దృష్టిలో వుంచుకుని, బాగా వెనుకబడిన మహబూబునగరు వంటి వాటికి యింకా ఎక్కువ నిధులు యివ్వాలని కోరుతున్నాను·

Mr. Speaker:- Minister for Finance please. (Indicating to Members) you see what is his reply. Then you can ask for clarifications please.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గౌరవసభ్యుల ఉత్సాహం చూస్తే తప్పకుండా యివ్వాలనే ఆలోచన కలుగుతోంది. అయితే యిక్కడికిక్కడే అనౌన్సు చేయలేను. ముఖ్య మంత్రిగారితో మాట్లాడి చెబుతాను. ఎప్రాప్రియేషను టైములో అంటే అవన్నీ ప్రింటు అయిపోయాయి. మార్పులు, చేర్పులు చేయాలి. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి త్వరలోనే ఈ హౌసులో సమాధానం చెబుతాను.

## స్నాతక పూర్వ స్థాయిలో సాంకేతిక పాఠశాలలు

227–

*721–సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), జి. బాబూరావు (చేపురుపల్లి), ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి), శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):– విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిన్న తరహా పరిశ్రమలను పెంపొందించేందుకు ఉత్సాహవంతులైన విద్యార్థులను ప్రోత్సహించి, వాటిని ప్రారంభించి, నిర్వహించేందుకు కావలసిన సర్వ విషయాలను వారికి నేర్పే దృష్టితో పాఠ్యక్రమాలను (కోర్సులను) తయారు చేయటానికి యునెస్కో మాజీ అధికారి శ్రీ టి.ఎన్. ధర్ అధ్యక్షతన ఒక కమిటీని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమీషన్ నియమించినదా;

(ఆ) అటువంటి 100 సాంకేతిక పాఠశాలలను స్నాతక పూర్వ స్థాయి నుండి ఏర్పాటు చేసేందుకు 111 కోట్ల రూపాయలను కేటాయించడానికి భారత ప్రభుత్వం ముందుకు వచ్చినదా;

(ఇ) అయినచో, అట్టి ఎన్ని సాంకేతిక సంస్థలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?

ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు):– (అ) అవునండి. మొదటి డిగ్రీ స్థాయిలోని విద్యకు + 2 దశలోని వృత్తిపరమయిన కోర్సులను అర్థవంతంగా అనుసంధానం చేసి, ఉన్నత మాధ్యమిక దశలో ప్రవేశపెట్టినట్టి వృత్తిపరమయిన కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులకు మరిన్ని పురోభివృద్ధి అవకాశాలను కల్పించడానికి సాధ్యాసాధ్యాలను సూచించడానికై యునెస్కోలోని మానవ వనరుల అభివృద్ధి శాఖలో మాజీ నిపుణుడు డా. టి.ఎన్. ధర్ అధ్యక్షతన ఒక కమిటీని విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమీషన్ నియమించింది. కోర్సు డిజైనును, ఉపాధ్యాయుల అవసరాలను, వర్క్‌షాపులలో కావలసిన పరికరాలను కూడ పెంపొందించమని సదరు కమిటీని కోరడమయింది.

(ఆ) కేంద్ర ప్రభుత్వం నుండి అలాంటి సూచన ఏదీ రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, టి.ఎన్. ధర్‌గారి అధ్యక్షతన ఈ కమిటీని మంచి ఉద్దేశంతోనే వేశారు. కేంద్రప్రభుత్వం సూచన రాకపోయినా దీని మీద స్టేట్ గవర్నమెంటు కొంత కేటాయించి, కొద్దిమందికి తర్ఫీదు యిస్తే బాగుంటుందని, దీనికి ప్రభుత్వం ఏదైనా ఆలోచిస్తున్నదా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- శ్రీ టి.ఎన్. ధర్‌గారి అధ్యక్షతన 1991 నవంబరులో ఒక కమిటీ ఏర్పాటయ్యింది. మొదటి డిగ్రీ స్థాయిలోను, ప్లస్ 2 లోను వొకేషనల్ కోర్సులకు సూచనలు యిచ్చారు. 35 వొకేషనల్ కోర్సులను కూడా ఐడెంటిఫై చేశారు. అందులో సైన్సు, ఆర్ట్సు, ఫార్మసిటిక్స్, సోషల్‌సైన్సు, కామర్సు, ఎకనామిక్సు మేనేజిమెంటు, ఇంజనీరింగు ఫ్యాకల్టీలలో చేశారు. సెప్టెంబరు 1993లో రిపోర్టు యిచ్చారు. 100 ఇనిస్టిట్యూషన్సులో 30 యూనివర్సిటీలు, 35 అటానమస్ 35 ఇతర కాలేజీలలో పెట్టమన్నారు. మన రాష్ట్రంలో 100 ఇనిస్టిట్యూషన్సుకు రూ. 111.02 కోట్లు కావాల్సివస్తుంది. 8వ పంచవర్ష ప్రణాళికలో 4 ఏళ్లలో సమకూర్చుకోవాలని గవర్నమెంటాఫ్ ఇండియాకు రికమెండు చేశారు. మన రాష్ట్రంలో 8 అటానమస్ కాలేజీలలో పెట్టారు. ఇవి - గవర్నమెంట్ కాలేజి, బేగంపేట్, ఉస్మానియా కాలేజ్ ఫర్ ఉమెన్, కోఠి, నిజాం కాలేజి, హైదరాబాదు, ఎ.వి. కాలేజి, హైదరాబాదు, ప్రగతి మహిళా విద్యాలయ, హైదరాబాదు ఆర్‌బివిఆర్ రెడ్డి కాలేజ్ ఫర్ వుమెన్, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్, సికిందరాబాదు, లయోలా అకాడమీ సికిందరాబాదులలో పెట్టడం జరిగింది. ఇప్పటికి వారు రూ. 9 లక్షల వరకూ యివ్వడం జరిగింది.

9.50 ఉ. శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఏదయితే 8 కాలేజీలలో పెట్టారో, జిల్లాకు ఒక గవర్నమెంట్ కళాశాలను సెలక్టుచేసి, రాష్ట్రం మొత్తం మీద నడుస్తుంది అనే భావన కలిగించడానికి ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క కాలేజీలో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- డిగ్రీస్థాయిలో వొకేషనల్ కోర్సు పెట్టాలనే ప్రభుత్వ నిర్ణయం ఉంది. దీనిని ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. ఇది మాత్రం యు.జి.సి. వారు ఇచ్చింది. దేశవ్యాప్తంగా 100 కు పర్మిషన్ ఇచ్చారు. అందులో మన రాష్ట్రానికి 8 వచ్చాయి.

## హుస్సేన్ సాగర్‌లో ఫ్లోటింగ్ మోటెల్

228-

*778-సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), పి. జనార్ధన్‌రెడ్డి, సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), ఎం. శశిధర్‌రెడ్డి, వై.ఎస్. వివేకానందరెడ్డి:- పర్యాటన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) బుద్ధ విగ్రహం వద్దకు పర్యాటకులను ఆకర్షించడానికి, కృష్ణానది మధ్య గల భవానీపురం నుండి ఫైబర్ ఫ్లోటింగ్ మోటెల్ సామగ్రిని తరలించి హుస్సేన్‌సాగర్‌లో ఫ్లోటింగ్ మోటెల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయదలచినదా;

(ఆ) అయినచో, ఆ విషయం ఏ దశలో ఉన్నది?

పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి (శ్రీ ఎం. నర్సింహులు):– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నారు. కాకపోయినా, పర్యాటకులను ఆకర్షించడానికి – బుద్ధవిగ్రహ దర్శనం చేసుకోడానికి చాలా మంది పర్యాటకులు వస్తున్నారు. దీనిని చూడడానికి ఏ విధమయిన ఏర్పాటు చేస్తున్నారు? రెండవది ఈ విగ్రహం ఆవిష్కరణ ఎప్పుడు చేస్తారు? మూడవది ఈ విగ్రహ నిర్వహణ ఎవరు చేస్తున్నారు? పర్యాటక శాఖ చేస్తుందా, లేకపోతే బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు వారు చేస్తున్నారా? చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:– అధ్యక్షా, కోదండరెడ్డిగారు ఫ్లోటింగ్ రెస్టారెంట్స్ కృష్ణా రివర్‌లో ఉన్నాయి ఇక్కడ పెడతారా అని అన్నారు. ఆ ప్రాజెక్టు పేరు. ఈ ప్రాజెక్టు వేరు. ఫ్లోటింగ్ రెస్టారెంట్స్ పెట్టాలని ఉంది. దీనికి రూ. 42 లక్షలు కావలసి ఉండగా, సెంట్రల్ గవర్నమెంట్ రూ. 28 లక్షలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. స్టేట్ గవర్నమెంట్ రూ. 11.5 లక్షలు ఇవ్వాలని అనుకొన్నా పొల్యూషన్ ఉన్నందున పెట్టడానికి వీలులేదనే పరిస్థితి మీకు తెలియంది కాదు. వారు కూడా ఛైర్మన్‌గా వున్నారు. కూడా వారు కొంత వరకు అక్కడ కార్యక్రమం చేస్తున్నారు. ఇక ఆవిష్కరణ ఆగిపోవడం గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుసు. మీ గవర్నమెంట్‌లో 1, 2 సంవత్సరాలు అయితే ముంచి పెట్టారు. తరువాత ఆ స్టాచ్యూ ఒక షేప్ లేకుండా, ఇంటరెస్ట్ లేకుండా బుద్ధుడిని మరోరకంగా చేసిన ఘనత మీకే దక్కింది. దీనిని సందర్శించేందుకు వెళ్లడానికి 7 బోట్లు వున్నాయి. పర్యాటకులు ఎవరయినా వస్తే చూడడానికి అవకాశం ఉంది. పొల్యూషన్ కారణంగా రెస్టారెంట్ పెటడానికి వీలులేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, పొల్యూషన్ గురించి ప్రస్తావించారు కాబట్టి చెబుతున్నాను. ఏషియన్ గవర్నమెంట్ దీని గురించి రూ. 18 కోట్లు సహాయం చేసింది. అంచెలవారీగా ప్రారంభించి సంవత్సరానికి 6 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పొల్యూషన్‌ను తీసివేయడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎం. నర్సింహులు:– తప్పకుండా స్టాచ్యూ సక్రమంగా పెట్టడానికి, పర్యాటకులు వెళ్లడానికి, పొల్యూషన్ తీసివేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

## పట్టాదారు పాసు పుస్తకాలు

229–

*153–సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ), డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్), ఎన్. రాఘవరెడ్డి, (నకేరేకల్), టి. వెంకటేశ్వరరావు (అల్లూరు), సి.హెచ్. రాజిరెడ్డి (జనగామ), కె రాములు (ఇబ్రహీంపటన్), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):– ఆర్థిక, రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు జిల్లా వారీగా ఎన్ని;

(ఆ) మిగిలిన రైతులకు ఎప్పటిలోగా పట్టాదారు పాసు పుస్తకాలను ఇవ్వగలరు;

(ఇ) పట్టాదారు పాసు పుస్తకాలలో నమోదు చేసే వివరాలలో మార్పులు చేయాలని ప్రభుత్వం ఆలోచించుచున్నదా;

(ఈ) అయినచో, చేయదలచిన మార్పుల వివరములేమి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– (అ) 15.4.1995 తేదీ వరకు జిల్లాల వారీగా రైతులకు జారీచేసిన పట్టాదారు పాసు పుస్తకాల వివరాలను చూపే వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) పాసుపుస్తకాల పంపిణీని 30.6.1995 తేదీనాటికల్లా పూర్తి చేయడానికి అనేక విధాల కృషి జరుగుతున్నది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

ప్రశ్న నెం. 229 (153) లోని (ఏ) ఖండానికి సమాధానంగా సభాసమక్షంలో ఉంచిన వివరణ.

<u>15.4.1995 నాటికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో జరిగిన ప్రగతిని చూపే వివరణ.</u>

| వరుస సంఖ్య | జిల్లా పేరు | పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల సంఖ్య |
|---|---|---|
| 1. | అదిలాబాదు | 4,569 |
| 2. | అనంతపూర్ | 1,70,751 |

| వరుస సంఖ్య | జిల్లా పేరు | పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల సంఖ్య |
|---|---|---|
| 3· | చిత్తూరు | 1,75,651 |
| 4· | కడప | 1,47,067 |
| 5· | తూర్పు గోదావరి | 3,08,281 |
| 6· | గుంటూరు | 18,445 |
| 7· | కరీంనగర్ | 1,03,490 |
| 8· | ఖమ్మం | 84,859 |
| 9· | కృష్ణా | 1,13,929 |
| 10· | కర్నూలు | 55,765 |
| 11· | మహబూబ్‌నగర్ | 2,91,978 |
| 12· | మెదక్ | 4,83,074 |
| 13· | నల్గొండ | 3,95,370 |
| 14· | నెల్లూరు | 89,143 |
| 15· | నిజామాబాద్ | 2,16,185 |
| 16· | ప్రకాశం | 1,95,857 |
| 17· | రంగారెడ్డి | 1,00,873 |
| 18· | శ్రీకాకుళం | 1,02,983 |
| 19· | విశాఖపట్నం | 1,00,000 |
| 20· | విజయనగరం | 1,42,040 |
| 21· | వరంగల్ | 75,584 |
| 22· | పశ్చిమ గోదావరి | 2,34,463 |
| | మొత్తం: | 36,10,354 |

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మీ ద్వారా గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను· ఇటీవల స్టేట్‌లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్‌పెట్టి రెవ్యూ చేయడం జరిగింది· పట్టాదారు పాసు పుస్తకాలు, టైటిల్‌డీడ్ వ్యాలేడ్ అని ఒప్పుకున్నారు జూలై 1 నుండి పట్టాదారు పాసు పుస్తకాలనే బేస్ చేసుకొని లోన్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది· ఈ విషయమై జిల్లా కలక్టర్లకు లెటర్లు రాశాము· పర్సనల్‌గా మానిటర్ చేస్తున్నాను· సి·ఎల్·ఆర్· ఆఫీసు నుండి ప్రతి 15 రోజులకు ఒకసారి ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని మానిటర్ చేయడమే కాకుండా, అధికారులను జిల్లాలకు పంపి రెవ్యూ చేయించడం జరుగుతోంది· 6, 7 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన దీనిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు· ఈ రోజు ఇచ్చింది చూస్తే 37 5 శాతం డిస్ట్రిబ్యూషన్ అయింది· ఇంకా 63 శాతం కావాలి· జాయింట్ సెక్రటరీలను, డెప్యూటీ కలక్టర్లు ఇన్‌చార్జిగా వున్న వారిని పిలిచి ఈ రోజు మధ్యాహ్నం మీటింగ్ పెడతాను· మీ నియోజకవర్గంలో మీరు ఇంటరెస్టు తీసుకొని ఈ కార్యక్రమం పూర్తి చేయాలి· జూన్ 30వ తేదీవరకు పూర్తి చేయాలనే డిటర్మినేషన్‌తో వున్నాము· ఒకసారి ఎం·ఆర్·వో·లను రెవ్యూ చేసి కోపరేట్ చేయాలని కోరుతున్నాను··

శ్రీ వంకా సత్యనారాయణ:- ఒక వంతు వరకు మాత్రమే ఇవ్వడం జరిగిందని చెప్పారు. రెండు వంతులు ఇస్యూ చేయాలి. జూన్ డెడ్‌లైన్ పెట్టారు. ఇది సాధ్యం అవుతుందా? పాస్‌పుస్తకాలలో టైటిల్‌డీడ్ స్పష్టంగా ఉండాలని ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారా? ఇప్పుడు అలా వుంటున్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్‌డీడ్స్ రెండూ కంప్లీట్ చేస్తున్నాము. ఇప్పటికి 1 కోటి 3 లక్షల 40 వేల పట్టాదారు పాసు పుస్తకాలు వున్నాయి. ఇందులో 38 లక్షల 58 వేల 674 ఇస్యూ చేయడం జరిగింది. టైటిల్ డీడ్స్ 1 కోటి 1 లక్ష 23 వేలు డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. ఇందులో 55 వేల 246 మాత్రం డిస్ట్రిబ్యూట్ చేశారు. మీకు తెలియజేసినట్లు ఎక్కువ కాలం గడిస్తే, డిల్యూట్ అయ్యే పరిస్థితి వస్తుంది. కావాలంటే 10 ఇంకా ఎక్కువ గడువు ఇద్దాము. 30.6.95 లోపు ఈ కార్యక్రమం పూర్తిచేయాలని ప్రభుత్వం ధృడసంకల్పంతో ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పట్టాదారు పాసుపుస్తకాలు ఎన్ని వున్నాయో, టైటిల్‌డీడ్స్ కూడా అన్ని వుండాలి. ఈ రెండు లెక్కలలో వ్యత్యాసం ఉంది. తెలంగాణా ప్రాంతంలోని సర్వీసు ఈనాందారులకు కూడా వీటిని ఇవ్వాలి. కాని 30వ తేద సెప్టెంబరు 89 లోపల అప్లికేషన్ పెట్టుకున్నవారికే చేయాలని ఉంది. కొందరికి తెలియక పెట్టుకోలేదు. స్యుమోటో చేయడానికి అనుమతి ఇస్తామని అధికారులు చెప్పారు. ఒకసారి ఎస్టిమేట్స్ కమిటి పిలిచి అడిగితే ఆర్డర్స్ ఇస్తామని అన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. ప్రాంతంలో ఎక్కువమంది ఈనాందారులు ఉన్నారుకాబట్టి వారికి కూడా టైటిల్ డీడ్స్, పాసు బుక్కులు ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈనాందారు పట్టాలపై కూడా కాన్‌సన్‌ట్రేట్ చేసి అవి కూడా కంప్లీట్ చేయించి, టైటిల్‌డీడ్ ఇప్పిస్తామని తెలియజేస్తున్నాను. దీనిపై స్పెషల్ ఎటెన్షన్ పెడతాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ఈ పట్టాదారు పాసు పుస్తకాలు 30 జూన్ వరకే ఇస్తామని అంటున్నారు. ఇంకా 65 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు కావాలి. ఇవి అన్నీ ముద్రణ అయినాయా? లేకపోతే ఈ లోపల చేస్తారా? ఒక 6 జిల్లాలలో అదిలాబాద్, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, వరంగల్ మొదలయిన జిల్లాలలో తక్కువ పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చారు. దానికి కారణం ఏమిటి? 30 జూన్ వరకు ఈ జిల్లాలలో వారికి ఇస్తారా? టైటిల్ డీడ్ లేకుండా ఇప్పటివరకూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన మాట వాస్తవమా? టైటిల్ డీడ్ 30 జూన్ వరకు ఇస్తారా?

10.00 ఉ. | తెలంగాణా ప్రాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలంటే ముఖ్యంగా మా వరంగల్ విషయం చెబుతున్నాను. రిజిస్ట్రేషను అడ్డం వచ్చి చాలా వరకు

వ్యవహారాలు జరగడంలేదు. ఎందుకంటే, దాదాపు 30 ఏళ్ళు, 40 ఏళ్ళ క్రితం కొన్నవాళ్ళు కూడా రిజిస్ట్రేషను చేసుకోలేదు. వారి పేరు మీద కాస్తు ఉంది. రిజిస్ట్రేషను డబ్బులు ఎన్.టి.ఒ.లో కట్టి చేసుకుంటేనే పట్టాదారు కాస్తులో వేస్తారు. 13 సంవత్సరాలు కాస్తులో ఉంటే పట్టాదారుగా మనం ట్రీట్ చేయాలి అనే నిబంధన ఉన్న మాట వాస్తవమేనా? అటువంటప్పుడు ఈ నిబంధన వర్తింపచేసి వారికి పట్టాదారు హక్కులు ఎందుకు కల్పించకూడదు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— పట్టాదారు పాసు పుస్తకాలు కాని, టైటిల్ డీడ్స్ కాని టోటల్‌గా ప్రింట్ అయ్యాయి. ఒక్క టైటిల్ డీడ్స్ మాత్రం 2 లక్షలు ప్రింటింగ్ అవాలి. అవి కూడా ఆర్డర్ చేశాము. ప్రింట్ అవుతాయి. కాబట్టి టోటల్‌గా రాష్ట్రంలో కావలసిన పట్టాదారు పాస్ పుస్తకాలు కాని, టైటిల్ డీడ్స్ కాని మన దగ్గర ఉన్నాయి. కాబట్టి ఏ మాత్రం అశ్రద్ధ లేకుండా చేయాలని అనుకుంటున్నాము. ఇంకొక విషయం రెడ్యనాయక్‌గారూ 30-3-96 తేదీకు ఈ రెండు కంప్లీట్ చేస్తారా అని అడగడం జరిగింది. మనం టైటిల్ డీడ్స్‌లో కూడా వెనుకబడి ఉన్నాము. అయినప్పటికీ కంప్లీట్ చేయాలని టార్గెట్ పెట్టాము. ఒకవేళ ఏ కలెక్టరు అయినా కంప్లీట్ చేయలేకపోతే, ఒక 10, 15 రోజులు ఎక్స్‌టెన్షన్ అని అనను కాని డిఫాల్టర్స్‌గా వారు పని చేసే అవకాశం ఉంది తప్ప టైమ్ ఎక్స్‌టెండ్ చేసే ప్రశ్నవే లేదు. అవసరమైతే సి.ఎం.గారితో మాట్లాడతాను. ఎవరైతే కలెక్టరు చేయలేకపోతారో కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో పెట్టాలని అనుకుంటున్నాము. ఎందుకంటే, ఇది చాలా ముఖ్యమైన కార్యక్రమం కాబట్టి అన్ని విధాలా డిపార్టుమెంటును ఎంకరేజ్ చేసి యాక్టివేట్ చేస్తున్నాను. ఈ కార్యక్రమం కంప్లీట్ చేస్తాము. ఇంక రెండో విషయం, 13, 15 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్న ల్యాండ్స్ రిజిస్ట్రేషను కాలేదు కాబట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని చెప్పడం జరిగింది. దానిని స్టడీ చేసి రైతులకు ఇబ్బంది లేకుండా డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్ ఏ విధంగా చేయాలో ఆ రకంగా స్ట్రీమ్‌లైన్ చేస్తాము. ఇంక సర్వే మీద అసెంబ్లీలో ఒక బిల్లు పెడుతున్నాము. ల్యాండ్స్ ఎవరి అనుభవంలో ఉన్నాయో, ఆ ల్యాండ్స్ అన్నీ వారికే ఇచ్చే విధంగా డాక్యుమెంటేషను ఇచ్చే విధంగా చేయాలని అనుకోవడం జరిగింది. ఇవి అన్నీ కంప్యూటరైజేషన్ చేయాలని అనుకుంటున్నాము. ఆ బిల్లు వచ్చినప్పుడు తెలియజేస్తామని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, ఇదివరకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఇస్తామని అంటున్నారు. యాజమాన్యపు హక్కు పత్రం లేకుండా ఈ పట్టాదారు పాసు పుస్తకాలు నిరుపయోగం. తెలంగాణా ఏరియాలో 1954, 1955 నుంచి 'కాస్రా పహానీ' ఉంది. ఈ పట్టాదారు పాస్ పుస్తకానికి అది ఎంతో గట్టిగా టైటిల్ ఇచ్చే అవకాశం ఉంది. మీ ద్వారా మంత్రిగారిని నేను అడుగుతున్నాను. యాజమాన్యపు హక్కు పత్రాలు అన్నీ ప్రింట్ అవుతాయని అన్నారు. యాజమాన్యపు హక్కు పత్రాన్ని ఏ చట్ట ప్రకారంగా ఏ విధంగా రూపొందించారు? రిజిస్ట్రేషను యాక్టు సవరించారా? లేక కేంద్రం నుంచి తెప్పించుకున్నారా? ఏ చట్ట ప్రకారంగా యాజమాన్యపు

హక్కు పత్రాన్ని రైతులకు ఇవ్వబోతున్నారు? పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోతే, భూములు కొనడానికి గాని, అమ్మడానికి గానీ, బ్యాంకుల నుంచి లోన్స్ తీసుకోవడానికి గాని వీలులేదు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– యాక్టు 9 ఆఫ్ 1994 అని ఒక బిల్లు తేవడం జరిగింది· దాని ప్రకారం ఫైనలైజ్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను· ఇది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అసెంట్ కూడా ఇవ్వడం జరిగింది· Act 9 of 1994 dated 8.3.94. అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లు కూడా ఉంది· దానిని బేస్ చేసుకుని టైటిల్ డీడ్స్ ఇస్తున్నాము నేను ఆల్ బ్యాంకర్స్‌తో మీటింగు పెట్టుకుని, వారికి సరుక్యులేట్ చేసుకుని, డిస్కస్ చేశాను· All Bankers have accepted.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలనే మీ తొందరపాటు, తహతహ మంచిదే, కాదనను· కాని రికార్డు ఆఫ్ రైట్స్ పూర్తి కాకుండా యాజమాన్యపు హక్కు ఎలా వస్తుందని అడుగుతున్నాను· తెలంగాణా ఏరియాలో 38–ఇ అని కౌలుదారి చట్టం ఇంప్లిమెంటేషనులోకి వచ్చిన తరువాత, కాస్రా పహానీ అని చెప్పి, ఇల్లీగల్‌గా జరిగిన క్రయ విక్రయాలను క్రమబద్ధం చేశారు· ఆ తరువాత రిజిస్ట్రేషను విషయంలో అనేక అడ్డంకులు ఉండడంవల్ల సాదా కాగితాల మీదనే అగ్రిమెంటులు ఆధారపడి ఉన్నాయి· దీనిని చట్టబద్ధం చేయడం కోసం రికార్డ్ ఆఫ్ రైట్స్ పేరుతో 5 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్రకటించింది· గ్రామాలలో ఉన్న లిటిగెంట్స్ ఈ పొలాలకు పట్టాలు లేవు అని అమ్మేవాడితో పేచీ పెట్టించడం, తామే పేచీ పెట్టడం జరుగుతోంది వాటిమీద ఇప్పటికీ కూడా మేము డబ్బులు చేసుకుంటాము అనే పరిస్థితి ఉంది· సాధారణంగా చట్ట ప్రకారంగా ఎవరి పొలాలు ఎవరు కొన్నారో వారికి నోటీసులు ఇచ్చి మాకు ఉన్న ఆధారాలు ఏమిటని ప్రకటించడం, ఆ తరువాత గ్రామంలోకి వెళ్ళి విచారించడం – ఈ రకమైన సాక్ష్యాధారాలు చూస్తే, వ్యవహారం సక్రమంగా ఉంటుంది· ప్రభుత్వం నుంచి హామీ లేనందున ఆ రకమైన అవినీతి చాలా పెద్ద ఎత్తున చోటు చేసుకుంటోంది· అందుకని, రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌ను సంపూర్ణంగా చేయడం కోసం గవర్నమెంటుకు కావలసిన రిజిస్ట్రేషను ఫీజు, స్టాంపు డ్యూటీ దానిని రాబట్టుకోవడానికి ఉపయోగపడుతుందే తప్ప దీనిని సరియైన పద్ధతిలో చేయకుంటే లాభం లేదు· పట్టాదారు పాస్ పుస్తకాలు రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి కాకుండా చేస్తే నాలుక గీసుకోవడానికి కూడా పనికి రావు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– నేను ఎంక్వైరీ చేశాను· ఇది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అసెంట్ వచ్చిన తరువాత Andhra Pradesh Record of Rights on Land and Pattadar Pass Book అని మనం బిల్లు పాస్ చేశాము· దాని ప్రకారం రికార్డ్ ఆఫ్ రైట్స్ కోసం 38–ఇ క్రింద అందరు ఆర్·డి·ఓ·లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము· వారందరూ సొమోటోగా గాని, అప్లికేషను మీద కానీ, ఎంక్వైరీ చేసి, మీరు చెప్పినట్లుగా ఎంక్వైరీ చేసి టైటిల్ డీడ్స్ కంప్లీట్ చేస్తున్నారు· It is in the process. ఆ రకంగా కొన్ని డిస్‌ప్యూట్స్ ఉన్న చోట్ల ఈ ప్రొసీజర్ ఫాలో అయి ప్రాసెస్ కంప్లీట్ చేస్తున్నాము·

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- అధ్యక్షా, మీ దృష్టికి మన జిల్లా విషయం వచ్చే ఉంటుంది. ఈ పట్టాదారు పాస్‌పుస్తకాలు లేనట్లయితే ఈ సహకార వ్యవస్థ నుంచి రైతాంగానికి లోన్స్ ఇవ్వడం జరగడంలేదు. కలెక్టరుగారిని అడిగితే, ఈ నెల 15వ తేది వరకు టైమ్ ఇవ్వడం జరిగింది. మనమంత్రిగారు 6వ తేదీ వరకు పెంచారు కాబట్టి నెలాఖరులోపు సహకార వ్యవస్థ ద్వారా రైతులకు లోన్స్ మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దీనికి, దానికి సంబంధం లేదు. వారికి కూడా క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. పట్టాదారు పాస్ పుస్తకాలు లేకపోయినా అక్కడ లోన్స్ ఇవ్వమన్నాము; జూలై నుంచి. అది కూడా కంప్లీట్ అయింది, ఇంప్లిమెంట్ చేస్తున్నాము. లోన్స్‌కు ఏ రకంగా ప్రాబ్లమ్ ఉండదు. ఆ రకంగా ఇమ్మనమని క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తామని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- యాజమాన్యపు హక్కు పత్రాన్ని రైతులకు అందించడానికి రాష్ట్ర శాసనసభ ... అప్పట్లో రెవిన్యూ మంత్రిగారు సవరణ కావాలని, రిజిస్ట్రేషను యాక్టుకు సవరణ అయితేనే తప్ప టైటిల్ కన్‌ఫర్ కాదని చెప్పడం జరిగింది. యాక్టు 9 ఆఫ్ 1994 ప్రకారం ఏ రైతుకు కూడా యాజమాన్యపు హక్కు అనేది సంక్రమించదు. అంతేకాకుండా మంత్రిగారికి బ్యాంకర్స్ నమ్మకం కలిగించవచ్చు. కాని రిటెన్‌గా ఏ బ్యాంకు కూడా ఈ చట్టానికి అనుగుణ్యంగా దీనిని టైటిల్ డీడ్‌గా గుర్తిస్తామని చెప్పలేదు. కాబట్టి మీరు వెంటనే ఆల్‌పార్టీ మీటింగు పెట్టండి. దీని గురించి మాట్లాడండి. It should be on record. No Banker is willing to ... బాబుగారూ మీరు చెబితే ఇస్తామని అనవచ్చు. వారు వ్రాతపూర్వకంగా టైటిల్ డీడ్ గుర్తిస్తామని చెప్పలేదు. కోర్టు కూడా గుర్తించని ప్రమాదం ఉంది. ప్రెసిడెంట్ అసెంట్ వచ్చినంత మాత్రాన దానికి శాంక్టిటీ వచ్చేసిందని అనుకోవద్దు అన్ని విధాలా శాంక్టిటీ రాలేదు. మీరు మీటింగు పెట్టి పరిశీలించిన తరువాత నిర్ణయించండి. లేకపోతే మొత్తం ఈ రాష్ట్రంలో ఇచ్చిన పట్టాదారు పుస్తకాలు నిరుపయోగంగా మారతాయని మంత్రిగారిని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఈ టైటిల్ డీడ్స్‌ను అన్నిటినీ బ్యాంకులు ఈక్విటబుల్ మార్ట్గేజ్ క్రింద పనికి వచ్చే విధంగానే ఒప్పుకోవడం జరిగింది. మా మీటింగులో వారు కన్‌ఫర్మేషను ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి ఫైనాన్స్ మినిస్టర్ స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగు ఎడ్రెస్ చేసే ఆనవాయితీ ఉంది. ఈ పర్పస్ కోసం పెట్టిన మీటింగులో వారు యాక్సెప్ట్ చేశారు. ఇంకా విద్యాసాగరరావుగారికి, మిత్రులకి డౌట్స్ ఉన్నాయా? సంబంధిత అధికారులను పిలుద్దాము. ఇంకా

10.10 ఉ. ఏమయినా సూచనలు చేయలంటే చేయమనండి. ఎట్టి పరిస్థితుల్లో అయిన వీలయినంత త్వరలో ఇవ్వాలని అనుకుంటున్నాము. ఈ రోజో రేపో పిలుస్తాము, వారిని రమ్మనండి, సూచనలను ఇవ్వమనండి, దానిని ఫైనలైజ్ చేద్దాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– సమావేశం ఏర్పాటు చేయమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒప్పుకున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– రైతులకు ముఖ్యమయినవి ఈ పట్టాదార్ పాస్ బుక్స్. పట్టాదార్ పాస్ బుక్స్ అంటే టైటిల్ డీడ్ అంటే రికార్డ్స్ ఆఫ్ రైట్స్ అంటే ఇవి మూడు విడివిడిగా ఉన్నట్లు భావించడం జరుగుతుంది. వాస్తవంగా ఒక పట్టాదార్ పాస్‌బుక్‌లో ఉండే ఎంట్రీస్ అన్నీ కూడా వచ్చిన టైటిల్ డీడ్స్‌గా భావించాలి. యాక్ట్ ఆఫ్ 1994 ద్వారా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా చేత అసెంట్ అయి వచ్చింది, కాబట్టి చట్ట బద్ధమయిన స్థాయి దానికి చేరుకుంది. ఒక బ్యాంకర్స్ ఎవరూ నిరాకరించడానికి వీలు లేదు, ప్రెసిడెండ్ ఆఫ్ ఇండియా అసెంట్ వచ్చిన తరువాత పట్టాదార్ పాస్‌బుక్స్‌లో చూపిన రికార్డ్స్ టైటిల్ డీడ్స్. వారికి బ్యాంకుల్లో ప్రతీచోటా యాజమాన్యం హక్కు ఉంటుంది. అసలు సమస్య ఏమంటే త్వరపడి పంపకం చేస్తున్నారు. చేయించమనండి. ఏది ఏమయి నప్పటికీ క్రింద ఉండే అధికార బృందం ఇదివరకూ ఉన్న రికార్డ్స్‌ని వ్రాస్తారు. ఇప్పుడే బోడే పూడివారు చెప్పారు. అవసరమయితే 38 ఇ క్రింద ఇనాం భూములను పట్టాలుగా మారుస్తారా లేకపోతే త్వరపడి ఇవ్వాలంటే ఎవరయితే కొనుక్కున్నారో, అతని పేరు అమ్మిన వాడి పేరు పెట్టి ఇస్తారా లేదా, వాస్తవంగా ఈనాడు పొజీషన్‌లో ఉన్నవారికి సంక్రమింప వలసిన హక్కులను మొత్తం వ్రాసి ఇస్తారా అనేది వివరించాలి.

శ్రీ ఎన్. సాంబయ్య (చిలకలూరిపేట):– ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ త్వరలోనే ఇస్తా మన్నారు. బాగానే ఉంది. రికార్డ్స్ ఆఫ్ రైట్ ఫైనలైజ్ చేయాలంటే సమయం పడుతుంది. మొట్టమొదట సర్వే జరిగి 100 సంవత్సరాలకు పైన అయ్యింది. తరువాత అరవై డెబ్బయి సంవత్సరాల తరువాత రీసర్వే జరిపారు. ఇప్పుడు వీరు చెప్పిన 30 నుండి 80 శాతం వరకూ సర్వే రాళ్ళు ఎక్కడా కనబడలేదు. అటువంటి రీసర్వే కండక్ట్ చేయకుండా ఎలా సాధ్యపడుతుంది? మళ్ళీ లిటిగేషన్స్‌కి ~~తావు ఇచ్చినట్లు ఉంటుంది కాబట్టి~~ దానిని పరిశీలించ మనండి.

శ్రీ టి. నాగేశ్వరరావు (సత్తుపల్లి):– తెలంగాణా ప్రాంతాలలో నోటిఫైడ్ ఏరియా. గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజనేతరులకు 1952 కొసరాపహానో తర్వాత రిజిస్ట్రేషన్ చేయడానికి వారికి హక్కు లేదు. క్రయవిక్రయాలు జరిగిపోయాయి. ఈ క్రయవిక్రయా లన్నీ పాత పట్టాదార్ల యాజమాన్యంలో ఉన్నాయి తప్ప తరువాత వచ్చిన ఆసాముల పేరు మీద ట్రాన్స్‌ఫర్ కాలేదు. గౌరవ మంత్రిగారు రెండు నెలల కాలం పెట్టారు. క్రింది అధి కారులకు ఇవి ఒక ఆయుధంగా పనికి వస్తుంది. గతంలో 7 సంవత్సరాలు 1989 నుండి 1995 వరకు జరిగినది ఏమిటంటే ప్రతి సంవత్సరం రెవెన్యూ మినిస్టర్ మారినప్పుడల్లా రికార్డ్స్ ఆఫ్ రైట్స్, పాస్ బుక్స్ అని రైతుల దగ్గర ఎకరానికి రూ. 1,000/– చొప్పున వసూలు చేయడం జరిగింది. ఈసారి తప్పకుండా అవుతుందనే విశ్వాసం మాకు ఉంది. ఈ రిజిస్ట్రేషన్ జరగకుండా ఉన్నందువల్ల 1952 నుండి కొసరా పహానో తరువాత జరిగిన లావాదేవీలన్నీ ఇప్పుడు యాజమాన్యంలో ఉన్న రైతుల పేర్ల మీద రావడానికి ఉందా.

దయచేసి ఈ నోటిఫైడ్ ఏరియాలో ఉన్న గిరిజనుల, గిరిజనేతరుల సమస్యను పరిష్కరించా లని కోరుతున్నాను.

శ్రీమతి పి. భారతి:– ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చే ముందు రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి కావాలి. దానికి దీనికి లింక్ గౌరవసభ్యులు ముందు చెప్పినట్లు ఈ ఆర్.వో.ఆర్. పూర్తి అయితేనే ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ ఇస్తే ప్రయోజనకరంగా ఉంటాయి. దానికిగాను ఆర్.డి.ఓ.లు చేయవలసిన పని ముందుగా చేయలేదు. ఎమ్.ఆర్.ఓ. ఆఫీస్‌లో కూడా ఈ పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చే సందర్భాల్లో మా జిల్లాలో చాలా తక్కువ సంఖ్యలో సరఫరా చేయడానికి ప్రధాన కారణం ఎకరానికి రూ. 1,000/– అడుగుతున్నారు. ఇది వాస్తవం. ఇది గౌరవ మంత్రిగారి దృష్టికి వచ్చిందా? దీనిని అరికడితే పట్టాదార్ పాస్‌బుక్స్ పొంద డానికి రైతులు ముందుకు వస్తారు. ఆర్.ఓ.ఆర్. కార్యక్రమంతో ఇది ముడిపడి ఉంది. దాని తర్వాతే ఇది ఆచరణ సాధ్యం అవుతుంది. లేకపోతే పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చినా నిరుప యోగంగా ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అలాంటిది ఏమీ లేదు. భారతిగారు చెప్పినది నా నోటీస్‌కి ఇంతవరకూ రాలేదు. ఏదయినా ఉంటే స్పష్టంగా ఇవ్వమనండి, నేను చర్య తీసు కుంటాను. గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు, సాంబయ్యగారు, నాగేశ్వరరావుగారు మాట్లాడినప్పుడు తొందరపడి చేయకుండా కరెక్ట్‌గా ప్రొసీజర్ ద్వారా చేయాలని చెప్పడం జరిగింది. అందరికీ తెలుసు. ఇంతకుముందు ఆరేడు సంవత్సరాల నుండి మాటలతో చెబు తున్నాము, ఎక్కడా కార్యక్రమాలు జరగలేదు. గుంటూరు జిల్లాలో 6,51,269 పట్టాదార్ పాస్‌బుక్స్ ఉంటే 18,445 ఇచ్చారు. జిల్లాలవారీగా సమాచారం ఉంది. కొన్ని జిల్లాలలో చాలా తక్కువగా ఇచ్చారు. కొన్ని జిల్లాల్లో ప్రాపర్‌గా ఇచ్చారు. ఏమి అయినప్పటికీ నేను ప్రొసీజర్‌ని హారియప్ చేయడం లేదు. ప్రొసీజర్ డివియేట్ కమ్మని ఏ అధికారిని కోరడం లేదు. ఈ ప్రొసీజర్ అంతా అవలంభించాలి. ఇది ఇంకో ఒకటి రెండు నెలలయినా బాధ లేదు. ప్రొసీజర్ కోసం కాలయాపన చేస్తూ వేరేపని మీద డైవర్ట్ చేసి దీనిని అశ్రద్ధ చేయడం జరిగింది. అందుకే టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టాను. జాయింట్ కలెక్టర్స్, డెప్యూటీ కలెక్టర్స్ వచ్చారు. వారితో ఇంటరాక్ట్ అవుతాను. ప్రతిపక్ష సభ్యులందరినీ పిలుస్తాను. మా అధికారులను పిలుస్తాను. సూచనలు చేయమనండి. అవన్నింటినీ పరిశీలించిన తరువాత ఎలా చేయాలో ఆ విధంగా చేయడానికి అవకాశం ఉంటుందని తెలియ జేస్తున్నాను.

## చేనేత కార్మికుల నిరుద్యోగం

230–

*562–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, జె. వెంకయ్య, కె. రాములు (భద్రాచలం), కె. బొజ్జి, ఎం. కాశిరెడ్డి (కనిగిరి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నూలు, రంగులు, రసాయనాల ధరలు పెరిగినందువల్ల చేనేత కార్మికులు నిరుద్యోగులుగా మారిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వారు తిరిగి మగ్గాలమీద పని చేయునట్లు చేయుటకై తీసుకో దలచిన చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున సర్వేసులు మరియు న్యాయశాఖామంత్రి (శ్రీ టి. సీతా రాం):- (అ మరియు ఆ) గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు చేనేత పనివారికి నూలు సబ్సిడీ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 32.50 లక్షల కిలోల నూలు కేటా యించారు. ఆ కేటాయింపును తగ్గించి ప్రస్తుతం 18 లక్షల కిలోలు మాత్రమే కేటా యించారు. అందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆప్కో ద్వారా 1,401 లక్షల కిలోల నూలు చేనేత పనివారికి పంపిణీ చేయడం జరిగింది. దీనివల్ల నూలు ధర కిలో ఒక్కంటికి రూ. 15/- తగ్గింపు జరిగింది. నూలు ధర పెరగడం వల్ల కార్మికులలో నిరుద్యోగ సమస్య ప్రధానంగా ఉత్పన్నం కావడం జరిగింది. దీనిమీద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమి చేయాలో విధానపరమయిన నిర్ణయాన్ని పరిశీలిస్తోంది. త్వరలోనే చేయడం జరుగు తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు ఏదో కొద్దిగా నూలు కేంద్రప్రభుత్వం సబ్సిడీ రేటు మీద సప్లయి చేసిందని చెప్పారు. ఈ సమస్య తీవ్రత గుర్తించినట్లు లేరు. ఆప్కో దగ్గర రూ. 60 కోట్లు విలువ గల బట్ట నిలువ ఉంది. సొసైటీల దగ్గర ఆప్కో వారు కొనకుండా ఉన్నారు. అదొక రూ. 30 కోట్ల విలువ గల బట్ట. ఇదీ కాక సొసైటీల దగ్గర కొని డబ్బు చెల్లించనిది రూ. 30 కోట్లు. ఇది 9 నెలలకు పైన అయ్యింది. సొసైటీలకు పని చెప్పకుండా ఉన్నందున వారంతా ఊరికే ఉన్నారు. క్యాష్ క్రెడిట్ ద్వారా ఎంతయితే తెచ్చుకున్నారో అంతకన్నా ఎక్కువే వీరికి అయ్యింది. ఇంక వారి దగ్గర డబ్బు లేదు. మొత్తం ఒక డెడ్‌లాక్‌గా తయారయింది. ఇక ఆకలిచావులు సంభవించడమే తరువాయి అనే పరిస్థితిలో ఉంది. సమస్య ఇంత తీవ్రంగా ఉంది. కాబట్టి ఆప్కోవారి నుండి బట్ట కొనడానికి ఏమి ఏర్పాట్లు చేస్తారు? ఆప్కో డబ్బులు ఇప్పించడానికి ఏమి ప్రయత్నాలు చేస్తారు? అదేవిధంగా సొసైటీల దగ్గర ఉన్న నూలును తిరిగి ఆప్కో కొన డానికి ఏమయినా ప్రయత్నాలు చేస్తారా? సహకార రంగంలో లక్షల మంది కార్మికులు ఉన్నారు. వారికి 10 శాతం పనినే చెబుతున్నారు. 90 శాతం పని లేదు. బ్యాంకర్స్‌తో మాట్లాడి వర్కింగ్ క్యాపిటల్ పేరుతో మగ్గానికి రూ. 5,000/- లు ఏర్పాటు చేసే విధంగా అయితే బాగుంటుంది, అలా చేస్తారా చెప్పమనండి. మీరు ఇచ్చే సబ్సిడీ నూలు ఒక మగ్గానికి సహకారరంగంలో ఉన్నవారికి ఇస్తారా లేనివారికి ఇస్తారా లేక అందరికీ ఇస్తారా, ఇస్తే ఎన్ని కిలోలు ఒక మగ్గానికి ఇస్తారు?

శ్రీ టి. సీతారాం:- గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పారు. వారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఎప్పుడయితే కేంద్రప్రభుత్వం తగ్గింపు చేయడం జరిగిందో దాని మీద మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మొత్తం సర్వే రిపోర్ట్ తెమ్మనమని చెప్పడం

10.20 ఉ. జరిగింది. ఆ సర్వే రిపోర్ట్‌లో ఇవేకాకుండా వారిని అథర్‌వైజ్‌గా ఆదుకోవడానికి స్కీమ్స్ యింప్లిమెంటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది. నాబార్డ్ దగ్గర నుంచి అదనపు క్యాష్ క్రెడిట్ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. వారితో ఇంతకు ముందు ఒకసారి డిస్కస్ చేశామని కూడా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ఇప్పుడు సొసైటీలో ఉన్న సభ్యులే కాకుండా కోఆపరేటి సొసైటీలో లేని వారికి కూడా సహాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీనికి పూర్తిగా ఒక పాలసీని ఏర్పాటు చేయబోతున్నాము. ఇది ఏర్పాటు చేసిన వెంటనే గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ రోజు మనకు ప్రభుత్వం నుంచి 5 కోట్ల రూపాయలు ఎం.డి.ఎ. బకాయిలు ముందే విడుదల చేయాలని ఆలోచిస్తున్నాము. ఆప్కోస్ వారు ఒక రిప్రజంటేషన్ ఆర్థిక మరియు రెవిన్యూ శాఖ మంత్రిగారిని కలిసి అందచేశారు. వారు మమ్ములను కూడా కలవడం జరిగింది. దీనిపైన ప్రభుత్వం ఇమ్మీడియట్‌గా ఒక యిండివిడ్యువల్‌గా లూమ్‌కి ఇంత ఇవ్వాలని ఆలోచన చేయడం జరుగుతోంది. ఎంత అన్నది ఆర్థిక మంత్రితో చర్చించిన తరువాత ఆ డబ్బుని రిలీజ్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నేను అడిగిన ప్రశ్న 60 కోట్ల రూపాయల బట్ట ఆప్కో వారి దగ్గర ఉంది. దానిని ఏమి చేస్తారు? సొసైటీల వారి దగ్గర దాదాపు 30 కోట్ల రూపాయల బట్ట ఉంది. సొసైటీ దగ్గర కొన్న దానికి ఆప్కో వారు 30 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇవి రెండు వేరు వేరు ప్రశ్నలు. ఈ నిలువ ఉన్న మేరకు బ్యాంకుల నుంచి అప్పు ఇప్పిస్తే బాగుంటుంది. తిరిగి పని సాగుతుంది. ఈ విషయంలో ఏమి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, సొసైటీ వారి దగ్గర ఉన్న క్లాత్ తీసుకోవడానికి ఏ విధంగా చేస్తే బాగుంటుందని ఆప్కో మరియు ఆప్కెక్స్ ఎం.డి.లతో చర్చించడం జరిగింది. మొత్తం క్లాత్ అంతా తీసుకొని ప్రభుత్వం ఒక విధానాన్ని నిర్ణయించి దానిపైన ఏలాంటి నష్టము జరుగకుండా కొంత డబ్బు వారికి ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మంత్రిగారు మాట్లాడడం జరిగింది. ఈ విషయం ముఖ్యమంత్రిగారు కూడా పరిశీలిస్తున్నారు. దీని పైన ఏ నిర్ణయం తీసుకొంటామో త్వరలో తెలియజేస్తాము. ఈ సమస్యను పరిష్కరిస్తాము. ఎట్టి పరిస్థితులలోనూ చేనేత కార్మికులు ఆకలి చావులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకొంటుంది. ప్రభుత్వం అన్ని విధాల వారికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. వారి దగ్గర ఉన్న క్లాత్ ఏ విధంగా ఉపయోగించాలా అని అడగడం జరిగింది. అదేవిధంగా జిల్లాల కలెక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఎంత వరకు స్టాక్ ఉంది? ఆ స్టాక్ విలువల గురించి ఏ.డి.గార్ని కూడా సమాచారం కోరడం జరిగింది. క్లాత్ ఎట్టి పరిస్థితులలోనూ దుర్వినియోగం జరుగదు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను.

## అధిక వాయువేగ రికార్డర్

75–

*433–శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):– పంచాయితీ రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) కృష్ణాజిల్లా, మచిలీపట్నం వద్ద గంటకు 200 కి.మీ.కి పైగా ఉండే తుఫాను వాయువేగాన్ని తట్టుకొని నిలబడగల అధిక వాయువేగ రికార్డర్‌ను నెలకొల్పనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఇందునిమిత్తం ఏవైనా నిధులను కేటాయించారా;

(ఇ) దానిని ఎప్పటిలోగా నెలకొల్పే అవకాశం కలదు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– (అ) అవునండీ. కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ వాతావరణ శాఖ వారు మచిలీపట్నంలోని తుఫాను ఆచూకీ రాడార్ కేంద్రానికి చెందిన అబ్జర్వేటరీ స్థలంలో హై విండ్ స్పీడ్ రికార్డర్‌ను 20–3–1995 తేదీన ఇది వరకే నెలకొల్పడం జరిగింది. ఇది గంటకు 332 కి.మీ.ల వరకు అంటే గంటకు 180 నాటికల్ మైళ్ళ వరకు వుండగల గాలి వేగాన్ని రికార్డు చేయగలుగుతుంది.

(ఆ) లేదండీ. ఈ కార్య నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి నిధులను కేటాయించలేదు. దీనికి సంబంధించిన వ్యయాన్ని భారతీయ వాతావరణ శాఖ భరించింది.

(ఇ) భారతీయ వాతావరణ శాఖ 20–3–1995 తేదీన ఇదివరకే దీనిని నెలకొల్పింది. సదరు శాఖ పరికరాలను జర్మనీ నుండి దిగుమతి చేసుకుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది ఆల్‌రెడీ ఇన్‌స్టాల్ చేశారు అని చెప్పారు. అయితే ఈ యిన్‌స్ట్రుమెంటునే నెలకొల్పింది ఎవరు? దీనికి అయిన ఖర్చు ఎంత? దీనిన్ ఎక్కడ నుంచి తెప్పించారు?

రెండవది, ఇటువంటి హై విండ్ స్పీడ్ రికార్డర్ ఈస్టరన్ కోస్ట్‌లో ఎన్ని ఉన్నాయి? మన రాష్ట్రములో ఎన్ని ఉన్నాయి?

మూడవది, వెస్ట్రన్ కోస్ట్‌లో ఎన్ని ఉన్నాయి. తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, నేను ఇంతకు ముందే సమాధానంలో చెప్పాను. హై విండ్ స్పీడ్ రికార్డర్లు ఇది సైక్లోన్ వార్నింగ్ రిసెర్చ్ స్టేషన్ వారు ఇండియా మెటీరియోలాజికల్ డిపార్ట్‌మెంటు వారు దీనిని ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. దీని వ్యయం మూడు లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల నలభై రూపాయల ఈస్ట్

కోస్ట్‌లో కలకత్తా, పరదీప్ ఒరిస్సా, విశాఖపట్టణం ఆంధ్రప్రదేశ్, మచిలీపట్టణం, ఆంధ్ర ప్రదేశ్, మద్రాస్, తమిళనాడు, కరేకల్, పాండిచ్చేరి మొత్తం 6 రికార్డర్లు ఉన్నాయి. వెస్ట్ కోస్ట్‌లో ఎక్కడా లేవు. అక్కడ పెద్దగా సైక్లోన్స్ రావు అని తెలియజేస్తున్నాను.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 230–ఎ (550–బి):– సర్వశ్రీ జె. వెంకట అప్పారావు, ఎన్. మూలారెడ్డి:– గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకార శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) కాకినాడలోని సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్‌లో మునుపటి ప్రెసిడెంటు, జనరలు మేనేజరు పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారనే విషయాన్ని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చిన మాట నిజమేనా?

(ఆ) అయితే, వారు పాల్పడిన ఆర్థికపరమైన అక్రమాలేమిటి?

(ఇ) మునుపటి ప్రెసిడెంటు, జనరలు మేనేజరులపై తీసుకున్న చర్య ఏమిటి?

(ఈ) ఈ బ్యాంకు మునుపటి ప్రెసిడెంటు, కేవలం 8.00 ఎకరాల భూమి పూచీపై కాకినాడ ప్రింపు హాచరీస్‌కు రూ. 1.00 కోటిని రుణంగా మంజూరు చేసిన విషయం కూడా నిజమేనా?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, సహకార శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్):– (అ) అవునండీ.

(ఆ) విచారణ నివేదిక అందిన మీదట మునుపటి ప్రెసిడెంటు, జనరలు మేనేజరు పాల్పడిన ఆర్థికపరమైన అక్రమాల గురించి తెలుస్తుంది.

(ఇ) 1992 నుండి 1995 వరకు గల కాలంలో కాకినాడలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ యొక్క ఏర్పాటు, పనితీరు, ఆర్థిక పరిస్థితులపై శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్, మరో 9 మంది శాసనసభ్యుల నుండి 10.4.1995 తేదీ గల విజ్ఞాపన పత్రం అందింది. అందుమీదట, సహకార శాఖ కమీషనరు, సహకార సంఘాల రిజిస్ట్రారు 19.4.1995 తేదీగల తమ ప్రొసీడింగులు ఆర్‌సి.నెం. 20940/95–సి4లో ఆ శాసనసభ్యులు చేసిన ఆరోపణలకు సంబంధించిన పరిశీలనాంశాలతో, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణ జరపవలసిందిగా ఉత్తరువు చేశారు. సదరు విచారణను నిర్వహించేందుకు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ కమీషనరు, సహకార సంఘాల రిజిస్ట్రారు కార్యాలయంలోని నిఘా విభాగపు జాయింట్ రిజిస్ట్రారుకు అధికారమివ్వడమయింది.

నిఘా విభాగం జాయింట్ రిజిస్ట్రారు నుండి విచారణ నివేదిక అందిన మీదట ఆ విచారణ అధికారి కనుగొన్న విషయాలననుసరించి, చర్య తీసుకోవడం జరుగుతుంది.

(ఈ) కాకినాడ ష్రింప్ హాచరీస్‌కు 7.80 ఎకరాల భూమి రూ. 1.20 లక్షల ఫిక్సిడు డిపాజిట్లు మరియు రూ. 1,03,500/- సగటు విలువగల దాదాపు 345 చదరపు గజాల ఇంటి స్థలం పూచీపై రూ. 78,94,500/- ల మొత్తాన్ని మంజూరు చేయడ మయింది. విచారణ నివేదిక అందిన తరువాత మాత్రమే 7.80 ఎకరాల విస్తీర్ణం గల భూమి వాస్తవ విలువ వెల్లడి కాగలదు.

10.30 ఉ. శ్రీ జె. వెంకట అప్పారావు (జగ్గంపేట):- అధ్యక్షా, ఈ కాకినాడ సహకార కేంద్రబ్యాంకులో కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది. కనుక దీనిని రిజిస్ట్రారుతో ఎంక్వయిరీ చేయించడమే కాకుండా సభాసంఘాన్ని వేసి పూర్తిగా దర్యాప్తు చేయించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవెందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఎంక్వయిరీ వేయించ మని అడిగారు. నాకు రిప్రజెంటేషను యిచ్చారు. నేను ఈ విషయం కమీషనరుగారితో చెప్పాను. దానికనుగుణంగానే ఆడిట్ రిపోర్టు కూడా వచ్చింది. 1992-93 లో వారు ఒక డీజిల్ కారు పర్మిషను లేకుండా కొనుక్కొని దానిని ఏర్‌కండీషనింగు చేయించుకున్నారు. ఫర్నీచరు కొరకు 43 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. అలాగే ఛాంబర్‌లో ఇంటీరియం డెకొరేషన్ కొరకు 73 వేల రూపాయాలు ఖర్చు పెట్టారు. అలాగే పర్మిషను లేకుండా రిపేర్స్ చేపట్టారు.

(అధికార పార్టీ సభ్యులు సభాకమిటీని వేయవలసిందిగా కోరుతూ సభకు
కొంత సేపు అంతరాయం కల్పించారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అలాగే 1993-94లో 27 లక్షల 73 వేల 289 రూపాయల విలువైన ఫర్నీచరును కొన్నారు. అలాగే 4 లక్షల 42 వేల రూపాయలను ఇన్‌సెంటివ్ పేరుతో డ్రా చేశారు. 18 వెహికిల్స్ అవసరం వుంటే, 54 వెహికిల్స్ వితౌట్ పర్మిషను పెట్టుకున్నారు. ఈ విధంగా మొత్తం మీద పెద్ద ఎత్తున మిస్‌ప్రాప్రియేషన్ జరిగింది. వాస్తవాలు ఆడిట్ రిపోర్టులో వెల్లడి అయినాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్ష,

(అంతరాయం)

Mr. Speaker:- It is concerned with every Member.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– శాసనసభ్యులు యిచ్చిన విజ్ఞాపన పత్రంపై విచారణ జరపించబడింది 51వ సెక్షను క్రింద విచారణ జరిపించవలసిందిగా జాయింట్ రిజిస్ట్రారును ఆదేశించారు. వారి నుండి విచారన నివేదిక వచ్చింది. అందులో స్పష్టంగా అవినీతి వుందని తేలిపోయింది. మరి దానిని ఆధారంగా చేసుకుని మీరు యిప్పుడు ఒక ప్రకటన చేశారు. మరి దుర్వినియోగం జరిగిందని స్పష్టగా వున్నప్పుడు ఒక సభా సంఘాన్ని వేయండి. లేదా సి.బి.సి ఐ.డి ఎంక్వయిరీ వేసి వెంటనే అరెస్టు చేయించండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):– అధ్యక్షా లక్షలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అయిందని శాసనసభలో మంత్రిగారు ప్రకటించారు. అనేక వివరాలు మా దగ్గర వున్నాయి. ఆధారాలున్నాయి. మేము రుజువు చేస్తాము. ఈ విధంగా సెంట్రల్ బ్యాంక్ నిధులను కొల్లగొట్టడం ద్వారా రైతులు నష్టపోవడాన్ని మీరు గమనించాలి. కనుక సభా సంఘాన్ని వేసి యిటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరుగకుండా చేయండి. లేకపోతే సి.బి.సి.ఐ.డి ద్వారా ఎంక్వయిరీ చేయించండి. డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ అయితే న్యాయం జరుగదు. దొంగలు తప్పించుకోవడం తథ్యం. ఇది క్షమించరాని నేరం.

శ్రీ డి. బాస్కర రామారావు (పెద్దాపురం):– అధ్యక్షా, కాకినాడ సహకార బ్యాంకులో చాలా విపరీతమైన కుంభకోణం జరిగింది. అధికారులు నిధుల దుర్వినియోగం చేశారు. లక్షలాది రూపాయల ప్రజాధనం కొల్లగొట్టబడింది. మరి ఈలాంటి పరిస్థితుల్లో తప్పనిసరిగా సభా సంఘాన్ని వేసి ఎంక్వయిరీ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. సత్యలింగ నాయకర్ (సంపర):– అధ్యక్షా, ఈ కాకినాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మోహన్ గాంధీగారు, జనరల్ మేనేజర్ రాఘవులుగారు కలసి ఫండ్స్ దుర్వినియోగపరచినట్లు మంత్రివర్యులకు మేము యిచ్చిన వివరాలు వాస్తవమైనవి. అయితే ఇందులో శ్రీంపు హ్యాచరీస్ అన్న పేరుతో బినామీల పేర లోన్స్ డ్రా చేశారు. అందుకుగాను అప్పటి ప్రెసిడెంట్ కేవలం 8 ఎకరాల భూమి సెక్యూరిటీగా యిచ్చారు. దానికి ఒక కోటి రూపాయల రుణం మంజూరు చేశారు. ఇందులో చాలా అక్రమాలు జరిగాయి. అంతేగాకుండా తమ్ముడి వివాహం కోసం అతడు కార్లను ఉపయోగించుకోవడం జరిగింది. ప్రైమరీ అగ్రికల్చర్ కోసం 100 శాతం డబ్బు కలెక్టు చేశారు. హైదరాబాద్‌లోని ఫసలే అనే కంపెనీ బీరువాలు సప్లై చేశారు. నిజానికి దాని విలువ 1500 రూపాయలు కానీ వీరు దానికి 5 వేల రూపాయలంటూ సర్టిఫికేట్స్ సృష్టించారు. అక్కడ నిధుల దుర్వినియోగం జరిగినట్లు మంత్రివర్యులు ప్రకటించారు. 51వ సెక్షను క్రింద ఎంక్వయిరీ చేయమన్నారు. అయితే వాస్తవాలు బయటికి రావాలంటే చాలా టైము పడుతుంది. కనుక దీని పై హౌస్ కమిటీ వేయండి.

(అంతరాయం)

Mr. Speaker:- Let him say.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- అధ్యక్షా, ఇందులో ఖచ్చితంగా లక్షలాది రూపాయల దుర్వినియోగం విచ్చలవిడిగా జరిగినట్లు స్పష్టం అవుతోంది. నూటికి నూరు పాళ్ళు దుర్వినియోగం జరిగినట్లుగా తెలుస్తున్నది. మరి హౌస్ కమిటీ వేయండి. అయితే వారు నూటికి నూరు పాళ్ళు హౌస్ కమిటీ వేస్తారనే నమ్మకం నాకుంది. కాకపోతే అందరిచేతా అడిగించుకోవాలనుకుంటున్నట్లున్నారు. కనుక ఆలస్యం చేయకుండా హౌస్ కమిటీ వేయండి. వేరే ప్రొసీడింగ్స్‌లోకి వెళ్ళవద్దు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు.- అధ్యక్షా, ఈ సహకార సంఘ అధ్యక్షుని చిత్రవిచిత్ర మైన లీలలు చాలా వున్నాయి. అవన్నీ మంత్రిగారు బయటపెట్టలేదు. లోన్స్ వసూలు చేయ డానికి కారు తీసుకున్నారు. దానికి 54 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. అద్దె 38 వేల రూపాయలు, మేయిన్‌టెనెన్స్ కొరకు 76 వేల రూపాయలు, యింకా మరమ్మత్తులవీ అంటూ ఎంతో ఖర్చు చేశారు. వాటిని మంత్రిగారు ప్రకటించలేదు. రిపోర్టులో వారు నిందితులని అంగీకరించడం జరిగింది కనుక ఏ విధమైన మినహాయింపు లేకుండా వారిని శిక్షించాలన్నా, యింకా వారు చేసిన అవకతవకలు బయటికి రావాలన్నా సభా సంఘాన్ని వేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- Let him say. If you are not satisfied, I will give you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, వారు ఈ హేచరీస్‌కు ఎవరిపేర్ల మీద లోన్స్ 78 లక్షలు అడిగారో; వారు అందుకు ష్యూరిటీగా 8 ఎకరాల భూమి (పొలం) చూపడం జరిగింది.

(అంతరాయం)

Mr. Speaker:- It is a simple demand. Are you agreeable for the House Committee?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ హౌస్ కమిటీని వేయ వలసిందిగా కోరుతున్నారు. కనుక ఈ ప్రభుత్వం తప్పనిసరిగా హౌస్ కమిటీని వేస్తుంది. అందులో అన్ని జిల్లాలకు చెందిన అన్ని డి.సి.సి.బి.లు వుంటాయి.

Mr. Speaker:- O.K. House Committee will be constituted on all the DCCBs. in the State.

10.40 ఉ. స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 230–బి (547–ఎన్):– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, వంకా సత్యనారాయణ, కె. సుబ్బరాజు, సిహెచ్. రాజేశ్వరరావు, సి. విఠల్‌రెడ్డి:– గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, సంపూర్ణ మద్య నిషేధం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) కేంద్రప్రభుత్వం రంగం క్రింద ఉన్నటువంటి హైదరాబాదులోని హిందుస్థాన్ ఏరో నాటికల్ లిమిటెడుకు చెందిన ఉద్యోగుల సహకార సంఘంలో దాదాపు రూ. 70 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) సదరు హిందుస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడు ఉద్యోగుల సహకార సంఘపు నకిలీ వాటాదారుల పేర్లతో రాష్ట్ర సహకార ఆడిటర్లు కమ్మక్కు అవడంతో సదరు మొత్తాన్ని దుర్వినియోగం చేసిన మాట నిజమేనా?

(ఇ) అయితే, అందుకు బాధ్యులయిన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి? సదరు మొత్తం రాబట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(ఈ) హిందుస్థాన్ ఏరోనాటికల్ ఉద్యోగుల సహకారసంఘం నుండి 2.3.1995 తేదీన ఈ విషయమై సహకార శాఖ మంత్రిగారికి ఏదైనా విన్నపం అందిందా?

(ఉ) అయితే, దీనిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– (అ) అవునండీ.

(ఆ) శాఖీయ ఆడిటరు, సంఘపు అకౌంట్లు ఆడిటును నిర్వహించేటప్పుడు, నిధుల దుర్వినియోగం జరిగినట్లు కనుగొనలేదు.

(ఇ) సదరు మొత్తాలను రాబట్టేందుకై దోషులపై 22.8.1994 తేదీన సర్‌చార్జి ఉత్తరువులను జారీ చేయడం జరిగింది. షరతుపై జప్తు చేసిన ఆస్తులను వేలంవేసి, సదరు పైకాలను రాబట్టేందుకు ఒక సెల్ ఆఫీసరును నియమించడమయింది. క్రిమినల్ చర్య తీసుకొనెందుకు బాలానగర్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.

(ఈ) లేదండీ.

(ఉ) ఈ ప్రశ్నకు తావులేదు.

10.40 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రూ. 70 లక్షలు దుర్వినియోగం జరిగిందా అంటే అవునండీ అన్నారు, బి. సమాధానంగా శాఖ అధికారి, ఆడిటర్స్, సహకారసంఘం

నడిపేవాళ్ళతో కుమ్మక్కు అయ్యారా అని అడిగితే కనుగొనలేదు అన్నారు· రూ· 70 లక్షలు ఆడిట్ టైమ్‌లో కనుగొనలేదు అంటే వాళ్ళు వేళ్ళు కొల్యూడ్ అయినారనేది మాకున్న సమాచారం· మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాము· క్రిమినల్‌పై చర్య తీసుకోడానికి ఇనీషియేట్ చేశారా, ఎప్పుడు దుర్వినియోగం జరిగింది? ఎప్పుడు చర్యలు తీసుకున్నారు? Has anybody been taken into custody?

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఆడిటర్ వారితో కొల్యూడ్ అయినాడు అనేది వారి ప్రశ్న· రిపోర్టులో చూస్తే ఆడిటర్ కనుక్కోలేదు· ఖచ్చితంగా ఆడిటర్‌కు తెలియకుండా జరిగిందని అనుకోవడం లేదు· ఆడిటర్ మీద తప్పకుండా చర్య తీసుకోవాలని ఆదేశించడం జరిగింది· పెద్ద మొత్తం దుర్వినియోగం జరిగింది కనుక వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది· 1986లో ఇది జరిగినప్పటికీ, 1992 లో డిటెక్షన్ జరిగింది· అప్పటి నుండి ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు· తరువాత మేము దీనిపై క్రిమినల్ యాక్షన్ తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– క్రిమినల్ కేసు పెడితే ఎవరినయినా కస్టడీలోకి తీసుకున్నారా?

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఈ క్రిమినల్ కేసు మొన్ననే పెట్టడం జరిగింది· దీనిపైన ఇమీడియట్‌గా చర్య తీసుకోవడం జరిగింది· నేను గౌరవ శాసన సభ్యులతో మనవిచేసేది తప్పకుండా పర్సనల్ ఇంటరెస్ట్ తీసుకొని చర్య తీసుకోవడం జరుగుతుంది· చాలా మిస్‌ప్రాప్రియేషన్ జరిగింది· తప్పనిసరిగా I will inform the House the latest developments.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, మూడు వేల మంది కార్మికులు ఇందులో సభ్యులుగా వున్నారు· వాళ్ళు కష్టపడి చెమటోడ్చిన డబ్బు ఇందులో పెట్టుబడి పెట్టారు ఎంక్వయిరీలో రసీదు పుస్తకాలు దొరకలేదు· దొంగతనం జరిగింది· పోలీసువారికి రిఫర్ చేశాము అంటున్నారు· ఎవరినీ అరెస్టు చేయలేదు· దీనిని సిబిసిఐడి ఎంక్వయిరీకి అప్పగించాలి· ఇటువంటివి జరగకుండా హౌస్ కమిటీ వేయాలి· సభాకమిటీ వేయడం ద్వారా అరికట్టడానికి వీలుపడుతుంది· ఇందులో కష్టజీవుల సొమ్ము దుర్వినియోగం జరిగింది కాబట్టి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి· దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, ఇందులో 44 లక్షల 48 వేల 159 రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు వచ్చింది· డిపార్ట్‌మెంట్‌వారు ఇనీషియేట్ తీసుకొని రికార్డులు కాలిపోయినవి అని చెప్పడం జరుగుతోంది· ఇవి కూడా కంప్యూటర్ రికార్డుల ఆధారం చేసుకొని ఫైల్ బిల్డప్ చేస్తున్నాము· పోలీసులకు హ్యాండోవర్ చేస్తున్నాము· కేసు పకడ్‌బందీగా చేయాలనే ఉద్దేశ్యంతో కొంత కాలయాపన జరిగింది· వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, రికార్డ్సు కాలిపో యినట్లు మంత్రిగారు ఒప్పు కున్నారు. ఎవరు కాలబెట్టారు? దేవుడు కాలబెట్టాడా? ఎవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయినారో వేరే కాలబెట్టారు. ఏ ఆధారంతో రూ. 40 లక్షలు అని తేలింది. కాబట్టి మంత్రిగారు ఇప్పుడు ఒక సభాకమిటీ వేశారు. ఆ కమిటీకే దీనిని కూడా ఇన్‌వాల్వ్ చేసి అప్పగిస్తే అది విచారణ చేస్తుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, చాలా పెద్ద దుర్వినియోగం జరిగింది. కంప్యూటర్‌లో వున్న ఆధారాల ద్వారా ఫ్రొసీడ్ అయినాము. రికార్డులు కూడా పెట్టాము. గౌరవ శాసనసభ్యులు అడిగేది నేను ఇంతకుముందు వేసిన సభాసంఘం పర్వ్యూలోకి దీనిని తీసుకురావడానికి నాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker:- It will be referred to the same House Committee.

---

శ్రీ ఎం. కొదండరెడ్డి:- అధ్యక్షా, ఇది 1994 ఆగష్టులో తెలిన కేసు. దానిపైన మంత్రిగారు అన్నారు దానిని కూడా కమిటీలో కలుపుతామని అన్నారు. అన్ని విషయాలు బయటకు రావాలి. దాచిపెడితే బాగాలేదు. కార్మికులకు అన్యాయం జరుగుతుంది. కొన్ని వేల మందికి అన్యాయం చేశారు. దీనివెనక పెద్ద ముఠా పని చేస్తున్నది. సభా సంఘానికి ఒప్పుకున్నారు. చాలా సంతోషం. కానీ దోషులను పట్టుకోడానికి ప్రయత్నం చేయకుండా బాలానగర్‌లో క్రిమినల్ కేసు పెట్టామని అన్నారు. ఎప్పుడు కేసు పెట్టారు. ఎవరి మీద పెట్టారు. ఈ అసోసియేషన్ ఎవరు నడుపుతున్నారు? ఈ సహకార సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధించింది. ఆయా కార్మికుల యూనియన్స్ వుంటాయి. సహకార సంఘాలు వుంటాయి. దీనికి ఏ రాజకీయపార్టీ నాయకత్వం వహిస్తుందో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, నేను రాజకీయపార్టీల గురించి చెప్పదలచు లేదు. నేను మిస్‌ప్రాప్రియేషన్ గురించి చెబుతున్నాను. ఇది జరిగింది వాస్తవం. మరి కొదండరెడ్డిగారు 1992 నుంచి చెప్పినా పట్టించుకోవడం లేదు. అంటున్నారు. We enquired. మేము క్రిమినల్ కేసు పెట్టాము. ఇది 92 నుండి జరుగుతోంది. అయినా గత ప్రభుత్వం ఎన్నిసార్లు చెప్పినా యాక్షన్ తీసుకోలేదు. మొట్టమొదటిగా మేము ప్రొసీడ్ అయినాము. ఇందులో ఎవరు ఇన్‌వాల్వ్ అయినా వదిలిపెట్టేది లేదు. తప్పకుండా క్రిమినల్ యాక్షన్ తీసుకుంటాను.

## సభా కార్యక్రమము

శ్రీ ఎం. కోదండరెడ్డి:- స్పీకర్‌సర్, ఏప్రిల్ 19న నిజామాబాద్‌కు సంబంధించిన వ్యవహారంలో ఒక ప్రశ్న వచ్చింది. దానిపైన చర్చ కూడా జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగారు ఈ చర్చ జరిగినప్పుడు ఈ హౌసులోనే వున్నారు. వారు స్పందించి అన్నారు. ఈ వ్యవహారంలో మంచి లాయరును పెట్టి ఎడ్వకేట్ జనరల్‌కు సంబంధం

లేకుండా ఈ వ్యవహారం చూచి ఇందులో ఏ మాత్రం కూడా అక్రమాలు జరగకుండా ఈ ప్రభుత్వ భూమి కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అన్నారు· మేము అప్పుడే అన్నాము· ఈ వ్యవహారం నేరుకార్చడానికి, ఈ భూమిపరుల స్వాధీనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు అన్నప్పుడు, ఎడ్వకేట్ జనరల్ కూడా ఈ కేసులో న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పడం జరిగింది· మా వద్ద ఖచ్చితమయిన ఆధారం ఉంది· దీని విషయంలో చెప్పదలచుకున్నాము అని నిక్కచ్చిగా చెప్పడం జరిగింది·
10·50 ఉ· ఆనాడు ముఖ్యమంత్రిగారు సుప్రీం కోర్టులో స్పెషల్ ఎడ్వకేటీని కూడా పెట్టి వాదించుతామని అన్నారు· మాకు కూడా నమ్మకం కలిగింది· ముఖ్య మంత్రిగారు చాలా ఖచ్చితంగా వున్నారని అనుకొన్నాము· మేము ఆనాడు ఏ ఆరోపణలైతే చేశామో, మాకానాడు ఏ అనుమానాలు కలిగాయో ఆ అనుమానాలు ఇప్పుడు నిజమయ్యాయి· ఈ ప్రభుత్వము లీజ్ హక్కుదార్లకు సంబంధించిన ఒక కేసు సుప్రీం కోర్టు ముందు పెట్టింది· దాని విషయంలో సుప్రీం కోర్టు డివిజన్ బెంచి స్పష్టంగా ఏమన్నదంటే, అందులో సరియైన సమాచారం లేదని, ప్రభుత్వము తప్పుతోవ పట్టించే విధంగా లిస్టు పెట్టిందని స్పష్టంగా ప్రభుత్వాన్ని మందలించింది· అందువల్ల ఎవరినైతే ఎడ్వకేట్‌ను ~~ఎంగేజ్~~ చేశారో వారు కోర్టుకు రాకుండా తప్పించుకొన్నారు· ఆనాడు కూడా నేను స్పష్టంగా చెప్పగా, ముద్దు కృష్ణమనాయుడుగారు సభలో వుండి సమాధానము చెప్పారు· ఏమనంటే, కోదండరెడ్డిగారికి లెక్కలు తెలియవని అన్నారు· ఇందులో చాలా పెద్ద మొత్తములో డబ్బులు చేతులు మారాయి· మేము చెప్పింది వాస్తవము· ఆనాడు మేము ప్రూవ్ చేస్తామని కూడా ఈ సభలో చెప్పాము· ముఖ్యమంత్రిగారు ఆనాడు ఒప్పుకొన్నారు, నా ఛాంబర్‌కు రమ్మని అన్నారు· మేము డేట్, టైం చెప్పమని అన్నాము· కానీ ఈ రోజు వరకు సుప్రీం కోర్టు మందలించే వరకు మమ్ములను పిలిపించలేదు· ఇందులో వాస్తవాలను మేము చెప్పదలచుకొన్నాము· ప్రభుత్వ భూమిని రక్షించుకొనే విషయంలో వాస్తవాలను చెప్పాలనుకుంటే, ఇంతవరకు ముఖ్యమంత్రిగారు మాతో సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు· సుప్రీం కోర్టు మేము చేసిన ఆరోపణల ప్రకారం కొన్ని తప్పులు పట్టుకొన్నది· ఇంత పెద్ద ప్రభుత్వ ఆస్తిపరులకు దక్కే అవకాశం వుంటే, మేము చేసిన ఆరోపణలు నిజమని సుప్రీం కోర్టు తేల్చి, మొప్పై మరకలు పెట్టింది· మీటింగు తన ఛాంబరులో ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రిగారు ఆనాడు సభలో వాగ్దానము చేశారు· వారు ఛాలెంజ్ కూడా చేశారు సభలో, చాలా పౌరుషంగా చెప్పారు· ఇందులో తప్పులు జరిగాయని సుప్రీం కోర్టు మందలించింది కనుక, ఎడ్వకేట్ జనరల్‌గారిని డిస్మిస్ చేయండని మేము డిమాండ్ చేస్తున్నాము· మీరు సాధారణంగా నిజాలను ఒప్పుకోరు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ప్రభుత్వాన్ని చెప్పమనండి సార్·

Mr. Speaker:- It is left to the Government. This is Zero Hour please. I cannot compel anyone to reply. It is left to the Government.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- కోదండరెడ్డిగారు చెప్పినట్లుగా ఇక్కడేమీ అవకతవకలు జరగలేదు. ఎవరికీ ల్యాండ అప్పజెప్పలేదు. సుప్రీం కోర్టు యొక్క లేటెస్ట్ జడ్జిమెంట్ ఇంకా మేము చూడలేదు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రిగారు ఆ రోజు చెప్పారు. మంచి ఎడ్వకేట్‌ని పెట్టి సుప్రీం కోర్టులో వాదించడం జరుగుతుందని, ప్రభుత్వ ప్రాపర్టీని ప్రొటెక్ట్ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. వారేవో ఆరోపణలున్నాయి, నిరూపిస్తామని అంటున్నారు. లేటెస్ట్ సుప్రీం కోర్టు జడ్జి మెంట్ మేము ఇంకా చూడలేదు. వారు చెప్పింది మేము నోట్ చేసుకొన్నాము. ఏమైనా ఉంటే లేటెస్ట్ జడ్జిమెంట్ ప్రకారం ప్రభుత్వము యాక్ట్ చేస్తుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇచ్చింది. సుప్రీం కోర్టు తప్పు పట్టింది.

Mr. Speaker:- They have not seen documents and you cannot demand Mr. Janardhan Reddy garu.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కోట్లాది రూపాయలకు సంబంధించిన ఇష్యూ ఇది.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ వినండి. I am not allowing you. This is Zero Hour. Your Member has raised certain issues. To some extent the Government has replied. Let us not waste the time. There are other methods, you can approach.

(ఇంటరప్షన్స్)

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి, తాడేపల్లి గూడెం, అదిలాబాదు, నిజామాబాద్ జిల్లాలలోని బెల్లం వ్యాపారస్థులు 4 శాతం ప్రభుత్వానికి కడుతున్నారు. ఈ బెల్లం వ్యాపారస్థుల మీద, సిమెంట్ వ్యాపారస్థుల మీద, చిన్న వ్యాపారస్థుల మీద, వర్తకుల మీద ఎక్సయిజ్ డిపార్టుమెంటు వారు, దాడులు చేస్తున్నారు. కారణం ఏమిటంటే, బెల్లం తీసుకొనిపోయి, దొంగసారా తయారు చేస్తున్నారని, వర్తకుల మీద కూడా దాడులు చేస్తున్నారు. వర్తక సంఘము వారు వచ్చి ముఖ్యమంత్రిగారిని కలిస్తే, తరువాత ఖమ్మం పట్టణంలోని వ్యాపారస్థులందరి మీద ఎక్సయిజ్ పోలీసు శాఖ వారు దాడులు చేయడమే కాకుండా, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. చట్టాన్ని ఈ రూపములో దుర్వినియోగం చేస్తున్నారు. మన రాష్ట్రములో మంచి బెల్లం తయారు అవడమే కాక, ఇతర రాష్ట్రాలకు కూడా పంపుతున్నాము. ఎక్సయిజ్, పోలీసు డిపార్టుమెంట్స్ వారు లారీలను ఆపి ఇబ్బంది పెడుతున్నారు. ఈ

సంవత్సరం చెరుకు విపరీతంగా పండింది· దాన్ని ఫ్యాక్టరీ కన్స్యూమ్ చేయలేకపోతున్నది· మంచి బెల్లం వాడుతున్నారు· కొందరు ఎక్స్పోర్ట్ కూడా చేస్తున్నారు· అయినప్పటికీ వ్యాపారస్తుల మీద అన్యాయంగా దాడులు చేసి, రైతాంగానికి నష్టము కలిగించి, ఈ రకంగా ఇబ్బందులు కలిగిస్తున్నారు· సి·ఎం·గారు వాగ్దానము కూడా చేశారు· రైతుల మీద దాడి చేయమని, వారు హైకోర్టుకు వెళ్లారు· హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది· ఏమంటే, మీరు స్టాక్ రిజిష్టర్ పెట్టండని గతములో అన్నారు· రిజిష్టర్ పెట్టారు· తక్షణమే హెరాస్మెంట్ని ఆపు చేయించమని మనవిచేస్తున్నాను· ఖమ్మం జిల్లా, తూర్పు గోదావరి జిల్లా, అనకాపల్లి, తాడేపల్లిగూడెం, హైదరాబాదులో ప్రతిచోట వ్యాపారస్తులు అమ్ముతున్నారు· బెల్లం ఉత్పత్తి చేసేవారు కూడా వున్నారు· ప్రభుత్వము తక్షణమే రెయిడ్స్ని అరికట్టవలెనని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, what he has mentioned has been noted. The Government is sympathetic towards genuine traders. That is why the duty rate of taxes was also recently brought down to 4% and the ~~Hon'ble Member~~ is aware of it. We will enforce Laws without showing favour or without harassing anyone. Our intention is not harassment and our intention is implementation of Law.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- ఖమ్మం జిల్లాలో కూడా నిన్న దాడి జరిగింది· ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్ట్ క్రిందకు రాదు· ఇది నోట్ చేసుకోమని కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- I have made a note of all what he has said. I will - rather, we will look into the matter. I have already informed the Government's intention Sir. We will look into the matter. We do not know what exactly the individual cases. We will look into that matter. I can assure the Member that no Law of the Land will be violated.

శ్రీ ఎం· వెంకటసుబ్బయ్య (రేపల్లె):- అధ్యక్షా, నా నియోజకవర్గం, రేపల్లెలో మెట్టప్రాంతము ఎక్కువగా వుంది· అక్కడ చెరకు, పసుపు మున్నగు వాణిజ్య పంటలపై కనీసము రూ· 7 కోట్ల ఆదాయము వచ్చే అవకాశముంది· అక్కడ కోతుల బెడద ఎక్కువగా వుంది· మూడు వేల కోతుల వరకు వుంటాయి· అవి వాణిజ్య పంటలను తిని పంటను నాశనము చేస్తున్నాయి· గ్రామాలలోకి కూడా వచ్చి ప్రజలను భయపెడుతున్నాయి·
11·00 ఉ· ఇళ్లలోకి కూడా వస్తూ ఉండడం వల్ల ప్రజలు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి ఏర్పడింది· మీ ద్వారా ఫారెస్ట్ మంత్రిగారికి మనవిచేస్తున్నాను· మాడరన్

టెక్నిక్స్‌తో వాటిని పట్టి అడవులలో విడిచిపెట్టాలి. ఎందుకంటె సెంటిమెంటల్‌గా కోతులను చంపడానికి వీలులేదు కాబట్టి వాటిని పట్టి అడవులలో విడిచి పెట్టాలని మనవిచేస్తున్నాను. ఒక ఎకరం ఉన్న పేద రైతు కూడా పగలు పన్నెండు గంటలు పొలములోనే ఉండవలసి వస్తోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆ ప్రాంత ప్రజలు వలస వెళ్ళేటంత ప్రమాదం ఉంది. మీ ద్వారా ఫారెస్ట్స్ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ కోతులను పట్టుకొని అడవులలో విడిచి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- నిన్ననే కార్మిక శాఖ పద్దుల మీద చర్చ జరిగింది, కార్మికులు అనాథలు అవుతున్నారు ఈ రాష్ట్రంలో అని. ఇప్పుడు తెలుగు తల్లి విగ్రహం దగ్గర 1400 మంది ఆల్విన్ కార్మికులు నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి సమస్య ఏమిటంటే గత ప్రభుత్వములో ఈ కంపెనీ మూసి వేయాలనే పరిస్థితి వస్తుందనే ఉద్దేశముతో వోల్వాస్ కంపెనీతో ఒక ఒప్పందం చేసుకుంది. బిఐఎఫ్ఆర్‌లో హామీ ఇచ్చి 1486 మంది ఉద్యోగులను మేము మా సర్వీసులలో తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చి వచ్చింది. ఆ ప్రకారంగా అడహాక్ బేసిస్ మీద ఆ రోజులలో రెండు జి.వో.లు ఇష్యూ చేయడం జరిగింది. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది. వారిని రెగ్యులరైజ్ చేయలేదు, కరువు భత్యం లేదు. 1985లో ఏవయితే వేతనాలు పొందుతున్నారో అవే వేతనాలతో వారు పనిచేస్తున్నారు. అంతకంటె మరింత ప్రమాదకరమైనది ఏమిటంటే - అప్పుడు ఏవయితే బి.ఐ. ఎఫ్.ఆర్.కి ఇచ్చిందో ఆ పద్ధతిలో అడహాక్ బేసిస్ మీద తీసుకున్నారు. ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఏ ఏ డిపార్టుమెంటులలో అబ్సార్బ్ చేసుకోవాలనేది ఆ కమిటీ ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది. ఇప్పుడు వార్తలు ఏమి వస్తున్నాయి అంటే వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీము పెడతామని ప్రభుత్వం అంటుంది అని. వారు చాలా ఆవేదనలో రోడ్లలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి ఏ.జి.వోలు అయితే ఇచ్చారో వాటిని అమలుజరిపి వారిని కాపాడాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఎవరూ నోట్ చేసుకున్నట్లు లేదు ... ఏమి నోట్ చేసుకున్నారో చెప్పమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker Sir, I did not think that the Floor Leader will try to cross-examine us. He has brought to the notice and it is all about Allwyn and Republic Forge. We are nothing down and we will look into it.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేదు. వారు వినలేదు. శాసనసభ వ్యవహారాల మంత్రిగారు అలాంటి కామెంట్ చేయకూడదు. నేను క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేదు. అటు ముద్దు కృష్ణమనాయుడుగారు - వారు వినలేదు, తరువాత విన్నారు. వాస్తవ పరిస్థితి అది. ఆ రకమైన పాసింగ్ రిమార్క్స్ నాకు అలవాటు లేదు.

శ్రీ పి· అశోకగజపతిరాజు:- దయచేసి క్షమించండి· మీ కోపాన్ని మా పైన ప్రదర్శించవద్దు· దయచేసి క్షమించండి· వయస్సులో చిన్నవాడిని· I do not want to hurt you but Sir, the question is that we are all listening to the issues. Then, generally if some one says: "Have you noted - Have you written and have you taken note of" ... then, it amounts to indirectly cross-examination, which is not correct. అని నా భావన తప్ప మీ పైన ఏమీ కాదు· అపార్థము చేసుకోకండి, క్షమించండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇది ఆర్·టి·సి·లో జరుగుతున్నటువంటి అవినీతికి సంబంధించినది· అధికార దుర్వినియోగానికి సంబంధించిన సమస్య· అశోకగజపతిరాజుగారు చాలా కోపముగా ఉన్నారు· మంత్రిగారు లేజర్‌గా ఉన్నారు· మంత్రిగారిని నోట్ చేసుకో వలసిందిగా కోరుతున్నాను· ఈ ఆర్·టి·సి· కొన్ని బస్సులు హైర్‌కి తీసుకొని నడుపుతూ ఉంది· మరి ఆర్·టి·సి· గతములో తీసుకున్నటువంటి బస్సుల హైర్ పిరిడ్ 31·3·95 వరకు ఉంది· కాని టెలెక్స్ మెసెజ్ ద్వారా 31·3·95 నాడు దీనిని మరో ఆరు మాసాల వరకు ఎక్స్‌టెండ్ చేస్తూ ఇవ్వడం జరిగింది· ఆ టెలెక్స్ మెసేజ్ ద్వారా 30·9·95 వరకు ఫర్‌దర్‌గా ఇచ్చారు· ప్రైవేటు ఓనర్స్ అందరికి ఇంటిమేట్ చేయాలని మొదలు టెలెక్స్ మెసేజ్ ఇచ్చి దాని తరువాత అఫీషియల్‌గా ఒక లెటర్ 4·4·95న వ్రాశారు· ఎమ్·డి·, ముషీరా బాదు, హైదరాబాదు నుంచి రీజినల్ మేనేజర్, ఎపిఎస్ఆర్‌టిసి·, విశాఖపట్నంకు వ్రాసిన ఉత్తరం ఉంది· అందులో "Hire of private deluxe and luxury buses - continuous operation upto 30.9.1995 regarding - This office telex fax Message dated : 31st March 1995 - already this office telex fax message cited - you are requested to continue operation of hired deluxe and luxury and express ~~vehicle services~~ for the further period upto 30th Sept., 1995. It is also decided to issue a letter of intimation to the owners of all the hired buses who are operating the deluxe and luxury buses as on 31.3.95. వారి స్పెన్డ్ లెటర్స్ అవి అన్నీ ఎన్‌క్లోజ్ చేసి మా ఆఫీసుకు పంపాలని అంటున్నారు· అసలు లెటర్ వ్రాయక ముందు టెలెక్స్ మెసేజ్ ద్వారా మరొక ఆరు మాసాలు ఇవ్వడం అనేది ఇది ఖచ్చితముగా అవినీతితో కూడుకున్న అంశం· ఇది బోర్డు కానీ, ఎమ్·డి· కానీ, మంత్రికాని, కేబినెట్ సాంక్షన్ కాని ఇచ్చినది కాదు· డ్రైవర్, కండక్టర్ తలుచుకుంటే చేసినట్లుగా ఉంది· అధికారులు, ఇక్కడ ఉన్నటువంటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో జరిగినట్లుగా ఉంది, దీనిని ఎంక్వయిరీ చేయించి మంత్రిగారు ఈ విషయంలో ఆఫీసర్స్ మీద తగిన చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని మనవి చేస్తున్నాను·

శ్రీ పి· చంద్రశేఖర్:- ఈవేళ డిమాండ్స్ మీద ఎలాగు డిస్‌కషన్ ఉంది· అప్పుడు జవాబు చెపుతాను· సభ్యులు మళ్ళీ అడిగితే రిపీట్ చేయవలసి వస్తుంది అప్పుడు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఈ హౌస్‌లో కూడా చర్చ అయింది. టీచర్స్ అప్పాయింట్‌మెంట్ గురించి మళ్ళా సి.ఎమ్.గారి ఛాంబర్స్‌లో కూడా చర్చ అయింది. 21 వేల వేకెన్సీలు స్కూల్స్ తెరిచే లోపల భర్తీ చేస్తామన్నారు. ఇందులో ఉర్దు టీచర్స్ పోస్టులు 1200 వేకెన్సీలు ఉన్నాయి. అవి వెరిఫై చేస్తే ఇప్పటికి అప్పాయింట్ చేసినవి 10 శాతం కూడా లేవు. 1200 వేకెన్సీస్, ఉర్దు పండిట్స్ వేకెన్సీస్ అట్లానే ఉన్నాయి. ఉర్దు టీచర్స్ విషయం అట్లాగే ఉంది. ఉర్దు టీచర్స్‌ని అప్పాయింట్ చేయాలని కోరుతున్నాను. ఎడ్యుకేషన్ మంత్రిగారు లేరు, హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారు, అశోకగజపతిరాజుగారు ఉన్నారు. ఉర్దు అంటే ఎంతో అభిమానం ఉందని తెలుగుదేశం ప్రభుత్వం చెపుతోంది. కాని టీచర్స్ పోస్టులు భర్తీ చేయడం లేదు. 1200 వెకెన్సీలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, as it has already been mentioned in this August House on previous occasion that 10th May is a Government holiday for Ed. Festival but according to the Islamic calender, 11th May is going to be the Ed. Festival. Sir, as it is, the SSC Exams; M.A. Political Science exams., and M.Sc., Maths exams are on 11th of May. I request the Government - that instead of giving holiday on 10th of May, give the Government holiday on 11th May, so that the students community which is facing confussion now as to when the exams are going to be held on 10th or 11th.

The Government should come out and see that 11th is going to be the Government holiday. That will eradicate the confusion which is going on, in the students community.

శ్రీ ఎమ్. మల్లేష్ (మ్యేదారం):- కరీంనగర్ జిల్లాలో అంతర్గామ్‌లో స్పిన్నింగ్ మిల్లు ఉంది. అది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యములో నడుస్తున్న మిల్లు. అక్కడ ఉండేవారు అంతా కాందిశీకులు. రెండు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు ఆ స్పిన్నింగ్ మిల్లుకి ఇస్తే దీనిలో నుంచి గుంతకల్లుకు రూ. 7 కోట్లు ఇచ్చారు. మిగతా రూ. 3 కోట్లతో దానిని ప్రారంభం చేస్తారని ప్రభుత్వం వారు అన్నారు. అయినా ఇప్పటివరకు అవడం లేదు. 1985లో ఇది లాకౌట్ అయింది. ఇప్పటివరకు 35 మంది ఆకలిచావులతో మరణించారు. దీని పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. 5వ తారీఖు రోజున వారు ఆత్మాహుతి చేసుకుంటామని నాకు ఒక మెమరాండము ఇచ్చారు. ఇది మీకు సమర్పిస్తున్నాను. రేపు లేదా ఎల్లుండి అసెంబ్లీ ముందు వారు ఇది చేయడానికి తయారుగా ఉన్నారు. ఈ రూ. 3 కోట్లు ఇంకా ఏమైనా

కలిపి రాష్ట్ర ప్రభుత్వం లాకౌట్ ఎత్తివేసి ఆ ఫ్యాక్టరీని నడిపిస్తారా లేదా అని అడుగుతున్నాను....

Mr. Speaker:- He has noted it please.

శ్రీ ఎమ్. మల్లేష్:- ఇది 400 మందికి సంబంధించిన విషయం. 35 మంది మరణించారు. లాకౌట్ గురించి చెప్పమనండి.....

11.10 ఉ. శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, మేము ఏడుగురం ఇండిపెండెంట్ సభ్యులము "డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్"గా ఏర్పడి ఆఫీస్-బేరర్స్‌ను కూడా ఎన్నుకొని మీకు ఒక లెటర్ ఇచ్చాము. మీరు దానిపై ఒక నిర్ణయం తీసుకొని "మమ్ముల్ని డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్"గా గుర్తించి మాకు సీట్లు కేటాయించాలి. మాలో ఒకరికి ఫ్లోర్ లీడర్స్‌కు కేటాయించినట్లు సీటు కేటాయించాలని కోరుతున్నాను. ఇక ఇప్పుడు మేము ఏడుగురం శాసనసభ్యులమే కాదు, భవిష్యత్తులో చాలా మంది శాసన సభ్యులు మా "డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్"లోకి వస్తారని ఆశిస్తున్నాం. వారు అటు వైపు నుంచి (అధికార పార్టీ నుంచి) రావచ్చు, ఇటువైపు నుంచి (ప్రతిపక్షాలనుంచి) రావచ్చు. ఏ పార్టీవారు వచ్చినా వారికి స్వాగతం చెపుతున్నాం. లేదా, మేమే ఎక్కువ మెంబర్స్‌ము అయితే అటువచ్చే (అధికార పక్షంలోకి) అవకాశం కూడా ఉంది. వెంటనే మీరు మమ్ముల్ని డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్‌గా గుర్తించి మాకు సీట్లు కేటాయించడమే కాకుండా, అసెంబ్లీ ఆవరణలో మాకు ఒక రూము కూడా కేటాయించాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Yes. I have received your letter and it is under examination.

Sri R. Damodar Reddy:- Thank you, Sir.

Mr. Speaker:- Those who want to give Petitions show them to me first.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమ ద్వారా స్పెషల్ మెన్షన్ చేయదలచుకొన్నాను. ఎక్కడ అధికార కార్యక్రమాలు జరిగినా సంబంధిత నియోజకవర్గ శాసనసభ్యుడు లేకుండా మంత్రులుగానీ, ఇతరులుగానీ అందులో పాల్గొనకూడదని తమరు రూలింగ్ ఇచ్చారు, పదే పదే చెప్పారు. అయినా నా నియోజకవర్గంలో 26వ తేదీన ఒక వ్యక్తి, ఆయన ఇప్పుడు ఏమీ కాదు, ఒకప్పటి మండల ప్రెసిడెంట్ అతను, కనీసం మాజీ శాసన సభ్యుడు కూడా కాడు, అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యుడు ఆయన. ఆయన గత ఎన్నికలలో, అంతకు ముందు జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీలో వుండి మరొక పార్టీకి ఓట్లు వేయించిన పెద్ద మనిషి. అలాంటి వ్యక్తిని మీ పార్టీలో ఉంచుకొంటే

ఉంచుకోండి, నాకేం అభ్యంతరం లేదు. కాని ఆయన తెలుగుదేశం పార్టీ జిల్లా యూనిట్‌కు చెందిన ఒక పెద్ద మనిషిని కట్టుకొని మూడు గ్రామాలలో శంఖు స్థాపన చేశారు. మీకు తెలుసు, గతంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా శశిధర్‌రెడ్డిగారు అక్కడ వున్న స్థానిక శాసనసభ్యుడిని పిలవకుండా కార్యక్రమం జరిపితే నేను ప్రభుత్వం అంటే మీ జాగీరు కాదు అని విమర్శిస్తే చెన్నారెడ్డిగారు స్పందించి అది చాలా తప్పు, దానిని స్పష్టంగా ఖండిస్తున్నాను. అన్నారు. ఆ తరువాత అలాంటి పని చేయలేదు. ఇప్పుడు నా నియోజక వర్గంలో ఈ విధంగా జరిగింది కాబట్టి అందుకు బాధ్యులైన అధికారులపై కఠినమైన చర్య తీసుకోవాలి. మేము ఇక్కడ ఇలాంటి విషయాలు చెప్పడం మాకు బాధాకరంగా ఉంది. అధికార పార్టీవారు కూడా తమ సభ్యుల్ని అదుపులో పెట్టుకోవడం మంచిదని నా రిక్వెస్ట్.

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, we have very clear stand that on all official functions or occasions the concerned people's representatives must be involved. If the Member can tell us which Department it is, we can take it up with the concerned Minister. We can correct the situation. All legislators have to be honoured.

మిస్టర్ స్పీకర్:- ప్రివిలెజ్ నోటీసు ఏమైనా ఇచ్చారా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- లేదు.

Mr. Speaker:- If you give privilege notice I will refer it to the Privileges Committee.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఇస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మల్లేశంగారు మెన్షన్ చేశారు. బర్మా కాందిశీకులు అంతర్గాం స్పిన్నింగ్ మిల్‌లో ఉన్నారు. వారు ఆత్మహత్యలు చేసుకొనడానిక ప్రయత్నం చేస్తున్నారు. గతంలో వారు ఆకలి చావులకు కూడా గురి అయ్యారు. కాబట్టి వారి విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం ఉంది. కనీసం వారికి బియ్యంగాని, మెడిసిన్స్‌గానీ పంపకపోతే ఎట్లా?

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్స్‌కు సంబంధించి పబ్లిక్ ఎంటర్ ప్రైసెస్ ద్వారా ఒక హై పవర్ కమిటీని వేయడం జరిగింది. ప్రత్యేకించి రాష్ట్రంలో స్పిన్నింగ్ మిల్స్ మూతపడిపోవడానికి కారణాలు ఏమిటో ఇండివిడ్యువల్‌గా వర్కవుట్ చేయ మన్నాం. అతి త్వరలో రిపోర్టును సబ్మిట్ చేయమన్నాం. అంతర్గాం స్పిన్నింగ్ మిల్‌లోని కాందిశీకుల విషయం గతంలో కూడా సభలో చెప్పడం జరిగింది. గతంలో కాందిశీకుల గురించి రిలీఫ్ మినిస్టరుగారు, నేనూ ముఖ్యమంత్రిగారితో చర్చించి ఒక కొలిక్కి తేవడం జరిగింది. ఇప్పుడు అంతర్గాం స్పిన్నింగ్ మిల్ విషయం చర్చించడం జరుగుతుంది.....

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఇంటీరిమ్ రిలీఫ్ గురించి చెప్పండి····

శ్రీ టి· సీతారాం:– రేపు నోటీసు గురించి హౌస్‌లో వస్తుంది, నేను సి·ఎం గారితో చర్చించి వెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతుందిన మనవిచేస్తున్నాను·

## అర్జీల సమర్పణ

Mr. Speaker:- Presentation of Petitions.

Sri P: Rajasekharam:- Sir, nearly 100 BC, S.C. and S.T. houses have been burnt to ashes due to fire accident on 27.2.1995 in Pedapenki village of Balajipet mandal in my constituency. I request you to look into the matter.

(The petition was presented to Hon'ble Speaker)

శ్రీ ఎం·బి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా, నా నియోజకవర్గమైన దేవరకొండ నియోజకవర్గంలోని బాదంపల్లి మండలంలో గల తెల్దేకపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి 300 ఇళ్లు కాలిపోయి అనేక మంది నిరాశ్రయులయ్యారు· ధాన్యం, సర్వస్వం కాలిపోయి వంటి మీద బట్ట మాత్రం మిగిలింది· ఒక్క గింజ ధాన్యం కూడా లేదు, కాబట్టి ఐ·ఏ·వై· క్రింద వారికి పునరావాసం కల్పించి సహాయం చేయాలి·

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ పంపించండి, మంత్రిగారికి పంపించడం జరుగుతుంది·

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేసిరి)

శ్రీ ఎం· శిఖామతి:– (కోడుమూరు):– అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఒక వి·ఏ·ఓ·కు ఫోన్ చేసి భయపెట్టించారు ·····

మిస్టర్ స్పీకర్:– పిటిషన్ పంపించండి ···

(గౌరవ సభాపతికి పిటిషన్ పంపారు)

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ వెస్టు):– ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆల్విన్ నుంచి 1993 లో బదిలీ చేయబడిన 1486 మంది ఉద్యోగుల సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయని కారణంగా వారు ఇబ్బందులు పడుతున్నారు· వారు సెక్రెటేరియట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు· కాబట్టి వారి సమస్యను దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను·

(గౌరవ సభాపతిగారికి పిటిషన్ అందజేసిరి)

శ్రీ ఎం. నారాయణరెడ్డి (రాయచోటి):- కడప జిల్లాలో సంబేపల్లి మండలంలో ఈ నెల 15వ తేదీన ఒక గిరిజన మహిళప్పై ఎక్సయిజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తప్పుడు కేసు బనాయించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. దానికి సంబంధించిన పిటిషన్ ఇస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేసిరి)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, గతంలో రామారావుగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు మా మొలగపల్లి గ్రామంలో దాదాపు 1300 ఎకరాలు పంచిపెట్టడం జరిగింది. కాని ఇంకో 300 ఎకరాలు అక్కడ ఉంది. హరిజనులు ఆ భూమిని పంచమని అడుగుతున్నారు. వారికి తలా ఎకరం, రెండెకరాల చొప్పున పంచాలని మనవిచేస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేసిరి)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో దాదాపు వెయ్యి మంది డెయిలీ వేజెస్పై గత 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయ లేదు. వారికి సెలవులు కూడా ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయ వలసిందిగా పిటిషన్ ఇచ్చారు, దీనిని పిటిషన్ కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేసిరి)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మేస్ (ఎం.ఎ.సి.ఇ.) ఇండియా కంపెనీ ఏకైక ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సంస్థ. అందులో పనిచేసే కార్మికులకు గత అక్టోబరు నెలనుంచి వేతనాలు చెల్లించడం లేదు. కాబట్టి ఈ విషయంలో తగు చర్య తీసుకోవాలని మనవిచేస్తూ పిటిషన్ను ఇస్తున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేసిరి)

11.20 ఉ. | శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో మంగళగిరి మండలంలో అనూరాధ అనే అమ్మాయిని హత్య చేశారు. స్థానిక ఎం.ఎల్.ఎ. ఉన్నారు. వారికి కూడా మొరపెట్టుకున్నట్లు పేపర్లో వచ్చింది. చర్య తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- పిటిషన్ పంపండి.

(గౌరవ సభాపతికి పిటిషన్ను అందజేసిరి)

శ్రీ సి· రామచంద్రారెడ్డి (వాయలపాడు):- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కనిగిరిలో కొన్ని లక్షల ఎకరాల భూమి స్వాహా చేశారు· బినామీ పేర్లతో చేశారు· ఈ అవకతవకలను సరిచెయ్యాలి· సహకార శాఖమంత్రిగారు జోక్యం చేసుకుని, చర్య తీసు కోవాలి·

(గౌరవ సభాపతికి పిటిషన్ను అందజేసిరి)

శ్రీ యు· నారాయణ రావు (మునుగోడు):- నా నియోజకవర్గం మునుగోడులో రెండు గ్రామాలలో అధిక శాతం ఫ్లోరైడ్ కంటెంట్ ఉండడం వల్ల ప్రజలు బాధపడుతున్నారు· రూ·10 లక్షలు డిఫ్లోరైడ్ ప్లాన్కు గాను శాంక్షన్ చేసి 4 సంవత్సరాలైంది· అయినా కూడా నీరు త్రాగలేకపోతున్నారు· ఈ పిటిషన్ పంపుతున్నాను· పిటిషన్స్ కమిటీకి పంపండి·

(గౌరవ సభాపతికి పిటిషన్ను అందజేసిరి)

శ్రీ ఎ· ~~జె·పి·డి· మహేశ్వరరావు:-~~ జనవరి 2వ తేదీన జరిగిన బ్లాస్టు సంఘటన బాధితులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి జి·వో· ఇచ్చారు· ఇంతవరకూ సహాయం అందలేదు· వెంటనే చర్య తీసుకోవాలి·

(గౌరవ సభాపతికి పిటిషన్ను అందజేసిరి)

శ్రీ కె· సదాశివరెడ్డి (సంగారెడ్డి):- మెదక్ జిల్లా, సంగారెడ్డిలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూ· 60 లక్షల కుంభకోణం చేశారు· దానికి సంబంధించిన కాపీ మంత్రిగారికి ఇచ్చి 15 రోజులయింది· అందరూ శాసనసభ్యులకు కూడా ఇవ్వడం జరిగింది· ముఖ్యమంత్రిగారికి కూడా ఇవ్వడం జరిగింది· ఆయనను ట్రాన్స్‌ఫర్ చేశారు· ఆయనను సస్పెండ్ చెయ్యాలి·

(గౌరవ సభాపతికి పిటిషన్ను అందజేసిరి)

మిస్టర్ స్పీకర్:- సభను టీ బ్రేక్ కోసం 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను·

(సభ ఉదయం గం· 11·23 నిమిషములకు టీ బ్రేక్కు గాను 15 నిముషముల పాటు వాయిదా వేయబడింది·)

11·50 ఉ· (The House re-assembled at 11.55 a.m. after Tea-Break with Hon'ble Deputy Speaker in the Chair)

## 17 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను మళ్ళీ ఒక రోజు సస్పెండు చేయుట గురించి

Mr. Deputy Speaker:- Now 304, regarding sanction of Rs. 250 crores project to Birlas in Visakhapatnam District and Mining Lease granted to Birlas in Nimmalapadu Village, Visakhapatnam district against the existing laws.

Sri P. Janardhana Reddy:- Speaker Sir, .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రూ. 250 కోట్ల ఖర్చుతో ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ ఆఫీసర్‌ని కొట్టారన్న విషయంలో మాట్లాడుతుంటే మమ్ములను సస్పెండు చేయడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ ఇష్యూ అయిపోయింది. ఆ ప్రొసీజర్ ఓవర్. విద్యాసాగరరావుగారు మీరు మాట్లాడండి. క్యారీ ఆన్?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ రిపోర్టును టేబిల్ మీద పెట్టమన్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది జీరో అవర్ కాదు. కూర్చోండి.

(అంతరాయం)

దిసీజ్ నాట్ జీరో అవర్. దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆదిత్య బిర్లా కంపెనీ, మెస్సర్స్ ఇండియన్ రేయాన్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డివిజన్ అయిన మెస్సర్స్ బిర్లా పెరిక్లాస్ వారు వీరికి రూ. 250 కోట్లతో ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధికారి మీద చేయి చేసుకుంటే ఎట్లా సర్?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అదికారుల మీద మంత్రులు చేయి చేసుకుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా ఉంటే ఎలా సర్?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రాజెక్టును నెలకొల్పడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్ననే ఆ ఇష్యూ అయిపోయింది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- మేము చెప్పేది వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకరరెడ్డిగారు మీరు ఆ ఇస్యూ మీద మాట్లాడడమా? అందరూ కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మేము చెప్పేది వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిజినెస్ జరగనివ్వండి. ఆ ఇస్యూ అయిపోయింది. విద్యాసాగరరావుగారు మీరు 304 మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి: సర్ మమ్మలను సస్పెండు చేశారు. ఒక మంత్రిగారు ఒక ఆఫీసర్‌ని కాలర్ పట్టుకుని తీసుకువెళ్ళి కొట్టారు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మెగ్నీషియా ప్లాంట్‌కు మూడు రా మెటీరియల్స్ కావాలి. సీ వాటర్, ప్యూర్ వాటర్, మూడవది కాలస్నైట్.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు ఇలా అయితే ఎలా? హౌస్ రన్ చేయనివ్వండి. రెస్ట్ ఆఫ్ ది బిజినెస్ చాలా ఉంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అక్కడ ఎంప్లాయీస్ ధర్నా చేయడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నిమ్మలపాడు గ్రామం, అనంతగిరి మండలం విశాఖపట్నం జిల్లాల్ల నుంచి తీసుకోవడం కోసం .....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ ఇస్యూ అయిపోయింది. మళ్లీ తిరిగి సేమ్ ఇస్యూ రెయిజ్ చేయాలనుకుంటే ఎలా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మేము చెప్పేది వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి. నిన్న అయిపోయింది ఇస్యూ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ ప్లాంట్‌కి ఎవరు పర్మిషన్ ఇచ్చారో దివాకర రెడ్డిగారు, జనార్ధన్‌రెడ్డిగారు వినాలి. చాలా మంచి ఇస్యూ. మీ దానిలోనే ఉంది కాంట్రవర్సీ.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్యూ నిన్ననే అయిపోయింది. కూర్చోండి. ప్లీజ్ నో జనార్ధన్‌రెడ్డిగారు కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒకసారి ఈ సబ్జెక్టు మీద సభ్యుల బహిష్కరణ అయి పోయింది. సస్పెండు కాబడ్డారు. మళ్లీ అదే మాట్లాడాలి అనుకుంటున్నారు. ఈ రెండు రోజులలో కార్యక్రమాలు ముగియాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతాపరెడ్డిగారు కూర్చోండి.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ఆ ఇస్యూ టేకప్ చేయాలని డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకరరెడ్డిగారు మీరంటే గౌరవం ఉంది. దయచేసి వెళ్లి కూర్చోండి.

12.00 మ. దివాకరరెడ్డిగారూ, ప్లీజ్. జీరో అవర్ అయిపోయింది. ఆ యిస్యూ అయి పోయింది. మరలా సేమ్ యిస్యూ రెయిజ్ చేయకూడదు.

(ఇంటరప్షన్స్)

దయచేసి కూర్చోండి. The issue is over, please. జనార్ధనరెడ్డిగారూ, దయ చేసి. నో, నో.... దివాకరరెడ్డిగారూ, ప్లీజ్ కూర్చోండి. No urgent. The issue

is over..... Please take your seats..... అందరూ కూర్చోండి. 304 క్రింద డిస్కషన్ ఎలా వేశాను.

(ఇంటరప్షన్స్)

ప్లీజ్, జనార్ధన్‌రెడ్డిగారూ, బిజినెస్ జరగనీయండి. కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ప్లీజ్, కూర్చోండి. దివాకర రెడ్డిగారూ, నిన్న మీరు చెప్పవలసింది చెప్పారు కదా.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, పరిటాల రవిని డిస్మిస్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకరరెడ్డిగారూ, ప్లీజ్, కూర్చోండి. దిస్ ఈజ్ నాట్ ది వే. దివాకరరెడ్డిగారూ, కూర్చోండి. కోదండరెడ్డిగారూ, తమరు పెద్దలు. దయచేసి కూర్చోండి. 304 జరగనీయండి. 304 ఆల్‌రెడీ మొదలుపెట్టాము కదా.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా.

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి. నో డిస్కషన్ ప్లీజ్ కూర్చోండి. రాం భూపాల్‌రెడ్డిగారూ, కూర్చోండి. జె.సి. దివాకరరెడ్డిగారూ, జనార్ధనరెడ్డిగారూ, కూర్చోండి. మీరంటే గౌరవం ఉంది. ముందు కూర్చోండి. 304 జరగనీయండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- నో సర్, నో ...

(ఇంటర్రప్షన్స్)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

Mr. Speaker:- Please take your seats... You should know the rule position first, please ... Once you have been

suspended on the day, that subject was closed. There is no question of re-opening that subject.

(Din was continuing by the agitating Congress members)

Please don't stall the proceedings for a long time I am requesting you ... I am appealing to you all to resume your seats... That subject was over with your suspension on that day itself .. Please allow me to run the House. There are so many issues to be discussed on the floor of the House.

Sri J.C. Divakara Reddy:- Sir, you have powers ...

Mr. Speaker:- I know my powers... You need not remind about my powers.. I tis already 12.00 noon. I am appealing to you all to take your seats. Please go back to your seats... Otherwise I have to take my own action... I am giving you ultimatum. You cannot stall the proceedings...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, kindly see that the House comes to order.

Mr. Speaker:- I request all the other members... Vidyasagara Rao garu, please suggest to me as to how to run the House...

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, బిఎసి అయిన తరువాత, టీ బ్రేక్ అయిన తరువాత మరలా సస్పెన్షన్ కొరకు ఈ విధంగా చేయడం సరికాదు·

(కాంగ్రెస్ సభ్యులు గౌరవ సభాపతి పోడియం దగ్గర గందరగోళంగా మాట్లాడుతూనే వున్నారు)

వీళ్ల హయాంలో జరిగిన కోట్ల రూపాయల కుంభకోణానికి సంబంధించిన అంశం· బిర్లా కంపెనీకి సంబంధించిన అంశం గురించి 304 క్రింద చర్చ జరగవలసి వున్నది· ఆ అంశం

గురించి మాట్లాడే సందర్భంలో, వినకూడదని, కావాలని సస్పెన్షన్ కావాలని అనుకోవడం జరిగింది.

Mr. Speaker:- I don't re-open the subject... That subject was closed with your suspension. Vittal Reddy garu, I want a suggestion from all the Floor Leaders... I don't re-open the subject. Yesterday also I categorically stated that I closed the subject. Vittal Reddy garu ....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, చర్చకు వద్దాము. ఎన్నో కుంభకోణాలు జరుగుతున్నాయి. 304 క్రింద బీర్లా కంపెనీకి అనుమతికి సంబంధించి చర్చించవలసి వున్నది. దాని గురించి చర్చిద్దాము.

(ఇంటరప్షన్స్) /

అధ్యక్షా, ఇదేమి అసెంబ్లీ అండీ? ఇదంతా ఏమిటండీ?

(ఇంటరప్షన్స్)

దయచేసి వారిని కూర్చోమనండి. ఇంకా రెండు రోజులే సమయం ఉంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక అధికారిని కొడితే ఊరికే ఎలా కూర్చోమంటారు?

Mr. Speaker:- I am appealing to you.... So far as that subject is concerned, I don't re-open it. With your suspension that is over. No procedure will permit me to re-open..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, తమరు ఆలోచించాలి. వారు (కాంగ్రెస్) నమ్మడంలో తప్పు లేదు. ఇది మూఢ నమ్మకానికి సంబంధించిన విషయం. తెలుగుదేశం పార్టీ యిదే విధంగా గెంటించుకోబడి తిరిగి అధికారంలోకి రావడం జరిగింది. అదేరకంగా ప్రతి సెషన్‌లోను రెండు, మూడుసార్లు బయటకుపోతే అధికారంలోకి తిరిగి వస్తామనే ఆలోచన తప్ప మరొకటి ఏమీ లేదు. దానికి వేరే పద్ధతి వుంది. We are also not happy. But this is not the method. They cannot prevent the House...

Mr. Speaker:- Once again I am appealing ... Please go back to your seats... I am giving ultimatum. This is the ultimatum to you .. Please go back to your seats....

(The Congress Members continued gathering around the Podium)

The Minister for Legislative Affairs may move the motion.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, under sub-rule (2) of Rule 300 I beg to move:

"That the following Members belonging to the Indian National Congress (I), who are obstructing the proceedings of the House may be suspended from the service of the House for today."

1. Sri J.C. Diwakara Reddy,
2. Sri P. Janardhana Reddy,
3. Sri C.K. Jayachandra Reddy,
4. Sri M. Kodanda Reddy,
5. Sri K. Lakshmi Narayana,
6. Sri D. Nagender,
7. Sri M. Narayana Reddy,
8. Sri E. Pratap Reddy,
9. Sri P. Rajasekharam,
10. Sri K. Rama Bhupal Reddy,
11. Sri D.S. Redya Naik,
12. Sri S. Sambaiah,
13. Sri M. Sikhamani,
14. Sri N. Varadarajulu Reddy,
15. Sri N. Venkatarama Raju,
16. Sri Gade Venkata Reddy and
17. Sri Gudubandi Venkata Reddy.

Mr. Speaker:- Motion moved. The question is:

"That the following Members belonging to the Indian National Congress (I), who are obstructing the proceedings of

the House may be suspended from the service of the House for today."

1. Sri J.C. Diwakara Reddy,
2. Sri P. Janardhana Reddy,
3. Sri C.K. Jayachandra Reddy,
4. Sri M. Kodanda Reddy,
5. Sri K. Lakshminarayana,
6. Sri D. Nagender,
7. Sri M. Narayana Reddy,
8. Sri E. Pratap Reddy,
9. Sri P. Rajasekharam,
10. Sri K. Rama Bhupal Reddy,
11. Sri D.S. Redya Naik,
12. Sri S. Sambaiah,
13. Sri M. Sikhamani,
14. Sri N. Varadarajulu Reddy,
15. Sri N. Venkatarama Raju,
16. Sri Gade Venkata Reddy and
17. Sri Gudubandi Venkata Reddy.

(Pause)

The motion was adopted and the Members were suspended.

Mr. Speaker:- Now you are suspended. I am appealing to you to leave the House, please. You are under suspension. You are not supposed to sit here. I am appealing to you to leave the House. You should know the rule. You are under suspension.

(మార్షల్స్ వచ్చి కాంగ్రెసు పార్టీకి చెందిన 17 మంది గౌరవ శాసనసభ్యులను బయటికి తీసుకెళ్ళారు.)

12.10 మ.

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నెమ్మలపాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి.**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సస్పెండు కాబడిన సభ్యులకు సంబంధించిన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ గ్రూపుకు చెందిన ముఖ్యమంత్రితోగాని కోట్లాడి

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము : విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి.

రూపాయలు బిర్లా కంపెనీ నుంచి లంచం తీసుకుని ఆ ప్రభుత్వం యిష్టం వచ్చినట్లు నదులు, గనులు ధారాదత్తం చేశారు. రూ. 250 కోట్లతో రూపొందించిన ప్రాజెక్టు.. బిర్లా కంపెనీ – ఇండియన్ రేయాన్ కంపెనీకి సంబంధించినది. మాగ్నెషియా సీ వాటర్ నుంచి ఎక్స్‌ట్రాక్టు చేసి, ప్యూరిఫై చేసి స్టీలు ప్లాంటుకు రిఫ్రాక్టర్సును అందచేయ డానికి చేపట్టే పద్ధతి. ఈ ప్రాజెక్టు చిప్పాడ విలేజీలో, సీకోస్టులో, రూపొందించడం జరిగింది. ముడిసరుకులు, భూమి, వాటర్, సీ వాటర్, కాలస్నైట్ కావాలి. యీ ప్రాంతానికి తీరం దగ్గరగా వున్నది కాబట్టి సీ వాటర్‌ను డ్రా చేసుకోడానికి పథకం వేసు కున్నారు. ప్యూర్‌వాటర్, కాలస్నైట్ ఓర్ కోసం నిమ్మలపాడు అనంతగిరి మండలంలో నుంచి 'రా' మెటీరియల్ తీసుకోవడానికి ఆ భూములను లీజ్ తీసుకోవడం జరిగింది. అనంతగిరి మండలంలో ఉన్న రామెటీరియల్‌ను త్రవ్వడానికి అనువుగా తీసుకోవడం జరిగింది. ఇది అంతా ఏజెన్సీ ఏరియా. గిరిజనుల హక్కులను పరిరక్షించడానికి మనం ఎన్నో చట్టాలను చేశాము. ఆ చట్టాలను అతిక్రమించి ఆ భూములను లీజుకు యివ్వడం జరిగింది. మంత్రి గారి జవాబులో ఒప్పుకున్నారు. ఇది నిషిద్ధమైన ప్రాంతం అయినప్పటికీ కూడా ప్రత్యేక మైన ఉత్తర్వుల ద్వారా యీ కంపెనీకి ఎంతో సహాయం చేయడానికి యీ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్ని పార్టీల శాసనసభ్యులు హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు విశాఖపట్నం దగ్గర వస్తే భీమిలి పట్టణానికి నీరు వుండదు. పరిసర ప్రాంతాలలో మంచి నీరు దొరకదు; కాలుష్యం అవుతుంది. సీవాటర్ కూడా కాలుష్యం అవుతుంది. కాబట్టి, అన్నిటికన్నా ముఖ్యంగా, గిరిజన ప్రాంతాలు ఛిన్నాభిన్నం అయ్యే ప్రమాదం వున్నది. ఈ ప్రాజెక్టు చేపట్టుటకు వీలులేదు. ఎవరు చెప్పినా, కలెక్టరు చెప్పినా ఫీజిబిలిటీ రిపోర్టు యివ్వక పోయినా ప్రభుత్వం తనకుతాను నిర్ణయం తీసుకుని జీవో ఇచ్చారు. ఈ జీవోను వ్యతిరేకిస్తూ విత్‌డ్రా చేయాలనే ఉద్దేశ్యంతో యీ విషయాలు మీ ముందు పెడుతున్నాము. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎన్నో జీవోలు జారీ చేశారు. మూడు సంవత్స రాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన సంగతి మీకు తెలుసు. ఎన్నో జీవోలు రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షాల ఒత్తిడివల్ల ఉపసంహరించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాని, యిది దురదృష్టవశాత్తు చివరి దశలో జీవో ఇచ్చారు. శాసనసభలో ప్రస్తావనకు రాలేదు. ఇక్కడ ప్రాజెక్టు ముందుకుపోతున్నది. దీనికి మంచినీరు కొరకు గోస్తని అనే నది వున్నది. పారిశ్రామిక ప్రాంతాల అవసరాలను తీర్చడానికి యీ నది ఉపయోగపడు తున్నది. విశాఖపట్నం కూడా మంచినీటి కొరకు యీ నది మీదనే ఆధారపడే పరిస్థితి వున్నది. దానిని బిర్లా కంపెనీకి ధారాదత్తం చేయడానికి కాంగ్రెసు ప్రభుత్వం నిర్ణ యించింది. శాస్త్రజ్ఞులు, స్వచ్ఛంద సంస్థలు వీరందరూ కోర్టులను ఆశ్రయించారు. వివిధ సంఘాలు ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తున్న సందర్భంలో వాటిని ఖాతరు చేయ కుండా జీవో యివ్వడం జరిగింది. భీమునిపట్నం, చిప్పాడ గ్రామం వద్ద నిర్మించబడుతున్న మాగ్నేషియా పరిశ్రమ వల్ల ముఖ్యంగా గిరిజనుల యొక్క హక్కులు అతిక్రమిస్తున్నాము.

మే ముందు పెట్టబోతున్నాము. చిప్పాడ గ్రామం సముద్రానికి రెండు కి.మీ. దూరంలో ఉంటుంది. సముద్రపు నీటిని పంపుచేసుకోవడానికి నిర్ణయించుకున్నారు. మంచినీరు కొరకు యీ గోస్తాని నదిని ఉపయోగించుకుంటున్నారు. అందుకు యీ జీవో జారీ చేశారు. జీవో నెం. 331 జారీ చేయడం ద్వారా యీ గొస్తని నది మీద బిర్లా కంపెనీకి రెండు హక్కులు సంక్రమించాయి. కాబట్టి, ఒక ప్రభుత్వం నది మీద హక్కులను ఒక కంపెనీకి యిస్తూ జీవో జారీ చేయడం చరిత్రలో యిదే మొదటిది. దీనిమీద అన్ని హక్కులను యీ బిర్లా కంపెనీకి దారాదత్తం చేయడం జరిగింది. జీవో ప్రకారం, తాడితర్రు గ్రామం వద్ద గొస్తనీ నది తీరంప్తై బిర్లా కంపెనీ మాగ్నేషియాను కట్టుకుంటున్నది. తాడితర్రు నుంచి తగరపు వలస ఎగువ పరివాహక ప్రాంతంలో దాదాపు 406 గొట్టపు బావులను ఇన్‌ఫిల్టర్ వెల్స్ త్రవ్వడానికి నిర్ణయించారు. ఒక్కొక్క బావి 200 మీటర్ల వెడల్పు వుంటుంది. దాని డయామీటరు 17 మీటర్లు వుంటుంది. వీటి నుంచి రోజూ దాదాపు 16 వేల గ్యాలన్ల నీటిని చిప్పాడ దగ్గర ఫ్యాక్టరీ స్థలానికి మంచినీరు పంపింగు చేస్తారు. దాదాపు రెండు లక్షల మందికి సరిపోయేటంత మంచినీరును ఒక్క రోజు పంపుచేసే అవకాశాన్ని కల్పించారు. దీనివల్ల పరీవాహక ప్రాంతంలో ఉన్న భూగర్భజలాలు అంతరించి పోయే ప్రమాదం వున్నది. దీన్ని నియంత్రణ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్య చేపట్టడం లేదు. ఆ జీవోలో ఒకటి చెప్పారు. ఒకవేళ భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం వస్తే యీ జీవోను క్యాన్సిల్ చేస్తామని అందులో చెప్పారు. ప్రభుత్వం జీవోను జారీ చేసేటప్పుడు ఖచ్చితంగా అక్కడ వున్న భూగర్భజలాలు అంతరించి పోతాయి, ఆ ప్రాంతానికి నష్టం వాటిల్లుతుందని ముందుగానే తెలుసు. కాబట్టి, అందులో ఆ పదాన్ని ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. నిర్లక్ష్యంగా జీవోను జారీ చేయడం జరిగింది. ఎన్నో లక్షల మందికి ప్రతి రోజూ సరిపోయే నీరు దీని వల్ల వారికి లభించదు. తగరపు వలస గాని చుట్టు ప్రక్కల ప్రాంతాలలో కాని మంచినీరు కరువు అయ్యే ప్రమాదం వున్నది. అక్కడవున్నవారు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ యివ్వడం జరిగింది. అంతేకాకుండా, యీ చిప్పాడ గ్రామప్రాంతంలో దాదాపు 8 ఎకరాల స్థలాన్ని యీ సముద్రపు నీటిని తీసుకువచ్చి అక్కడ స్టోర్ చేయడానికి ఒక చిన్న రిజర్వాయరును కూడా రూపొందించుకున్నారు. 406 బోర్స్ వల్ల భూగర్భజలాలు తగ్గుతాయి. సముద్రపు నీరు కూడా లోపలికి పోయే ప్రమాదం వుంది. ఆ గ్రామంలో ఉప్పు నీరు వచ్చే ప్రమాదం కూడా వున్నది. శాస్త్రజ్ఞులు హెచ్చరించడం జరిగింది. అక్కడ వున్న సముద్రపు సంపదకు కూడా నష్టం వాటిల్లుతుందని చెప్పడం జరిగింది. అనంతగిరి మండలంలో షెడ్యూలు ఏరియా కలదు. 14 ట్రైబల్ విలేజెస్ వున్నాయి. కాల్సైట్ అనేది దాదాపు వెయ్యి టన్నులు ప్రతి రోజూ ఎక్స్‌ట్రాక్టు చేసే పరిస్థితి వున్నది. ఏజెన్సీ ఏరియా అల్లకల్లోలం అయ్యే పరిస్థితి

12.20 మ. వున్నది. అధ్యక్షా, రెండవ విషయం, ప్రభుత్వమే ల్యాండ్ అక్వయిర్ చేస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం చాలా చొరవ తీసుకుంది. ల్యాండ్ అక్వయిర్ చేయడానికి

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు రాబడిన విషయము : విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి·

కావలసిన డబ్బును ప్రభుత్వమే భరించుకొని 220· 75 ఎకరాల ల్యాండ్ అక్వయిర్ చేస్తున్నారు· 155·85 ఎకరాల ట్రైబల్స్‌కు సంబంధించిన భూమిని, అంటే ఏజెన్సీ ఏరియాలో ఉన్న భూమిని తీసుకుంటున్నారు· 22·50 ఎకరాల ఫారెస్టు భూమిని కూడా తీసుకుంటున్నారు· 35·40 ఎకరాల రెవిన్యూ పోరంబోకు భూమి వుంది· దాన్ని కూడా తీసుకుంటున్నారు· మొత్తం మీద 220·75 ఎకరాల భూమిని ప్రభుత్వం అక్వయిర్ చేస్తోంది· అంతేకాకుండా అనంతగిరి మండలంలో ప్రభుత్వం తన ఖర్చుతో 22 కిలో మీటర్ల రోడ్డును 90 ఫీట్స్ వెడల్పుతో వేస్తున్నది· ట్రైబల్స్‌కు అంత వెడల్పయిన రోడ్డు అవసరం లేదు· ఏజెన్సీ ఏరియాలో వున్న పండ్లు, ఫలాలు డ్రై క్రాప్స్ ద్వారా వచ్చే ధాన్యం ట్రైబల్స్ తినే పరిస్థితి వుంది· వీటిమీద గిరిజనులకు హక్కు వుండాలనే విషయం తమకు తెలుసు· వారికి ఇంత వెడల్పయిన రోడ్డు అవసరం లేదు· 22 కిలోమీటర్ల పొడవు· 90 ఫీట్స్ వెడల్పుగల రోడ్డు గిరిజనులకు అవసరం వుంది అని తప్పుగా చిత్రీకరించడం జరిగింది· గిరిజనులు తమకు ఆ రోడ్డు అవసరం లేదని చెప్పడం జరిగింది· అంతేకాకుండా ఆ రోడ్డు వేయడంలో వందల సంవత్సరాల వయసుగల ఫల వృక్షాలు కొట్టి వేయడం జరుగుతోంది· 1000 మామిడిచెట్లు, చింతచెట్లు వీటన్నింటిని ధ్వంసం చేస్తున్నారు· వందలకొలది ట్రక్కులు సుమారుగా రోజుకు 150 ట్రక్కుల దాకా ఈ త్రోవలో తిరిగే పరిస్థితి వుండడం వల్ల గిరిజన ప్రాంతాలు కాలుష్యం కావడమే కాకుండా, గిరిజనుల జీవన విధానం చిన్నాభిన్నం అవుతోంది· అంతేకాకుండా ఇంకా ఎన్నో అవినీతి కార్యక్రమాలు జరిగే ప్రమాదం వుందని గిరిజన నాయకులు, గిరిజనులు హెచ్చరించడం జరుగుతోంది· ఇక్కడ 'శారదా నది' వుంది· ఈ నది మీద రైవాడ రిజర్వాయర్ కట్టి, ఆ రిజర్వాయర్ ద్వారా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు నీరు అందించడం జరుగుతోంది· చెట్లను కొట్టివేయడం వల్ల అక్కడ సాయిల్ ఎరోజన్ (నేల కోత) ఏర్పడి రైవాడ ప్రాజెక్టు దెబ్బతినే ప్రమాదం వుందనే విషయం తమకు కూడా తెలుసు· మరొకవిషయం చివ్వాడ భీమిలీ సీ కోస్ట్‌లో వుంది· చివ్వాడలో వున్న దాదాపు 13 వేల మత్స్యకారుల కుటుంబాలు దీనివల్ల డిస్‌ప్లేస్ అవుతాయి· ఆ ఫ్యామిలీస్ డిస్‌ప్లేస్ కావడమే కాకుండా, ఈ విషయంలో గిరిజనులు హైకోర్టుకు పోవడం కూడా జరిగింది· వారి మెయిన్ డిమాండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్టును యింప్లిమెంట్ చేయాలనేది· ప్రస్తుతం దీనికి వ్యతిరేకంగా జరుగుతోంది కాబట్టి ప్రభుత్వం యింప్లిమెంట్ చేయాలనేది వారి ప్రధాన డిమాండ్· ఇప్పటివరకు ఉన్న లీజెస్, గిరిజన ప్రాంతాలలో ఏ లీజులు అయితే యిచ్చారో వాటిన్నింటినీ క్యాన్సిల్ చేయాలి· నాన్ ట్రైబల్స్‌కు లీజులు యివ్వకూడదు· ట్రైబల్ ఎడ్వయిజరీ కౌన్సిల్ వారు రికమండేషన్స్ చేశారు· వాటిని కూడా వీరు ఖాతరు చేయడం లేదు· ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు కూడా యిచ్చింది· ఆర్·పి· నంబర్ 3734 ఆఫ్ 93 లో చాలా స్పష్టంగా stated that under sec. 2-c of 1959

రెండు అంశాలు చోటు చేసుకొన్నాయి. ఒకటేమో, గత ప్రభుత్వ హయాంలో ఉన్న ముఖ్య మంత్రి గాని, గతంలో ఉన్న మంత్రులు గాని బిర్లా కంపెనీ నుండి కోట్లాది రూపాయలు డబ్బు తీసుకొని, వారికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది అన్నది ఒక అంశం. రెండవది, ఈ పరిశ్రమను మన రాష్ట్రంలో నెలకొల్పడం వల్ల గిరిజన ప్రాంత వాసులకు గాని, సముద్ర తీర ప్రాంత వాసులకు గాని పొల్యూషన్ బెడద ఏర్పడి, ఇబ్బందులు కల్గుతాయని కాబట్టి అది అభ్యంతరకరమనే విషయం చెప్పారు. నేను మాత్రం ప్రధానంగా ఈ పరిశ్రమ నెలకొల్పేందుకు తీసుకొన్న లంచాల గురించి, వాటి పూర్వాపరాల గురించి వెళ్ళకుండా, ఆ సంస్థ ఏర్పాటు కావడం వల్ల మన రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు గురించి చెపుతాను.

1993వ సంవత్సరంలో మెస్సర్స్ ఇండియా రేయాన్ ఇండస్ట్రీస్ వారు మన రాష్ట్రంలో సీ-వాటర్ మెగ్నీషియా ప్లాంట్ ఏర్పాటు చేసుకొనేందుకు మనం నిర్ణయించు కోవడం జరిగింది. దానికి ప్రధానంగా సీ-వాటర్, మరియు ఫ్రెష్ వాటర్ కావాలి. అదే విధంగా క్యాల్సైట్ అనే ముడిసరుకు అవసరం. మన రాష్ట్రంలో విశాఖపట్టణం జిల్లా అనంతగిరి మండలం, నిమ్మలపాడు గ్రామంలో మాత్రమే ఆ ముడిసరుకు ఖనిజ నిక్షేపాలున్నాయి. అంచనాల ప్రకారం దాదాపు 8 నుండి 9 మెట్రిక్ టన్నుల క్యాల్సైట్ ఖనిజం అక్కడ ఉంది. విశాఖపట్టణం నుండి అరకు లోయకు వెళ్ళే మార్గంలో 78వ కి.మీ. దగ్గర డముకో క్రాసింగ్ నుంచి 22 కి.మీ. దూరంలో ఈ మినరల్స్ ఉన్నాయని చెప్పి ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. నిక్షేపాలు ఉన్న ఈ 22 కి.మీ. దూరం వరకు వెళ్ళడానికి వీలుగా రోడ్డను వేసేందుకు బిర్లా కంపెనీ వారికి పర్మిషన్ ఇవ్వడం వల్ల గిరిజనులకు నష్టం జరుగుతున్నదనీ, అక్కడ వున్న చెట్లు పోతున్నాయనీ, అదే విధంగా ఈ 22 కి.మీ. రోడ్డులో ఉన్న గిరిజనుల భూములన్నీ పోతున్నాయని చెప్పడం జరిగింది. అందులో కొంతవరకు వాస్తవం ఉన్న, కొంతవరకు వాస్తవం కాదని మీకు ఈ సందర్భంగా మీ ద్వారా వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ 22 కి.మీ. దూరంలో 1/3 వంతు ఫారెస్టు ఏరియా కాగా, 2/3 వంతు ఫారెస్టు ఏరియా కాదు. ఫారెస్టు కాని భాగంలో మాత్రమే దాదాపు 100 ఫీట్స్ రోడ్డు ఫార్మ్ చేస్తున్న మాట వాస్తవం. ఫారెస్టు ఏరియాకు నష్టం జరుగుతున్నదని, అక్కడ అనేక తోటలు ఉన్నాయని గౌరవ సభ్యులన్నారు అక్కడ ఏ మాత్రం తోటలు లేవు. మరి వారు ఎక్కడ నుండి ఆ సమాచారం తెచ్చారో తెలియడం లేదు. కాకపోతే, ఫారెస్టు ఏరియాలో చిన్న చిన్న చెట్లు ఉన్న మాట వాస్తవం. అది దాదాపు 36 ఎకరాలు ఉంటుంది. రోడ్ ఫార్మేషన్ వల్ల ఈ 36 ఎకరాలకు నష్టం కల్గుతున్న పరిస్థితులలో, తిరిగి 36 ఎకరాలను ప్రభుత్వానికి తిరిగి ఇచ్చే విధంగా కండిషన్స్ పెట్టుకొని, ఒప్పుకోవడం జరిగింది. 20 సంవత్సరాల వరకు అఫోరేస్టేషన్ క్రింద ఆ 36 ఎకరాల్లో ఉన్న చెట్ల నిర్వహణ కోసం అయ్యే ఖర్చును బిర్లా కంపెనీ వారు

భరించే విధంగా కూడ ఒప్పుకోవడం జరిగింది. 22 కి.మీ. రోడ్డు ఫార్మేషన్ కొరకు దాదాపు 12 కోట్ల, 62 లక్షల రూ.లకు ఎస్టిమేట్ చేయడం జరిగింది. అయితే ఇంత మొత్తం ఆనాడు ఉన్న ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రిగాని, సంబంధిత మంత్రులు గాని డబ్బులు లేవని చెప్పడం జరిగింది. ముందు బిర్లా కంపెనీ డబ్బులతో వర్క్ స్టార్ట్ చేయమని చెప్పి, 50 శాతం స్టేట్ గవర్నమెంట్ భరించే విధంగా, 50 శాతం బిర్లా వాళ్ళు భరించే విధంగా ఒక అగ్రిమెంట్‌కు రావడం జరిగింది. రోడ్ ఫార్మ్ అయిన తరువాత సంవత్సరానికి కోటిన్నర రూ.ల చొప్పున మొత్తం ఆరున్నర కోట్ల రూ.లు అప్పు చెల్లిస్తా మని కండిషన్ మీద రోడ్ ఫార్మేషన్ వర్క్ మొదలుపెట్టడం జరిగింది.

అదేవిధంగా అక్కడ ఉన్న మినరల్స్‌ను మైనింగ్ చేయడం వల్ల గిరిజనులకు నష్టం జరుగుతుందని చెప్పారు. ఏ.పి.ఎం.డి.సి.వారు 93 ఎకరాలు మరియు 21 ఎకరాల కోసం రెండు లీజులు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతాల్లో మినరల్స్ ఉన్నాయి. గిరిజనులకు సంబంధించిన మరో 13 ఎకరాలలో కూడా మినరల్స్ ఉన్నాయి కాని దానిని ఇంత వరకు తీసుకోలేదు. అది మన అధీనంలో లేదు. అదేవిధంగా చిప్పాడ వద్ద ప్లాంట్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు. గోస్థని నది నుండి ఫ్రెష్ వాటర్ తీసుకోవడం వల్ల ఆ నదిలో నీరు ఎండిపోయే ప్రమాదం ఉందని తెలియచేశారు. అదేవిధంగా సముద్ర జలాలు కూడ కలుషితం అవతాయని గౌరవసభ్యులు తెలియచేయడం జరిగింది. అందులో కూడ వాస్తవం లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

- బిర్లా కంపెనీ వారు లైసెన్స్ తీసుకొనే ముందే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్" పొందారు. అదేవిధంగా ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడ పొంది ఉన్నారు. దీని గురించి గౌరవసభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మన రాష్ట్రంలో అనేక పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరం ఉంది. గిరిజనులకు ఏ మాత్రం నష్టం జరగకుండా, వారికి ఇవ్వవలసిన కాంపన్‌సేషన్ ఇవ్వడానికి కూడ గతంలో ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం నష్టపరిహారం కూడ చెల్లించడం జరుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

దాదాపు 250 కోట్ల రూ.ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అంతేకాకుండా దాదాపు 70 కోట్ల రూ.ల వరకు ఫారెన్ ఎక్ఛేంజ్ మనకు వస్తుంది. కాబట్టి ఈ పరిశ్రమ గురించి ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము: విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు 250 కోట్ల రూ.ల ప్రాజెక్టు వస్తుంది, కాబట్టి దానిని వదలుకోవడానికి ఒప్పుకోవద్దని చెపుతున్నారు. అధ్యక్షా, గిరిజన ప్రాంతాలను లీజ్‌కు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వమే సిద్ధపడితే, మిగతా వాళ్ళందరూ కూడ గిరిజనులకు చెందిన ఒక్క ఎకరాన్ని కూడ ఈ రాష్ట్రంలో వారికి దక్కకుండా చేస్తారు. గిరిజన ప్రాంతాల రక్షణ కోసం యాక్టు నంబర్ 1/1979 తెచ్చారు. ప్రభుత్వమే చట్టం తెచ్చినపుడు, మరి మంత్రిగారు ఈ భూముల లీజ్‌ను ఏ విధంగా సమర్థిస్తున్నారో నాకు అయితే అర్థం కావడం లేదు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే చెప్పారు It was found that M/s Birla Periclase Ltd., and M/s periclase India Ltd., would be unable to secure surface rights of the lands in Tribal areas in veiw of A.P. Schedule Area Land Transferable Regulation Act 1959 and hence it was decided that A.P. Mineral Development Corporation Ltd., would get the mining leases and transferred in favour of that Company. సార్ ఎప్పుడయితే గిరిజనుల ప్రాంతాలను లీజ్‌కు తీసుకోవడానికి బిర్లా కంపెనీ వారికి హక్కు, అధికారం లేదో, అటువంటి హక్కు ప్రభుత్వానికి ఏ విధంగా సంక్రమిస్తుంది? ప్రభుత్వం ఒక దళారీగా వ్యవహరించవలసిన అవసరం లేదు. గిరిజనుల హక్కులను వమ్ము చేయడానికే ప్రభుత్వం ఉపయోగపడుతున్నది. మరి దానిని ఏ విధంగా మంత్రిగారు సమర్థిస్తున్నారో నాకు మాత్రం అర్థం కావడం లేదు. మంత్రిగారు ఏమైనా ఆ యాక్టు ప్రొవిజన్స్‌కు రిలాక్సేషన్ ఇచ్చారా? అనుమతి ఇచ్చారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. This Mines and Minerals Regulation Act, 1957 and G.O.Ms.No.264 (I & C)-1 dated 7.8.91 states that "no prospective licence or mining lease shall be granted in schedule areas to any person who is not a Member of the Scheduled Tribe." So definitely, the Government is well aware that Birla is not a scheduled member.

Secondly, the Forest Conservation Act, 1980 says that if any industry wants to takeup mining operations, the Project has to submit Environment Impact Assessment Report and it should be made publicly available. In this particular case, 12.40 మ. there is no such report. ఎన్విరన్‌మెంట్ డిపార్టుమెంటు నుంచి రిపోర్టేదో అందుబాటులో వుండవమ్పను. అది కాదు. గిరిజనుల భూమిని తీసుకుని

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము : విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి.

ఏ విధంగా దానిని సమర్థిస్తారు? వాటి మీద హక్కులు వారికి సంక్రమింపజేశారా? అక్కడ నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. వేలాది మంది గిరిజనుల భూములు స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా తీసుకోడానికి ప్రభుత్వం గాని, మీ డిపార్టుమెంటుగాని ప్రెసిడెంట్ కన్సెంట్ తీసుకున్నారా? ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను ఒమిట్ చేసి ఈ విధంగా హక్కులు పొందేరా?

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పలనరసింహరాజు:- మీ ద్వారా అడిగేదేమంటే, గోస్తనీ నది నుంచి నీరు తీసుకుంటామని అంటున్నారు. అక్కడ వున్న పి.డబ్ల్యు.డి. ఎస్.ఇ., మరియు కలెక్టరుగారి నివేదిక తీసుకోకుండానే, ప్రిపేర్ చేస్తున్న సమయంలోనే ప్రభుత్వం జి.ఓ. యివ్వడం ఎంతవరకూ సమంజసం? 40 వేల జనాభాకు సంబంధించి మంచినీటి పథకాలున్నాయి. అక్కడి ప్రజలు త్రాగడానికి నీరు లేక యిబ్బందిపడుతున్న మాట వాస్తవ మేనా? ఈ రోజు కూడా ప్రభుత్వం జి.వో. అమలు చేయడం ఎంతవరకూ సమంజసం? ఆ జి.ఓ.ను రద్దు చేయాలి. అక్కడ మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రజలు, మేము కలెక్టరుగారికి, పి.డబ్ల్యు.డి. ఎస్.ఇ.గారికి విజ్ఞాపనపత్రాలు యిచ్చాము.

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):- మీ ద్వారా అడిగేది, కేంద్రప్రభుత్వం అనుమతి యివ్వకముందే, అలాగే పర్యావరణం శాఖ నుంచి ఆమోదం పొందకముందే రోడ్ల నిర్మాణం కోసం ఆ ఇండస్ట్రీ యాజమాన్యంతో ఒక అంగీకారానికి వచ్చింది. ఇది నిజమేనా? మంత్రిగారి దృష్టికి తెచ్చేది, కేంద్రప్రభుత్వం అనుమతి రాకముందే పర్యావరణ శాఖ కూడా అనుమతియివ్వకముందే ఎందుకు నిర్ణయించారు? పర్యావరణ శాస్త్రజ్ఞులు అక్కడ ప్లాంటు నిర్మిస్తే చాలా ప్రమాదం వున్నదని చెప్పారు. ఆ ఒక్క ప్రాంతం మాత్రమే రెసిడెన్షియల్‌గా డెవలప్ అవుతోంది. అనకాపల్లి దారిలో స్టీలుప్లాంటు వచ్చింది. ఈ రెసిడెన్షియల్ ఏరియాలో ప్లాంటు నిర్మిస్తే కాలుష్యం వస్తుందని ఆంధ్రాయూనివర్సిటీ శాస్త్రజ్ఞులు, కలెక్టరు కూడా రిపోర్టు యిచ్చారని మాకు సమాచారం వుంది. అక్కడ ప్లాంటు నిర్మాణం చేపట్టడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలలో ఎవరు ముందు నిర్ణయించారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- మంత్రిగారు సరిగ్గా క్లారిఫికేషను యివ్వలేక పోతున్నారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో మంచినీరుకు కరువు వుంది. ఆ జి.ఓ.ను రద్దు చేసుకోమంటే ఎందుకు రద్దు చేసుకోవడం లేదు? 22 కి.మీ. దారి పొడవునా అడవులను నరికేశారు. ప్రత్యామ్నాయంగా స్థలాన్ని యిచ్చి అడవిని పెంచడానికి ఎంతవరకూ సమంజసం? ఇలా నరుక్కుంటూ పోయి, కొత్తగా ఫారెస్టును పెంచాల్సిన అవసరం ఏమిటి?

రోడ్డు 20 అడుగుల నుంచి 30 అడుగులు, 90 అడుగులు చేస్తున్నారు. గత ప్రభుత్వం అవినీతితో బిర్లా పెరిక్లాస్ వారికి యిస్తే, మీరు కూడా అదే పద్ధతిలో చేస్తున్నారు. ఇటు వంటి వ్యతిరేకమ్మైన నిర్ణయాలు గవర్నమెంటు ఎందుకు తీసుకోవడం? భూగర్భ జలాలు బాగా తగ్గిపోతున్నాయి ఒకపక్క.

మంత్రిగారిని మీ ద్వారా అడిగేదేమంటే, జంటనగరాలకు నీళ్ళు లేవు. హిమాయత్ సాగరులో శంకరపల్లి వద్ద రిజర్వాయరు కట్టారు.

మిస్టర్ స్పీకర్:- దీనికీ దానికీ సంబంధం లేదు. No, this is a separate subject. You seek clarification on the subject but not on the Twin Cities.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అక్కడ రిజర్వాయరు వుంది. గండిపేటలో నీళ్ళు లేవు. శంకరపల్లిలో రిజర్వాయరు వుంటే, చుట్టుపక్కల వున్న గుట్టలకు ప్రెషర్ యివ్వకూడదని కలెక్టరుగారు తెలిపితే, మునిసిపల్ మినిస్టరుగారు, ఈ మంత్రిగారు క్రిందిస్థాయి పర్మిషను లేకుండా అక్కడ క్రషరుకు పర్మిషను ఇచ్చారు. అక్కడ మంచినీటి సమస్యను దృష్టిలో వుంచుకుని యిచ్చిన ఆ పర్మిషనును కాన్సిల్ చేస్తామన్నారు, ఎందుకు చేయలేదు?

శ్రీ ఎం. దామోదర్‌రెడ్డి:- ఏజెన్సీ ఏరియాలో ఫారెస్టు క్లియరెన్సు యాక్టు, ల్యాండు ట్రాన్సాక్షన్ రెగ్యులేషను యాక్టు మూలంగా ట్రైబల్సుకు తప్ప ఎవరికీ ల్యాండు యివ్వకూడదు. కాని ప్రభుత్వరంగ సంస్థలకు యివ్వవచ్చును. ఆ ప్రకారం ఎ.పి.ఎం. డి.సి. ద్వారా లైసెన్సు లీజు తీసుకోవడం జరిగింది. గోస్తనీనది నుంచి యింతవరకూ వాటర్ పంపిణీ జరగలేదు. ఈ ఫ్యాక్టరీ కూడా యింతవరకూ ప్రొడక్షను స్టార్టు చేయలేదు. గోస్తనీనది నీటి విషయంలో అక్కడ ప్రజలకు యిబ్బంది కలిగితే, మంచినీటి గురించి సమస్య ఏర్పడితే దీనికి సంబంధించి రిపోర్టు తెప్పించుకోవడం జరుగుతుంది. బిర్లా పెరిక్లాస్ వారు 1993లో ఇండస్ట్రియల్ లైసెన్సు కేంద్రప్రభుత్వం నుంచి తీసుకోవడం జరిగింది. పొల్యూషను కంట్రోల్ బోర్డు నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని గౌరవనీయులు బాల్‌రెడ్డిగారు చెప్పారు. ఇప్పటికి గోస్తనీనది నుంచి ప్లాను చేసుకోవడం జరిగింది. ఇండస్ట్రీకి యిప్పుడు నీరు సప్లై కావడం లేదు, ఉత్పత్తి కూడా లేదు. ఇప్పుడే దాని విషయంలో ఆందోళనపడ నక్కరలేదు. ఇటువంటి పరిశ్రమలకు అడ్డుకోవడం మంచిది కాదు. గిరిజనులకు నష్టం జరిగితే, గిరిజన ప్రాంతాలలో మైనింగ్ జరుగుతున్న చోట్ల ఎంప్లాయిమెంటు విషయంలో

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు రాబడిన విషయము : విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తీయుటను గూర్చి.

వారికి ప్రాధాన్యత యివ్వాలని, ఆ పరిశ్రమలలో టెక్నికల్‌గా ఎలిజిబిలిటీని బట్టి స్థానికు లకు అవకాశం యివ్వాలని ప్రభుత్వానికి ఉద్దేశం వుంది. కనుక ఈ పరిశ్రమ మూలంగా ఆ ప్రాంతానికి సంబంధించి ఎలాంటి సమస్యలు భవిష్యత్తులో కలుగవని వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ప్లాంటు గిరిజనేతరులకు యిచ్చామని, కేవలం పని మాత్రం గిరిజనులకు యిస్తామని అంటున్నారు. ఏజన్సీ ఏరియాలో భూములు గిరజనేతరులకు యివ్వకూడదన్న నిబంధన తప్పేరు. పర్యావరణం క్లియరెన్సు విషయంలో ప్రాజెక్టు కుదరదు అంటే వారిని లెక్క చేయలేదు. అక్కడ వాతావరణం కలుషితం అవుతుంది. ఇది సీరియస్ సమస్య. ఆ ప్రాంతాన్ని ఏ షరతు మీద కౌలుకు యిచ్చారు? ఈ విషయాన్ని తిరిగి ఆలోచించి, ప్రభుత్వం తన చట్టపరిమితికి లోబడి, చట్ట వ్యతిరేకంగా యిచ్చారు కనుక దానిని పునర్విచారణ చేస్తారా?

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- అధ్యక్షా, ఇవన్నీ యిప్పుడు యిచ్చిన పర్మిషన్లు కావు. అన్ని చట్టానికి లోబడే యిచ్చారు. వీటిని నిలుపుదల చేసి తిరిగి పరిశీలించాలనడం భావ్యం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- గిరిజనుల భూమిని యితరులకు యిచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- ప్రభుత్వరంగ సంస్థలకు వుంది. ఎపిఎండిసి ద్వారా లీజుకి తేసుకోవడం జరిగింది.

12.50 మ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు గోస్తనీనది క్రింద వాటర్ ఇస్యూ అది వేరే విషయం. మొత్తం నదిలో వుండే నీటిని ధారాదత్తం చేశారు. ఇది బర్నింగ్ సమస్య, మంత్రిగారు లైట్‌గా తీసుకుంటున్నారు. వారిని ఏ విధంగా కన్విన్స్ చేయాలో నాకు అర్థం కావడం లేదు. ఆ నదిలో నీరు తీసుకునే హక్కు ప్రజలకు లేదు. ఆ జీ.వో. ప్రకారం రైట్స్ ట్రాన్స్‌ఫర్ అయినాయి. ఏ కంపెనీ అయినా, ఎ.పి. షెడ్యూల్ ఏరియా యాక్టు 1952 ప్రకారం హక్కు లేదు. కానీ లేని హక్కు కల్పిస్తున్నారు. Mines and Minerals Regulation Act, 1957 and G.O.Ms.No. 264, dt. 7.8.91 state that no prospective licence or Mining Lease shall be granted in scheduled areas.to any person who is not a member of the Scheduled Tribe. లీజుకు ఇవ్వడానికి కూడా వీలులేదు. వాళ్ళకు రైట్

లేదు కాబట్టి మేము దళారీలాగా పనిచేసి వాళ్ళకు ఇచ్చాము అంటే అన్యాయం. ఇంత దారుణం ఎక్కడయినా ఉంటుందా? మీకు హృదయపూర్వకంగా తెలుసు, ట్రైబల్స్‌కు నష్టం జరుగుతోందని. చట్టం కూడా వారిని గార్డ్ చేయలేని పరిస్థితిలో వుంది. మీకు రైట్ ఉంది కాబట్టి తేసుకున్నాము అంటున్నారు. కార్పొరేషన్‌కు రైట్ ఎక్కడ వుంది చెప్పండి. గిరిజన ప్రాంతంలోని మైన్స్ లీజ్‌కు ఇవ్వడానికి కార్పొరేషన్‌కు జి.వో. ఎక్కడ వుంది. సభ ముందు పెట్టమనండి.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- గౌరవసభ్యులు ఆలోచించాలి. మన రాష్ట్రంలో వున్న ఫారెస్ట్ ఏరియాలో ప్రిషియస్ స్టోన్స్, బాక్సైట్, క్వార్ట్జ్, లైట్‌రైట్, ఐరన్ ఉంది. పబ్లిక్‌రంగసంస్థల ద్వారా దానిని తీసుకొనే అవకాశం ఉంది కాబట్టి ఆ ప్రయత్నం చేస్తున్నాము తప్ప గిరిజనులకు నష్టం చేయాలని కాదు. అక్కడ పరిశ్రమలు ఏర్పడితే గిరిజనులకు ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంది. వారు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

(At this juncture Sri Ch. Vidyasagara Rao and Sri N. Raghava Reddy were on their legs trying to speak)

Mr. Speaker:- I have given ample time. Please.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు ఊహించుకోమంటున్నారు; అక్కడ మినరల్స్ ఉంటాయని. చట్టాలను పకడ్‌బందీగా తయారుచేయడానికి - అసలు గిరిజన ప్రాంతంలో వున్న సంపద గిరిజనేతరులకు ఇవ్వడానికి లేదు చెట్టుగానీ, పుట్టగానీ, పండ్ల గానీ, ఖనిజాలు గానీ మట్టిగానీ గిరిజనులకు చెందుతుందని చట్టం చెబుతుంటే, ఉన్నాయి కాబట్టి అని ఉహాజనితమయిన జవాబు ఇవ్వకండి. ఈ అనంతగిరి గిరిజన ప్రాంతంలో వందల ఎకరాల భూమి ఏ చట్టప్రకారం లీజుకు తేసుకున్నారు? గిరిజనేతరుడ్నైన బిర్లాకు ఏ విధంగా ధారాదత్తం చేశారు? దీనిని ఏ విధంగా సమర్థిస్తారు చెప్పండి.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:- అధ్యక్షా, వివరంగా చెప్పడం జరిగింది. ఎ.పి.ఎం.డి.సి. లీజుకు తీసుకొని ఎ.పి.ఎం.డి.సి. ద్వారా బిర్లాకు లీజుకు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎ.పి.ఎం.డి.సి. లీజుకు తీసుకుంది. గిరిజన ప్రాంతంలో ఎ.పి.ఎం.డి.సి.కి తీసుకొనే అధికారం ఉంది. గిరిజనులకు ఉద్యోగాలు

ఇస్తామని చెబుతున్నారు· ఉద్యోగం సంగతి ఎట్లా వున్నా వున్న గుడిసె వూడిపోవడం ఖాయం· మరి ఉద్యోగాలు ఎంతమందికి ఇప్పిస్తున్నారు? ఎంతమంది గిరిజనులకు ఇవ్వడానికి ఒప్పందం కుదిరిందో చెప్పండి·

శ్రీ ఆర్·ఎస్·డి·పి· అప్పల నరసింహరాజు:– అధ్యక్షా, అసలు నివేదిక రాకుండా ఇటువంటి అధికారం ఎవరు ఇచ్చారు? ఇప్పుడు టీమిలీ పురపాలక సంఘం డ్రింకింగ్ వాటర్ దీని ద్వారానే తేసుకుంటున్నది· దానిపై స్థానంలో వున్న ప్రాంతంలో కూడా 40 వేల మందికి మంచినీరు లభ్యంకావాలి కాబట్టి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, గిరిజన ఏరియాలలో చట్టానికి సంబంధించి నంతవరకు ప్రభుత్వం లీజుకు తేసుకోవచ్చు· గిరిజనుల ద్వారా దానిని అభివృద్ధి చేయాలి తప్ప వేరె వారికి లీజుకు ఇవ్వడానికి అవకాశం లేదు· దీనిని భారత రాష్ట్రపతి తప్ప ఎవరూ మార్చడానికి లేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మంత్రిగారిని పదే పదే అడగడం బాగుండదు· మీకు అధికారం ఉంది· చేశాము అంటున్నారు· ఏ విధంగా అధికారం ఉంది· నాన్ ట్రైబల్స్‌కు ఇచ్చే అధికారం ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా సెంటు భూమి కూడా గిరిజనులకు దక్కని పరిస్థితి వస్తుంది· అసలు కార్పొరేషన్ తేసుకునే పరిస్థితి వస్తే, ఏ చట్టం ప్రకారం నాన్‌ట్రైబల్‌కు ఇచ్చారు? లీజుకు ఇవ్వడం పొరబాటు ఇవ్వకూడదు అని చట్టాన్ని క్రోడీకరించి చెబుతున్నాము· రాష్ట్రంలో గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు· ఇది జరిగితే ఇండస్ట్రీలు వస్తాయి· రాష్ట్రంలో షెడ్యూలు ఏరియా అనేది ఉండదు· మంత్రిగారు కలెక్టరుగారి రిపోర్టు చూడకుండానే మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌కు వచ్చారు·

శ్రీ ఎం· దామోదరరెడ్డి:– అధ్యక్షా, చట్టరీత్యా ప్రభుత్వరంగ సంస్థలకు ఫారెస్టు ఏరియాలను మైనింగ్‌కు తేసుకొనే హక్కు ఉంది· దానికి సంబంధించిన జి·ఓ·ను గౌరవ సభ్యులకు తప్పకుండా సర్క్యులేట్ చేస్తాను· ఈ గోస్తనీ నది నీటి సమస్యపై గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు· నా వద్ద ప్రస్తుతం సమాచారం లేదు· ఒకవేళ నిజంగా మంచినీటి కొరత ఏర్పడితే దానికి తగు చర్య తేసుకుంటాము· గిరిజనులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుంది అనేమాట వాస్తవం కాదు· గిరిజనులు కూడా ఎప్పుడూ అడవులలోనే వేటాడుకుంటూ బ్రతకాలనేది మంచిపద్ధతి కాదు· వారిలో కూడా అవేర్‌నెస్ రావాలి· వారు కూడా చైతన్యవంతులు కావాలి· పరిశ్రమలు వస్తే వారు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను·

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు రాబడిన విషయము: విశాఖజిల్లాలోని అనుసూచిత ప్రాంతమైన అనంతగిరి మండలంలోని నిమ్మల పాడు గ్రామం నుండి మెస్సర్సు బిర్లా పెరిక్లాస్ లిమిటెడ్ వారు ముడి పదార్థములను త్రవ్వి తేయుటను గూర్చి.



శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మొదటి విషయం మంత్రిగారు ఫారెస్టు ఏరియా అన్నారు. ఇది ట్రైబల్ ఏరియాలలో వున్న మినరల్స్‌ను మైనింగ్ కార్పొరేషన్ వారు లీజుకు తేసుకోవచ్చని చెబుతున్నారు. నేను అంగీకరిస్తాను. You cannot further lease. మళ్లీ ప్రైవేటు పార్టీ బిర్లాకు ఇచ్చి బిజినెస్ చేసుకోమనే అధికారం ఎవరు ఇచ్చారు? మీ కార్పొరేషన్ సక్రమంగా ఆ మినరల్స్‌ను త్రవ్వించి డెవలప్ చేయించే బాధ్యత నుండి మధ్యదళారీగా మారిపోయి ప్రైవేటు పెట్టుబడిదారులకు లీజుకు ఇచ్చే అధికారం మీకు చట్టంలో ఉందా? క్లారిఫై చేయండి.

1.00 మ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారిని అడిగి అడిగి మేము కూడా విసిగిపోయాము. మంత్రిగారు అంటున్నారు, మీరు చెప్పినవి ఆలోచించి తరువాత పంపిస్తాము అంటున్నారు. మేము 304 నోటీసు ఇచ్చాము. అధికారులు సరియైన సమాచారం ఇవ్వలేదు. గిరిజనుల హక్కులను మీరు కాలరాస్తున్నారు. గిరిజనులు చాలా నిస్సహాయులుగా మిగిలిపోతున్నారు. రాష్ట్ర శాసన సభలో ఇంతసేపు చర్చ జరిగినప్పటికీ కూడా ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడంలేదు. ఫ్యాక్టరీకి పర్మిషన్ ఇచ్చాము అని చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. గిరిజనుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైంది. నదిప్పైన ఇచ్చిన జి.ఓ. ఉపసంహరించుకోవాలి. మైనింగుకు పర్మిషను ఇచ్చారు, దానిని నిలుపుదల చేయాలి. మేము ఎంత డిమాండు చేసినా మంత్రిగారు స్పందించడం లేదు. కాబట్టి మంత్రిగారి వైఖరికి, గిరిజనులకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఉన్న వైఖరికి మేము వ్యతిరేకంగా వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఏజెన్సీ ఏరియాలలో ఉన్న మైన్స్ మీరు తేసుకోవడానికి అవకాశం ఉంది. కాని మీరు గిరిజనుల ద్వారా అభివృద్ధి చేయాలి, తప్ప ప్రైవేటు పార్టీలకు మీరు ఇవ్వడానికి వీలులేదు. ఇందుకు భారత రాష్ట్రపతి ఆమోదం ఉంటే తప్ప అది చెల్లదు. ఆ జి.ఓ.ను ఉపసంహరించుకోనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఇది చిన్న విషయమే. చిన్న విషయం పైననే యుద్ధం జరుగుతున్నది. సూత్రబద్ధంగా ప్రభుత్వం చట్టాధికారం చేస్తున్నది.

ప్రభుత్వం చట్టధిక్కారం చేయడం న్యాయం కాదు. గిరిజనులకు అక్కడే అన్యాయం జరిగిందని కాదు. మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు వారే స్వయంగా ప్రాజెక్టు వంటిది నెలకొల్పి గిరిజనులకు ఉపాధి కల్పించి ఉంటే బాగుండేది. అక్కడ ఉండే వనరులు గిరిజనులకు చెందాలే తప్ప, వేరికే, వారికే కాకుండా బిర్లా వారికి అమ్మడానికి వీలు లేదు. ఈ విషయంలో ప్రభుత్వం తమ బాధ్యతను గుర్తించనందుకు, గిరిజనుల పట్ల చట్టం పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నందుకు నిరసనగా మేము కూడా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ సర్వీసెస్.

## ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయములు: (1) గుంటూరు జిల్లా, సత్తెనపల్లిలోని శాతవాహన స్పిన్నింగు మిల్లు మూసివేయుటను గూర్చి

ముఖ్యమంత్రి తరఫున సర్వీసులు, న్యాయశాఖమంత్రి (శ్రీ టి. సీతారాం):- గుంటూరు జిల్లా, సత్తెనపల్లిలో శాతవాహన ప్రత్తి రైతుల సహకార స్పిన్నింగ్ మిల్లు లిమిటెడ్‌ను 1982లో నెలకొల్పారు. రైతు రంగంలో దీని ప్రాజెక్టు వ్యయం రూ. 550.00 లక్షలు. ఈ మిల్లు సామర్థ్యం 23,760 నూలు కండెలు. గుంటూరు జిల్లాలోని 423 గ్రామాలలో విస్తరించివున్న 11,850 ప్రత్తి రైతులకు ఈ మిల్లు వాటాలను జారీ చేసింది. రైతు సభ్యుల నుండి రూ. 24.00 లక్షల మొత్తాన్ని వాటా మూలధనంగా వసూలు చేయడమైంది.

2. ఈ మిల్లులో 726 మంది కార్మికులు సిబ్బంది ఉన్నారు. వేరిలో 86 మంది బదిలీ కార్మికులు. మిగిలిన 640 మంది శాశ్వత వర్గానికి చెందిన వారు. ఈ 640 మంది శాశ్వత కార్మికులు, సిబ్బందిలో 500 మంది శ్రీలంక కాందిశీకులు. మిగిలిన 140 మంది స్థానిక వ్యక్తులు.

3. ఈ క్రింది వనరుల ద్వారా ప్రాజెక్టుకు పెట్టుబడులను సమకూర్చడమయింది:-

| | రూ.లక్షలలో |
|---|---|
| 1. రాష్ట్ర ప్రభుత్వం నుండి సేకరించిన పెట్టుబడి | 169.00 |
| 2. ఇతరుల నుండి సేకరించిన పెట్టుబడి | 103.13 |

| | రూ. లక్షలలో |
|---|---|
| 3. రాష్ట్ర ప్రభుత్వం నుండి సేకరించిన రుణం. | 10 00 |
| 4. ఐడిబిఐ/ఐఎఫ్‌సిఐ/ఐసిఐసిఐ నుండి సేకరించిన రుణం. | 268 00 |
| మొత్తం . | 550.13 |

4. శాతవాహన మిల్లు 1991 వరకు ఐడిబిఐ/ఐఎఫ్‌సిఐ/ఐసిఐసిఐ లకు వడ్డీ రూపేణా 258.12 లక్షల మొత్తాన్ని చెల్లించింది.

5. 1.2.1994 తేదీనాటికి శాతవాహన మిల్లు ఐ.డి.బి.ఐ.కి, ఐ.ఎస్.సిఐ/ ఐ.సి.ఐ.సి.ఐ.లకు అసలు మొత్తం క్రింద రూ. 268.00 లక్షల పైకం బాకీ వుండగా రూ. 206.70 లక్షలు, వడ్డీ క్రింద 222.39 లక్షలు, అపరాధ వడ్డీ క్రింద రూ. 60.88 లక్షలు చెల్లించవలసి ఉన్నది.

6. ఈ మొత్తాలను రాబట్టేందుకు, ఆర్థిక సహాయ సంస్థలు, భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు రూ. 434.92 లక్షల మొత్తాన్ని రాబట్టేందుకు 1993 మేలో బొంబాయి హైకోర్టులో ఒక దావాను దాఖలు చేశాయి. రిసీవర్‌ను నియమించేందుకు వీలుగా 19.8.1993 తేదీన కోర్టు ఉత్తరువులను పొందాయి.

7. దరిమిలా మిల్లు అభ్యర్థన మేరకు బొంబాయి హైకోర్టు 8.2.1994వ ఉత్తరువులను సవరించి, బకాయిల చెల్లింపు క్రింద బకాయిలను ఐడిబిఐకి నెలకు రూ.3.00 లక్షలు చెల్లించాలని మిల్లుకు ఆదేశాలు జారీ చేసింది. వరుసగా 3 నెలలు బకాయి చెల్లించని సందర్భంలో రిసీవర్‌ను నియమించినట్లు భావించడమవుతుంది. మొదటి వాయిదాను 31.3.1994 లోగా చెల్లించవలసి ఉంటుంది. మిల్లు 17.2.1994 నుండి 28.4.1994 వరకు లేఆఫ్‌లో ఉంది. అనివార్య పరిస్థితులమూలంగా మిల్లు సకాలంలో వాయిదాలను చెల్లించలేకపోయింది. 31.3.1994 నాటికి బకాయిపడివున్న రూ. 3.00 లక్షల మొదటి వాయిదా క్రింద మిల్లు 14.5.1994తేదీన ఐ.డి.బి.ఐ.కి ఒక చెక్కును జారీ చేసింది. బకాయిపడ్డ ఇతర వాయిదాలను కూడా త్వరలో చెల్లించగలమని మిల్లు వారు వాగ్దానం చేశారు. అయితే, ఈలోగా ఐ.డి.బి ఐ. రిసీవర్‌ను నియమిస్తూ కోర్టు ఉత్తరువులను పొందింది.

8. బొంబాయిలోని హైకోర్టుకు చెందిన కోర్టు రిసీవరు మిల్లులను స్వాధీనం చేసుకుని, వారి స్థాయిలో మిల్లుల ఇన్‌వెంటరీని తయారుచేసి 18.10.1994న మిల్లుకు సీలు వేశారు. కోర్టు రిసీవర్ వారి సొంత భద్రతా సిబ్బందిని నియమించి, మిల్లులోనికి ప్రవేశించడానికి ఎవ్వరిని కూడా అనుమతించలేదు.

9. మొత్తం వడ్డీని మాఫీ చేసినట్లయితే, బకాయివున్న అసలు మొత్తాన్ని చెల్లించి, ఏకకాల పరిష్కారం కుదుర్చుకొనే అవకాశాన్ని ప్రభుత్వం ఆర్థిక సంస్థలకు కలుగ చేసింది. ఈ అవకాశానికి ఐ.డి.బి.ఐ. ఎలాంటి జవాబు పంపలేదు.

10. సత్తెనపల్లిలోని శాతవాహన ప్రత్తి రైతుల సహకార స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్‌కు 31.3.1994 తేదీ నాటికి రూ. 681.36 లక్షల మేరకు నష్టాలు పేరుకు పోయాయి. 1986–87 నుండి ఈ మిల్లు యొక్క నికర లాభనష్టాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:–

| సంవత్సరం | | | నికర లాభం/నష్టం |
|---|---|---|---|
| 1986–87 | ... | (–) | 62.61 |
| 1987–88 | ... | (–) | 32.03 |
| 1988–89 | ... | (–) | 24.21 |
| 1989–90 | ... | (–) | 55.73 |
| 1990–91 | ... | (–) | 50.77 |
| 1991–92 | ... | (–) | 101.10 |
| 1992–93 | ... | (–) | 62.32 |
| 1993–94 | ... | (–) | 77.22 |
| 1994–95 (ఆగష్టు, 94 వరకు) | ... | (–) | 15.71 |

11. శాతవాహన మిల్లులకు నిరంతరం నష్టాలు రావడానికిగల కారణాలు స్థూలంగా ఈ క్రింది విధంగా ఉన్నాయి:–

1. <u>యంత్రాలు పాతవి కావడం, పనికి రాకుండా పోవడం:</u> —

ఇండిక్విప్ తయారీ రింగు ఫ్రేములతో 1982వ సంవత్సరంలో ఈ మిల్లును నెలకొల్పడం జరిగింది. బిల్డరు మిషన్ కోసం ఈ రింగు ఫ్రేములు హైడ్రాలిక్ డ్రైవ్‌ను కలిగి వుంటుంది. ఇతర తయారీలు యాంత్రిక బిల్డర్ మోషన్‌ను కలిగి వుంటాయి. ఈ రింగు ఫ్రేముల తయారీదార్లు వీటి తయారీని నిలిపివేశారు. లోపభూయిష్టమైన బిల్డర్ మోషన్ కారణంగాను, ఫ్రంటు రోలర్ డ్రైవ్ అసెంబ్లీ కారణంగాను ఇండిక్విప్ యంత్రాలు గరిష్టతమమైన ఉత్పాదకత కోసం గరిష్టతమమైన వేగంగా తిరగలేవు. సదరు లోపాలను సరిదిద్దేందుకు మిల్లు ప్రయత్నాలు చేసింది. అయితే, సరఫరాదారు తమ తయారీ యూనిట్‌ను మూసివేశాడు. మిల్లు సదరు యంత్రాల కోసం ఎక్కడి నుండి కూడా విడి

భాగాలను పొందలేకపోయింది. మిల్లు 88 గ్రాముల 'సిట్రా' ఉత్పాదకత స్థాయి ప్రమాణాన్ని సాధించలేకపోతున్నది. మిల్లు ప్రస్తుతం 64 నుండి 66 గ్రాముల ఉత్పాదక స్థాయిని మాత్రమే సాధించగలిగింది.

(ii) మిల్లులోని శ్రీలంక కాందిశీకులు సమర్థవంతంగా అవసరమైన రీతిలో పని చేయడం లేదని కనుగొనడమైంది. ఈ కార్మికులు అత్యధిక పనిభారాలను తట్టుకుని పని చేయలేకపోతున్నారు.

(iii) కార్మికులు అధిక స్థాయిలో గైరుహాజరవుతున్నారు. వీరు నియతంగా హాజరుకావడం లేదు. ఫలితంగా తక్కువ సామర్థ్యాన్ని వినియోగించుకోవడమవుతుంది.

(i) ఈ మిల్లు ~~నిరంతరంగా~~ నిర్వహణ పెట్టుబడి సమస్యను ఎదుర్కొంటూ, తద్వారా సీజనులో సహేతుకమైన ధరలకు మంచి నాణ్యతగల ప్రత్తిని కొనుగోలు చేయలేకపోతున్నది. అంతేకాకుండా, అధిక ధరలకు తక్కువ నాణ్యత గల ప్రత్తిని కొనుగోలు చేయవలసి వస్తున్నది. అందువల్ల, మిల్లు తక్కువ ఉత్పాదకత, నిర్వహణ పెట్టుబడి మరింత తరుగుదల విషవలయంలో పడిపోతున్నది.

12. ఖాయిలాపడిన సహకార స్పిన్నింగ్ మిల్లుల ప్రయివేటీకరణకు సంబంధించి, వాటిని పునరుద్ధరించే/తిరిగి ప్రారంభించే విషయాన్ని ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తున్నది. ఈ ఖాయిలా పడిన మిల్లులను నడపాలా లేక వాటిని ప్రయివేటు వారికి అప్పగించాలా అనే అంశంపై ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొనే విషయాన్ని ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తున్నది.

అధ్యక్షా, దీనికి సంబంధించి ప్రభుత్వం ఇటీవలనే ఒక హై పవర్ కమిటీని వేయడం జరిగింది. ప్రతి మిల్లును ఇండివిడ్యుయల్‌గా పరిశీలించి, రెవ్యూ చేసి ఈ మూతపడడానికి గల కారణాలను తెలుపుతూ ప్రభుత్వానికి తక్షణమే ఒక రిపోర్టును సబ్మిట్ చేయవలసిందిగా ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత వాటి మీద ఏ విధమైన చర్యల ద్వారా ఈ మిల్లును తిరిగి తెరిపించాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

1.10 మ. శ్రీమతి పి. భారతి:- గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా ఈ మిల్లు సత్తెనపల్లిలో ఉంది. ఆ చుట్టుప్రక్కల అనేక గ్రామాలకు చెందిన రైతులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఈ మిల్లును నిర్మించడం జరిగింది.

5 మే, 1995. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు : (1) గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని శాతవాహన స్పిన్నింగు మిల్లు మూసివేయుటను గూర్చి.

మిస్టర్ స్పీకర్:- రూల్ 74 కాల్ అటెన్షన్ క్రింద మినిస్టర్ స్టేట్‌మెంట్ అయిన తరువాత క్లారిఫికేషన్ ఉంటుంది. 304 క్రింద అయితే స్పీచ్ ఇవ్వవచ్చు.

Sri T. Sitaram:- I have made very categorical statement. ఏమయినా వివరాలు కావాలంటే అడగమనండి, తప్పకుండా వివరిస్తాను.

శ్రీమతి పి. భారతి:- ఈ మిల్లులో పని చేసేవారితో ఒక బాడీని ఎన్నుకోవడం జరిగింది. అది కలెక్టర్ పరిధిలో పని చేసింది. 8 సంవత్సరాలు ఆ బాడీ క్రింద పని చేసిన మేనేజింగ్ డైరెక్టర్స్ అవినీతికి పాల్పడ్డారు. వారి పేర్లు తమ దృష్టికి తీసుకురావలసి ఉంది. ఈ మిల్లు సర్వనాశనం కావడానికి వారే కారకులని కార్మికులు, అక్కడి ప్రజానీకం అభిప్రాయాలు వ్యక్తపరచారు. అందులో ఎం.కె. చౌదరి, ఎం. మహాలింగప్ప, జె. ఆర్. నాయర్ శ్రీనివాస్‌భట్, ఆర్. రామారావు మేనేజింగ్ డైరెక్టర్స్‌గా చేశారు. వీరేకాకుండా అధికారులు కూడా కొంతవరకూ భాగస్వామ్యం వహించారు. ముఖ్యంగా మహాలింగప్ప ఎం.డి.గా ఉన్నంత కాలం ఎక్కువ అవినీతి జరిగిందని చెప్పడానికి మా వద్ద ఆధారాలు ఉన్నాయి. ఈ విధంగా అవినీతికి పాల్పడిన మేనేజింగ్ డైరెక్టర్స్ మీద విచారణ జరిపితే ప్రభుత్వానికి కొంత ప్రయోజనం జరుగుతుంది. ఎందుకంటే ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు. కాంది కులకు 51 ఎకరాల విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి భూమిని ఇచ్చింది. వారంతా బ్రతుకు తెరువులేక ఈనాడు బజారులోపడ్డారు. లీగల్‌గా ఉన్న స్థానికులు 300 మంది, మొత్తం 816 మంది వరకూ ఇక్కడ నిరుద్యోగులుగా ఉన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు తక్షణ చర్యలు తీసుకోవాలి. ఐ.డి.బి.ఐ. నుండి దీనిని విముక్తి చేయాలి. ఆ బాకీ చెల్లించడానికి కొంత వివాదం ఉంది. మాకు అర్థ మయినంతవరకూ వారు ఇచ్చిన నికరబాకీ తీరుస్తాము, కానీ వడ్డీ ఇవ్వము అని ప్రభుత్వం చెబుతోంది. వడ్డీమీదనే ఆధారపడి పెట్టిన బ్యాంకుల విషయం వివాదంలో ఉంది. కాబట్టి ఐ.డి.బి.ఐ. నుండి విముక్తి పొందాలంటే ఎంతో కొంత ...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ క్లారిఫికేషన్స్.

శ్రీ టి. సీతారాం:- అవినీతికి పాల్పడిన మేనేజింగ్ డైరెక్టర్స్ పేర్లు గౌరవసభ్యులు చెప్పారు. ఈ విధంగా ఎందుకు మూతపడ్డాయనే దానికి హై పవర్ కమిటీ ఆల్‌రెడీ వెళ్లడం జరిగింది. ఆ కమిటీ ఏ మిల్లుకు ఆ మిల్లు యొక్క పరిస్థితులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి అది మూతపడిన కారణాలను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమయిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి రిపోర్టు వచ్చిన వెంటనే ఈ అవినీతికి పాల్పడినవారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని విడిచిపెట్టే ప్రసక్తి

లేదు (2) వారికి జీవనభృతి కోసం ఇండ్లు ప్రొవైడ్ చేయడం అని చెప్పారు. దానికిగాను స్టైట్ ఎలాట్ చేయడం జరిగింది. ఇది తెరచినట్లయితే వారికి ఏదయినా ఉపాది కల్పించాలనే దృక్పథంతో ప్రభుత్వం ఉంది. అన్ని చర్యలు తీసుకుంటుంది. ఐ.డి.బి.ఐ.కి సంబంధించి నంతవరకూ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కోసం వారిని చర్చకు పిలవడం జరిగింది. ప్రభుత్వ చర్చల సారాంశానికి వారు సిద్ధంగా లేరు. అది విఫలం అయ్యింది. మూత పడిఉన్న స్పిన్నింగ్‌మిల్స్‌కి సంబంధించి కార్మికులు ఎవరయితే ఉన్నారో వారు సొసైటీలుగా ఫార్మ్ అయి మిల్లులు నడపడానికి సిద్ధంగాఉంటే ఈ రోజు సత్తెనపల్లి, గుంతకల్, అంతర్గాం ఇవే కాదు ఏదయినా కార్మికులు యాజమాన్యాన్ని టేకప్ చేసినప్పుడు ప్రభుత్వపరంగా ఆ మిల్లులను తెరవడానికి తగినంత ఆర్థిక సహాయం చేపట్టి సంబంధించిన స్పెషల్ ఆఫీసరని ఏర్పాటు చేసి మిల్లులను రన్నింగ్ కండీషన్‌లోకి తెచ్చిన తరువాత ఆ సొసైటీల కార్మికులకు పూర్తిగా యాజమాన్యాన్ని అప్పజెప్పాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈ విషయంలో స్థానికంగా ఉన్న శాసనసభ్యులతో లేదా కార్మికనాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ~~ఆ నిర్ణయానికివస్తే ఆ~~ అభ్యర్థనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సెకండ్ కాల్ అటెన్షన్

## (2) ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, రాజువారి లక్ష్మీపురంలోని సర్వే నెంబరు 55లో గెలాక్సీ గ్రానైట్ రాళ్ళను వెలికితీయుటను గూర్చి.

గనుల శాఖమంత్రి (శ్రీ ఎం. దామోదర్‌రెడ్డి):- ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం, రాజువారి లక్ష్మీపురం 55/3ఎ, 55/3బి, 55/3సి, 55/4 సర్వే నెంబర్లలోని 268.70 ఎకరాల విస్తీర్ణంలో పశువుల అభివృద్ధి క్షేత్రాన్ని ఏర్పాటు చేయడమయింది. ఈ క్షేత్రం పశు సంవర్థక శాఖ వారి ఆధీనంలోఉంది. ఈ ప్రాంతమంతా అత్యంత విలువైన రకరకాల రాళ్ళతో నిండివుంది. ఈ ఖనిజ సంపదను వినియోగంలోకి తీసుకు రావడానికి వీలుగా, ఈ క్షేత్రాన్ని అక్కడి నుండి తరలించాలని నిర్ణయించడమయింది. ప్రత్యామ్నాయంగా ఈ క్షేత్రానికి మరో చోట భూమిని సమకూర్చినట్లయితే ఈ క్షేత్రాన్ని అక్కడి నుంచి తరలించేందుకు పశుసంవర్థక శాఖ కూడా అంగీకరించింది.

ఈ పశువుల అభివృద్ధి క్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రత్యామ్నాయ భూమిని గుర్తించవలసిందిగా ప్రకాశం జిల్లా కలెక్టరును కోరడమయింది. పశుసంవర్థక శాఖకు ప్రత్యామ్నాయ భూమిని ప్రకాశం జిల్లా కలెక్టరు సమకూర్చిన వెంటనే ఈ క్షేత్రాన్ని తరలించడానికి చర్యలు తీసుకోవడమయింది.

శ్రీ డి. ఆంజనేయులు (కొండెపి):- అధ్యక్షా, తమ ద్వారా ఖనిజ, భూగర్భ శాఖామాత్యుల దృష్టికి తీసుకువస్తాను. ఆయన చెప్పారు. సంతోషం. ఈ పశువుల అభివృద్ధి క్షేత్రాన్ని మార్చడానికిగాను కలెక్టర్‌గారికి పంపడం జరిగిందని చెప్పారు. వాల్యుబల్ గ్రానైట్ ఉందని చెబుతున్నారు. కాబట్టి దానికి త్వరలోనే టెండర్స్ పిలిపించి వెలికితీసి ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడానికి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను

శ్రీ ఎం. దామోదర్‌రెడ్డి.- అక్కడ ఉన్న గ్రానైట్‌కి ఈనాడు ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ ఉన్నమాట వాస్తవం. ఇప్పటివరకూ ఆ భూమి మా అధీనంలోకి రాలేదు. మాకు

ఆదేశాలు వచ్చిన తరువాత గౌరవసభ్యులు తెలియజేసినట్లు, తప్పకుండా ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

## సభా సమక్షములో ఉంచిన పత్రము

1·20 మ· Mr. Speaker:- Papers to be laid on the Table are deemed to have been laid.

Re:Annual Report copy of A.P. Commission for Backward Classes for 1993-94 & 1994-95 etc.,

Copy of the Annual Report of A.P. Commission for Backward Classes for the Financial years 1993-94 and 1994-95 together with a Memorandum of action taken on the advice tendered by the Commission, as required under section 15 of A.P. Commission for Backward Classes Act, 1993.

## ప్రభుత్వ తీర్మానము

### ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాపంపిణీ వ్యవస్థ కొరకు విడుదల చేస్తున్న భారత ఆహారసంస్థ బియ్యం విడుదల ధరను భవిష్యత్తులో పెంచవలదని భారత ప్రభుత్వాన్ని కోరుట గురించి·

Sri G. Butchaiah Chowdary (Minister for Rs. 2/- a K.G. Rice Programme and Civil Supplies:- Sir, with your permission, I bet to move the following Resulution on behalf of the Government.

"This House resolves to request the Government of India not to increase the food Corporation of India issue price of Rice being released for Public Distribution system in Andhra Pradesh (both for Revamped Public Distribution System area and other areas) in future."

"This House also resolves to request the Government of India to remove the disparity in subsidy being borne by them as reflected in the Food Corporation of India issue price between Wheat and Rice."

Mr. Speaker:- Motion moved.

The question is:

"This House resolves to request the Government of India not ti increase the Food Corporation of India issue price of Rice being released for Public Distribution System in Andhra Pradesh (both for Revamped Public Distribution System area and other areas) in future."

"This House also resolves to reqest the Government of India to remove the disparty in subsidy being borne by them as reflected in the Food Corporation of India issue price between Wheat and Rice".

(Pause)

The motion was carried and the Resolution was adopted.

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XX - వైద్య, ఆరోగ్య సేవలు
(ప్రతిపాదించబడినది)

Minister for Medical & Health (Sri A. Madhava Reddy):- Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 544,75,91,000/- under Demand No. XX - Medical and Health Services."

Mr. Speaker:- Motion moved.

---

All Cut motions are deemed to have been moved.

DEMAND No. XX - MEDICAL AND HEALTH SERVICES - Rs. 544,75,91,000/-

Sri P. Nageswara Rao:- Sir I beg to move:-

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by                    Rs. 100/-.

రాష్ట్ర ప్రభుత్వం 1995-96వ సంవత్సరపు బడ్జెట్‌లో 10 శాతము నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri B. Venkateshwar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by                    Rs. 100/-.

ఖమ్మం జిల్లా బోనకల్లు మండలము గోవిందాపురం లక్ష్మీపురం గ్రామములో ప్రభుత్వం హామీ ఇచ్చిన మరకు గ్రామస్థులు తమ స్వంత ఖర్చుతో బిల్డింగు నిర్మించారు. బోరు వేయించారు. కాంపౌండ్‌వాల్ నిర్మించారు. ఫర్నీచర్ కొనిపెట్టారు. అయినా డాక్టరును వేయనందుకు నిరసనగా.

Sri P. Ramayya:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గము వల్లూరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస అవసరాలైన మందులు రోగులకు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ఒక వైపున ప్రహరీ గోడ నిర్మించాలని అనేక సార్లు కోరినను యింతవరకు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

పోడూరు మండలము పెనుమదం గ్రామములు మెడికల్ సబ్ సెంటర్ ప్రారంభించమని కోరినను యింతవరకు ప్రారంభించనందుకు నిరసనగా.

Sri Ch. Vittal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా పెరవలి మండలము, కానూరు పి.హెచ్.సి.లో మందులు లేకపోవడము డాక్టర్లు ఎవరూ ఈ గ్రామములో మకాము లేకపోవడం గురించి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీలో శ్రీ ముళ్ళపూడి ట్రస్టుదారు 300 పడకలకు సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణము చేసి పల్లెగ్రామాలకు అధునాతనవైద్య సౌకర్యాలు అందించుచున్న సంస్థకు మెడికల్ కాలేజి అనుమతి నిరాకరించినందులకు.

Sri Gade Venkata Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

For not providing funds to the construction of P.H.C. at Daggubadu (Karamchedu Mandal) Chinaganjam and Cherukur (Parchur Mandal) Inkollu and Santharavur Chinaganjam Mandal of Prakasam District.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో ఉన్న ఆస్పత్రులలో స్టాఫ్ నర్సులను, ఏ.ఎన్.ఎమ్.ల నియామకము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ఇబ్రహింపటన్ నియోజకవర్గములో చిన్న పెద్ద ఆస్పత్రులకు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా మిర్యాలగూడెంలో వుంచబడిన హాస్పటల్‌కు పెరిగిన జనాభాకు తగిన విధంగా 100 పడకల ఆస్పత్రి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move;

To reduce the allotment cf Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా ఆస్పత్రిలో 17 మంది డాక్టర్లు వుండవల్సినదానికి 7 మందే వున్నా మిగిలిన డాక్టర్లను నియమించని దానికి, ఆస్పత్రి, మరియు దాని పరికరాల మెయింటెనెన్స్ చేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ జిల్లా నకేరికల్ పూర్వపు తాలూకా కేంద్రంగా వుండి 4 మండలాల రూపంలో జాతీయ రహదారిపై వున్నా ప్రాథమిక ఆరోగ్య-స్థాయిని పెంచకుండా ఎంతోమంది యాక్సి డెంట్‌కు గురైనవారి ప్రాణాలను హరిస్తున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రాష్ట్రంలోని ఖాళీ పోస్టులలో డాక్టర్లను నియమించని దానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా వున్న సివిల్ సర్జన్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ల పోస్టులో డాక్టర్లు నియమించనందున నల్గొండ నియోజకవర్గములోని రెగెట్ల, నర్సింగ్‌బట్ల గ్రామంలో ప్రాథమిక సబ్ సెంటర్ల భవనములు నిర్మించి రెండు సంవత్సర ములు దాటినా నేటికి ఉపయోగములోనికి తీసుకొని రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములోని పి.హెచ్.సి. జనరల్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లకు అత్యవసర పనుల నిమిత్తము కనీసము ఒక జీపును యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

నల్గొండ నియోజకవర్గములోని తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాలలో ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాలలో స్వంత భవనములు నిర్మించనందుకు నిరసనగా.

Sri Kunja Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

భద్రాచలం నియోజకవర్గములో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తగినన్ని మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

వైద్యం పేద ప్రజలకు అందుబాటు కాబడుటలేనందున పేదవారి ప్రాణాలకు ఆరోగ్య రక్షణ లేనందున డాక్టర్ల కొరత తీర్చలేనందుకు మందులు సరిగా ప్రజలకు అందించుట లేనందులకు నిరసనగా.

Sri M.B. Chowhan:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు నిర్మించుట కేంద్రాలు ఏర్పాటు చేయుటకై ఈ కేటాయింపు సరిపోదు.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

విజయవాడ నగరంలో యూనివర్శిటీ జనరల్ హాస్పటల్‌లో అధనపు ప్రత్యేక సౌకర్యాల ఏర్పాట్లు, పడకల పెంపుదలకు కేటాయింపులు లేనందున.

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గములోని ఆర్యసమాజ్ కార్యాలయములోవున్న డిస్పెన్సరీని 30 పడకల హాస్పటల్‌గా యింతవరకు మార్చనందుకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

హైదరాబాదులోని కార్వాన్ నియోజకవర్గములోని చారిత్రాత్మక గోల్కొండ ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌ను 150 పడకల హాస్పటల్‌గా అన్ని ఎక్విప్‌మెంట్స్‌తో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

హైదరాబాద్‌లో కార్వాన్ నియోజకవర్గములోని ధూల్‌పేట్‌లోని లెప్రసీ హాస్పటల్ రీసెర్చ్ సెంటర్‌ను జనరల్ హాస్పటల్ 30 పడకలుగా మార్చనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-.

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో జియాగూడలో 30 బెడ్స్ హాస్పటల్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పుచున్నాము.

Mr. Speaker:- Cut Motions moved.

1.20
మ

## లఘు చర్చ

### 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపుద్వారా క్రమబద్ధం చేయుటప్పై

(Interruptions)

Mr. Speaker:- As per the decision of the B.A.C., I will take up the Business please. Let me take up the 1st Short Discussion please.

(శ్రీమతి ఎర్నేని సీతాదేవి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ ఆర్. రవీంద్రనాథ్:- అధ్యక్షా, ఈ దీర్ఘకాలికంగా పట్టణ ప్రాంతాలలో ఆక్రమించుకొన్న భూములను ఖరీదు కట్టి వారి సొంతము చేయడానికి ప్రవేశపెట్టిన ఈ బిల్లు పట్ల మనం కొంచెం దీర్ఘంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే పట్టణ ప్రాంతాలలో వాస్తవానికి, ఇతరత్రా ఎటువంటి ఆస్థులు లేకుండా నివాసం ఉండడానికి సెంటు స్థలం లేకుండా ప్రభుత్వ భూములలో, పోరంబోకు భూములలో నివసించే వారికి దీంట్లో 75 పర్సెంటు కాకుండా ఇంకా ఎక్కువ రాయితీ ఇచ్చే వీల్పైతే ఉచితంగా అయినా రాయితీ కల్పిస్తే బాగుంటుంది. అలాగే ప్రభుత్వ భూములను కోట్ల రూపాయలు గడించిన వారు కూడా ఆక్రమించుకొని ఉన్నారు. ఈనాటివరకు ఎటువంటి లీజ్ చెల్లించకుండా ఆక్రమణకు గురి చేసి వాటిపైన కోట్లాది రూపాయల వ్యాపారం చేసిన పారిశ్రామికవేత్తలు ఉన్నారు. వారికి ఇటువంటి రాయితీ ఇవ్వడం మంచిది కాదు. అటువంటి వారిని ఖాళీ చేయించి పేదలకు, భూములు లేని వారికి ఈ పట్టణ ప్రాంతాలలో పట్టాలు ఇస్తే బాగుంటుంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయము. గత ప్రభుత్వం చాలా మందికి నామినల్‌గా లీజ్‌కి ఇచ్చింది. మీటరుకి ఒక రూపాయి వంతున 9 సంవత్సరాలు లీజుకి పట్టణాలలో ఇచ్చిన భూములు ఉన్నాయి. ఈ విధంగా ఇచ్చిన లీజులను రద్దుచేసి వాటి ఖరీదు కట్టి వారి దగ్గర ఖరీదు తీసుకొని ఆ భూములను కేటాయిస్తే బాగుంటుంది అనుకొంటున్నాను. ఉదాహరణకు తెనాలి పట్టణంలో లక్షల, కోట్ల టర్నోవర్ వ్యాపారం చేసే కలప వ్యాపారస్థులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నామమాత్రముగా లీజ్‌కి ఇచ్చి గజానికి రూపాయి లీజ్‌గా వసూలు చేస్తున్నది. ఇటువంటి వారికి లీజ్ పీరియడ్ రద్దుచేసి వారి వద్దనుంచి మార్కెట్ వ్యాల్యూ వసూలుచేసి రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది. తద్వారా ప్రభుత్వానికి తగిన ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందువల్ల లీజ్ రద్దుచేసి మార్కెట్ వేల్యూకి ఇస్తే బాగుంటుంది. ఎటువంటి నివాస స్థలాలు లేనటువంటి పేదవారికి, రెవిన్యూ అధికారుల రికమండేషన్ మేరకు దీర్ఘకాలికంగా గత 15, 20 సంవత్సరాలనుంచి ఆక్రమించుకొన్నటువంటి, ఇతరత్రా ఎటువంటి స్థలాలు లేని వారికి ఇలా రేటు నిర్ణయించకుండా ఉచితంగా పట్టాలు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పట్టణ ఆస్థులలో భాగంగా ఈ బిల్లు ద్వారా ప్రభుత్వానికి గణనీయమైన రాబడి రావడమే కాకుండా ఇటువంటి ఆక్రమణలను రెగ్యులరైజ్ చేసి భవిష్యత్తులో ఇటువంటి ఆక్రమణలు జరుగకుండా చేయాలని కోరుతున్నాను.

లఘు చర్చ . 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటెప్పై.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారికి ప్రభుత్వానికి డబ్బు కావలసినప్పుడల్లా ఏదో ఒక ఆలోచన వస్తోంది. ఆయనకు బాధ్యత ఉన్న మాట వాస్తవమే. చట్టాన్ని ధిక్కరించిన వారిని లీగలైజ్ చేసే పరిస్థితి వైపు మన ఆలోచనా విధానం ఉండకూడదని మా అభిప్రాయం. అయితే రేషనల్ థింకింగ్ ఉండాలి. పేద వారు గుడిసె వేసుకొని ఉండి ఏదైనా వారికి పట్టాలు యివ్వాల్సి వస్తే అది లీగలైజ్ చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకని మా ప్రపోజల్ ఏమంటే 75 గజాల వరకు పేద వారు ఆక్రమించుకొని దానిని ఉచితంగా కానీ, లేకపోతే నామినల్ వ్యాల్యూ తోటి పేద వారికి ఇవ్వడానికి ఇందులో మార్పులు తీసుకు వస్తే బాగుంటుంది. అనుకొంటున్నాము. ఈ పేద వారు ఎవరనేది కూడా మనం నిర్ణయించాల్సి ఉంది. మనం ఆదాయం 6 వేల రూపాయలు అని ప్రాతిపదికగా తీసుకోవడం సరైనది కాదు. ఎందుకంటే నేడు ఇద్దరు కూలీకి వెళితే దాదాపు 15 వందల పైన సంపాదించే అవకాశం ఉంది. కాబట్టి యిన్‌కం లిమిట్ 18 వేల రూపాయలకు పెంచాలని అడుగుతున్నాను. 18 వేల రూపాయల లోపు ఆదాయం ఉంటే 75 గజాల వరకు ఆక్రమించిన స్థలం లీగలైజ్ చేయడానికి ఆలోచించము. పెద్ద పెద్ద వారు పట్టణాలలో వారు హైదరాబాదు, లేకపోతే వైజాగ్, విజయవాడలలో ఆక్రమించుకొన్న మనకు డబ్బు ఎంత వస్తున్నా సరే వాటిని లీగలైజ్ చేయవద్దు. 1990 వరకు ఆక్రమించుకొన్న స్థలాలను లీగలైజ్ చేస్తే ఇంకో గవర్నమెంటు ఫ్యూచర్‌లో వచ్చి గత ప్రభుత్వం ఇలా చేసింది మేమూ చేస్తామన్న ప్రెసిడెంట్ అవుతుంది. అందుకని లీగలైజ్ చేయవద్దు. వి విల్ స్ట్రెన్‌థెన్ ది హ్యాండ్స్ ఆఫ్ ది ఫైనాన్స్ అండ్ రెవిన్యూ మినిస్టర్స్. వీరిని ఎవిక్ట్ చేయించాలి. కానీ, వారికి డబ్బు ఎక్కడైనా కావలసివస్తే మనం ఎవిక్ట్ చేయించిన తరువాత ఎక్కడైనా ఈ ప్రభుత్వానికి అవసరం లేదని భావించినప్పుడు అది డైరెక్టుగా బిడ్డింగ్ ద్వారా, ఆక్షన్ ద్వారా.... ఎవరైతే డబ్బులు ఉన్న వారు ఉంటే వారు పాడుకోవచ్చు. నష్టము ఏమీ లేదు. -మార్కెట్ వ్యాల్యూకి ఇప్పుడు ఉన్న వారికి ఇచ్చే పద్ధతి కంటే కూడా ఇల్లీగల్‌గా ఎంక్రోచ్ చేసిన వారిని లీగలైజ్ చేసే కంటే వారిని ఎవిక్ట్‌చేసి.... వారు పాడుకొంటే పాడుకోనీయండి అందుకని మన ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిని చట్ట భద్రత కల్పించే దానిని, ఆ ఫిలాసఫీ మంచిదికాదని దానిని వ్యతిరేకిస్తున్నాము. ఆక్షన్ వైపు ప్రయాణం చేయాలి. పేద వారికి మాత్రమే ఈ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇది బ్లాంక్ చెక్‌లాగా ఇలా చాలనీ డెసిషన్ తీసుకొని వెళ్ళడం వల్ల గవర్నమెంటు పైన మీ పైనా అపార్థాలు రావడానికి దారితీస్తాయే తప్ప దానివల్ల ఎవరికీ న్యాయం చేయలేము. పెద్ద పెద్ద వారి తరఫున మనము ఉన్నామనే అభిప్రాయం ఏ పరిస్థితులలో కలగకూడదు. అని చెపుతున్నాను. చంద్రబాబునాయుడు ఐ నో పర్‌ఫెక్ట్లీ వెల్ మన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నా నాకు చెప్పండి అని అన్నారు. గతంలో చాలా విలువైన భూములను ఆక్రమించిన వారు ఉన్నారు. వాటన్నిటినీ ఎవిక్ట్ చేద్దామని, గవర్నమెంటుకి కోట్లాది రూపాయలు వస్తాయని అన్నారు. ఆయన ప్రయత్నం చేస్తున్నారు. మాకు

లఘు చర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటప్పై.

—

తెలిసినవి సరూర్‌నగర్ మండలంలో పెద్ద లిస్టు ఆయనకు ఇచ్చాము. ఇలా ఎంక్రోచ్ చేసిన వారి పేర్లు మాకు తెలిస్తే ఇస్తున్నాము. ఎంక్రోచమెంట్లు మాత్రం చట్టబద్ధం చేయవద్దు. Let them be evicted by all means. అయితే చట్టము పెట్టాము. అవసరం లేనటువంటి భూమిని మాత్రము అమ్మడానికి ప్రభుత్వరేటుకి బిడ్డింగ్ ద్వారా చేయాలని ఆర్థిక మంత్రిగార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది నా అభిప్రాయం.

1.30 మ. శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, అసలు ఈ ఆలోచన ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో తెలియదు? బహుశా డబ్బు వస్తుందనే కారణం కావచ్చు. అయితే ఈ విధంగా డబ్బు చాలా వస్తుంది? దానిని ఎవరికి యిస్తే వస్తుంది? పెద్ద, పెద్దవాళ్ళు, పట్టణాలలో వుండేవాళ్ళు ఏవైతే భూములు ఆక్రమించుకున్నారో ఆ భూముల విలువ పెరిగింది. వారికోసం ఈ 75 శాతానికి యివ్వాలనే ఆలోచన చేశారా?-

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీ ద్వారా నేను వారికి చెప్పేదేమంటే డబ్బులు ఒక్కసారి ఎలా వస్తాయి? ఈ ల్యాండు అమ్మడం వల్ల వస్తాయన్న మాట వాస్తవం కాదు. అందులో క్లియర్‌గా వుంది. చూడండి. ఇప్పుడు ఏదైతే సిటింగులో భూముంది అంటున్నామో అది 1200 యార్డ్సు మాత్రమే. 10, 20, 15 సంవత్సరాల నుంచి బిల్డింగ్స్ కట్టుకుని వుంటున్నారో, కోర్టులో లిటిగేషన్‌లో ప్రాపర్టీ వుందో అలాంటి వాటిని తొలగించడం అన్నది సాధ్యం కాదు. మీరందరూ సాధ్యం అంటే వారిని ఖాళీ చేయ మనడానికి నేనూ సిద్ధంగా వున్నాను. కనుక దయచేసి ఈ ఎన్‌క్రోచర్స్‌ను ఏ విధంగానూ ప్రోత్సహించేది లేదు. చాలా స్ట్రిక్ట్‌గా యాక్షన్ తీసుకుందాము. గవర్నమెంటు తీసుకున్న నిర్ణయాన్ని మనం ప్రోత్సహించాలి. ఇంతవరకూ దీనికి సంబంధించిన రికార్డ్సు ఎక్కడా లేవు. వాటిని యిప్పుడు రెడీ చేస్తున్నాము. అంతేగాకుండా ప్రభుత్వ ప్రాపర్టీ, పబ్లిక్ ప్రాపర్టీ అన్నీ చూసి, మనం అవసరం అయితే రెండూ చూడాల్సి వుంటుంది. వీటికి వాటర్ యిచ్చారు, మునిసిపల్ హౌస్ టాక్సులు వారు పే చేస్తున్నారు. మునిసిపల్ నెంబరు యిచ్చారు, ఎలక్ట్రిసిటీ యిచ్చారు, యివన్నీ చెపుతూ వారు కోర్టుకు వెళ్ళి కేసులు వేయడం జరుగుతోంది. అలాంటి ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు కూడా మనం మార్కెట్ వాల్యూ, బేసిక్ వాల్యూ ప్రకారం వారినుండి డబ్బులు కలెక్టు చేసుకుని రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఈ ప్రతిపాదన పెట్టినందుకు వీటిని గమనించి మీ అమూల్యమైన ఉద్దేశ్యాలను బయట పెట్టండి. వాటి అమలుకు తోడ్పడండి.

శ్రీ పి. రామయ్య:- చాలా బాగా చెప్పారు. చాలా సంతోషం. కానీ యిప్పుడు పేదలు యిక్కడ గుడిసెలు వేసుకున్న వారున్నారు. వారికి 75 గజాలు యూనిట్‌కు యిస్తే బాగుంటుంది.

లఘు చర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటప్పై.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 75 గజాలు యివ్వాలంటే చాలా కష్టం. ఈ భూముల విలువ ఒక చోట 2 వేల రూపాయలు గజం వుంటే, మరోచోట 3 వేల రూపాయల విలువ కలిగి వుంది. అంటే 3 వేలు ఇన్టు 75 అంటే రెండున్నర లక్షలు అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- 75 గజాలకు పేదవాడు మూడు వేల చొప్పున పే చేసే పరిస్థితిలో వుండడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 50 గజాలకు ఈ విధమైన ల్యాండు సీలింగు...

శ్రీ పి. నాగేశ్వరరావు:- పేదవాడు 3 వేల రూపాయల చొప్పున 75 గజాలకు డబ్బు కట్టలేడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దీని విషయంలో ముఖ్యమంత్రిగారు పేదలకు ఒక లక్ష యిళ్ల దాకా కట్టి యివ్వాలని చెప్పారు. అదే వన్ ప్లస్ 2, 3 రూమ్స్ యివ్వాలని ఆలోచిస్తున్నాము. మేము పేదవారిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయము. ల్యాండ్స్ తీసుకునే పరిస్థితులను బట్టి ప్రతిపాదనలు చేస్తాము.

శ్రీ పి. రామయ్య:- మంచిదండి. అధ్యక్షా, మేము 75 గజాలు ఎందుకు అడుగుతున్నామంటే గుడిసెలు వేసుకుని, కాస్త చుట్టూ కూడా పరిసరం బాగుండేలా చూడాల్సి వస్తుంది. అంతేగాకుండా ఈ 75 గజాల భూమి వారికి యిచ్చేప్పుడు ఆ యింటిలో వున్న వయోజనులను కూడా గమనించాల్సి వుంటుంది. ఎందుకంటే ఈ భూములను యిచ్చిన తరువాత, రెండు, మూడు నెలల్లోనే ఆ వయోజనుడికి వివాహం అయ్యే పరిస్థితులున్నాయి మేము ప్రజలలోకి వెళ్లి అడిగినప్పుడు యిదేవిధంగా చాలాసార్లు వారు చెపుతున్నారు. కనుక అలాంటి వయోజనులను కూడా లెక్కలోకి వేసుకుని వారికి కూడా భూములను యిచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలనీ, అలాగే వున్న వాడి వద్ద నుండి భూమిని కనస్ట్రక్షన్ చేయని పరిస్థితులలో వెనుకకు తీసుకోవాలనీ, చాలామంది యిప్పటికీ ఆయా భూములలో కనస్ట్రక్షన్స్ లేకపోయినా ఎన్క్రోచ్ చేసుకుంటున్నారు. మరి అలాంటి పరిస్థితులు రాకుండా సమన్వయంలో పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Madam Chair I would like to know the objective of bringing in the Statement. Is this statement going to annual the previous Acts? The Andhra Pradesh Land Grabbing (Prohibition) Act, 1982 was brought into effect to curb encroachments of lands. The Andhra Pradesh Land Grabbing

Act, 1987 was brought in when the Telugu Desam was in power. It says that in many cases encroachments are made by groups loosely called 'mafia'. This Government has called these land grabbers 'mafia' and again you are legalising their encroachments.

Sir, the Act goes on to say that there will be civil and criminal liability. A Special Court was also constituted for land grabbing cases. Will it apply to the existing cases which are pending in the Land Grabbing Courts?

Further, the land which is going to be given to the poor people whose income is less than Rs. 10,000/- should be made inalienable. Anybody can buy that land by paying some amount. There are so many groups which can exploit these poor people. There are so many loopholes. I would like to know the specific objective of bringing in this.

శ్రీ ఎన్. రామమోహనరావు (మంగళగిరి):- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ రెవిన్యూ మంత్రిగారిని అడుగుతున్నదేమంటే ఇది దేవాలయ భూములకు కూడా వర్తిస్తుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వర్తించదు. వోన్లీ అర్బన్ ఏరియాలో వుండే ల్యాండుకు మాత్రమే వర్తిస్తుంది. ఇది ఎండోమెంట్స్‌లోనూ, విలేజెస్‌లోనూ వర్తించదు.

Sri Asaduddin Owaisi:- When you say Government land, will it include Endowment and Wakf lands also? Who is going to decide the market value?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వక్ఫ్ ల్యాండుకు వర్తించదు. ఎండోమెంట్స్‌కు వర్తించదు. అవసరమైతే మీరు తీసుకోమంటే ఆలోచిద్దాము. ప్రస్తుతం ప్రభుత్వ ల్యాండు మాత్రమే తీసుకుంటున్నాము. ప్రివేలింగ్ మార్కెట్ వాల్యూ we are going to decide. If necessary, one or two plots we will sell in open auction and then we will decide the market value.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చెపుతూ ఒక్క గజానికి 3 వేల రూపాయలు అవుతుంది అన్నారు. ఇది అన్ని పట్టణాలలోనూ లేదు. కొన్ని చోట్ల 20, 30 లేక 40 రూపాయలు మాత్రమే వుంది. అందుకని పేదలకు తీసుకునే దానిలో 75 గజాలకు రిలీఫ్ యివ్వాలి. ఆ విధంగా మీరు చేయండి. పెద్ద పెద్దవాళ్ళు ఆక్రమించుకున్న భూములు చాలా వున్నాయి. వాటిని గూర్చి ఈ అసెంబ్లీలో చాలాసార్లు చర్చించుకున్నాము. అలాంటి వారి నుండి మీరు వసూలు చేస్తే మేము ఎవరం అబ్జెక్ట్ చేయము. పేదలకు మాత్రం ఈ 75 గజాలకు మినహాయింపు చేయండి. అటువంటివాటికి కూడా చట్టరీత్యా అంటే, మార్కెట్ వాల్యూ ప్రకారం అంటే దానిని తీసుకునేందుకు పేదలు ప్రిపేర్ కాలేరు. అలాంటప్పుడు ఏమి చేయదలచుకున్నారన్నది మీరు చట్టంలో చెప్పాల్సిన అవసరం వుంది. వాటిని స్వచ్ఛందంగా తీసుకునేందుకు ముందుకు రానప్పుడు దానిని ఎలా స్వాధీనం చేసుకుంటారు? ఇన్నాళ్ళుగా దాని మీదే వారు బ్రతుకుతున్నారు విశాఖపట్టణం, హైదరాబాదు ఇట్లాంటి పట్టణాలలో
1.40 విలువైన భూములు ఎక్కువ ఉన్నాయి. వాళ్ళను బయటకు పంపించడమో లేకపోతే
మ. డబ్బులు వసూలు చేయడమో చేయాలి. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం కనుక పేదలు ఉన్న చోట్ల మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని మాత్రం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, ఈ ఎన్‌క్రోచ్‌మెంట్సుకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలు నిర్ణయించేటప్పుడు అసలు ఏ రకంగా ఎన్‌క్రోచ్‌మెంట్సు జరుగుతున్నాయి అని కొంచెము క్లాసిఫై చేసుకొని సైంటిఫిక్‌గా నిర్ణయం తీసుకోవడం మంచిదని నా అభిప్రాయం. గత్యంతరం లేక పేదలు ఊరు చుట్టు ప్రక్కలకు వెళ్ళి ఏదో ఒక చోట గుడిసెలు వేసుకొని కొంతమంది ఉంటారు. ఏదో ఒక ఇల్లు కట్టుకొందామని 10, 12 సంవత్సరాల క్రితమే స్వయంగా ఎన్‌క్రోచ్‌మెంటు చేసుకొని ఇల్లు కట్టుకోవడమో లేదా ఎవరినుంచి అయినా నిజంగా వారు సొంతదారులు అనుకొని వారి నుండి కొనుక్కొని ఇల్లు కట్టుకొని నివాసం ఉండే వారు మధ్య తరగతి, పేదవర్గాల వారు రెండవ తరగతి క్రిందకు వస్తారు. విశాఖపట్టణంలో దాదాపు 2 వేల మంది మధ్య తరగతి ఉద్యోగులు, అనేక కాలనీలలో ప్లాట్సు చేసి ఈనాం భూములు అని చెప్పి అమ్మితేకొన్నారు. అయితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది ఎంఆర్ఓ, ఆర్‌డిఓ అందరూ ఉన్నారు. ఇది ప్రభుత్వ భూమని ఎవరూ చెప్పలేదు. ఆ విధంగా కట్టుకొన్న వాటిని ల్యాండు గ్రాబింగు అని చెప్పారు. ఇప్పుడు ఎవిక్టు చేయించడం సాధ్యం కాదు. కొందరు పెద్దలు తమ స్వార్థం కోసం కొంతమంది ప్రొఫెషనల్స్‌ని చేతిలో పెట్టుకొని వారితో గుడిసెలు వేయించి, ఆ విధంగా వ్యాపారం చేసేటటువంటి, వారి కార్యకలాపాలనన్నిటిని ఒక గాటి కట్టే పద్ధతి ఒకటి. నిజంగా తమ సొంతం కొసం ఎవరైతే గుడిసెలు వేసుకొని ఉంటారో వారికి 75 చదరపు గజములు ఇస్తే బాగుంటుంది. ఆర్థిక మంత్రిగారు ఇప్పటి మార్కెటు వ్యాల్యూ అంటున్నారు. నేను అప్పటి మార్కెటు వ్యాల్యూఅని చెప్పనూ కాని బేసిక్ వాల్యూ 1980 నుంచి 1985 మధ్యలో ఎవరైతే

ఇళ్ళు నిర్మించుకొని నివాసం ఉంటున్నారో అటువంటి వారికి ఆ రోజు ఉన్నటువంటి వాల్యూకు ఇవ్వాలని చెప్పడం కూడా న్యాయం. ఇది కేస్ టు కేస్ డిఫర్ అవుతుంది. మధ్య తరగతి పేద వర్గాల వారు కొనుగోలు చేసుకొని ప్రభుత్వ భూమి అని తెలియక మోసపోయి నటువంటి వారు అప్పుడు ఇల్లు కట్టినారు. అటువంటి దానిని ఆలోచించి నిర్ణయం చేయాలి. ప్రాసెస్‌లో ఐడెంటిఫై చేయాలి. ఎవరు అయితే గ్రాబర్సు ఉన్నారో, మోసం చేశారో వారి మీద క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలి. ఆ విధంగా మార్గదర్శక సూత్రాలు ఉండాలి. కమిటీల ఫారమేషన్ అన్నారు. 5, 6, 10, 12 సంవత్సరాలు భూమి ఆక్రమించుకొని ఉంటే దానికి అఫీషియల్సు మద్దతు లేదనుకొంటే చాలా పొరపాటు. రాజకీయ పలుకుబడికో, కండబలానికో, ధన బలానికో అఫిషియల్స్ లొంగిపోయి వారికి కోఆపరేట్ చెయకపోతే ఈ పనులు జరగవు. అలాంటి డిపార్టుమెంటుకు కలెక్టరుగాను, మెజిస్ట్రేటుగాను అధికారులు ఉన్నారు. మరల మండల ఆఫిసర్లు, రెవిన్యూ ఆఫిసర్లు, ఆర్.డి.ఓ. వీరితోటి కమిటీ ఉంటే ఆ కమిటీకి న్యాయం జరగదు. మనం చాలా మందిమి చెబుతున్నాము డెమొక్రటిక్ అడ్మినిస్ట్రేషన్ కావాలని. అటువంటప్పుడు ప్రజా ప్రతినిధులు కూడా ఈ కమిటీలో ఉండాలి. మున్సిపల్ ఛైర్మన్, కార్పొరేషన్ ఛైర్మన్, వంటి వారు అదేవిధంగా ప్రజా ప్రతినిధులు కూడా ఒకరు, ఇద్దరు ఉండాలి. నాన్ అఫీషియల్సు ఉన్నట్లయితే న్యాయం జరుగుతుంది. ఎందుకంటే ఈ కమిటీలో ఉన్నటువంటి వారందరు కూడా గతంలో రెవిన్యూ డిపార్టుమెంటు వారి మద్దతుతో ఎన్‌క్రోచ్‌మెంట్సు చేయడం జరిగింది. వారి మీద చెక్ కావాలని అందుకని ఇది అవసరం అని అనుకొంటున్నాము. 5, 6 సంవత్సరాల క్రితం ఆక్రమించుకొని లేకపోతే ఇళ్ళుకట్టుకొని ఉన్నా కూడా చాలా చోట్ల నిద్రపోతున్నారు. కేసులు ఎక్కడా బుక్ చేయలేదు. వారిని మరల అమ్మమనడం సాధ్యం కాదు. అందుకని ఎవరైనా ఆక్రమించుకొన్నటువంటి వారు దింట్లో ఉన్నటువంటి ~~వారు 1990~~ లేకపోతే అంతకు ముందు వారు ఉంటే వారు అప్లికేషన్ పెట్టుకొంటే కేస్ టు కేస్ పరిశీలించి వారి యొక్క ఆర్థిక స్థాయిని బట్టి ఏ ప్రయోజనాన్ని ఆశించి వారు చేశారో ఈ అన్నీ అంశాలను దృష్టిలో పెట్టుకొని స్కోపును ఇంకా కొంచెము వైడర్ చేద్దామని, మార్పులుచేస్తే మంచిదని నా అభిప్రాయం. ఈ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri R. Chandrasekhar Reddy:- Madam Chair, Regularisation of encroachments is a welcome gesture on the part of the Government. పూరర్ సెక్షన్సును దృష్టిలొ పెట్టుకొంటామని మంత్రిగారు చెప్పడం సమంజసంగా ఉన్నది. అర్బన్ ఏరియాల్లో ప్రత్యేకించి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి, హైదరాబాదు - వీటికి గతంలో ఒరిజనల్ ల్యాండ్ ప్రభుత్వం ఇచ్చింది. మన హైదరాబాద్‌ను తీసుకొన్నట్లయితే సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు 1960కి పూర్వం ఇక్కడ ఉండేది. అప్పుడు ఉన్న ప్రభుత్వం మేనేజ్ చేయలేక మొత్తం హౌసింగ్

బోర్డుకు అప్పచెప్పారు. చాలా మటుకు దాంట్లో 70 శాతం ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉన్నాయి. వాటిని కూడా ఈ పరిధిలోకి తీసుకొచ్చి, హౌసింగ్ బోర్డు లాండ్స్ కాని అదేవిధంగా ఆర్‌టిసి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వాళ్ల ల్యాండ్సు కానీ చాలా చోట్ల ఎన్‌క్రోచ్‌మెంటుకు గురి అయినాయి. వాటిని కూడా రెగ్యులరైజ్ చేసేటప్పుడు పూరర్ సెక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని, చేయవలసిందిగా నేను సూచన చేస్తున్నాను. మీరు నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Madam Chair, for giving land to the poor people, the income limit is fixed at Rs. 10,000/- whereas for white ration cards the income limit is Rs. 6,000/- Are they not contradicting one another? Is it not against the Government policy of social justice? We know very well that in urban areas poor people live in slums. Does it mean that there will be very less poor people in urban areas? I request the Minister to answer this.

డాక్టర్ జి. విజయరామారావు (గజ్వేల్):- అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వ భూములలో ఎవరైతే పేదవాళ్లు ఆక్రమించి ఇళ్లు కట్టుకొన్నారో వాళ్లను రెగ్యులరైజ్ చేస్తున్నామని చెబుతున్నాము. పేదవాళ్లు, ఒకే రోజులో వాళ్లకు వాళ్లు భూములు ఆక్రమించుకోలేరు. గతంలో సిలింగు భూములు కాని ప్రభుత్వ భూములు కాని కొంత మంది కండబలం కల్గినటువంటి వాళ్లు భూములను ఆక్రమించుకొని హైదరాబాదు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం మొదలైన పెద్ద పెద్ద నగరాలలో ఉన్నటువంటి కొంత మంది మనుషులు పేదవాళ్లకు అమ్మడం జరిగింది. అయితే అమ్మినప్పుడు Already those poor people have paid the land charges. వాళ్లు పే చేసినారు. పే చేసి ఆ స్థలంలో ఇళ్లు కట్టుకొన్నారు. మరలా ప్రభుత్వపరంగా కొంత ఛార్జి చేయబోతున్నాము. ఎవరైతే భూములను ఆక్రమించుకొని పేద వాళ్లకు అమ్మినారో ఆ భూమి ఆక్రమణదారుల మీద కేసులు బుక్ అయినా అవి ప్రభుత్వం దృష్టికి వచ్చినా ఎప్పుడు కూడా వాళ్ల పైన లీనియంట్ వ్యూతో చూసి చూడనట్లు పోవడం వల్లనే ఈనాడు చాలా మంది పేదవాళ్లు ఆ భూములలో ఇళ్లు కట్టుకొన్నారు. పట్టా సర్టిఫికెటు లేకుండా రిజిస్ట్రేషన్ లేకుండా చేయడం జరిగింది. ఇప్పుడు కూడా పట్టణాలలో అర్బన్ ల్యాండ్
1.50 సీలింగ్ యాక్ట్ పాసయిన తరువాత, మునిసిపల్ కౌన్సిల్ మాత్రం వుండేవి. 1986
మ. లో హైదరాబాదు చుట్టుపక్కల కానీ, కొన్ని జిల్లా కేంద్ర పట్టణాలలో చుట్టుపక్కల కాని మునిసిపల్ ఏరియా పరిధిని పెంచడం జరిగింది. పెంచినప్పుడు, దాని చుట్టుపక్కల రూరల్ ఏరియా గ్రామీణ ప్రాంతాలు పట్టణ భూ పరిమితి చట్టము క్రింద కవర్‌కాని

భూస్వాముల భూములు పట్టణ భూ పరిమితి చట్టము క్రిందకు వచ్చాయి. అయితే వాళ్ళపైన ల్యాండ్ సీలింగ్ను ఇంపోజ్ చేయలేదు. దీన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది భూస్వాములు, పట్టణ చుట్టుపక్కల వున్న వారు ఎక్కువ ఉన్న భూమిని ఇల్లీగల్గా చట్టానికి విరుద్ధంగా అమ్మడం జరుగుచున్నది. వాళ్ళను ఎట్లా కంట్రోల్ చేయాలి? వారి వద్ద వున్న ఎక్కువ భూమిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొనుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనుటకు ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు నగరం చుట్టుపక్కల కొన్ని ప్రాంతాలలో ఇంకా సీలింగ్లో కవర్ కాని భూములున్నాయి. సీలింగ్లో కవరయిన భూములున్నాయి. ప్రభుత్వానికి ఆ భూములను సరెండర్ చేయలేదు. అయితే వారు ఇంకా భూములను అమ్ముతూనే వున్నారు. హైదరాబాదు చుట్టుపక్కల వున్న మునిసిపల్ ఏరియా, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్, కూకట్పల్లి ఏరియాస్లో ఎక్కడ చూసినా ఈ రోజు కూడా అమ్మడం జరుగుచున్నది. వాళ్ళను కంట్రోల్ చేయటానికి ప్రభుత్వపరంగా పకడ్బందీగా వారేమైన చర్యలు తీసుకోవలెనని, వారి వద్ద వున్న మిగులు భూములను వెంటనే స్వాధీనము చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తరువాత ప్రభుత్వము వద్ద నున్న భూములను ఎవరెవరికివ్వాలి, ఎవరికి ఇవ్వకూడదనే నిబంధనలు కొన్ని వున్నాయి. ప్రభుత్వ ఆఫీసులలో క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్, అటెండర్స్, స్వీపర్స్, నైట్ వాచర్స్ ఇంకా కొంత మంది దిగువ తరగతికి చెందిన వుద్యోగులున్నారు. వారికి జీతాలు ఎక్కువ వున్నాయని ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం లేదు. ఇంతకు ముందు కొందరు సభ్యులు ఆదాయ పరిమితిని పెంచాలని అడిగారు. ఇండ్ల స్థలాలను ఇచ్చేటప్పుడు క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్కు ప్రయారిటీ ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సలహాలిచ్చారు. నేను ముందు చెప్పినట్లుగా, ఎన్క్రోచర్స్ని ల్యాండ్ గ్రాబర్స్ని ఎంకరేజి చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశము కాదు. ఇప్పుడుండే యాక్ట్సన్నీ కంటిన్యూ అవుతాయి. ల్యాండ్ గ్రాబింగ్ చేసిన వారికి మార్కెట్ వాల్యూ కడతాము లేకపోతే వాళ్ళు రూల్సు లిమిటేషన్లోకి వచ్చి రెగ్యులరైజ్ చేసుకొంటే సరి. లేకపోతే ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు క్రింద ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ఆ విధంగా చర్యలు తీసుకుంటాము. మిగిలిన చట్టాల ప్రకారం కూడా చర్యలు తీసుకుంటాము. ముఖ్యంగా చాలా మంది మాట్లాడినప్పుడు, 50 చదరపు గజాలు చాలదు, వీలయితే 75 చదరపు గజాలు చేస్తే బాగుంటుందని అన్నారు. చాలా మంది సూచనలు చేశారు. ఇప్పుడు నేను కమిట్ కాను, కానీ తప్పకుండా మీ సూచనలను దృష్టిలో పెట్టుకొని .....

(ఇంటరప్షన్స్)

లఘు చర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటపై.

ఇది యాక్ట్ కాదు. ప్రభుత్వము తరఫున ఇవ్వవలసిన జి.వో. పై మీ అందరి ఒపీనియన్స్‌ని తీసుకొని మేము మాట్లాడుతామని తెలియజేస్తున్నాను. 50 చదరపు గజములా 75 చదరపు గజములా అనే దానిపై ఇంతకు ముందు చర్చించాము. ముఖ్య మంత్రిగారు 50 చదరపు గజాలిస్తే బాగుంటుందనే అభిప్రాయముతో వున్నారు. ఏది ఏమైనప్పటికీ, హౌస్‌లో చాలా మంది 75 చ.గ.లు ఇస్తే బాగుంటుందని అన్నారు. దాని గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ఏ విధంగా ఇవ్వాలో డెసిషన్ తీసుకుంటానని తెలియజేస్తున్నాను. రవీంద్రనాథ్‌గారు మాట్లాడుతూ కొంత మంది లీజుకు 30-70 ఏండ్లకు తీసుకొని చాలా విలువగల ల్యాండ్‌ని రూ. 1 - 2 లకు నామినల్ లీజు పేరుతో తీసుకొని చెలామణి అవుతున్నారని అన్నారు. అవసరమైతే దీనిపై చర్యలు తీసుకొని, మార్కెట్ వాల్యూకు అమ్మడమో, లేక లీగలైజ్ చేయడమో లీగల్‌గా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో .....

(ఇంటరప్షన్స్)

శ్రీ స్పీచ్. విఠల్‌రెడ్డి:- 95 - 99 సంవత్సరాలకు కూడా కాంగ్రెసు ప్రభుత్వ హయాములో పెద్ద పెద్ద వాళ్ళు లీజుకు తీసుకున్నారు. అదేమీ చట్టమో అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లుగా 95-96 సంవత్స రాలకు లీజుకు తీసుకున్నది ఏ విధంగా రెగ్యులరైజ్ చేయాలో అది కూడా లీగల్‌గా ఎగ్జామిన్ చేయిస్తాను. పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఆదాయ పరిమితిని 12 వేలు చేస్తే బాగుంటుందని అన్నారు. ఓవైసీగారు మాట్లాడుతూ వైట్ కార్డుకు 6 వేలు పరిమితి పెట్టారు, 10 వేలు పెడతారా అని అడిగారు. ఇక్కడ రెండు సమస్యలున్నాయి. ఒకటి ఆదాయాన్ని పెంచడం, పెంచిన ఇన్‌కమ్‌ను ఏ విధంగా డిస్కైడ్ చేయాలి? రెండవది పెంచినప్పుడు మరల వాళ్ళంతా డిపార్టుమెంటు వద్దకు వెళ్ళి నానా ప్రయత్నాలు చేయడం మరల అక్కడ కూడా కరప్షన్ వీటికి స్కోపు వుంటుంది. ఈ ప్రాబ్లమ్స్ అన్నీ వస్తాయి. వాస్తవంగా చెప్పాలంటే పింక్ కార్డు హోల్డర్స్‌కు ఏ సమస్య లేదు. వాళ్ళ ఆదాయం ఆటో మాటిక్‌గా వస్తుంది. పెంచాలన్నప్పుడే ఏ విధంగా ఆదాయాన్ని డిస్కైడ్ చేయాలనేది ఆలోచన చేయవలసి వుంటుంది. మీరు ఇంకా సూచనలిస్తే వ్రాసి పంపండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఫయినల్‌గా నెలకు వెయ్యి రూపాయల ఆదాయం లిమిట్‌కు అంగీకరించాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటేశ్వరరావుగారు వెయ్యి రూపాయలన్నా 12 వేలకు వస్తుంది. నేను అగ్రీ అవుతాను. కానీ 12 వేల ఆదాయం సర్టిఫికెట్ ఎట్లా తేవాలనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఉద్యోగులయితే ప్రాబ్లం లేదు దాన్ని డిస్పోజ్ చేయడానికి ఎం.ఆర్.ఓ. దగ్గరకో యింకొకరి దగ్గరకో వెళ్ళడం వంటివి ప్రాబ్లమ్స్ మిగతావారికి వుంటాయి. విజయరామారావుగారు మాట్లాడుతూ ....

శ్రీ వంకా సత్యనారాయణ:- కార్డు బేసిస్ మీద ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేనూ అదే చెప్పాను. కార్డు బేసిస్ చేసుకుంటే ఏ బాధ లేదు. 6 వేలది 16 వేలో, 12 వేలో చేయిండి. ఎందుకంటే రూపాయి విలువ తగ్గిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాగేశ్వరరావుగారు 6 వేల కార్డు లెక్కలోకి తీసుకోమన్నారు. ఇప్పుడు 15 వేలు, 20 వేలు ఆదాయము వచ్చే వాళ్ళు కూడా కార్డులు తీసుకొని వున్నారు. అందులో వీళ్ళు కవరవుతారు. దీనిని మరల ఎక్స్టెండ్ చేస్తే, మనము ఇతరులకు లేనిపోని స్కోపు ఇచ్చిన వారమవుతాము అని భయపడుతున్నాము. కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చే వీలుంది. ఇంకా మంచి సలహాలుంటే చెప్పండి. పరిశీలన చేస్తాము. జాగ్రత్తగా ఆలోచన చేద్దాం.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- కార్డున్న వారికి ఇస్తామంటే, బోగస్ కార్డున్న వారు కూడా వున్నారు. 10-15 వేలు ఆదాయం వున్న వారు కూడా కార్డులు తీసుకొని వున్నారు. అందువల్ల అది జాగ్రత్తగా ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:- కార్డ్సు లేని వారున్నారు. వారి సంగతి ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వీలైనంత పకడ్బందీగా చేయుటకు ఆలోచిస్తాము కానీ ఇంకా, పాండోరా బాక్స్ ఓపెన్ చేసి, ఇంకా లీగల్ కాంప్లికేషన్స్ తీసుకొని రావలెనని నా ఉద్దేశము కాదు. విఠల్‌రెడ్డిగారు చెప్పిన దానిలో పాయింట్ వుంది. ఒకవేళ కార్డ్సు వున్నా, 20-50 వేలు దొంగ కార్డులున్న వారు కూడా కావాలంటే అదంతా జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. రామయ్యగారు కార్డులు లేని వారి సంగతి అడిగారు. వారిని పరిశీలన చేయాలంటే అందరిని పరిశీలన చేయవలసి వుంటుంది. ఇలాగ కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ మీరు చెప్పింది దృష్టిలో పెట్టుకొని యాక్ట్ చేస్తామని మనవిచేస్తున్నాను.

లఘు చర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటపై.

శ్రీ పి. రామయ్య:– మేజర్స్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రామయ్యగారు మేజర్స్ గురించి అడిగారు. ఇవన్నీ కన్సిడర్‌చేస్తే, రామయ్యగారిది అక్కడ ల్యాండ్ వుంటే అది కూడా ఇవ్వవలసి వస్తుంది. ఇది ఎన్‌క్రోచర్స్ విషయం కాబట్టి, వీలైనంతవరకు దీనికి కన్‌ఫయిన్ అయితే మంచిది. వాస్తవంగా దాన్ని ఆలోచన చేద్దాం. కాని ఇప్పుడు మాత్రం కాదు. ఆంజనేయులు గారు మాట్లాడుతూ 2–3 కాటొగరీస్ గురించి చెప్పారు. ఒకటి, పేద వారి ల్యాండ్‌ని ఆక్యుపై చేసుకొని జెన్యుయిన్‌గా వుండడం, రెండవది, మధ్యతరగతి గాని ఇంకా కొంత మంది ల్యాండ్ కొన్న తరువాత అది డిస్‌ప్యూట్‌లో పడడం అది ప్రభుత్వ ల్యాండని తెలిసిన తరువాత, మోసపోయినట్లు తెలుసుకోవడం – అప్పటికే వాళ్ళు ఇల్లు కట్టి రిజిస్టర్ చేసి వుంటారు. ఇక మూడవది, కొంత మంది ప్రొఫెషనల్స్ ల్యాండ్ గ్రాబింగ్‌నే వృత్తిగా పెట్టుకొని, గుడిసెలు వేయించి, దాన్ని వ్యాపారంగా చేసుకొని వుంటున్నారని అన్నారు. ఈ మూడు కాటొగరీస్ గురించి వారు చెప్పారు. మొదటిది అయితే బాధ లేదు. ల్యాండ్‌లెస్ పూర్ 75 చ.గ.లు కానీ 50 చ.గ.లు కాని ఇవ్వాలని అనుకొంటున్నాము. ఇంకా ఏ నిర్ణయానికి రాలేదు. రెండవది, ఎక్కడయినా రిజిస్టర్ జరిగివుంటే, ఆ డాక్యుమెంట్స్ తీసుకొని పాత డాక్యుమెంట్స్‌తో పరిశీలన చేయవచ్చు. ఇదొక క్లాస్ గురించి; కానీ ప్రతి ఒక్కరూ ఆ విధంగా తెస్తే, ప్రమాదమొచ్చే పరిస్థితి వుంది. దీనిని కూడా ఎగ్జామిన్

2.00 చేస్తామని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. మూడవది, ఎంక్రోచ్‌మెంట్ బై

మ. ల్యాండ్ గ్రాబర్స్ దానికి స్ట్రిక్ట్‌గా చేయవలసిందే. వారికి ఏ మాత్రం కన్సెషన్ ఇవ్వడానికి వీలులేదని మీకు తెలియచేస్తున్నాను. ఆ విధంగా దృష్టిలో పెట్టుకొని ఆక్ట్ చేస్తాము. అదే మాదిరిగా చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఏజన్సీ ల్యాండ్స్ అన్ని రెగ్యులరైజ్ చేయాలని చెప్పారు. ఇవన్నీ కాని మనము ఈ విధంగా ఆలోచిస్తే రాబోయే రోజులలో ఏ డిపార్ట్‌మెంట్ కూడా, వారి ఆఫీసులు కూడా మిగలవని నాకు అనుమానం. దీనిని కూడా దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటు ల్యాండ్ ఏ విధంగా బాగా పకడ్‌బందీగా కాపాడాలనే దానిని కూడా ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వంకా సత్యనారాయణ:– ఎమ్.ఎల్.ఏ.లకు ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నాన్‌అఫీషియల్ వారికి లేదు, ఇప్పటికే ఎక్కువ అయిపోయాయి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):– పేదవారికి అస్సైన్‌మెంట్ కమిటీలు పట్టాలు ఇచ్చాయి. వాటిలో కొంతమంది ఉన్నవారు ఇళ్ళు కట్టుకున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- లీగల్ డిస్ప్యూట్ అవుతుంది. అవన్నీ కూడా ఎగ్జామిన్ చేయవలసిందే కాని స్పాట్‌గా చెప్పలేము. మనము యాక్టులు చేసినప్పటికి కోర్టులు ఉన్నాయి. అది కూడా దృష్టిలో పెట్టుకొని చెప్పాలి.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- 1991 బేస్ పెట్టుకుంటే మూడు నాలుగు సంవత్సరాల నుండి దానిలోనే ఉంటున్నారు కదా!

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్పిరిట్ బిహైండ్ దిస్ జి.ఓ. అర్థం చేసుకోవాలి. లాండ్ ఎంక్రోచర్స్, లాండ్ గ్రాబర్స్‌ని ఎంకరేజ్ చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం కాదు.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- పేదవారికి ఇవ్వాలి కదా, ఈ జి.వో. ద్వారా ఎఫెక్టు కాదనేది నా మనవి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓకె, అది ఆలోచిద్దాము. ఇంకో విషయం కూడా చెప్పారు. ఆఫీసర్స్ అంతా నీతిమంతులు కాదు. వారి సహకారంతో కొంతమంది గుడిసెలు వేశారు, ఇళ్లు కట్టుకున్నారని చెప్పడం జరిగింది. ఆఫీసర్స్‌ని బ్లేమ్ చేయడమే కాదు, రాజకీయ నాయకులు కూడా ఉన్నారు, ఇలాంటిది వ్యాపారముగా పెట్టుకున్నవారు కొంత మంది ఉన్నారు. ఏది ఏమయినప్పటికి ఎమ్.ఎల్.ఏస్ కమిటీలు పెడితే బాగుంటుందని వారు చెప్పడం జరిగింది. నా ఉద్దేశం అది రాజకీయం అవుతుంది. రేపు ఆఫీసర్ తప్పు చేస్తే మనము ఏక్షన్ తీసుకుంటాము. ఎమ్.ఎల్.ఏ అయితే తీసుకొనే పరిస్థితి ఉండదు. కాబట్టి అవసరాన్ని బట్టి స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి. సింహాచలం (విశాఖపట్టణం):- గాజువాకలో ఇనామ్స్ లాండ్స్ ఉన్నాయి. ప్రభుత్వ సహాయంతో జమిందారులు అమ్మివేయడం జరిగింది. ఇప్పుడు కొనుకున్న వారు పట్టాలు పొందిన వారు అందరు స్వంత లాండ్ అనుకుంటున్నారు. గవర్నమెంటు దీనిని చెక్ చేసి లాండ్ గ్రాబింగ్ క్రింద కేసు పెట్టారు. ముందు పేమెంటు చేశారు. ఇప్పుడు గవర్నమెంటు డిస్పూట్ చేస్తుంది. ఈ రూపంగా రెండు విధాల నష్టపోతున్నారు. దానిని ఒకసారి పరిశీలన చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తప్పకుండా చూస్తాము. డిటెయిల్స్ నాకు వ్రాసి ఇవ్వండి. తప్పకుండా నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- ఇప్పుడు అర్బన్‌లో కాని రూరల్‌లో కాని ఒక ప్రాక్టీసు ఉంది. మనము పేద వారికి ఇళ్లు ఇస్తున్నాము. ఇళ్లు

ఇచ్చినప్పుడు అర్బన్‌లో వాల్యూ బాగా పెరిగిపోయింది. బాగా పెరిగిన తరువాత అప్పుడు ఏమి చేస్తున్నారంటే బినామీ ట్రాన్సేక్షన్స్‌తో చాలామంది ఇళ్ళు కట్టేస్తున్నారు. ఎగ్జామ్ పుల్ తీసుకోవాలంటే అర్బన్‌లో ఇంచుమించు 400 మంది ఇళ్ళు కడితే 200 నుంచి 300 ఈవేళ బినామీ పేర్లు ఉంటున్నాయి. వారు కనస్ట్రక్ట్ చేసేస్తున్నారు. కనస్ట్రక్ట్ చేసినప్పుడు ఆటోమేటిక్‌గా The patta cannot be changed. It cannot be transferred. డబ్బు ఉన్న ఆయన కొనేస్తున్నాడు. కొనేసి రెగ్యులరైజ్ చేసుకోడానికి ట్రై చేస్తున్నాడు. ట్రై చేయాలంటే డీపట్టా అంటే పట్టా ఇచ్చినటువంటి వాడిది కేన్సిల్ చేసి ఈయనకు ఇవ్వాలి. ఇది ఇవ్వడం లేదు. రెవెన్యూ అథారిటీస్ ఏమైనా ప్రొసీడ్ అవుతాయా రెగ్యులరైజ్ చేయడానికి ఎందుకంటె ఇంచుమించు 50 నుంచి 60 శాతం బినామి. అటువంటి పరిస్థితిలో ఇప్పుడు వీరు ఎంక్రోచర్స్ అంటే ఎంక్రోచర్స్ క్రింద డిఫైన్ చేయలేము. అదే విధంగా కేన్సిల్ చేసి రెగ్యులరైజ్ అవుతుందా అంటే it will lead to so many complications. డిస్ప్యూట్స్ కూడా ఎరైజ్ అవుతున్నాయి. ఎలా అవుతున్నాయి అంటే లీగల్‌గా ఉన్నటువంటి వారు ఏమి చేస్తున్నారు అంటే ఈ పట్టా మా వాడు అమ్మేశాడు అంటున్నారు. ఇటువంటి లిటిగేషన్స్ ఓవర్‌కమ్ అవడానికి మీరు తీసుకువస్తున్న దానిలో రెగ్యులరైజ్ చేయడానికి ఏమైనా అవకాశం ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అప్పల సూర్యనారాయణగారు చెప్పిన దానిలో ఒక వేలిడ్ పాయింట్ ఉంది. అయితే సమస్య అంతా మనము చేసే శాసనాలకు కోర్టులు ఉన్నాయి. అదే మాదిరిగా ప్రతి లిటిగెంట్ కూడా ఏ విధంగా మనము ఆక్టు చేస్తాము, దానిని ఏ విధంగా ఎవేడ్, ఓవర్ కమ్ అవుదాము అని అన్ని విధాల ప్రయత్నం చేస్తారు. అయితే నా ఉద్దేశం ఇది కాని మనము స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తే కొంతవరకు లిటిగేషన్ తగ్గేదానికి అవకాశం ఉంటుంది. మిగిలిన వాటిని ఏ విధంగా చేయాలి అనే దానికి మళ్లీ టైమ్ టు టైమ్ కూర్చుని వేలిడ్ సజెషన్స్ ఇస్తే ఆలోచిస్తాము. నేను కూడా మొన్న చెప్పాను. హైదరాబాదు లాండ్స్‌లో 20 శాతం, 30 శాతం బంజారా హిల్స్ ప్రక్కకు పోతే ఒక్కొక్క స్కైట్ అయిదు మందికి రిజిస్టర్ చేసి ఉంటారు. ఐదుగురు కోర్టుకు పోతూ ఉంటారు. ఇది ఒక రాకెట్ మాదిరిగా తయారు అయింది. దీనిని ఏ విధంగా చేయాలనేది ఆలోచిస్తున్నాము. మొన్న కూడా హవుస్‌లో చెప్పాను. ఇంకా కూలంకషంగా చేయవలసిన అవసరం ఉంది. ఆలోచించి ఒకవేళ మనము స్పెషల్ ఆక్టు చేయగలిగితే ఏమైనా చేయ గలిగితే అది కూడా ఆలోచిద్దాము. రైట్ నౌ మా దగ్గర సమాధానం లేదు. మీరు కూడా ఆలోచించి ఏమయినా సూచనలు ఇవ్వండి.

శ్రీ సి. కృష్ణయాదవ్:- నగరంలో, నగర శివారు ప్రాంతాలలో అర్బన్ లాండ్ సీలింగ్ క్రింద, ఆ పరిధికి వచ్చే భూములు ఉన్నాయి. ఆ అర్బన్ లాండ్ సీలింగ్ భూములు

అవి మన పరిధిలోకి తీసుకొని పేదలకు పంచడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా? ఇందులో నాలుగ్గైదు లిటిగేషన్స్ ఉన్నాయి. భూస్వాముల లాండ్ ఉంది. దానికి ప్రభుత్వం కూడా కోర్టులో కేసులు వేసింది. ప్రభుత్వ కేసులు జరుగుతున్నాయి. అటు ప్రైవేటు పేరిట భూస్వాములు కూడా నిర్మాణం చేసుకుంటూ లాండ్ నమాది అని చెప్పి బినామీ పేర్లతో సర్వే నెంబర్స్ వేసి క్లెయిము చెయడం జరుగుతోంది. మా నియోజక వర్గంలో కూడా గతములో రెండు సంవత్సరాల క్రితం ఎమ్.సి.హెచ్. వారు అర్బన్ లాండ్ సీలింగ్ పరిధిలోకి వచ్చే భూమిని గవర్నమెంటు పరిధిలోకి తీసుకున్నారు. అది అట్లానే ఉంది. అది ఎంక్రోచ్‌మెంట్ జరుగుతోంది ఈరోజు. మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇటువంటివి బంజారాహిల్స్, మాధవాపూర్, జూబ్లీ హిల్స్ మూడు నాలుగుసార్లు రిజిస్టర్ అయినవి ఉన్నాయి. అర్బన్ ల్యాండ్ సీలింగ్ ప్రాబ్లమ్ ఉంది. ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధికి వచ్చేటటువంటి భూములను మనము ఏవిధంగా స్వాధీనం చేసుకుంటామని మంత్రిగారిని మీ ద్వారా క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మంత్రిగారు చాలా విపులంగా చెప్పారు. ఈ పేదవారిని అడ్డం పెట్టుకొని గుడిసెలు వేయించే పెద్దమనుష్యులు ఉన్నారు. అదే విధంగా ఒక్కొక్క హౌలాన్ని నాలుగుసార్లు అమ్ముకున్నారు. వీరందరి ఆట కట్టించడం అవసరం. ఇది బాగానే ఉంది. తమతో మనవిచేసేది, సభ్యులకు అపార్థం వస్తూ ఉంది. బతకమ్మకుంట, మహబూబ్ మేన్షన్ వగ్గైరా అనేక కుంభకోణాలు మనము చూశాము. ఎవడైతే వాస్తవంగా పేదవాడు ఉన్నాడో వాడికి – మీ ప్రభుత్వానికి ఇది మొట్టమొదటిసారిగా పేదవాడిని పట్టణములో ఉన్న పేదవాడిని ఆలోచించేటటువంటి ఖ్యాతి మీకే దక్కుతుంది. నేను మనవి చేసేది ఏమిటంటే – 50 ~~గజాలు~~ కాదు 75 గజాలు అది ఉచితంగా ఇవ్వాలి పేదవారికి. మనము అనుకున్న పరిస్థితి అది ఒక భాగం. సీలింగ్ ఆక్ట్ ఉన్నప్పటికి కూడా పెద్ద వాడికి మా అభిప్రాయం అయితే 250, మీ అభిప్రాయం 500 అన్నారు. ఏ పరిస్థితిలో కూడా అంత కంటె అనుమతించడానికి వీలులేదు. అదే విధంగా హౌలాలు పంచేటప్పుడు పేదవారికి తప్పనిసరిగా ప్రయారిటీ ఇచ్చి, ఆ లొకాలిటీలో ఉన్నటువంటి పేదవారికి, వాస్తవంగా అర్హత కలిగిన పేదవారికి అనే పద్ధతిలో ఆలోచించాలని, ఇక్కడ ఆదాయ పరిమితి నిర్ణయం చేసేటప్పుడు దానిని ఏ రకంగా చట్ట బద్దం చేద్దామని ఆలోచించి మనమందరం కామన్‌గా అంగీకరించాలనేది ఏమిటంటే ఆరేడు సంవత్సరాల క్రితం నిర్ణయించిన ఆరు వేల రూపాయలు చూస్తే ఇప్పటికి మూడు రెట్లు ధరలు పెరిగాయి. తప్పనిసరిగా ఈ ఆదాయ పరిమితి పెంచాలని అనుకుంటున్నాము. ఇవన్నీ ఫ్లెక్సిబుల్‌గా ఆలోచించి ఆ రకమైనటువంటి వైఖరిని తీసుకోవాలని, ఈ పేదవారికి ఉచితంగా ఇస్తామనే విషయం స్పష్టముగా చెప్పాలని చెప్పి నేను తమ ద్వారా మంత్రిగారికి కోరుతున్నాను.

2.10 మ. Sri Asaduddin Owaisi:- Madam Chair, when the statement was going to be converted into Bill, I came to the august House. I have a humble submission to make. Whatever land is there it should be made inalienable. Another thing is that this statement is annulling the Land Grabbing (Prohibiton) Act. The Bill should also address that problem because it is clearly annulling the provisions of that Act. I fully agree with the Minister that open auction should be held. Finally, four to five claimants are there on each land. How is that problem going to be solved? That should be there in the Bill.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, మన ప్రభుత్వం వారు పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధికొరకు కొన్ని కంపెనీలకు ల్యాండ్స్‌ను లీజ్‌కు ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు సింగరేణి కాలరీస్ ఏరియాలో ఆ కంపెనీకి లీజ్‌కు ఇచ్చిన ల్యాండ్స్‌లో వేలాది మంది కార్మికులు పట్టాలు లేకుండా ఇళ్ళు నిర్మించుకొని అనేక సంవత్స రాలుగా ఉంటున్నారు. సంవత్సరాల తరబడి వుంటున్న అలాంటి వారికి భూమిపై యాజమాన్యపు హక్కు కల్పించడానికి ప్రభుత్వం ఏ పద్ధతిలో చర్యలు తీసుకొంటుందో చెప్ప గలరా? ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున ఉచితంగా ఇచ్చి మరి కొంత భూమిని నామినల్ ప్రైస్‌కు ఇవ్వాలి, ఇళ్ళు కట్టుకొనేందుకు సిద్ధమైన వారికి అలాంటి అవకాశం కల్పించి, వారికి భూమిపై యాజమాన్యపు హక్కు ఇస్తారా? ఇక ఆ విధంగా చేయడం వల్ల ప్రభుత్వానికి ఏదైతే రెవిన్యూ వస్తుందో అందులో కొంత పర్సెంటేజ్ స్థానిక మునిసిపాలి టీలకు ఇచ్చి, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకొన్న వారి భోగట్టాను సేకరించే ప్రయత్నం చేస్తారా? కార్మికులకు కొంత భూమిని ఉచితంగా ఇచ్చి, మరి కొంత నామినల్ ప్రైస్‌కు ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, అలాగే కార్మికులకు భూమిపై హక్కు కల్పించి నట్లు అవుతుంది. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలిస్తారా?

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):- అధ్యక్షా, మీద్వారా ఒక ముఖ్యమైన విషయం గురించి మంత్రిగారిని అడుగుతున్నాను. హైదరాబాదు నగరంలోని బొగ్గులకుంట ప్రాంతంలో నిజాం నవాబు భూముల్ని కొంతమంది స్వార్థపరులు అర ఎకరం, రెండు ఎకరాల చొప్పున ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్స్ కూడా కట్టుకొన్నారు. అలాంటి భూముల్ని ప్రభుత్వం తీసుకొంటే ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటుందా?

లఘు చర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటప్పై.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, మంత్రిగారి దగ్గర ఎంక్రోచ్ అయిన ప్రభుత్వ భూముల లిస్టు ఉందా? ఒకవేళ ఆ లిస్టు ఉంటే దానిని క్షుణ్ణంగా పరిశీలన చేశారా? ఎందుకంటే ల్యాండ్ గ్రాబర్స్ మరియు రెవిన్యూ డిపార్ట్‌మెంట్ అఫిషియల్స్ కలిసి గ్రాబ్ చేసిన భూముల వివరాలు మా దగ్గర సాక్ష్యాధారాలతో సహా ఉన్నాయి. కాబట్టి ఏవి ప్రభుత్వ భూములు, ఏవి ఎంక్రోచ్ చేశారు, ఎవరు చేశారు మొదలైన వివరాలన్నీ మంత్రిగారు తెలియచేస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, పట్టణం, పట్టణం అని పట్టణ ప్రాంతాలకు సంబంధించిన జి.ఓ. తీసుకువస్తున్నారు. కాని పారిశ్రామిక కేంద్రాలు వున్న ప్రాంతాలలో చాలా విలువైన భూములు వున్నాయి; వేల ఎకరాల భూములు ఉన్నాయి. కాబట్టి వాటిని కూడా ఇందులో చేరిస్తే మనకు డబ్బు వచ్చే అవకాశం ఉంటుంది....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎగ్రీడ్....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఉదాహరణ చెపుతాను, బొల్లారం అనే విలేజ్ ఉంది, అది పారిశ్రామిక కేంద్రం, అక్కడ సుమారు 150 పరిశ్రమలు ఉన్నాయి. అక్కడ ఒక ఎకరానికి రెండు లక్షలు, మూడు లక్షలు రేటు ఉంది. అలంటి స్థలాలను అమ్మినట్లయితే పేద వాళ్లకు ఇచ్చినట్లు ఉంటుంది, ప్రభుత్వానికి డబ్బు వస్తుంది....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు చెప్పింది మేము ఒప్పుకొన్నాం....

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మీరు జి.ఓ. ఇచ్చే ముందు అసలు ప్రభుత్వానికి ఎంత ల్యాండ్ రాబోతున్నది, మార్కెట్ రేటు ప్రకారంగా ఆ ల్యాండ్ వాల్యూ ఎన్ని కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది? ఆ వివరాలు సెలవిస్తారా?

పి. భారతి:- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే చింతర్లంక అనే గ్రామంలో చల్లపల్లి జమిందార్లు వదలిపెట్టిన భూముల్ని అక్కడి జమిందార్లు ఆక్రమించుకున్నారు. పేదవాళ్ళు ఆ భూములలో ఇళ్ల నిర్మాణం కోసం ఇళ్ల పట్టాలు ఇవ్వమని తిరుగుతున్నారని తెలిసిన తరువాత ఆ గ్రామ పెద్దలు ఆ భూముల్ని ఆక్రమించుకొని అరటి, తదితర పండ్ల తోటలు వేసుకొన్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ భూముల్ని స్వాధీనం చేసుకొని పేదలకు ఇప్పిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, హైదరాబాద్‌లోని మహబూబ్ మాన్షన్‌లో కోట్లాది రూపాయల విలువచేసే భూమిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో ప్లాట్లుగా చేసి బేనామీ పేర్లతో ఆక్రమించుకొన్న సంఘటనలు ఉన్నాయి. దానిని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. వారు రెగ్యులరైజేషన్ కోసం మీ దగ్గరకు వస్తే ఏమైనా చేస్తారా లేక వారిపై కఠిన చర్యలు తీసుకొంటారా? గతంలో 1978 లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మహబూబ్ మాన్షన్ విషయంలో అవినీతి ఆరోపణలు రావడం జరిగింది. ఆ తరువాత ఎంతోమంది ముఖ్యమంత్రులు మారి, తిరిగి చెన్నారెడ్డిగారు వచ్చిన తరువాత దానిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. దానిమీద మంత్రిగారు కఠినమైన చర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కృష్ణ యాదవ్‌గారు ల్యాండ్ సీలింగ్ క్రింద వచ్చిన ల్యాండ్‌ను పేదవారికి ఇచ్చే అవకాశం ఉందా అని అడగడం జరిగింది. ఇది సెంట్రల్ గవర్నమెంట్ ఆక్టు కాబట్టి ఏ పరిస్థితిలో కూడా మనం తీసుకొనడానికి వీలు లేదు. అందులో బిల్డింగ్స్ కట్టుకొనడానికి ఏమైనా ఎగ్జెంప్షన్స్ ఇస్తే తప్ప గవర్నమెంట్ తీసుకొనడానికి గానీ, పేదవాళ్లకు పంచడానికి గానీ అవకాశం లేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొంతమందికి ఎగ్జెంప్షన్ ఇచ్చిందేమో గాని తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం ఎవరికీ ఎగ్జెంప్షన్ ఇవ్వడం లేదు. ఏ విధంగా చేస్తే ఈ సమస్యను ఓవర్‌కం చేయగలుగుతామనే విషయంలో మీ సలహాలు ఇస్తే ఆలోచిస్తామని తెలియచేస్తున్నాను.

ఇకపోతే మల్లేష్‌గారు 75 యార్డ్స్ గురించి చెప్పారు. పేదవాళ్లు అంటే ఇదివరకు 6 వేల రూపాయల ఆదాయంలోపు వున్నవారు ~~అని అనడం జరిగింది,~~ అది మూడు సంవత్సరాల క్రింది సంగతి. ఇప్పుడు వారి ఆదాయం 10, 15 వేల రూపాయలకు పెరిగి ఉంటుంది, అయినా వారు లబ్ది పొందుతున్నారు. ఎందుకంటే మూడేళ్ల క్రితం వారు తీసుకొన్న కార్డ్స్ వున్నాయి. ఏమైనా ఇప్పుడు ఇన్‌కం సీలింగును 10 వేలకు పెంచడం జరిగింది, సర్టిఫికేట్స్ ఎట్లా ఇవ్వాలన్నది ఆలోచించి ఒక డిసిషన్ తీసుకొంటాం. 75 స్క్వేర్ యార్డ్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఇక ఒవైసీగారు ఒక విషయం చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఒక లక్ష ఇళ్లు కట్టాలని ప్లాన్ చేస్తున్నాం. 1 ప్లస్ 4 బిల్డింగ్స్ డిజైన్ చేసి మురికి వాడల్లో కాంప్లెక్సులు కట్టే విషయం కూడా ఆలోచన చేస్తామని మనవిచేస్తున్నాను.
2.20 మ. ఒవైసీగారు మాట్లాడుతూ ఒక ల్యాండ్ మీద నలుగురైదుగురు పట్టాలు చేసుకుంటున్నారని, ఏ విధంగా అది చెల్లుతుందనీ అన్నారు. నిజమే. కానీ ఏమీ చెయ్యలేము. ఈ లిటిగేషన్స్ ఏ రకంగా తీర్చాలి అనే దానికి లీగల్ ఫైట్ చెయ్యాలి. దాని కోసం ఒక కాంప్రహెన్సివ్ లెజిస్లేషన్ చెయ్యాలి. ఏరియాని బట్టి ఎగ్జామిన్ చెయ్యాలి. నేను ఇంకా స్టడీ చేసి మీ వద్దకు వస్తాను. మల్లేష్‌గారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ విషయం

చెప్పారు. చంద్రశేఖర్‌రెడ్డిగారు చెప్పారు అక్కడ ఎంక్రోచ్ అయిన ల్యాండ్స్‌ను రెగ్యులరైజ్ చేస్తే డబ్బు వస్తుందన్నారు. ఎగ్జామిన్ చేయిస్తాను. సింగరేణి కాలరీస్‌లో కాసీ ఇతరత్రా కానీ యాజమాన్యానికి హక్కులు ఇస్తే కొంత ఆదాయం గవర్నమెంటుకి వస్తుందని అన్నారు. ఇక్కడొక సమస్య ఉంది. సింగరేణి కాలరేస్‌లో మైనింగ్ పర్పస్‌కి ఎక్వైర్ చేస్తే అక్కడ ఇవ్వడానికి వీలు లేదు. ఏదేమయినా ఎగ్జామిన్ చేయిస్తాను. సూదగిరిరెడ్డిగారు నిజాం ల్యాండ్స్‌ని ప్రయివేటు వారు 'ఎన్‌క్రోచ్ చేస్తున్నారని అన్నారు ... ఎక్కువ డబ్బు వస్తుందన్నారు. మొన్న కూడా ఇక్కడ చర్చకు వచ్చింది ఎగ్జామిన్ చేస్తున్నాము. ఏ విధంగా చర్యతీసుకోవాలో తీసుకుంటాము. రామస్వామిగారు అన్నారు. ఎంత ల్యాండ్ ఎంక్రోచ్ అయిందన్నారు. వంకా సత్యనారాయణగారు కూడా అడిగారు. ఏ గవర్నమెంట్ కూడా ఇంతవరకూ గవర్నమెంట్ ల్యాండ్ ఎంత అనే రికార్డు ఎస్టాబ్లిష్ చెయ్యలేము. ఫస్ట్ ట్రైం చేస్తున్నాము. వీలయితే గవర్నమెంట్ ల్యాండ్స్ ఎక్కడెక్కడున్నాయో, ఎక్కడెక్కడ ఎన్‌క్రోచ్ అయిందో, ఎక్కడ లీగల్ డిస్‌ప్యూట్స్ ఉన్నాయో అనే వివరాలు ఎం.ఆర్.ఓ., ఆర్.డి.ఓ., కలెక్టర్ ఆఫీసులలో చూడమని చెప్పాము. ఆ వర్క్ స్టార్ట్ అవుతుంది. మీరంతా కూడా కోఆపరేట్ చెయ్యాలి. సిటీ ఎం.ఎల్.ఏలు న్నారు, అర్బన ఎం.ఎల్.ఏలున్నారు, అంతా ఉన్నారు. ఎంక్రోచ్‌మెంట్స్ ఎక్కడున్నా, మీరు కూడా చెబితే సమాచారం తీసుకుని చర్యతేసుకుంటాము. విఠల్‌రెడ్డిగారు చెప్పారు. ఇండస్ట్రియల్ టౌన్‌షిప్స్‌ని కూడా యూడ చెయ్యాలన్నారు. తప్పకుండా చేస్తాము. సత్యనారాయణగారు మాట్లాడుతూ వేల్యూ ఆఫ్ ఎంక్రోచ్‌మెంట్స్ గురించి అడిగారు. ఆ సమాచారం నా వద్ద లేదు. చెప్పలేను పరిస్థితు లను బట్టి, రియాక్షన్స్‌ను బట్టి తెలుస్తుంది. కొందరు కోర్టుకు పోవచ్చు. అన్నీ వస్తే తప్ప ఒక అవగాహనకు వీలుండదు. భారతిగారు చెప్పారు. ల్యాండ్ లీజ్ భూములున్నా యన్నారు. వాటిని పంపిణీ చేస్తారా అన్నారు. లీగల్ డిస్‌ప్యూట్స్ ఉన్నాయి స్పెసిఫిక్‌గా ఒకసారి ఇస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. రంగారెడ్డిగారు మెహబూబ్ మేన్షన్ గురించి చెప్పారు. మేము గతంలో ప్రతిపక్షంలో ఉండి ఎంత పోరాడామో తెలిసిందే. ఆరున్నర సంవత్సరాలు ప్రయివేటుకి ఇవ్వకుండా ఆపాము. 1979లో చెన్నారెడ్డిగారు ఉండగా వారికి ఇచ్చారు. తిరిగి తెలుగుదేశం పార్టీ ఆరున్నర సంవత్సరాలు కాపాడితే మళ్లీ ఆయన వచ్చి వారికే ఇచ్చారు మళ్లీ అది పోయింది. చాలామంది ఇల్లీగల్‌గా అమ్ముకున్నారు ట్రాన్స్‌యాక్షన్ జరిగాయి. రూల్స్‌కి విరుద్ధంగా జరుగుతున్నాయనే అభిప్రాయం ఉంది. ఎగ్జామిన్ చేయించి, తప్పకుండా చర్య తీసుకుంటాము. గౌరవ సభ్యుల సూచనలను తీసుకున్నాను. వీటికి అనుగుణంగా చర్య తీసుకుంటాము. మీరంతా కూడా కోఆపరేట్ చెయ్యండి లీగల్ డిస్‌ప్యూట్స్‌ను కొంతవరకూ తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇదంతా చేస్తే, ఎప్పటికప్పుడు ఎంత భూమి వచ్చింది, ఎంత లీగలైజ్ చేశాము, అనే విషయాలు చెబుతాము. లీగలైజ్ చేస్తే లీగల్ డిస్‌ప్యూట్స్ కొంతవరకూ తగ్గుతాయి. బి. వెంకటేశ్వరరావుగారూ చెప్పారు. రాష్ట్రంలో అర్బన్ ఏరియాస్‌లో

ఎవరయితే పేదలు ఉన్నారో వారికి అందరికీ తప్పకుండా పట్టాలివ్వడం జరుగుతుంది· దానివల్ల లాభం ఉంటుంది· ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని ఇవన్నీ పేదలకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతుంది· కాబట్టి మీరంతా సపోర్ట్ చెయ్యాలని కోరుతున్నాను· మీరు చూపిన సహకారానికి, అభిమానానికి మరొకసారి నమస్కారాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– గవర్నమెంట్ రికార్డ్స్ సీజ్ చెయ్యాలి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఒ·కె·

ఛైర్ పర్సన్:– సభ సాయంత్రం గం· 4·30 వరకు వాయిదా వేస్తున్నాను·

(సభ సాయంత్రం గం· 4·30 కు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం గం· 2·26 నిమిషములకు వాయిదా పడినది)

4·30 సా·

1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం· XV – ప్రజాపనులు
అభ్యర్థన నెం· XLIII – చిన్న రేవుల అభివృద్ధి
అభ్యర్థన నెం· XLIV – రోడ్లు మరియు వంతెనలు
అభ్యర్థన నెం· IX – రవాణా శాఖ
అభ్యర్థన నెం· XX – వైద్య ఆరోగ్య సేవలు

---

Mr. Deputy Speaker:- Now discussion on Demands.

శ్రీ కె· భిక్షం (బూర్గంపహాడ్):– అధ్యక్షా, ఈ ఆర్·టి·సి· పరిస్థితి చూస్తే భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకూ బాగానే ఉన్నా అనేక గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు బాగున్న చోట కూడా బస్ సౌకర్యాలు సరిగా లేక పోవడం ఉంది· ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో బస్ సౌకర్యాలు సరిగా లేక అక్కడున్నటు వంటి పబ్లిక్‌కు బాగా ఇబ్బంది కలుగుతున్న పరిస్థితి ఉంది· అలాగే బస్ షెల్టర్స్ లేక మారుమూల ప్రాంతాలలో ప్రజలు పలు బాధలు పడుతున్నారు· అలాగే ఆర్·టి·సి· వర్కర్స్ విషయానికి వస్తే వారు విశ్రాంతికి వెళ్ళినప్పుడు సరయిన సౌకర్యాలు లేకపోవడం ఉంది· ఆర్·టి·సి· బస్‌లు కూడా కండిషన్ సరిగా లేక అనేక మారుమూల ప్రాంతాలలో సరియన టైంకు గమ్యానికి చేరలేకపోవడం అనేక సందర్భాలలో జరుగుతున్నాయి· బస్‌లు రెండు గంటలకు చేరుకోవాలంటే సుమారుగా మూడున్నర, నలుగు గంటలకు కూడా చేరే పరిస్థితి లేదు· అదే సిటీలో ఈ మధ్య మెట్రో సర్వీసులు, హైటెక్ సర్వీసులు ప్రవేశపెట్టారు·

కాని మారుమూల ప్రాంతాలకు వచ్చేసరికి బాగా పాడైపోయిన బస్‌లను వేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో మణుగూరులో కొత్త బస్ డిపో ఓపెన్ చేశారు. సంవత్సరం దాటి పోయింది. సుమారుగా 150 బస్‌లు తిరిగే అవకాశం ఉంది. కాని 70, 80 బస్‌లు
4.40 మాత్రమే ఇచ్చారు. అన్ని డిపోలలోనుండి పనికిరాని బస్సులు ఇచ్చి, ఆ బస్సులు
సా. నడుపుకోండని యిచ్చారు. ముప్పది (30) బస్సుల దాకా షెడ్‌లోనే వుంటాయి. కొన్ని రిపెయిర్స్‌లో వుంటాయి. ఈమధ్య క్రొత్త బస్సులు యివ్వవలసిందిగా కోరుతూ డైరెక్టరుగారికి రిప్రజెంటేషన్ కూడా యిచ్చాము. గ్రామాలకు వెడితే బస్సులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లుగా గ్రామీణులు తెలుపుతున్నారు. గ్రామాలలో బస్సులు కావాలని గ్రామీణులు గగ్గోలుపడే పరిస్థితి వున్నది. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. డైరెక్టరుగారిని కలిసి ఈ విషయాలన్నీ చర్చించాను. అంతేకాకుండా అనేక బస్సు స్టాండులు, బస్సు డిపోలు మురికికూపాల్లాగా వుంటున్నాయి. బస్సు డిపోల వద్ద కనీస పరిశుభ్రత లేకపోవడమే కాకుండా త్రాగడానికి మంచినీరు కూడా లేని పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా బస్సులను వేయడమే కాకుండా, రోడ్ల కూడలుల వద్ద బస్సు షెల్టర్స్ కట్టవలసిందిగా యింతకుముందు కూడా ఎన్నో సందర్భాలలో సూచనలు చేశాము. బస్సులు నైట్ హాల్ట్ చేసే ప్రదేశంలో బస్సు షెడ్స్ నిర్మాణం చేయవలసిందిగా కూడా కోరాము. నా నియోజకవర్గంలోని పెనుపాలెం మండలంలో, మండలం మొత్తం మీద ఒక్క షెడ్డు కూడా లేని పరిస్థితి ఉంది. ప్రయాణీకులు చిన్న పిల్లలతో అవస్థలు పడుతూ చెట్లక్రింద అక్కడా, యిక్కడా కూర్చొని కాలక్షేపం చేస్తున్నారు. త్రాగడానికి మంచినీరు కూడా లేక వారిని, వీరిని అడగవలసివస్తోంది. మండలాలకు శాంక్షన్ అయిన బోర్‌వెల్స్‌లో కొన్నింటిని అటువంటి చోట వేయించాము. రోజ్‌గార్ నిధులను వినియోగించు కొని బస్ షెల్టర్స్ కట్టవలసిందిగా సూచనలు కూడా చేశాము. కానీ అటువంటి చర్యలేవీ తీసుకోలేదు. ఆర్.టి.సిలో ఏదైనా ప్రొవిజన్ వున్నట్లయితే నీడకోసం షెల్టర్స్ కట్టి, త్రాగునీటి కోసం బోర్‌వెల్స్ వేయవలసిందిగా కోరుతున్నాను. అనేక మారుమూల ప్రాంతాలలో ఈ సౌకర్యాలు కలుగచేయవలసిందిగా ట్రాన్స్‌పోర్ట్ మంత్రిగారికి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఆర్. అండ్ బి. విషయానికి వచ్చినప్పుడు నా నియోజకవర్గంలోని వేలేరుపాడు ప్రాంతంలోనే కాకుండా రాష్ట్రంలో చాలాచోట్ల అక్కడక్కడా వేసిన రోడ్లు మూడు నెలలు కూడా సరిగా ఉండని పరిస్థితి ఉంది. మా ఏరియా గురించి నేను అడుగుతే, ట్రాఫిక్ ఎక్కువగా వుందని, అందువల్ల ఆ రోడ్డు తట్టుకోలేని పరిస్థితి వుందని అధికారులు చెబు తున్నారు. వేలేరుపాడు మండలంలో మేడేపల్లి గ్రామం వుంది. అక్కడ ఒక బ్రిడ్జిని 1992లో నిర్మిస్తే 1993 లోనే కూలిపోయింది. ఆ విషయాన్ని నేను ప్లానింగ్ బోర్డు సమావేశంలోనే కాకుండా శాసనసభలో కూడా ప్రస్తావించాను. ఇంతవరకు ఆ బ్రిడ్జిని టేకప్ చేయకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తోంది. గోదావరి నదిని దాటి భద్రాచలం వెళ్ళాలన్నా, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు వెళ్ళాలన్నా ఆ బ్రిడ్జి రహదారిగా వుంటోంది. గోదావరినుండి పడవదాటి ఆ బ్రిడ్జి మీదుగా వెళ్ళవలసి వుంటుంది. అటువంటి

కీలకమైన బ్రిడ్జి పడిపోవడం వలన మొత్తం వాహనాల రాకపోకలు స్థంభించిపోయాయి. నా నియోజకవర్గంలో రెండు, మూడు బ్రిడ్జిలు కూలిపోయాయి. ఎక్కడ చూసిన క్రొత్తగా కట్టిన బ్రిడ్జిలు మూడు సంవత్సరాలకంటే ఎక్కువ వుండడం లేదు. పూర్వం బ్రిటీష్ వారు కట్టిన బ్రిడ్జిలు వంద, 150 సంవత్సరాలు అయినా చెక్కుచెదరని పరిస్థితి ఉంది. మన దేశంలో మనవారు కట్టిన బ్రిడ్జిలు రెండు, మూడు సంవత్సరాలు కూడా పనిచేయని పరిస్థితి వుందంటే మనలను మనము మోసం చేసుకుంటున్నట్లు అవుతుంది. రాష్ట్రంలో, దేశం మొత్తంలో కూడా ఇటువంటి పరిస్థితి ఉంది. రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాణంలో క్వాలిటీ పూర్తిగా లోపించింది. రోడ్లు, బిల్డింగులు, గెస్టుహౌసులు, గోడౌన్స్ అనేకం నిర్మిస్తూ వుంటాము. అవన్నీ వర్షాకాలంలో కారిపోతున్నాయి. వాటన్నింటిని పట్టించుకునే పరిస్థితి లేదు. 25 సంవత్సరాల క్రితం ఇల్లెందునుండి కొత్తగూడెం వరకు రోడ్లు వేశారు. అది బాగా ముక్కలై చితికిపోతూ వుంది. రిపెయిర్స్ చేయించే పరిస్థితి కూడా లేదు. 25 సంవత్సరాల క్రితం పాపం, ఆ కంట్రాక్టర్ ఎవరోగానీ బాగానే వేశారు. ఎవరో దేశభక్తి గల కంట్రాక్టర్ కట్టి వుంటారనేది నా అభిప్రాయం అందుకే యిన్ని సంవత్సరాలు గట్టిగానే వుంది. కనీసం రిపెయిర్స్‌కు కూడా డబ్బులేని పరిస్థితి ఉంది. రోడ్లు చాలావరకు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. వాహనాలు సక్రమంగా తిరగడానికి అనువుగా రోడ్స్ రిపెయిర్స్ చేయించవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని గుండాల మండలంలో అనేక నక్సలైట్స్ గ్రూప్స్ తిరుగుతున్నాయి. 70 కిలోమీటర్ల దూరంవరకూ బండ్లు కట్టుకొని ప్రయాణం చేసే పరిస్థితి వున్నది. పెనుపాక మండలం, వేలూరిపాడు మండలం, గుండాల మండలం, వరంగల్ ఈ ప్రాంతాలనన్నింటినీ కలిపే ప్రధాన రహదార్లు కొన్ని వున్నాయి. ఆ రోడ్లకు గత 7, 8 సంవత్సరాలుగా సరియగు మెయిన్‌టెనెన్స్ లేదు.

నర్సాపురం మండలంలోని హాస్పిటల్ బిల్డింగ్స్ పూర్తిగా దెబ్బతిని కారుతున్నాయి. మేము ప్రభుత్వానికి తెలియచేసినా పట్టించుకునే పరిస్థితి లేదు. బూర్గంపహాడ్ మండలంలో ఆర్. అండ్ బి. బిల్డింగ్స్ కట్టారు. అది కూలిపడిపోయే పరిస్థితి ఉంది. వాటిని రిపెయిర్ చేసే పరిస్థితి కూడాలేదు. ఇలా అనేక బిల్డింగ్స్ మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితి లేక కూలి పోవడానికి సిద్ధంగా వున్నాయి. ఆర్. అండ్ బి. మంత్రిగారు కొంత డబ్బు కేటాయించి వాటిని రిపెయిర్స్ చేయించాలని కోరుతున్నాను. బూర్గంపహాడ్, భద్రాచలం, ఇల్లెందు, అదిలాబాద్ మొదలగు గిరిజన ప్రాంతాలలో రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ఆరోడ్ల రిపోయిర్స్‌కొరకు డబ్బు కేటాయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

వైద్య సదుపాయాల విషయానికి వచ్చినప్పుడు ఖమ్మం జిల్లాలోని ఊపునూరు, వేలూరిపాడు, అశ్వారావుపేట మొదలగు మండలాలలో నాలుగు సంవత్సరాల క్రితం విష జ్వరాలు సోకి సుమారు 300 మంది దాకా చనిపోయారు. అవి ఏ రకమైన జబ్బులో తెలుపవలసిందిగా మేము అడిగాము. రక్త పరీక్షల కోసం, బొంబాయి, ఢిల్లీలకు శాంపిల్స్ (బ్లడ్ శాంపిల్స్) పంపినట్లుగా చెప్పారు. ఇప్పటివరకు ఆ జబ్బు ఏమిటో తెలియని పరిస్థితి ఉంది. పారా మెడికల్ బృందాలు అటువంటి ప్రాంతాలకు వెళ్ళి కనీసం

వారానికి ఒకసారి అయినా వెళ్ళి వైద్య పరీక్షలు చేసి అటువంటి విషజ్వరాలు రాకుండా చూడాలని అనేకసార్లు చెప్పడం జరిగింది. డాక్టర్లు వారానికి ఒకటి, రెండుసార్లు వచ్చినా అక్కడ మందులు లేని పరిస్థితి వుంది. ఉపునూరు మండలంలో 30 పడకల ఆసుపత్రి కావాలని అడిగాము. మణుగూరు మండలంలో కూడా 30 పడకల ఆసుపత్రి కావాలని అడిగాము. పెనుపాడు మండలంలో ఉన్న జానంపేటలో రైతులే డోనేట్‌చేసి రూ. 8 లక్షలతో హాస్పిటల్ నిర్మాణం చేశారు. గత ప్రభుత్వంలో శ్రీ రోశయ్యగారిని మేము కోరగా తాము బడ్జెట్ కేటాయించామని, డాక్టరును కూడా వేశామని చెప్పారు. కానీ అక్కడకు యింత వరకు డాక్టరు వచ్చి జాయిన్ కాలేదు. అక్కడి వారు కనీసం 15, 20 కిలోమీటర్ల వరకు వైద్య సౌకర్యం కోసం పోవలసిన పరిస్థితి ఉంది. అక్కడి ప్రజలు ఎన్నో బాధలుపడు తున్నారు. ఈనాడు రాష్ట్రంలోనే అనేక ప్రాంతాలలో అక్కడక్కడా డాక్టర్లు నాసిరకం మందులు యిస్తున్నట్లుగా వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఖమ్మం జిల్లాలోనే నాసిరకం మందులను పట్టుకోవడం వల్ల లక్షల విలువగల మందులు కాలువలో పోసిన పరిస్థితి వుంది. ఈనాడు రోగం వచ్చిన వారు ఆసుపత్రులలో చేరితే వున్న రోగం పోకపోగా పేషెంట్స్‌కు క్రొత్త రోగం పట్టుకునే పరిస్థితి వుంది. నిమ్స్, అపోలో ఆసుపత్రులలో వున్నటువంటి పరిశుభ్రత కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా వుండడం లేదు లక్షల రూపాయలు పెట్టి కట్టిన పెద్ద పెద్ద ఆసుపత్రులలో పరిశుభ్రత లేక మురికికూపాలుగా మారిన పరిస్థితి వుంది. ఉన్న డాక్టర్లు కూడా పేషెంట్స్ పట్ల సరియగు శ్రద్ధ తీసుకోవడం లేదు. నేను ఒక ఆసుపత్రికి ఒక టి.బి. పేషెంట్‌ను తీసుకువెళ్ళి జాయిన్ చేయించాను. తరువాత డాక్టరు వచ్చి చెక్ చేసి 'నీకు ఏమీ జబ్బు లేదు. బాగానే వున్నావు. వెళ్ళు' అని అన్నారు. నేను మరొక డాక్టరుతో చెక్ చేయిస్తే అతనికి టి.బి. వున్నట్లుగా తేలింది. పేషెంట్‌ను సరిగా పరీక్ష చేయకుండా బాగనే వున్నావని చెప్పే పరిస్థితి కొన్ని ఆసుపత్రులలో వుంది. ఆసుపత్రులలో మందులు లేవని బయట మందులు తెచ్చుకోండని చిట్టీలు వ్రాసి యిచ్చే పరిస్థితి వుంది. రెండు, మూడు నియోజకవర్గాలకు ప్రధాన కేంద్రం అయిన భద్రాచలంలో వైద్య సౌకర్యం బాగానే వున్నా అక్కడ కూడా యింకా డెవలప్ చేయవలసిన అవసరం వున్నది.

4.50 సా. అక్కడ యింకా బెడ్స్ పెంచవలసిన అవసరం వున్నది. మధ్యప్రదేశ్, ఒరిస్సాలలోని గిరిజనులు కూడా అత్యవసర పరిస్థితిలో అక్కడకు వైద్యకొరకు వస్తూ వుంటారు. భద్రాచలం ఆసుపత్రిని డెవలప్ చేయవలసిందిగా ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా చిన్న చిన్న మండలాలలో, మారుమూల ప్రాంతాలలో వుండే ప్రజలకు వైద్యం అందుబాటులో వుండే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. మాకు పెనుపాడు సెంటర్‌లో తప్ప మిగతా మండలాల్లో వైద్య సరిగా లేని పరిస్థితి వుంది. వారు రోజంతా పనిచేసి సాయంత్రం అయ్యేసరికి సోలిపోయి జబ్బు గురించి కూడా పట్టించుకోని పరిస్థితిలో వుంటారు. ప్రాణాపాయం వచ్చే వరకు జబ్బు గురించి లెక్క చేయని పరిస్థితిలో వుంటారు. జబ్బు వస్తే దేవుడి దగ్గరకు పోవడమో, చెట్ల మందులు తీసుకోవడమో లేక చురకలు పెట్టుకోవడమో, ఆకుపసర్లు త్రాగడమో చేస్తూ

వుంటారు. బలవంతంగా డాక్టరు దగ్గరకు తీసుకుపోయినా అక్కడ మందులు లేని పరిస్థితి వుంది. అక్కడి వారు డాక్టర్ల దగ్గరకు వెళ్ళడానికి భయపడుతున్నారు. మేము ఐ.టి.డి.ఎ. పరిధిలో తెలియచేశాము. అటువంటి భయం లేకుండా వారందరికీ వైద్య పరీక్ష చేసి మందులుతీసుకునే విధంగా చైతన్యవంతులుగా అక్కడి గిరిజనులను తయారు చేయడానికి కృషి చేయాలని అనేక సందర్భాలలో సూచించాము. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సదుపాయాలు సమకూర్చడానికి కృషి చేయాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగుడా):- అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు రంగం అనేది చాలా కీలకమైన రంగం. ఈ రంగంలో సుమారు ఆరు లక్షల వాహనాల వరకు మన రాష్ట్రంలో తిరుగుతూ వున్నాయి. ఈ వాహనాలలో కొన్ని ఆర్.టి.సి. రంగంలో తిరుగుతూ వుండగా కొన్ని ప్రైవేటు రంగంలో తిరుగుతున్నాయి. లారీలు, బస్సులు, జీప్స్ యివన్నీ సుమారుగా చిన్నవీ పెద్దవీ కలిపి, అన్ని రకాల వాహనాలు కలిపి దాదాపు 6 లక్షలవరకు మన రాష్ట్రంలో తిరుగుతున్నట్లుగా అర్థం అవుతూ వుంది. ముఖ్యంగా ఆర్.టి.సి. విషయం తీసుకున్నప్పుడు ఆర్.టి.సి.లో మన రాష్ట్రంలో 15,600 బస్సులు తిరుగుతున్నాయి. వీటి ద్వారా ప్రతిరోజూ ఒక కోటి 10 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తూ వున్నట్లుగా మనకు తెలుస్తూ వుంది. మన రాష్ట్రంలో 32 వేల గ్రామాలు వుండగా 26 వేల గ్రామాలకు మాత్రమే ఆర్.టి.సి. బస్సులను వేయడం జరిగింది. ఇంకా 6 వేల గ్రామాలకు బస్సులు వేయవలసిన అవసరం వున్నది. మన దేశం మొత్తంమీదనే మన రాష్ట్ర ఆర్.టి.సి. అగ్ర భాగాన వున్నట్లుగా తెలుస్తూ వుంది. ప్రతి ఏటా మన రాష్ట్ర ఆర్.టి.సి.కే అవార్డులు రావడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించకపోయినా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. వారు తమకు ఉన్న వనరులను ఉపయోగించుకొని, అంతర్గత వనరులను సమీకరించుకొని సుమారుగా యిప్పటికి రూ. 2 వేల కోట్ల ఆస్థులను సంపాదించుకోవడం జరిగింది. ఇటువంటి ఆర్.టి.సి.ని ప్రైవేటుపరం చేయడం కోసం ప్రభుత్వం ఆలోచించడం అనేది ఏమాత్రం సమంజసమైనటువంటిది కాదు. దేశంలో కెల్లా చక్కగా నడపబడడంలో కానీయండి, లాభార్జనలో కానీయండి మన ఆర్.టి.సి.కి ప్రతి ఏటా అవార్డు వస్తోంది. అటువంటి ఆర్.టి.సి.ని ప్రైవేటుపరం చేయాలని ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోందో నాకు అర్థం కావడంలేదు. అటువంటి ప్రయత్నం చేయడానికి వీలులేదు. అందరూ ఇదే విధంగా కోరుతున్నారు. కార్పొరేషన్ యిప్పటికే కొన్ని అద్దె బస్సులను తీసుకొని నడుపుతోంది. అద్దె బస్సులను నడిపించడం వలన మన కార్పొరేషన్‌కు చాలావరకు నష్టం వస్తోంది. ఆర్.టి.సి. బస్సుల పైన కిలో మీటరుకు రూ. 7.50 ఛార్జెస్ ఆర్.టి.సి.కి వచ్చినట్లయితే అద్దె బస్సుల పైన కిలోమీటరుకు రూ. 6.30 పైసలు కార్పొరేషనుకు రావడం జరుగుతోంది. మన కార్పొరేషన్‌కు నష్టం వస్తుందా, లేదా అనేది ఎందుకు ఆలోచించడం లేదు? ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. అంతే కాకుండా జోనల్ విధానాన్ని కొత్తగా తీసుకువచ్చారు. ఈ జోనల్ విధానాన్ని తీసుకు వచ్చిన తరువాత అదనంగా 150 మందికి ఆఫీసర్లుగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది.

వారికి కావలసిన జీతభత్యాలు, ఆఫీసు మెయిన్‌టెనెన్స్, కార్చు, ఈ అదనపు భారం అంతా ఆర్.టి.సి. పైన పడడంవల్ల కూడా నష్టాలు వస్తున్నాయి. ఇటువంటి దుబారా ఖర్చులు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి ఆర్.టి.సి.కి నష్టాలు రావడానికి అవకాశం ఏర్పడుతోంది. ఈ విషయం అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. హెడ్ ఆఫీసులో మరింతమంది ఉద్యోగులను వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అందువల్ల కూడా కార్పొరేషన్ మీద అధికభారం పడి నష్టాలు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. అటువంటి ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఆర్.టి.సి.ని ప్రైవేటీకరణ చేయడంవల్ల, ప్రైవేటు బస్సులు ఎక్కువ కావడంవల్ల ఈ మధ్యకాలంలో, ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటు బస్సులు ఎక్కువగా తిరుగుతున్నాయని అందరూ చెప్పుకుంటున్నారు – నష్టాలు వస్తున్నాయి. హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్ళే బస్సులు కానీయండి, హైదరాబాదు నుండి బెంగుళూరుకు వెళ్ళే బస్సులు కానీయండి, ఈ రకంగా అనేక ప్రైవేటు బస్సులు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే ఎక్కువగా తిరగడం జరుగుతోంది. ఇందువల్ల కార్పొరేషన్‌కు మరింత నష్టం వచ్చే పరిస్థితి వుంది. దాన్ని అరికట్టకపోయినట్లయితే మరింత నష్టం ఏర్పడే అవకాశం వుందనేది అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు నర్సరావు పేట డిపో పరిధిలోని ప్రైవేటు వాహనాలను ఒకరోజు నడపకుండా అరికట్టినట్లయితే రోజుకు రూ. 40 వేల ఆదాయం వస్తుందనేది లెక్కలు తెలియచేస్తున్నాయి. వీటన్నింటినీ అరికట్టి నట్లయితే ఆర్.టి.సి.కి అదనంగా రూ. 200 కోట్లు ఆదాయం రావడానికి అవకాశం వుంది. అనేక రూట్లతో ప్రైవేటు బస్సులు తిరగడంవల్ల కార్పొరేషన్‌కు నష్టం రావడం జరుగుతోంది. ఆర్.టి.సి.ని కూడా సక్రమంగా నడిపించినట్లయితే, ప్రైవేటు బస్సులు నడవకుండా పూర్తిగా అరికట్టినట్లయితే, అదనంగా ఆఫీసర్లను నియమించకుండా వున్నట్లయితే, దుబారా ఖర్చులను అరికట్టినట్లయితే మన ఆర్.టి.సి. చక్కటి లాభాలలో ముందుకుపోయే అవకాశాలు వున్నాయి. ఆ రకమైనటువంటి చర్యలు తీసుకొని ఆర్.టి.సి.ని ముందుకు తీసుకువెళ్ళడానికి కావలసిన ప్రయత్నం చేయాలని తమద్వారా మంత్రిగారిని

5.00 సా. కోరుతున్నాను. లారీ ట్రాన్సుపోర్టు రంగం చాలా కీలకమైంది. రైల్వేద్వారా సరుకుల రవాణా 87 శాతం మాత్రమే జరుగుతూ వున్నది. లారీల ద్వారా సరుకుల రవాణా 143 శాతం జరుగుతా వున్నది. మన రాష్ట్రంలో లారీమోటారు ట్రాన్సుపోర్టు రంగంలో పని చేస్తున్న కార్మికులు సుమారు 5 లక్షల మంది వున్నారు. ఒక లక్షా 25 వేల లారీలు మన రాష్ట్రంలో తిరుగుతున్నాయి. లారీ కార్మికులకు సర్వీసు కండిషన్స్ లేవు. చాలా దుర్భరమైన జీవితాలను యీ కార్మికులు అనుభవిస్తున్నారు. వీరికి కనీస వేతనాలు అమలుకావడం లేదు. పని గంటలు కూడా అమలుకావడం లేదు. ఆ రకమైన అనేక ఇబ్బందులను యీ లారీ కార్మికులు నిరంతరం ఎదుర్కోవడం జరుగుతా వున్నది. యాక్సిడెంట్స్ జరిగిన సందర్భంలో లారీ కార్మికులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదు. యాక్సిడెంట్సు జరిగిన సందర్భంలో ఏ ఒక కార్మికుడు చనిపోయినా, కాలు, చేయి విరిగి పోయినా, అంగవికలురు అయిన సందర్భంలో ప్రతి కార్మికునికి 20 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గతంలో డిమాండు చేయడం జరిగింది. 1988 డిసెంబరులో

ఎన్.టి.ఆర్.గారు కొన్ని రాయితీలు కల్పించడం జరిగింది. ఆ రాయితీలు పేపరు మీదనే వున్నాయి తప్ప ఏ ఒక్కటి కూడా అమలుకావడం లేదు. ఆ రాయితీలను అమలుచేయడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. ఇప్పుడు కేవలం 5 వేలు మాత్రమే ఎక్స్‌గ్రేషియా యిస్తున్నారు. అది ఏమాత్రం కూడా సరిపోదు. కనీసం రూ. 20 వేలు అయినా యివ్వాలి. ఈ లారీ కార్మికులకు వెల్‌ఫేర్ ఫండు ఒకటి వున్నది. రెండు రూపాయలు ప్రతి కార్మికుడు చెల్లించినట్లయితే రూ. 5 ప్రతి యజమాని చెల్లించాలి. కాని ఆ వెల్‌ఫేర్ ఫండు అమలుకావడం లేదు. దాని విషయంలో ప్రభుత్వం అమలుచేయించాలి. వారి గురించి పట్టించుకునే దిక్కులేదు. ఇప్పటికైనా కూడా అమలుకావడానికి కావలసిన చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. ఈ కార్మికులకు కావలసిన ఇళ్ళస్థలాలు కేటాయించాలి. ఇళ్ళు నిర్మించుకోవడానికి కావలసిన ఆర్థిక సహాయం కూడా మన ప్రభుత్వపరంగా చేయవలసిన అవసరం వున్నది. అట్లాగే, వీరికి ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుయిటీ, బోనస్ సౌకర్యాలు లాంటివి ఏవీలేవు. ప్రావిడెంటుఫండు, బోనస్, గ్రాట్యుయిటీ, యీ కార్మికులకు అమలుకావడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. లారీ మోటారు ట్రాన్సుపోర్టు రంగంలో పనిచేసే కార్మికులకు నిరంతరం పోలీసుల వేధింపు వుంటుంది. ఆర్.టి.ఏ. అధికారుల వేధింపులు వుంటాయి. ప్రతిరోజు కూడా యీ కార్మికులు ఇబ్బందులపాలు అవుతారు. పోలీసుల వేధింపులు, ఆర్.టి.ఏ. అధికారుల కేసుల వేధింపులు జరగకుండా కావలసిన రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. రోడ్లుబాగా లేకపోవడం – లారీలు కండిషన్‌లో ఉండకపోవడం, పని గంటలు ఎక్కువ వుండడం ద్వారా యాక్సిడెంట్సు జరుగుతా వున్నాయి. రోడ్లు సరిగా వుండాలి. 8 గంటలు, 10 గంటలు వుంటె యాక్సిడెంట్సు జరిగే అవకాశం వుండదు. మొన్ననే హోం మినిస్టర్‌గారు హౌసులో ప్రకటన చేశారు. యాక్సిడెంట్లను అరికట్టాలంటే, యజమానులతో, అధికారులతో సమావేశము జరిపి వారికి యాక్సిడెంట్సు జరగకుండా అరికడతామని చెప్పారు. అధికారులతో, యజమానులతో మాట్లాడినంతమాత్రాన యాక్సిడెంట్సు అరికట్టడం సాధ్యంకాదు. రోడ్లు బాగుచేయాలి. కార్మికులతో చర్చలు జరపాలి. కార్మికుల ఇబ్బందులు తొలగించాలి. పని గంటలు కూడా తక్కువ చేయాలి. వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తే యాక్సిడెంట్లు జరగకుండా వుంటుంది. ఆ విషయం మంత్రిగారు, ప్రభుత్వం కూడా తెలుసుకోవాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. అట్లాగే, వాహనాలు మీద పన్నులు విపరీతంగా వసూలుచేయడం జరుగుతున్నది. వాహనాల మీద వసూలుచేసే పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో కనీసం 70 శాతం రోడ్లకొరకు ఖర్చుచేయాలి. అప్పుడు రోడ్లు బ్రహ్మాండంగా వుంటాయి. వాహనాల ద్వారా వచ్చే పన్ను డబ్బులను ఇంకొదానికి డైవర్టు చేస్తున్నారు. ఆ డబ్బును రోడ్లకొరకు ఖర్చు చేయడం లేదు. దానివల్ల రోడ్లు మరింత చెడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆ పరిస్థితులను అర్థం చేసుకుని రోడ్లను బాగుచేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 1988 డిసెంబరులో ఎన్.టి. రామారావుగారు రాయితీలు కల్పించారు యీ కార్మికులకు. వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. అమలుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. రోడ్ల పరిస్థితి, బ్రిడ్జిల పరిస్థితి చూస్తే

యివి కూడా చాలా అధ్వాన్నంగా తయారు అయ్యాయి. రాష్ట్రంలో 33500 కి.మీ. రోడ్లు ఆర్. అండ్ బి. క్రింద వున్నాయి. రోడ్ల పరిస్థితి చాలా ఆందోళనకరంగా వున్నది. ఇవాళ రోడ్లకు కావలసిన ఇంపార్టెన్సు ప్రభుత్వం, ఆ డిపార్టుమెంటు యివ్వవలసిన అవసరం వున్నది. 122 కోట్లు మాత్రమే యీ రోడ్లకొరకు కేటాయించడం జరిగింది. 471 కోట్లు రూపాయలు ఆదాయం వస్తుంటె, 122 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరుగుతా వున్నది. యీ సంవత్సరం గత సంవత్సరం కంటె 114 కోట్ల రూపాయలు ఆదాయాన్ని ఇంకా అదనంగా రాబట్టడానికి కావలసిన పన్నులు పెంచడం జరిగింది. ఇంత ఆదాయం వస్తున్నప్పటికీ కూడా కేవలం 122 కోట్లు మాత్రమే రోడ్లకు కేటాయించడం జరుగుతా వుంది. అంటె రోడ్ల విషయంలో ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదు రోడ్లు బాగా వుంటేనే మన వాహనాలు బాగా వుంటాయి. మన కార్లు చక్కగా తిరుగుతాయి. రోడ్లు బాగా వుంటేనే యాక్సిడెంట్లు ఎక్కువ కావు. కీలకమైన రోడ్ల విషయంలో తగిన శ్రద్ధ తీసుకుని కావలసిన నిధులు కేటాయించాలి. ఆ నిధులను కూడా ఎవరో కాంట్రాక్టరు దుర్వినియోగం చేయకుండా వర్క్సు సక్రమంగా జరిగేటట్లు చూడాలి. వాహనాలపై టాక్సులు విపరీతంగా విధిస్తున్నారు. దానివల్ల వాహనాలు త్రిప్పుకోలేని పరిస్థితి వున్నది. వాటిని చాలావరకు ఘోరాలపడవేసే పరిస్థితి వున్నది. వీటికి తోడు జిల్లా పరిషత్తు నుంచి 7739 కి.మీ. రోడ్లను ఆర్. అండ్ బి. లోకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. 7739 కి.మీ. పేపరు మీద చేశారు కాని వీటికి కావలసిన నిధులు ఏ మాత్రము లేవు. అది మంత్రిగారికి కూడా తెలుసు – అందరికి కూడా తెలుసు. నిధులు లేకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తే రోడ్లు ఎట్లా బాగుపడతాయి? దాని విషయం కూడా అర్థం చేసుకోవాలని కోరుచున్నాను. గత సంవత్సరం కేవలం మన రాష్ట్రంలో 10 మేజర్ బ్రిడ్జిలు – చిన్న బ్రిడ్జిలు కొన్ని మాత్రమే నిర్మాణం చేయడం జరిగింది. బ్రిడ్జిల నిర్మాణం తరువాత ఏమి చేస్తున్నారంటే, కొంతమంది కాంట్రాక్టర్లకు అప్పచెప్పుతున్నారు. వారికి డబ్బులు వసూలుచేసుకొని వ్యాపారం చేసుకోండని వారికి అప్పచెప్పడం జరుగుతా వున్నది. ఇది మనం పెట్టే డబ్బుల మీద వ్యాపారం చేసుకుంటూ దాని మీద సంపాదించుకుంటున్నారు. ప్రజలు యిబ్బంది పడు తున్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు బాగుపడడం జరుగుతోంది. ఆ పద్ధతి కాకుండా అవసరమనుకుంటె, ప్రభుత్వపరంగా, డిపార్టుమెంటుపరంగా కొంతమందిని నియమించి వారి ద్వారా సక్రమమైన పద్ధతిలో వసూలు చేసుకుంటె ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. లేకుంటె, కొంతమంది కాంట్రాక్టర్లు బ్రతికే పని మాత్రం చేయవద్దు. ఇలాంటి పరిస్థితిని

5.10 సా. సరిదిద్దవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా ఆర్.టి.సి., రోడ్ల నిర్వహణను ప్రయివేట్‌పరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తున్నది. ప్రయివేట్ పరం కూడ మన రాష్ట్రం వాళ్లకు, మన దేశస్థులకు కాకుండా, విదేశీ వాళ్లకు అప్పచెప్పడం జరుగబోతున్నది. ఇక విదేశీలు కూడ మన రోడ్ల పెద్ద పెత్తనం చేయబోతే, మనం అంతా విదేశాలకు వెళ్లిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

అట్లాగే చిన్నతరహా ఓడ రేవుల పరిస్థితి చూస్తే, దానికి కావలసిన నిధులను అతి కొద్దిగా అంటే కేవలం కొన్ని లక్షల రూపాయలను మాత్రమే బడ్జెట్‌లో కేటాయిస్తున్నారు. కావలసినటువంటి నిధులు కేటాయించినట్లయితే, సముద్రాలలో ఉండే వనరులను కూడ మనం ఉపయోగించుకోవడానికి, అక్కడ ఉన్న సంపదనంతా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి చిన్నతరహా ఓడరేవులకు ఇప్పుడు కేటాయిస్తున్న నిధులు సరిపోవు. ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలి. చిన్న ఓడరేవులను అభివృద్ధి చేసేందుకు కావలసిన పరిస్థితులను మెరుగుపరచేందుకు ప్రయత్నం చేయాలని ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరడం అనేది జరుగుతూ వుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 48 సంవత్సరాలైంది. ఈ 48 సంవత్సరాల్లో, 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని పాలిస్తే, 8 సంవత్సరాలు తెలుగుదేశం పరిపాలిస్తున్నది. ప్రతి ఊరికి రోడ్డు వేయిస్తాం, ప్రతి ఊరికి బస్ నడుపుతామని ప్రతి ప్రభుత్వం చెబుతూ వస్తున్నది. అదే విధంగా ఆర్.టి.సి. వారు కూడా "ప్రజా సేవయే మా కర్తవ్యం" అని కూడా చెబుతూ వస్తున్నది. కాని 48 ఏళ్ళ స్వాతంత్ర్యానంతరం కూడ బస్ సౌకర్యం లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ఆర్.టి.సి. వారి లెక్కల ప్రకారమే, 6573 గ్రామాలకు బస్ సౌకర్యం లేదు. దీని ప్రకారం మనం ప్రగతి సాధించామా? లేకపోతే ఇంకా వెనుకకు వెళ్ళిపోతున్నామా అనే విషయం ఆలోచించవలసిన వస్తున్నది.

ఏది ఏమైనా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలోని ఆర్.టి.సి.కి మంచి పేరు వుంది. మన బస్సులు చాల అందంగా, బాగా ఉంటాయి. ప్యాసింజెర్స్ చాలా సంతోషంగా ఎక్కుతారు. ప్యాసింజర్సుకు ఎలాంటి ఇబ్బందులు లేవు. అది మన రాష్ట్రానికి ఒక గర్వకారణమైన విషయం. ఆర్.టి.సి. వారు అర్డనరీ బస్సులని, గ్రామీణ బస్సులని, మెట్రోలైనర్ బస్సులని, అశ్విని, హై-టెక్, ~~క్లయిమటైజర్, ఏ.సి.~~ బస్సులని ఇలా రకరకాల పేర్లతో బస్సులను నడుపుతున్నారు. నిజంగా ఈ బస్సులలో ప్రయాణం చేస్తుంటే మనం విదేశాల బస్సుల్లో ప్రయాణం చేస్తున్నామో అనే ఆశ్చర్యం కలుగకమానదు. ఆ విధంగా మనం బస్సులను మేయిన్‌టేయిన్ చేస్తున్నాం. కాని కార్మికులకు మాత్రం జీత భత్యాలు ఇచ్చే విషయంలో చాల తక్కువ ఇస్తున్నారు. ఇంకా మనం చెప్పుకోవాలంటే కండక్టరుకు జాబ్ సెక్యూరిటీ లేదు. ఇది చాలా సిగ్గుచేటు. ఎంతో కష్టపడి ఆర్.టి.సి. సంస్థకు సేవ చేస్తూ, సంస్థను పెంచి, పోషిస్తూ ఉంటే, కండక్టర్లకు మాత్రం జాబ్ సెక్యూరిటీ లేనందువల్ల చాల మందికి ఇబ్బంది కలుగుతున్నది. జాబ్ సెక్యూరిటీ కావాలని అన్ని కార్మిక సంఘాలు కోరుతూ ఉన్నాయి. ఢిల్లీ, బొంబాయి వంటి రాష్ట్రాలలో జాబ్ సెక్యూరిటీ ఉంది. ఆ విధంగా ఇక్కడ కూడ ఉండాలని కోరుతున్నాను. సిబ్బంది సంక్షేమం కోసం కొంత డబ్బును కేటాయించడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఆర్.టి.సి.లో పనిచేసేటటువంటి ఉద్యోగస్తులకు ఆర్.టి.సి. కాలనీలు కట్టించి ఇచ్చేవారు. ఇప్పుడు చార్మినార్ చౌరస్తా దగ్గర ఉన్న ఆర్.టి.సి. కాలనీ ఈ రోజుకు కూడ ఆర్.టి.సి. కాలనీ

అనే చెబుతుంటారు. కాబట్టి ప్రతి జిల్లాలోనూ ఆర్.టి.సి. సంస్థ వారే ఆర్.టి.సి. కాలనీలను కట్టిస్తే బాగుంటుంది, దానివల్ల సిబ్బందికి సౌలభ్యంగా ఉంటుంది. డిపో దగ్గరగా ఈ కాలనీలు ఉండినట్లయితే, 24 గంటలు సిబ్బంది డ్యూటీ చేయాలి కాబట్టి, వారికి సౌలభ్యంగా ఉంటుంది.

ఆర్.టి.సి. రెవిన్యూ ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. 1994-95 సంవత్సరానికి వచ్చిన రెవిన్యూ 1352.04 కోట్ల రూపాయలు కాగా, ఖర్చు 1341.72 కోట్ల రూపాయలు అంటే లాభం వచ్చింది 10.68 కోట్ల రూపాయలు. అంటే సుమారు 11 కోట్ల రూపాయలు లాభాలతో మన ఆర్.టి.సి. సంస్థ నడుస్తున్నది. అయితే ఇంత లాభాలతో నడుస్తున్న ఆర్.టి.సి. సంస్థను తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రయివేటైజేషన్ చేస్తామని అంటున్నారు. వారికి ఉన్న బలాన్ని చూచుకొని, మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం, ఎవరూ మమ్మల్ని ఎదిరించలేరు అనే ధీమాతో ఈ రకంగా ప్రవర్తించడం మంచిది కాదు. జాతీయ స్థాయిలోనే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న సంస్థను ప్రయివటైజేషన్ చేసు ఆలోచనపట్ల అటు కార్మికులు, ఇటు ప్రజలు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మన ఉభయ కమ్యూనిస్టు సోదరులు చెప్పినట్లుగా తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆర్.టి.సి. బస్సుల కన్న ప్రయివేట్ బస్సులు ఎక్కువగా తిరుగుతున్నాయని చెప్పిన మాట వాస్తవం. వారికి లాభాలు చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ప్రయివేట్ బస్సులను తిరగడానికి అనుమతించడం, ఆ పద్ధతులు అవలంభించడం మంచిది కాదు. బస్సులు సరిపోక పోతే, ప్రపంచబ్యాంక్ వంటి ఇతర ఆర్థిక సంస్థలనుండి ఋణాలు తీసుకొని, బస్సుల సంఖ్యను ఇంకా పెంచడానికి ప్రయత్నం చేయాల తప్ప, ప్రయివేట్ బస్సులను అనుమతించరాదు. ఆ ఆలోచనను పూర్తిగా విరమించుకోండి. ప్రయివేట్ వారు చెత్త బస్సులను వేసి, ప్యాసింజర్స్‌కు ఇబ్బంది కల్గిస్తున్నారు. కాబట్టి ప్రయివేట్ వారిని ప్రోత్సహించకుండా, ఆర్.టి.సి. బస్సులనే ఇంకా ఎక్కువ చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గ్రామాల పరిస్థితి ఆ విధంగ ఉంటే, హైదరాబాద్‌లో పరిస్థితి మరోరకంగా ఉంది. ఇక్కడ చాల ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. హైదరాబాద్ సిటీలో ఇంకా బస్సులను పెంచాలి. హైదరాబాద్, దాని చుట్టుప్రక్కల ఉన్న రంగారెడ్డి జిల్లాలోని జనాభా, ఇతర రాష్ట్రాలనుండి వచ్చే జనాభాను మొత్తం కలుపుకొంటే 50 లక్షల మంది వరకు ఉన్నారు. అయితే వీరందరికి సరిపోయేంత సంఖ్యలో బస్సులు లేవు. కొత్తగా వస్తున్న పోష్ కాలనీలకు బస్సులను వేసి, ఆ సంఖ్యను పెంచుతున్నారు కాని, 50 శాతం జనాభాకల పాత పట్నంలో బస్సులను వేయడం లేదు. పాత పట్నం ప్రజలు చాలమంది ఈ విషయంలో కంప్లయింట్ చేస్తున్నారు. పాత బస్తీలో రోడ్లు ఇరుకు, సరిగా ఉండవు, రోడ్లు బాగా ఉండవు అని చెప్పి బస్సులను వేయడం లేదు. పాతపట్నంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారు. వారు ఆటోలో వెళ్లి 10 రూపాయలు చెల్లించలేరు కాబట్టి బస్‌లోనే అక్కడి వారందరూ ప్రయాణం చేస్తూ ఉంటారు. కాబట్టి పాత బస్తీలో బస్సుల సంఖ్యను

పెంచినట్లయితే, అక్కడే మీకు ఎక్కువ రెవిన్యూ వస్తుంది. కాబట్టి పాత బస్తీలో తిరిగే బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను. పాత బస్తీలో ఒకటి రెండు బస్ డిపోలు వచ్చాయి కాని అవి సరిపోవడం లేదు. ఇంతకుముందు చార్మినార్ దగ్గర వున్న డిపోను ఫలక్‌నుమాకు మార్చారు. అదే విధంగా కాంచన్‌బాగ్ వద్ద మిథాని డిపోను ఏర్పాటు చేశారు. నా నియోజకవర్గంలో ఉన్న మెహిదీపట్నం డిపోలో ఓటలో అన్ని డిపోల కన్నా ఎక్కువ సంఖ్యలో బస్సులున్నాయి. అయితే డిపోలో స్థలం ఎక్కువ లేకపోవడం వల్ల, ఆ
5.20 సా. బస్‌లన్నింటిని మిగతా డిపోలకు తరలిస్తున్నారు. అయితే ముఖ్యంగా నా నియోజక వర్గంలో ప్రజల యిబ్బందులు మాత్రం కొనసాగుతున్నాయి. పురానాపూల్, జియాగూడా, షేక్‌పేట్, ఇబ్రహీంబాగ్, లంగర్‌హౌస్ ప్రాంతాలలో బస్సులు తగ్గించడంవల్లనూ, ఫ్రీక్వెంటుగా రాకపోవడంవల్లనూ యిబ్బందులు పడుతున్నారు. అఫ్జల్‌గంజ్, నాంపల్లి వరకూ మాత్రమే బస్సులు నడిపే పద్ధతి కాకుండా సికిందరాబాదు స్టేషనువరకూ నడపాలని మేము కోరుతున్నాము. ఇక డిపో నిర్మాణం గురించి మెహదీపట్నం ప్రాంతంలో 2 స్థలాలు చూపించడం జరిగింది. ఆసిఫ్‌నగర్‌లో కట్టడానికి స్థలం చూపించాను. గోల్కొండలోను, ఇబ్రహీంబాగ్‌లలో స్థలాలను ఆర్.ఎం.ఓ.గారికి, ~~డిపో మేనేజరుగారికి~~ చూపించి, స్థల సేకరణ చేసి డిపో కట్టాలని కోరాము. రాజేంద్రనగర్‌లో కడతామంటున్నారు. అది రూరల్ ఏరియా అవుతుంది. పాతపట్నంలో డిపోలు పెంచకపోవడంవల్ల యిబ్బందులు కలుగుతున్నాయి. ఇది మంచి పద్ధతి కాదు. రద్దీని కంట్రోలు చేయడానికి మీద్వారా కోరుతూ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ రద్దీని తగ్గించే ఏర్పాట్ల గురించి 20-25 సంవత్సరాలనుంచి వింటున్నాను. లైట్‌రైల్ ట్రాన్సిట్ సిష్టం పద్ధతిని ప్రవేశపెడతామని గత ప్రభుత్వమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం కూడా చెప్పారు. కేంద్రం ఈ పథకానికి అనుమతిని కూడా యిచ్చింది. జంటనగరాలలో పెరిగిపోతున్న జనాభాకు సౌలభ్యం కోసం ఈ వ్యవస్థను ఏర్పాటుచేస్తూ ఒక కంపెనీకి కూడా సర్వే పనులు అప్పగించారు. మెస్సర్స్ రైట్స్ కంపెనీ వాళ్లు సర్వే చేశారు. కాని వర్కు మాత్రం స్టార్టు కాలేదు. మెగాసిటీ ప్రాజెక్టుకు రూ. 913 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఇంతవరకూ ఎంత కేటాయించింది నిజానికి చెప్పలేదు. ఎప్పుడు పని ప్రారంభిస్తారు? కార్మికులను, పేద ప్రజానీకాన్ని ఆదుకోడానికి ఈ ట్రాన్సుపోర్టు వంటివి అవసరం. బాలనగరు నుంచి అఫ్జల్ గంజ్ వరకూ 16 కిలోమీటర్లు మొదటి దశలోను, దిల్‌షుక్‌నగర్‌నుంచి మొజాంజాహి మార్కెట్ వరకూ 6 కిలోమీటర్లు రెండవ దశలోనూ పూర్తి చేస్తామన్నారు. ఈ పథకానికి రూ. 707 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. దీనిలో యిప్పటివరకూ ఎంత ఖర్చు చేశారు? ఈ ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తిచేస్తారు? ట్రాన్సుపోర్టు మినిస్టరుగారు స్పష్టంగా చెప్పాలి. ఈ లైట్‌రైల్ సిస్టం కోసం కేంద్ర ప్రభుత్వం యిస్తానన్న డబ్బు గురించి మీకు గుర్తుచేస్తున్నాను. 1993-94, 1994-95, 1995-96కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్లు కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం కూడా రూ. 7 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రూ. 14 కోట్లలో ఎంత ఖర్చు పెట్టినదీ వివరాలు తెలపాలని మనవిచేస్తున్నాను.

బస్సు డిపోలలో రిజర్వేషన్లు, పని తీరు సౌలభ్యం కోసం కంప్యూటరైజేషను చేస్తామన్నారు. ఇప్పటికి 135 డిపోలు మాత్రమే కంప్యూటరైజు చేశామంటున్నారు. ఇంకా 60 డిపోలలో యిది పూర్తిచేయాల్సి వుంది. చంద్రబాబుగారు ప్రతి డిపార్టుమెంటులో కంప్యూటర్స్ ప్రవేశపెడతామంటున్నారు. ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటుకు ఎక్కువ కేటాయించాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వాళ్ల దగ్గర చాలా డబ్బులున్నాయి. ఒక సంవత్సరంలో అది కూడా పూర్తిచేస్తారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- చాలా థ్యాంక్స్. అన్ని డిపోలలోనూ కంప్యూటరైజు చేస్తే బాగుంటుంది. తర్వాత రోడ్లు, బ్రిడ్జెస్ విషయంలో వాటి నిర్మాణంలో చాలా కాలయాపన జరుగుతోంది. బ్రిడ్జెస్ షెడ్యూల్డు టైములో కావడం లేదు. ఒక సంవత్సరంలో కావాల్సినవి 10 సంవత్సరాలు పడుతున్నాయి. ఉదాహరణకు పాతపట్నంలో డబీర్‌పురాలో ఓవర్‌బ్రిడ్జి ప్రారంభించి 10 ఏళ్లయినా పూర్తికాలేదు. రోడ్ అండ్ బ్రిడ్జెస్ పని చురుకుగా జరగడం లేదు. దీనివల్ల యిబ్బందులు కలుగుతున్నాయి. రోడ్లు కర్వ్స్ (వంకర్లు)గా వుంటున్నాయి. అవి స్ట్రెయిట్‌గా వుండాలి. బ్రిడ్జీలు ఈ మధ్య కాలంలో తక్కువ కట్టారు. రోడ్లు వంకరలు లేకుండా తిన్నగా వుండి సులువుగా ప్రయాణించేందుకు వీలుగా వుండాలి. ఎక్కువచోట్ల సింగిల్ రోడ్సు వున్నాయి. 40 అడుగుల వెడల్పుతో రోడ్లు వుంటున్నాయి. నేషనల్ హైవేలో ప్రతిరోడ్డు 150 అడుగుల వెడల్పు వుండాలి. కాని చాలా తక్కువగా వుంటున్నాయి. కేవలం 40 నుంచి 80 అడుగుల వెడల్పుతో వుంటున్నాయి. కనీసం 150 అడుగుల వెడల్పుతో హైవేలు లేకపోతే యాక్సిడెంట్సు తప్పవు. అప్పుడు చిన్న వెహికల్సు సైకిళ్లు, రిక్షాల వంటివి ఒక లైనులో పోతే, పెద్ద వెహికిల్సు మరో లైనులో పోతాయి. వాటికి మధ్య డివైడర్లు వుండాలి. కేంద్ర ప్రభుత్వం రోడ్సు విషయంలో ప్రాధాన్యతనిచ్చి ఎక్కువ మొత్తం కేటాయిస్తున్నది. దానిని సద్వినియోగం చేసుకోవాలి. ఈ విషయాన్ని కేంద్ర రోడ్సు, బిల్డింగ్సు మంత్రిగారు చెబుతున్నారు. వాళ్లు యిచ్చే డబ్బు ఎంతవరకూ సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ రోజు ప్రతిగ్రామానికి బి.టి. రోడ్సు వున్నాయి. వాటి స్థానంలో హాట్ మిక్సింగ్ రోడ్సు వేయాలి. బి.టి. రోడ్సుకు మెయింటెనెన్స్ ఎక్కువో అవుతుంది. స్లోప్సు దగ్గర గుంటలు పడుతున్నాయి. గతంలో తెలుగు దేశం పార్టీ వారు రోడ్ల పరిస్థితిని విమర్శించారు. విమర్శలకు మళ్లీ తావులేకుండా ప్రజా సంక్షేమంగా కిలో రెండు రూపాయల పథకానికి రూ. 1250 కోట్లు ఏ రకంగా ఖర్చు పెడుతున్నారో రోడ్ల విషయంలో కూడా ఎక్కువ కేటాయించి, రోడ్లను మెయిన్‌టెయిన్ చేయాలని కోరుతున్నాను. డిపార్ట్‌మెంట్‌లో గ్యాంగు మజ్దూర్లను తీయకూడదు. రోడ్లకు రెండువైపులా పూర్వం అశోకుడు చెట్లు నాటించాడు. ఆ మాదిరిగా రోడ్లకు రెండు వైపులా చెట్లు
5.30 సా. నాటే కార్యక్రమం చేపట్టాలి. ఇక రోడ్ల విషయానికి వస్తే మాస్టర్‌ప్లాన్ ప్రకారం గ్రామాలలో గానీ పట్టణాలలో గానీ చాలా ఇరుకుగా వున్నాయి. దీనివలన చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఇది చాలా బాధాకరమయిన విషయం. బైపాస్ రోడ్లు

వున్నప్పటికీ రింగురోడ్లుకు అవి కలిసే పరిస్థితి లేదు. నేషనల్ హైవేలను కలుపుతూ కొన్ని గ్రామాలు వున్నాయి. పట్టణాలు వున్నాయి. వీటిని వైడెనింగ్ చేయడానికి మునిసిపాలిటీలు గ్రామాలు యునానిమస్‌గా ముందుకు వచ్చి చర్యలు తీసుకోవాలి. అప్పుడే యాక్సిడెంట్స్ తగ్గడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా ఆర్.టి.సి. బస్సులకు ఈ మధ్యకాలంలో ఎక్కువగా యాక్సిడెంట్స్ అవుతున్నాయి. ఇంతకుపూర్వం వారికి స్పీడ్‌పై కొన్ని నిబంధనలు ఉండేవి. ఇప్పుడు కూడా వాటిని కొనసాగించాలని కోరుతున్నాను. లారీలు కూడా చాలా స్పీడ్ వెళుతుంటాయి. వారికి కూడా 60 కిలోమీటర్లు మించి వెళ్ళకూడదనే నిబంధనను పెడితే బాగుంటుంది. మద్యం నిషేధించాము కాబట్టి త్రాగేవారు లేకపోవచ్చు. కానీ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాల డ్రైవర్లు త్రాగడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి తప్పనిసరిగా వారిపై చెకప్ ఉండాలని కోరుతున్నాను. వాహనాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నది. వాటిని సద్వినియోగం చేసుకొని పొల్యూషన్ తగ్గించుకోవచ్చు. అసలు కాలుష్యాన్ని నివారించడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? అంత వరకు 11 లక్షల 40 వేల వాహనాలు చెకప్ చేశారు. 1993-94 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం వీటికి నూరు శాతం డబ్బు ఇస్తే అందులో 25 లక్షలు దీనికి కేటాయించడం జరిగింది. అది కాకుండా 55 లక్షలు అప్పు తేవడానికి రెడిగా వుంది. ఆ డబ్బుతో కాలుష్యం నివారించడానికి కావలసిన ఎక్విప్‌మెంట్‌కు వాడవలసిన అవసరం ఉంది. వీటిలో జిల్లాకు రెండు ఎక్విప్‌మెంట్స్ పంపితే సరిపోతుంది. హైదరాబాద్ సిటీలో చూస్తే, కాలుష్యం నివారించడంలో విఫలం అయ్యాము. ఆటోరిక్షాల నుండి, స్కూటర్లనుండి, కార్లనుండి కాలుష్యం, ఇది కాకుండా ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే పెట్రోలుకు బదులు కిరోసిన్ వాడడం వలన కూడా ఈ కాలుష్యం పెరుగుతోందనే అనుమానం ఉంది కాబట్టి ఈ పద్ధతిని నివారించడానికి కఠినమయిన చర్యలు తీసుకుంటే కాలుష్యం తగ్గడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ రకమయిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

ఇక ఓడరేవుల అభివృద్ధి విషయానికి వస్తే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్ని ఓడ రేవులు అభివృద్ధి చేశాము అంటే చాలా తక్కువ. ఈ విషయంలో మన ప్రభుత్వం ఏ మాత్రము శ్రద్ధ చూపించడం లేదు. వీటిని అభివృద్ధి చేయడంలో తీసుకునే బడ్జెట్ కూడా చాలా తక్కువ. వీటికి ఎక్కువ కేటాయించవలసిన అవసరం ఉంది. ఇక్కడ వుండే కార్మికులకు గృహ నిర్మాణం చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఎప్పుడూ వరదలు, తుఫానుల మధ్య జీవితం కొనసాగించే ఆ కార్మికులకు పక్కా ఇండ్లు కట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బాబూరావు (వుయ్యూరు):- అధ్యక్షా మొట్టమొదటిసారిగా ఈ పెద్దల మధ్య మాట్లాడడానికి అవకాశం కలిగించనందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి సంబంధించి మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను. మనకు వున్న సమాచారం ప్రకారం మన రాష్ట్రంలోని ఆర్.టి.సి. సంస్థ భారతదేశంలోనే

అగ్రగామిగా వుందని తేలింది. ఇది చాలా గర్వించవలసిన విషయం. ప్రస్తుతం 15 వేల 439 బస్సులను 7,200 రూట్లలో నడుపుతూ, 48.50 లక్షల కిలోమీటర్ల పరిధిలో రోజుకు 110 లక్షల మంది ప్రయాణీకులను గమ్యానికి చేర్చుతున్నారు అనే సమాచారం వుంది. డీలక్స్ బస్సుల విషయంలో అన్ని రూట్లలోనూ మెయిన్‌టెనెన్స్ బాగున్నప్పటికీ గ్రామీణ రూట్లను, మామూలు బస్సులను తీసుకుంటే ఇందుకు భిన్నంగా వున్నాయని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇక్కడ కూడా సక్రమంగా సరైన టైమ్‌కు బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నాను. ఇవికాక ఇతర వాహనాల ద్వారాగానీ, వ్యాన్‌లద్వారా గానీ లోకల్‌గా జరిగే ట్రాన్స్‌పోర్టులో ఇంచుమించు 15, 16 లక్షల మంది రోజూ ప్రయాణించడం జరుగుతోంది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. బస్సు సౌకర్యం పూర్తిగా లభ్యం అయినప్పుడు ప్రజలు ప్రైవేటు వాహనాలు ఎక్కవలసిన అవసరం ఉండదు. ఈ విధంగా ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంది కాబట్టి దీనిని ఆలోచన చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. గత ప్రభుత్వం ఆర్.టి.సి.ని నష్టాలలోకి తీసుకుపోయి దానికి ఒక మంచిపేరు తెచ్చిపెట్టింది. ఆర్ అంటే రాదు. టి. అంటే తెలవదు. సి. అంటే కనపడదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా బస్సు రూట్లను రేష్నల్ చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టి, 4, 5 మాసాలలో కాస్త లాభాలలోకి తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను. సాధారణంగా బస్సులను మెయిన్‌టెనెన్స్ చేయడానికి క్లీనర్స్ ఉంటారు. బస్సులో క్లీనర్ లేకపోయినా, కనీసం కాంప్లెక్సులలో నయినా క్లీనర్స్‌ను, స్కావెంజర్స్‌ను ఇవ్వాలి. బస్సులలో పిల్లలు అపరిశుభ్రం చేస్తే అవి క్లీన్ చేయడానికి సిబ్బంది అవసరం. మంచిబట్టలు వేసుకొని చిన్న చిన్న రూట్లలో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని మీదృష్టికి తెస్తున్నాను.

గౌరవ శాసనసభ్యులకు కొన్ని సీట్లు ఫిక్స్ చేయడం జరిగింది. కొన్ని చోట్ల శాసన సభ్యులు వెళితే, ప్యాసింజర్లు సీట్లు ఆక్రమించుకొని లేవరు. దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి, బస్సు బయలుదేరే ముందు శాసనసభ్యులు వెళ్ళినా సీట్లు ఖాళీగా వుండేట్లుగా కండక్టర్లకు ఆదేశాలు పంపాలని మనవిచేస్తున్నాను. ఆర్టీసీలో విద్యార్థులకు గానీ ఉద్యోగస్థులకు గానీ ఏవిధంగా రాయితీలు ఇస్తున్నారో, అదేవిధంగా మాజీ శాసన సభ్యులకు కూడా రవాణా సౌకర్యం కలిగించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

5.40 సా. ఆర్.టి.సి. వారు అక్రమ రవాణాను నిరోధించడానికి వారు కేసులు పెట్టడానికి అవకాశం లేదు. ఇది కార్పొరేషను, ఇది ప్రభుత్వము అని అనుకోకుండా ప్రభుత్వం చర్య తీసుకొని, ఆర్.టి.సి. వారికి ఒక మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టరుకు ఇచ్చి, వారి ద్వారా కేసులు పెట్టడానికి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. అందువల్ల ఈ మేరకు ఒక చట్టాన్ని తీసుకువచ్చి వారు కూడా కేసులు పెట్టే అవకాశం ఉంటే కొంతవరకూ ఈ ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టు అరికట్టడానికి అవకాశం ఉంటుంది. దీనికి ఏదైనా మార్గం ఉందేమో చూడాలని మనవిచేస్తున్నాను.

అలాగే, అక్కడక్కడ కొన్ని ప్రైవేటు బస్సులు ఇంకా తిరుగుతున్నాయి. వాటి గురించి మీకు నేను చెప్పేది ఏమిటంటే, వాటిని కాంప్లెక్సులలోకి ప్రవేశింప చేయడానికి

అవకాశం లేదు. దయచేసి మీరు ఆ ప్రైవేటు బస్సులను కాంప్లెక్సులలోకి రానివ్వి, అక్కడ అవసరమైతే ప్రతిరోజూ మీరు ఆశీలలాగో, టోల్‌గేట్ టాక్సులలాగో రోజుకు రూ. 5/- కాని రూ. 10/- కాని వసూలుచేస్తే ప్రయాణీకులకు కన్‌ఫ్యూజన్ ఉండదు, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. వాటిని మీరు జాతీయం చేస్తే ఇబ్బందే లేదు, జాతీయం చేసే వరకు కాంప్లెక్సులలోకి ఈ బస్సులు ప్రవేశించడానికి అవకాశం కల్పించాలి.

గత ప్రభుత్వం హయాంలో కాంగ్రెస్ వారు బస్సుల నిర్వహణలో కొన్ని అవకతవకలు ప్రవేశపెట్టడం జరిగింది. వీటిని కెపాసిటీకి మించి ఓవర్‌లోడ్ చేసి, రావలసిన దానికన్నా ఎక్కువ కలెక్షను తెస్తే వారికి ఇన్‌సెంటివ్స్ అని, ప్రమోషన్లని ప్రవేశపెట్టడం జరిగింది. దీనివలన టాప్ మీద కూడా సర్వీసెస్ చేయడం జరుగుతోంది. దీనివలన చాలా ప్రమాదాలకు అవకాశం ఉంది. దీనిని తగ్గించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఆర్.టి.సి.లో పెద్ద అధికారులు, ఏ డ్రైవరు ఒక లీటరు డీజిల్‌కు ఎక్కువ కిలోమీటర్ల దూరాన్ని బస్సును తిప్పగలడో ఆ డ్రైవరుకు మేము బహుమతి ఇస్తామనో, లేకపోతే ప్రమోషన్లు ఇస్తామనో ప్రవేశపెట్టడం జరిగింది. డీజిల్ కన్‌సంప్షన్ తగ్గించడానికి, మైలేజ్ పెంచడానికి ఇంజన్‌ను లాక్ చేస్తున్నారు. ఎంత పోవాలన్నా అది 40, 50 కి.మీ.కు మించి పోవడం లేదు. దాని వల్ల వేరే నష్టం ఉంది. విడిభాగాలు దెబ్బతింటాయి, ఇంజన్ దెబ్బ తింటుంది. ప్రయాణీకులకు ఇబ్బందిగా ఉంది. ఈ పద్ధతిలో కేవలం డీజిల్ కన్‌సంప్షన్ కోసం డ్రైవరుకు ప్రెజంటేషన్లు, బహుమతులు పెట్టడంవల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయి. బస్ పోవలసిన టైమ్‌కు పోవడం లేదు. కనీసం మినిమమ్ స్పీడ్ 60 కి మీ. పోవడానికి కూడా అవకాశం లేదు. కొంచం లగేజ్ ఎక్కువ అయితే, ఇంజన్ లాక్ చేయడంవల్ల అది 25 కి మీ. కూడా స్పీడు పోదు. ఒకేసారి మూడు నాలుగు బస్సులు కలిసిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు కూడా వస్తే ఒకేసారి 6 బస్సులు వస్తున్నాయి, లేకపోతే ఒక్కటే రావడంలేదని అంటున్నారు. ఇంజన్ లాకింగ్‌ను తీసివేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ఇంక ఆర్.టి.సి. ఛార్జీలు పెంచడం అనేది పెద్ద సమస్యగా ఉంది. ఏ పార్టీ ఉన్నా, ఏ ప్రభుత్వం ఉన్నా, ఛార్జీలు పెంచితే అడ్డంగా పడుకుంటామనో లేదా రస్తారోకోలు చేస్తామనో బస్సులు తిరగనీయమని చెప్పి ముఖ్యమంత్రి స్థాయి మనుషులు ప్రవర్తించడం జరుగుతోంది. ఏ పార్టీ అయినా, ఏ పార్టీ ప్రభుత్వంలో ఉన్న కొన్ని సంవత్సరాలకు ఛార్జీలు పెంచడం అనేది తప్పదు. పెంచి తీరాలి కూడా. కాని ఆ పెంచడం అనేది సామాన్యుడికి అందుబాటులో ఉండాలి. సామాన్యుడిపై భారంపడకుండా ఉండాలి. ఛార్జీలు పెంచవలసిన అవసరం ఉంది. ప్రతి 6 నెలలకు, ప్రతి సంవత్సరానికి హై స్పీడ్ డీజిల్ ఆయిల్‌ను కేంద్ర ప్రభుత్వం ఒక లిమిట్ లేకుండా పెంచేస్తోంది. ఇది కాక ప్రతి 6 నెలలకు ఇతర రాష్ట్రాలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వంతోపాటుగా కార్మికులకు కరువు భత్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇంక విడి భాగాలు తీసుకుంటే విపరీతమైన రేట్లు, సేల్స్ టాక్స్ అనే, ఇంటర్ స్టేట్ టాక్సు రూపంలోనూ పెంచడం జరుగుతోంది. ఇవన్నీ పెరుగుతుండడంవల్ల ఆర్.టి.సి. ఛార్జీలు కూడా పెంచక తప్పని పరిస్థితి వస్తోంది. రేట్లను పెంచమన్నారు కదా అని గల్ఫ్‌లో ఎక్కడో యుద్ధం వస్తోంది అంటే ముందుగానే గల్ఫ్ ఛార్జ రేట్లు పెంచడం, యుద్ధం అయిపోయినా ఆ పెంచిన రేట్లను తగ్గించకపోవడం, స్లాబ్ రేట్లు పెంచుతున్నామని గత ప్రభుత్వం చెప్పడం జరిగింది. గల్ఫ్ ఛార్జ రేట్లు, స్లాబ్ రేట్లు పెట్టకుండా ఉండాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించే మరొక అంశం, బస్ కాంప్లెక్సులలో టైమ్ టేబుల్స్. ఏ బస్సు ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు వెళుతుంది అని తెలిపే టైమ్ టేబుల్స్ లేవు. అవి తప్పనిసరిగా కాంప్లెక్సులలో పెట్టి తీరాలి. పెద్ద కాంప్లెక్సులలో అయితే ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. ఆ ప్లాట్‌ఫామ్‌ల వద్ద కొంతవరకు ఏ ఊరి బస్సులు వస్తాయి అనేవి సూచించే బోర్డులుంటాయి. బస్సు పోతూ ఉంటే ఆ బోర్డు కనపడదు. బస్సు ఒకోసారి ఒక చోట ఉంటుంది, బోర్డు ఒకచోట ఉంటుంది. ఈ పద్ధతి కూడా మార్చేలా చర్యలు తేసుకోవాలని మనవిచేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో రూట్ల పరిస్థితి మాత్రం చాలా ఇబ్బందికరంగా ఉంది. అక్కడ లాభదాయకంగా లేదని, రోడ్లు బాగోలేవని ఆ రూట్లను రద్దు చేయడం జరుగుతుంది. ఇది పద్ధతికాదని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రూట్ల విషయంలో మీరు ప్రత్యేక శ్రద్ధ తేసుకోవాలని కోరుతున్నాను. ఒకవేళ మీరు ఇప్పుడు వేయకపోతే, టెంపరరీ పర్మిట్లు అయినా ప్రైవేటువారికి ఇవ్వండి. అంతే కాని, మీరు బస్సులు వెయ్యరు, వేరే వాళ్లను వెళ్లనివ్వరు, అక్రమంగా ఏదైనా ~~జీపు గాని,~~ వేన్ గాని వెళితే యాక్సిడెంట్లు అవుతాయని ప్రజలు భయపడుతున్నారు. ఆర్.టి.సి. వారు ఈ రూటు ఇవ్వడానికి వీలులేదని చెబితే మీరు మినిట్స్‌లో కూడా వ్రాస్తున్నారు. ఆర్.టి.సి. వారు అబ్జెక్ట్ చేస్తే వేరేవారికి రూట్ ఇవ్వకూడదని చట్టంలో ఎక్కడా లేదు. ప్రయాణీకులకు సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. మీరు బస్సులు వేయండి. మీరు బస్సులు వేయలేనపుడు టెంపరరీ పర్మిట్లు అయినా ఇవ్వండి. అందాకా విలేజ్ రూట్స్‌కు పర్మిట్ చేయాలి.

చిన్న చిన్న కాంప్లెక్సులలో, పెద్ద కాంప్లెక్సులలో పారిశుద్ధ్య పరిస్థితి చూస్తే, లావెటరీలు కాని, యూరినల్స్ కాని చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వీటి మెయింటెనెన్సు తమిళనాడులోలాగా ప్రైవేటు వారికి కాంట్రాక్టుకు ఇస్తే, వారు 25 పైసలో, 50 పైసలో ఛార్జ్ చేసిన చక్కగా పారిశుద్ధ్యం కలుగచేస్తారు. ప్రయాణీకులకు డబ్బులు పోయినా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. లగేజ్ విషయం వస్తే ఆథరైజ్డ్ లైసెన్స్‌డ్ కూలీలను పెడుతున్నారు. ఆడవారు ఎవరైనా లగేజ్ తేసుకువస్తే ఇంత ఇస్తేనే మేము బస్‌లో వేస్తాము లేకపోతే వేయమని అంటున్నారు. ఆడవారు వారంతట వారు లగేజ్ బస్‌లో వేసుకోలేరు. ఇంకొకరు వేయడానికి వీలులేదు. కె.జి.ల లెక్కల ఉన్న రేట్ల పద్ధతిలోనే వారు ఛార్జీలు తేసుకోవాలి.. అలా తేసుకోకపోతే, వారిపై చర్యలు తేసుకోవాలి. ఇది చిన్న సమస్యలాగే వున్నా చాలా పెద్ద సమస్యగా పరిణమించింది. ముఖ్యంగా ఆడవారు ప్రయాణించేటప్పుడు చాలా ప్రమాదంగా ఉందని మంత్రిగారి దృష్టికి తేసుకువస్తున్నాను.

సింహాచలం దేవస్థానంలో రెండు ప్రైవేటు బస్సులు 9 సంవత్సరాలనుంచి తిరుగుతున్నాయి. అవి రెండూ ఎక్స్‌ప్రెస్ బస్సులు. వాటి రెండింటినీ ఆర్.టి.సి.వారు జాతీయం చేయాలి. ఇది చాలా అన్యాయం. వారు ఇద్దరు మాజీ ఎం.ఎల్.ఏలు కాంట్రాక్టు తేసుకుని

తిప్పుతున్నారు. వారు దేవుడి సొమ్ము తింటున్నారు. మీరు కావాలంటే దేవస్థానాన్ని తిప్పుకోమనండి, లేకపోతే ఆర్.టి.సి.కి అధికారం ఉంది, వారిని జాతీయం చేయమనండి. తిరుపతి దేవస్థానం లాంటి పెద్ద సర్వీసులను మీరు నేషనలైజ్ చేశారు. సింహాచలంకు పోయే ఆ రూట్ బస్సులను మీరు జాతీయం చేయవచ్చు.

ఆర్.టి.సి. వారు లూబ్రికేషన్ ఆయిల్‌ను డీలర్స్ వద్ద కాకుండా భారత పెట్రోలియం సంస్థ దగ్గర కొంటే బాగుంటుందని చెబుతున్నాను. ఆయిల్స్‌లో చాలా డూప్లికేట్స్ వస్తున్నాయి. అందుచేత భారత పెట్రోలియం సంస్థ దగ్గర కొంటే బాగుంటుందని అనుకుంటున్నాను.

ఇంక మీరు ఇచ్చిన పుస్తకాలలో ట్రాక్టర్ల గురించి వివరించారు. 1995-96 వరకు లెక్కలు ఇచ్చారు. 5,493 ట్రాక్టర్లు ఉంటే 50,000 చిల్లర ట్రాలీలు ఉన్నాయని చెప్పారు. ఇది తప్పేమో అనుకుంటున్నాను. వెరిఫై చేయండి. ఒక ట్రాక్టరుకు 10 ట్రాలీలు ఉండే సమస్యే లేదు. ఈ లెక్క తప్పు, దీనిని సరిచేయండి. దీని అంచనాను సరిగా సభ ముందు పెట్టమని మనవిచేస్తున్నాను.

ట్రాన్స్‌పోర్టు అధికారులలో పెద్దవారిని ప్రోత్సహిస్తున్నారు, పదవులు ఇస్తున్నారు, ఎక్కువ ఉద్యోగాలు ఇస్తున్నారు. ట్రాన్స్‌పోర్టు కమీషనర్ దగ్గరనుంచి తీసుకుంటే, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్, అడిషనల్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్, డెప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్, ఫ్లైయింగ్ స్క్వాడ్, టెక్నికల్ స్టాఫ్ అని పెద్ద పెద్ద వారిని పెడుతున్నారు కాని క్లరికల్ స్టాఫ్‌ను పెంచడంలేదు. పని భారం ఎక్కువై వారు సరిగ పని చేయలేకపోతున్నారు. వారిని పెంచవలసిన అవసరం ఉంది. ఇంక ఫిట్‌నెస్ విషయం వచ్చే సరికి ఈ ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ అన్నీ ఏవో కాలపరిమితి పెట్టి, 10 సంవత్సరాలు 15
5.50 సా. సంవత్సరాలు దాటితే పనికి రావని చెబుతున్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కండిషన్స్‌ను బట్టి ఇస్తున్నారా, లేక లారీ కానీ, బస్సు కానీ, ఇలా వెహికల్స్ వయస్సును బట్టి ఇస్తున్నారా? ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇచ్చే ముందు కండిషన్‌లో వున్న వెహికల్స్‌కు — ఈ మధ్య క్రొత్తగా రికగ్నైజ్ గ్యారేజెస్ వారు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.

ఇక కాలుష్య నివారణ. ఇది చాలా పెద్ద ప్రమాదకరమయిన సమస్య. కాలుష్యానికి ఒకటే కారణం ఏమిటంటే డీజిల్‌లో కిరసనాయిల్ కలుపుతున్నారు. దీనిని అరికడితే చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయి. గత ప్రభుత్వంలో ఒక పెట్రోల్ బంకు యజమాని నెలకు 20 వేల రూపాయలు మామూలు ఇచ్చి పెట్రోల్‌లో కిరసనాయిల్ కలిపి అమ్ముతున్నారు. దీనిని అరికట్టవలసిన అవసరం వున్నది. ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ వారు చెక్ గేట్స్ వద్ద అధికారులను పెడుతున్నారు. వారు టార్గెట్ ప్రకారం మూడు వేలు, నాలుగు వేలు వసూలు చేస్తున్నారు. దీనితో అభివృద్ధి తగ్గుతుంది. ఈ టార్గెట్‌ను తీసివేస్తే మంచిది. అలాగే

ఆర్. అండ్ బి. విషయానికి వస్తే రాష్ట్ర వైశాల్యంలో కానీ, జనాభాలో కానీ అయిదవ ర్యాంక్‌లో మనం వున్నాము. కానీ బడ్జెట్ ఏమి ఇవ్వడం లేదు. రోడ్లు సరిగా లేనందు వలన చాలా ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. రోడ్లు బాగుంటే ఎన్నో రకాల ఇబ్బందులు తొలగడానికి అవకాశం వుంటుంది. ఈ మధ్య రాష్ట్రంలో ప్రతి లారీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చే బరువుకన్నా ఇంకా 50 శాతం ఎక్స్‌ట్రా బరువును ఎలౌవ్ చేస్తున్నారు. ఇంత ఎక్స్‌ట్రా బరువును ఎలౌవ్ చేయడం వలన రోడ్ల మీద కానీ, బ్రిడ్జెస్ మీద కానీ ఒకసారి బ్రేక్ కొడితే ఆ ఎక్స్‌ట్రా బరువుకు ఇంకా ఒక అయిదు రెట్లు బరువు పెరిగి లారీ ఒక ప్రక్కకు ఒరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుచేత ఈ అధిక బరువును అరికట్టాలి.

చీపురుపల్లిలో ఆర్. అండ్ బి. గెస్ట్ హౌస్ సుమారు తొమ్మిది, పది సంవత్సరాల నుంచి మొండి గోడలతో వున్నది. దాని నిర్మాణ కార్యక్రమం తప్పనిసరిగా చేపట్టవలసిన అవసరం వున్నది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోని రోడ్ల విషయంలో బడ్జెట్ చాలా తక్కువగా వున్నది. అందుచేత ఈ ఆర్. అండ్ బి.కి కొంచెము డబ్బులు కేటాయిస్తే చాలా సమస్యలకు పరిష్కారం వుంటుందని ఫైనాన్స్ మినిస్టర్‌గారికి మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో అయినన్ని ప్రమాదాలు ఎక్కడా కావడం లేదు. ఇటీవల నేషనల్ హైవేస్‌లో ఇంచుమించు నూటికి అరువది రెండు శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇన్ని ప్రమాదాలు మన రాష్ట్రంలో అవడానికి కారణాలు ఏమిటని ప్రశ్న వేసుకుంటే నేషనల్ హైవే మనకు చాలా ఎక్కువగా వున్నది. అసలు ముఖ్యంగా ఆర్.టి.సి. బస్సులు కానీ, లారీలు కానీ, నేషనల్ హైవే మీద వెళ్ళుతున్నప్పుడు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మా నాయకుడు ఎన్.టి. రామారావుగారు మద్యపాన నిషేదం చేశారు. నిషేధం లేనపుడు సంతోషం వచ్చినప్పుడు రోడ్డు మీద త్రాగుతాడు. విచారం వచ్చినప్పుడు రోడ్డు మీద త్రాగి వుంటాడు. సంతోషం, విచారం లేనప్పుడు కూడా రోడ్డు మీద త్రాగడం అలవాటు. అలాగే ఆర్.టి.సి. విషయంలో సంతోషం వచ్చినా పగులగొట్టడం, విద్యార్థులకు కోపం వచ్చినా, కార్మికులకు కోపం వచ్చినా, రాజకీయ నాయకులకు కోపం వచ్చినా మొట్టమొదట వారికి కనపడేది ఆర్.టి.సి. బస్సులే. ఈ ప్రమాదాలకు మూడే మూడు కారణాలు వుండడం చేత వాటిని నివారిస్తే ప్రమాదాలు తగ్గుతాయని మనవిచేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే అందరు సభ్యులు ఆర్. అండ్ బి. మరియు ఆర్.టి.సి. గురించి మాట్లాడారు. మరి ఆరోగ్యం గురించి మాట్లాడి అమూల్యమైన సలహాలు ఇస్తారని అనుకుంటే వారు అలా చేయనందువలన నన్ను మరిచిపోయారేమో అని నాకు భయంగా వున్నది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, అందరి సభ్యుల ఆరోగ్యం బాగున్నందున వారు ఆయన జోలికి పోవడం లేదు.

Dr. S. Abdul Rahman (Visakhapatnam-I):- Sir, before starting my maiden speech on the Demands. I thank you very much for giving me this opportunity. అధ్యక్షా, ఆరోగ్య శాఖామాత్యులు సభలో ప్రవేశపెట్టిన పద్దులను నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. మరి నేను విశాఖపట్టణంనుంచి ఎన్నిక అయిన శాసనసభ్యుడిని కాబట్టి Charity begins at home. నా నియోజకవర్గం గురించి, మాట్లాడుతున్నాను. తరువాత రాష్ట్రంలోని సమస్యల మీద మాట్లాడాలి అనుకుంటున్నాను. విశాఖపట్టణంలో కె.జి. హాస్పటల్ చాల ప్రఖ్యాతిగాంచిన హాస్పటల్. ఈ హాస్పటల్ విశాఖపట్టణంలో గాకుండా దాని చుట్టుప్రక్కల ఉత్తర ఆంధ్రాకు గాకుండా అటు ఒరిస్సాలోని ప్రజలకు కూడా పాతకాలంలో ఎంతో సేవలు అందించిన వైభవం వున్న హాస్పటల్ ఇది. మరి ఈ రోజు దీనికి పట్టిన దుర్గతి అక్కడ చదువుకుని, అక్కడినుంచి డాక్టర్గా వచ్చిన నేను ఆ ప్రాంత ప్రజలు ఎంతో బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ హాస్పటల్ డెవలప్మెంట్ కోసం సూచనలు ఇచ్చే ముందు ఒక చిన్న సూచనను ఆరోగ్యశాఖామాత్యులకు యివ్వదలచుకున్నాను. బ్రిటీష్ ప్రభుత్వం 1947వ సంవత్సరంలో మన దేశాన్ని వదిలిపెట్టి పోయింది. కానీ ముందుగా కె.జి. హాస్పటల్ అనే పేరును ఎందుకు పెట్టారో అర్థంకావడం లేదు. కాబట్టి నేను చాలా సౌమ్యంగా వారిని కోరేది ఏమిటంటే కనీసం స్వతంత్రం తెచ్చిపెట్టిన కరమ్చంద్ గాంధీగారి పేరో, లేకపోతే మా ప్రాంతానికి చెందిన మన్యవీరుడు అల్లూరి సీతారామరాజుగారి పేరో ఆ హాస్పటల్కు పెడితే బాగుండేది. అది జరగాలి. దొరగారి పేరుతో బాటు అమ్మగారి పేరు మీద విక్టోరియా హాస్పటల్ వున్నది. ఈ రోజుకు కూడా విక్టోరియా హాస్పటల్ అని పిలుచుకోవాలంటే మాకు చాలా బాధగా వున్నది కాబట్టి దానికి కస్తూరిభాయ్ హాస్పటల్ అనో లేకపోతే దేశంలో ఎంతో మంది పేద, బడుగువర్గాలకు సేవలు అందిస్తున్న మదర్ థెరిస్సా హాస్పటల్గానో నామకరణం చేసే బాగుంటుందనేది నా ఉద్దేశ్యం.

ఒక టి.బి. హాస్పటల్ విషయం T.B. is a social stigma when a patient enters into the T.B. Hospital. ఎందుకంటే ఒక డాక్టర్గా ఒక రోగి యొక్క సైకాలజీని చెబుతున్నాను. కాబట్టి ఈ టి.బి. హాస్పటల్ అనే పేరును తీసివేసి హాస్పటల్ ఫార్ చెస్ట్ డిసీజ్గా మార్చాలని మనవిచేస్తున్నాను. అన్నీ నామకరణాల గురించే మాట్లాడదలచుకోలేదు. సూచనలు కూడా చేయదలచుకున్నాను. కె.జి.హెచ్.కి మరల పూర్వపు వైభవం రావాలంటే సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వడంలో నాకు అభ్యంతరం లేదు. కాని ఏ సమస్య అయిన ముందుకు పోవాలంటే ఆ సంస్థ అధిపతికి కానీ, హాస్పటల్ సూపరింటెండెంట్కు కానీ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్కు కానీ రెండు సంవత్సరాల సమయం అనేది ఒకేచోట లేకుండా మూడు, నాలుగు నెలలకు ఒకసారి మార్చడంతో వాళ్ల పి.ఎఫ్.లు మొదలగు వాటి విషయంలో రిటైర్మెంట్ సమయంలో ప్రాబ్లమ్స్ వస్తూ వుంటాయి. అందుచేత ఈ విషయంలో ఒక అవగాహనకువస్తారా? రాబోయే కాలంలో టీచింగ్ హాస్పటల్స్ను డెవలప్ చేయాలంటే ఈ సూపరింటెండెంట్స్ను కానీ, ప్రిన్సిపాల్స్ను కానీ మినిమమ్ రెండు సంవత్సరాల కాలం వరకు డిస్టర్బ్ చేయకుండా వుండాలని సూచన చేస్తున్నాను.

6.00 సా. ఇకపోతే మా కే.జి.హెచ్. ఆసుపత్రి తీసుకొంటే ఫస్ట్ ఇయర్ ఎం.బి.బి.ఎస్.లో చేరిన తరువాత మళ్లీ రిటైర్ అయ్యేంతవరకు ఏ ప్రొఫెసర్ గానో, ప్రిన్సిపాల్ గానో అక్కడే ఉండి రిటైర్ అవుతున్నారు. మిగతా సర్వీసులలో మూడు, అయిదు సంవత్సరాలకు ట్రాన్సఫర్ చేస్తున్నారు. అలాగే ఈ డాక్టర్లను కూడా ట్రాన్స్ఫర్ చేయాలన్న నా విజ్ఞప్తిని సూచనను మంత్రిగారు ఆమోదిస్తారని అనుకొంటున్నాను.

నా నియోజకవర్గంలో ఇంత పెద్ద కె.జి.హెచ్. ఆసుపత్రి ఉన్నా అక్కడ కంటి వైద్య నిపుణులు లేరు. కాబట్టి అప్తమాలజీ యూనిట్‌ని ఓపెన్ చేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కోబాల్ట్ యూనిట్‌ని గతంలో కెనడా ప్రభుత్వం బహూకరించడం జరిగింది. అయితే అటువంటి కోటి కోటిన్నర లక్షల రూపాయల పరికరాలను కేవలం చిత్తశుద్ధి లేని స్వార్థపరులు పాడుచేసి బయట డయాగ్నోస్టిక్ సెంటర్స్‌కి, ప్రయివేటు ఆసుపత్రులకు ఈ పేషంట్స్‌ని రెఫర్ చేసి ఇక్కడి ప్రజలను దోచుకోవడమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు పేరు గండి కొడుతున్నారని మీ దృష్టికి తెస్తున్నాను. సెలైన్ యూనిట్‌కి వస్తే ఈ సెలైన్ మనమే తయారుచేస్తే అయిదు రూపాయలు ఖర్చు అవుతుంది, అలా కాక వారు బయట కొనడం చేస్తుండడం వల్ల ఒక బాటిల్‌కి 15, 16 రూపాయలు పడుతోందని మనవిచేస్తున్నాను. ఈ సెలైన్ మనమే తయారు చేసుకోవడం వల్ల సంవత్సరానికి 30 నుంచి 40 లక్షల రూపాయ వరకు మిగులుతుందని చెపుతున్నాను. ఈ కె.జి.హెచ్. ఆసుపత్రిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది అని అక్కడి ప్రజలు భావిస్తున్నారు. నగరంలో ఉన్న ఆసుపత్రులకు ఇచ్చే బడ్జెటుకి సమానంగా అయినా ఈసారి బడ్జెటులో కేటాయించాలని కోరుకొంటున్నాను. ఈ మధ్య జపాన్ ప్రభుత్వం వారు ఉస్మానియా ఆసుపత్రికి 20 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించారు అని తెలుసుకోవడం జరిగింది. రాబోయే కాలంలో బ్రిటీష్ వారి సహాయం రాబోతోంది, దాంట్లో కనీసం రెండు మూడు కోట్లయినా మా కె.జి.హెచ్. ఆసుపత్రికి ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నిమ్స్ ఆసుపత్రిలాగా ఈ కె.జి.హెచ్.ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దితే బాగుంటుందని ~~నా ఉద్దేశ్యం ఈ విధంగా~~ తీర్చి దిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. One of the important units in any hospital is cardiology. ఇక్కడ కూడా అలాగే తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో కొన్ని పోస్టులు క్రియేట్ చేస్తే ఆ పోస్టులలో గైనకాలజిస్టులను, వి.డి. స్కిన్ మొదలైన పోస్టులతో భర్తీ చేసుకొంటున్నారు. ఇది మా దౌర్భాగ్యము. హృద్రోగముతో బాధపడే వారు చాలా మంది ఉన్నారు. ఇతర పోస్టులతో నింపిన వారిని వెంటనే ట్రాన్స్ఫర్ చేసి కార్డియాలజీకి సంబంధించిన డాక్టర్లను వేయాలని కోరుతున్నాను. ఇకపోతే ఆపరేషన్ థియేటర్స్ గురించి చెప్పాలి. ఆపరేషన్ జరుగుతున్నప్పుడు కరంటు పోతుంది. ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆపరేషన్ థియేటర్లను ఏర్ కండీషన్ చేసి, అలాగే 24 గంటలు కరెంటు, వాటర్ ఇతర సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది. ఇవన్నీ చాలా చిన్నవిగా కనిపించవచ్చు. డాక్టర్లను ఇది చాలా ముఖ్యమైనవని మనవిచేస్తున్నాను. అలాగే ఆసుపత్రుల డెవలప్‌మెంట్ కమిటీలను త్వరలో వేసి ప్రతి ఆసుపత్రిని డెవలప్ చేయవలసిన బాధ్యత ఉందని చెపుతున్నాను. ఇక అంబులెన్స్ విషయానికి వస్తే అవి ఉంటాయి కానీ

నిద్రాణ స్థితిలో ఉంటాయి. గతంలో గౌరవ సభ్యులు శ్రీ విద్యాసాగర్‌రావుగారు అడిగినప్పుడు మంత్రిగారు చెప్పారు. ఏదైనా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే అటువంటి సంస్థకు ఈ నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్‌లను ఇస్తామని చెప్పారు. దానిని ఫార్మ్స్ చేయాలని కోరుతున్నాను. తరువాత, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారు హెల్త్ ఫర్ ఆల్ అని చెప్పారు. వారు చెప్పడమే కాదు మనము కూడా చెపుతున్నాము. రెండు వేల సంతవ్సరం నాటికి అందరికీ ఆరోగ్యం తీసుకురావాలంటే.... ముఖ్యమంత్రిగారు ఈ రోజు చెపుతున్నారు బడుగు వర్గాలకు కూడు, గుడ్డ, గూడు ఇవ్వాలని. దానితోబాటు ఆరోగ్యాన్ని కూడా ఒక ఫండమెంటల్ రైట్‌గా కాకపోయినా ప్రతి మనిషికీ ఆరోగ్యం ఇవ్వాలని ఇది నాలుగవ పాయింటుగా పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. నేటి బాలలే రేపటి పౌరులు అని వారి గురించి మాట్లాడుతుంటారు. చిన్నప్పుడు మనకు హెల్త్ చెకప్ అని సంవత్సరానికో, ఎప్పుడో వచ్చే డాక్టర్లు పరిశీలించే వారు. ఇది మాత్రం సరైన పద్ధతికాదు. విద్యా సంవత్సరం మొత్తం ఒక విద్యార్థి, విద్యార్థిని స్కూల్‌లో చేరిన తరువాత టోటల్‌గా వారి హెల్త్ ఎగ్జామిన్ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. Right to have a sound health should also be a fundamental right. We should take care of every citizen. పౌష్టిక ఆహారం లేకపోవడం వల్ల స్కూల్ పిల్లల్లో మాల్‌న్యూట్రిషియన్ డిసీజెస్ వస్తున్నాయి. దీనిపైన సెంట్రల్ గవర్నమెంటు మిడ్ డే మీల్ ప్రోగ్రాం చేపడతాం అంటున్నారు. దీనిని ప్రాక్టికల్‌గా అమలుజరిపి పేద విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి. అప్పుడే దేశం బాగుపడుతుందని నా ఉద్దేశ్యం. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అన్నట్లు కేవలం ఆరోగ్యం పైన మెడిసిన్స్ పైనా అయ్యే కోట్లాది రూపాయల ఖర్చుని అరికట్ట వచ్చు . ఎపిడమిక్స్ రాకుండా పారిశుద్ధ్యాన్ని మెన్‌టేన్ చేయగలిగితే ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తే కోటి రూపాయల ఖర్చు రాకుండా చూసుకోవచ్చు. ఇకపోతే పాఠశాలలో యోగాని ప్రవేశపెట్టడం వల్ల మెంటల్‌గా ప్రశాంతత ఏర్పడుతుంది. మన ఆరోగ్యం కూడా బాగుపడుతుంది. మన రామారావుగారు కూడా శ్రద్ధ తీసుకొంటారని మీకు తెలుసు. ఎన్.ఎస్.ఎస్. లాగే యోగాని కూడా పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. అధ్యక్షా, చివరగా ఈ ప్రొహిబిషన్ పెట్టడం వల్ల కె.జి.హెచ్. ఆసుపత్రిలో కేసుల సంఖ్య చాలా తగ్గిపోయింది. నాకు తెలిసినంత వరకు వారానికి రెండు మూడు కేసులు కూడా రావడం లేదని చెపుతున్నాను. అంటే నా

6.10 సా. అభిప్రాయం ప్రొహిబిషన్‌వల్ల ఆ శాఖకు చేకూర్చవలసిన ఖర్చు తక్కువగా జరుగుతున్నది. మరి ఈ మిగిలిన ఫండ్స్‌ను వేరే విధంగా డైవర్ట్‌చేసి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలుచేయడం మంచిదే కానీ, కంపల్సరీగా కానో, కూనో ఈ పదార్థాలను పుచ్చుకోవాల్సిందిగా సలహాలను పొందిన వారున్నంత కాలం ఈ సంపూర్ణ మద్యపాన నిషేధం విజయవంతం కాజాలదు.

(అంతరాయం)

శ్రీ చప్పిడి వెంగయ్య:- అధ్యక్షా, ఇప్పుడు మీరు ప్రవేశపెట్టిన ఈ పద్దులను నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. మీరు 10 నిమిషాలు సమయం యిచ్చి అన్ని పద్దులపై మాట్లాడడం అంటే చాలా కష్టమండీ. నేను ఆర్.టి.సి. పద్దుపై మాట్లాడతాను. 1985-86లో నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ప్రకాశం జిల్లాలో వుండగా జిల్లాలోని బస్సులను జాతీయం చేయాలని ఒక తీర్మానం చేశాము దానిని ఆమోదింప చేశాము. కానీ ఈనాడు నేను ఆలోచిస్తున్నాను ఈ తీర్మానం ఎందుకు ప్రవేశపెట్టామా అని? లాంగ్ డిస్టెన్స్‌లో ఎక్స్‌ప్రెస్‌లు బాగా నడుస్తున్నాయి. కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగా బస్సులు నడవడం లేదు. సామాన్య ప్రజలు ప్రయివేటు బస్సులు వున్నప్పుడే బాగుండేదన్న అభిప్రాయంలోకి వచ్చారు. అది వాస్తవం. ఈ విషయాన్ని మంత్రిగారుగానీ, అధికారులు గానీ దృష్టిలో పెట్టుకోవాలి. వారిలో ఈ అభిప్రాయం ఎందుకు ఏర్పడిందో గమనించాల్సి వుంది. ఈనాడు 7 కోట్ల మంది ఆంధ్రులు వున్నారు. అందులో కోటిమంది మాత్రమే బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. తక్కిన వారు రైళ్ళలో ప్రయాణిస్తున్నారు. రైళ్ళు లేని చోట్ల బస్సు ప్రయాణం తప్పడం లేదు. మరి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదని నేనడుగుతున్నాను. నేను ప్రభుత్వ పక్షంలో వుండి ఈ ఆర్.టి.సి. పద్దుపై విమర్శించడం కాదు. ఒక బస్సు ప్రయాణీకునిగా, ఆర్.టి.సి. ప్రయాణీకునిగా నా బాధను, నా అనుభవాన్ని మీకు తెలియచేస్తున్నాను. హైదరాబాదునుంచే ఖమ్మం బస్సు ప్రయాణానికి 8 గంటలు సమయం పడుతుంది. అక్కడినుంచి మా ఊరు 10 కి.మీ. దూరంలో వుంటుంది. అయితే ఆ పది కిలోమీటర్ల దూరం బస్సులో ప్రయాణించా లంటే 5 గంటలు బస్ స్టాండులో కూర్చోవాల్సి వస్తుంది. పేరుకు గంటగంటకూ బస్సులు వున్నాయి. కాని కంట్రోలరును అడిగితే బస్సు ఎప్పుడు వస్తుందో తెలియదని అంటారు. అందువల్ల నేను ఈ బస్సు ప్రయాణంలో తప్పకుండా ఒక పుస్తకం తెచ్చుకోవడం అలవాటుగా చేసుకున్నాను. అది చదువుతూవుంటే కాలం గడుస్తుంది. ఇది చాలా బాధాకరమైన విషయం. ఈ విషయాన్ని చాలామంది సభ్యులు గమనించారు. నేను ఒకటే చెపుతున్నాను. ఈ బస్సు ప్రయాణం కోసం బస్సుల టైమింగ్స్‌ను మార్చాలనీ, ఏదో ఒక మార్పు చేస్తేనే తప్ప మా బాధలు తీరవనీ ఈ విషయాలను గమనించవలసిందిగా ఎన్.టి.ఆర్.తో కూడా నేను చెప్పాను. ఈనాడు రైల్వే ఆఫీసర్ వుంటే అతను తాను ప్రయానం చేయవలసి వస్తే తప్పకుండా రైల్‌లోనే ప్రయాణిస్తాడు. అందువల్ల వారి బాధల సంగతి అతనికి తెలుస్తుంది. మరి ఈ శాఖలోని (ఆర్.టి.సి.లోని) అధికారులూ, మంత్రులూ కూడా దయచేసి కార్లలో కాకుండా బస్సులలో ప్రయాణం చేయండి. మా బాధ అప్పుడు మీకు అర్థం అవుతుంది.

(సభలో నవ్వులు)

ఎక్కువ రోజులు కూడా కాదు. ఒక్క మూడు నెలలపాటు దయచేసి కార్లలో కాకుండా బస్సులలో ప్రయాణం చేయండి. అంతేగాకుండా ఈనాడు ఈ ఆర్.టి.సి. అధికారులను ఈ విషయం గూర్చి చాలాసార్లు అడిగాను. వారు దేనికి సమాధానం చెప్పరు.

ఈనాడు శాసనసభ సభ్యునిగా రాకముందు నుంచే నాకు రాజకీయ జీవితం వుంది. నేను ఈ బాధల గూర్చి ఎన్నో ఉత్తరాలు వారికి రాశాను. అయితే జవాబు రాలేదు. రాజకీయ వాదులను వారు నిర్లక్ష్యం చేస్తున్నారు. అధ్యక్షా, నేను ఈ నెలలో మార్కాపూర్, గిద్దలూరు, ఒంగోలు రీజనల్ మేనేజర్లకు 12 ఉత్తరాలు వ్రాశాను. ఒక్కరు కూడా యింతవరకూ సమాధానం యివ్వలేదు. మరి శాసనసభ్యులంటే వాళ్ళు ఎంత ఖాతరు చేస్తున్నారో తెలుసుకోండి. దీనికి మీరేం సమాధానం యిస్తారో చెప్పండి? ఇది నా సొంతానికి అడగడం లేదు. ప్రజల యిబ్బందులను గూర్చి కూడా మీకు తెలుపుతున్నాను. బస్సులను సరిగా నడుపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ విషయాన్ని అధికారులకు చెబితే వారు సమాధానం యివ్వకపోతే, ఆశాఖ ఎం.డి.గారికి, మంత్రిగారికి కూడా మా బాధ చెప్పుకున్నాము. ఇక నాకు ఓపిక లేదు. ప్రతిసారీ ఈ విషయంలో హైదరాబాదుకు వచ్చి కంప్లయింట్ చేయవలసి వస్తోంది. అయినా ఎటువంటి చర్యలూ చేపట్టకపోవడం గర్హించ దగిన విషయం. ఇకపోతే ఈ బస్సులను గూర్చి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఏమాత్రం పట్టించు కోరు. వాళ్ల దృష్టి ఎప్పుడూ ఓవర్‌లోడ్ అవడం గూర్చి మాత్రమే వుంటుంది. బస్సుల తనిఖీ అదీ ఏమీ పట్టించుకోరు. అధికారపార్టీలో వుండి నేను విమర్శించడం కాదు. ఇలా చెప్పవలసి వచ్చినందుకు బాధగా వున్నా ఒక ప్రజాప్రతినిధిగా నా అనుభవములను నేను తమకు తప్పనిసరిగా చెప్పాలి. దీనిని మీరు సహృదయంతో అర్థం చేసుకోవాలి. నాతో సహకరించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కమ్యూనిస్టు సోదరులు ప్రయివేటీకరణకు చాలా వ్యతిరేకులు. ప్రభుత్వ బస్సులను ఎక్స్‌ప్రెస్ సర్వీసులను తప్ప కుండా నడపమని నేను కోరుతున్నాను. కానీ ఈ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం ప్రయివేటు బస్సులను నడపడం ఉత్తమంగా వుంటుంది. కారణం ప్రజలు సుఖపడతారు. ప్రయివేటు బస్సులలో ఒక్క 5 నిమిషాలు కూడా ఆలస్యం జరుగకుండా యాజమాన్యం వారు చూస్తారు. నంద్యాల బస్సు సర్వీసులను చూసినట్లయితే మీకే సంగతి స్పష్టంగా తెలుస్తుంది. అసలు వారు డీలే సర్వీసులను ఒప్పుకోరు. కనుక మన ఆర్.టి.సి. వారు ఈ విషయంలో చాలా మటుకు సిబ్బందిలో మార్పును తేవాలి, వారిని ప్రక్షాళించవలసి వుంది. సిబ్బంది ప్రవర్తనను సరిచేయవలసి వుంది. ఈ విషయాలను మంత్రిగారు ప్రత్యేకంగా గమనించాలని మీద్వారా తెలియచేసుకుంటున్నాను. ఇక ఆర్.టి.సి. ఛార్జీల విషయంలో కూడా మన వాళ్లందరూ చెప్పారు తమిళనాడులో మన ఆంధ్రలో వున్న ఛార్జీలలో సగం రేటు అక్కడ ఛార్జీగా తీసు కుంటున్నారట. అది ఎంతవరకు నిజం? ప్రక్కన వున్న తమిళనాడుకన్నా మనం డబుల్ రేట్ ఎందుకు ఛార్జి చేయవలసి వస్తోందన్నది గమనించవలసిన ముఖ్య అంశం. అది వాస్తవం అయితే దానిని మనం తప్పనిసరిగా పరీక్షించాలని తమద్వారా ఈశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ఆర్. అండ్ బి. విషయానికి వస్తే, దీనిని చాలా నెగ్లెక్ట్ చేస్తున్నారు. గత 10 సంవత్సరాలతో పోలిస్తే అప్పుడు వున్న కేటాయింపులే యిప్పుడూ చేస్తున్నారు. నిజానికి నాటికంటే నేడు డబుల్ ది అమౌంట్ కేటాయిస్తేనే మన రోడ్ల పరిస్థితి బాగుపడటం జరుగు తుంది. ఇదే విషయం బాబూరావుగారు చెప్పారు. అప్పుడు చంద్రబాబునాయుడుగారు కూడా

వున్నారు· కనుక గ్రాంట్స్ ఎక్కువ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది· ఇచ్చిన గ్రాంట్లు
6·20 సా· పూర్తిగా సద్వినియోగం అవుతున్నాయో అంటే అవుతున్నాయని చెప్పలేకుండా వున్నాము· మీకు తెలుసు· ఇప్పుడు కంట్రాక్టర్ల రాజ్యం అయింది· నాకు కొంత మంది కంట్రాక్టరు స్నేహితులు వున్నారు· పి·డబ్ల్యు·డి·, ఎలక్ట్రిసిటీ, పంచాయతీ కంట్రాక్టులు చేసేకంటే ఆర్· అండ్ బి· కంట్రాక్టు అయితే రెండు మూడు సంవత్సరాల లోనే విపరీతంగా సంపాదించుకోవచ్చు అనే అభిప్రాయం వచ్చింది· ఆ రహస్యం ఏమిటో ఆర్· అండ్ బి· అధికారులు దృష్టిలో పెట్టుకోవాలి· మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి· పూర్వంనుండి చేస్తున్న కంట్రాక్టులు మానుకొని దీనికి రావడానికి కారణం ఏమిటి? మీరు కూడా సెంద్యాల చుట్టుపక్కల చూస్తూనే వుంటారు· కంట్రాక్టర్లకు వర్క్ శాంక్షన్ చేస్తారు· మంజూరు అవుతున్నాయి· అందులో పూర్తిగా 75 శాతం కంట్రాక్టర్లు తింటూ, అక్కడ రోడ్డు మీద మట్టి కూడా పోయరు· ఇది ప్రత్యేకించి చూడాలని చెబుతున్నాను· ఆర్· అండ్ బి·కి సంబంధించినంతవరకు కనీసం 75 శాతం గ్రాంట్లు రోడ్లమీద ఖర్చు పెట్టేదానికి కఠినచర్యలు తీసుకోవాలని ఆర్· అండ్ బి· మంత్రిగారిని కోరుతున్నాను·

ఆరోగ్యం గురించి చెబితే ఆరోగ్యశాఖ మంత్రిగారు బాధపడుతారు· చెప్పవలసిన బాధ్యత ఉంది· నేను కూడా 1959 నుండి సమితి ప్రెసిడెంటుగా చేశాను· ఈ పి·హెచ్·సి·ల మీద కొంత అనుభవం ఉంది· ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లెక్కకు మాత్రం ఉంటాయి· డాక్టర్లు అసలు వెళ్లడం లేదంటే మంత్రిగారు ఒప్పుకుంటారు· దానికి ఎటువంటి సందేహం లేదు· మనం నియోజకవర్గ ప్రజలకు ఏమి చెప్పాలి· కంభం నియోజకవర్గంలో 5 పి·హెచ్·సి·లు వుంటే ఒక్క డాక్టరు వెళ్లడం లేదు అంటున్నారు· ఈ పరిస్థితి ఎందుకు వుంది? డాక్టర్లను వేసినా వెళ్లడం లేదని అంటున్నారు· డాక్టర్లు వెళ్లరు అనే సమాధానం రోగులకు చెబితే ఒప్పుకుంటారా? మా సెంటర్‌లో డాక్టరు లేకపోతే ప్రక్కనే వున్న మోక్ష గుండం వెళ్లాలి, లేకపోతే గిద్దలూరు వెళ్లాలి· ఆ గ్రామాలు మీకు తెలుసు· ఈ పి·హెచ్·సి·లు ఎందుకు పెడతారు? మూసివేస్తే వచ్చే నష్టం ఏమిటి? ఎక్కడా వైద్యం చేయడం లేదు· లక్షల జీతాలు ఇచ్చి, మందులు లేక, డాక్టర్లు లేక సిబ్బంది లేక బాధపడే దానికంటే మూసివేయండి· అందువలన మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరు తున్నాను· చాలా ఉత్సాహంగా పనిచేయాలని యువకులకు ఈ పోర్ట్‌ఫోలియోలు ఇవ్వడం జరిగింది· ఆర్· అండ్ బి· గానీ ఆరోగ్యశాఖ గానీ బాగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలి· ఆర్·టి·సి· యాజమాన్యం బాగా పనిచేసింది, ఆర్· అండ్ బి· రోడ్లు బాగుపడ్డాయి, వైద్యశాలలు సక్రమంగా పనిచేశాయి అని ప్రజలు మీ హయాంను గుర్తు చేసుకోవాలి అని ముగ్గురు మంత్రులకు మీద్వారా విజ్ఞప్తిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారం తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, మాట్లాడవలసిన పద్దులు 4, 5 వున్నా, రెండు పద్దులమీద మాట్లాడదలచుకున్నాను· ఆర్·టి·సి· మెడికల్, ఆర్·టి·సి· గురించి ఇంతకుముందు మాట్లాడిన మిత్రులు చాలా వివరాలు చెప్పారు· ఈ రోజు

ఆర్.టి.సి. చూస్తే చాలా అస్తవ్యస్తంగా ప్రయాణించేవైపు దానిని నడుపుతున్నారు. ప్రయాణ సౌకర్యాలు కల్పించడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత అవి కల్పించలేక విఫలం అయినారని చెప్పదలచుకున్నాను. మారుమూల ప్రాంతాలలో ఉండే ప్రజానీకం అవసర నిమిత్తం పట్టణాలకు రావలసి ఉన్నా, గ్రామాలకు రావలసి ఉన్నా బస్సులు సక్రమంగా నడవకపోవడం గురించి నాముందు మాట్లాడిన వాళ్ళు చెప్పారు. గ్రామ గ్రామానికి ఆర్.టి.సి. బస్సు వెళ్ళాలని ఉన్నా, దూర గ్రామాలకు బస్సులు వెళుతున్న దాఖలాలు లేవు. మనం కనీసం ఆ రాస్తాను చూస్తే, ఎంత చక్కటి బస్సయినా కొద్దిరోజులు అక్కడ నడిస్తే, డొక్కు బస్సుగా మారే పరిస్థితిగా రోడ్లు వున్నాయి. వీటిని బాగు చేయడానికి జడ్.పి. మండల ప్రజా పరిషత్‌ల గ్రాంట్లు దుర్వినియోగం అవుతున్నాయి తప్ప ఈ రోడ్లు బాగుపడడం లేదు. బస్సునడపడానికి గానీ, రోడ్డుమీద మరొక వాహనం నడపడానికి గానీ సరైన గమ్యం చేర్చుతుంది అనే పద్ధతిలో రోడ్లు ఉండాలి. బాగుచేద్దామని ఆర్.ఆర్.ఎం. గ్రాంట్లు ఇచ్చినట్లు ఇచ్చారు. ఈచేత్తో ఇచ్చి ఆచేత్తో తీసుకున్నారు. అక్కడ రోడ్లు బాగాలేక ఈరోడ్ల మీద మేము బస్సులు నడపలేము అనేస్థితికి రోడ్లు చేరుకుంటున్నాయి. నడిచి నష్టపడేకంటే ఊరుకోవడం మంచిదని భావిస్తున్నాను. రోడ్లు బాగుచేసి గ్రామాలకు బస్సువెళ్ళే ఏర్పాటుచేయాలి. రవాణా సక్రమంగా కావాలంటే ప్రభుత్వం తప్పకుండా ఈ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక అవసరాలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు లోన్స్ ఇచ్చే అలవాటు తప్పిపోయింది. ప్రైవేటువాళ్ళ వద్దకు వెళ్ళి 18 నుండి 22 శాతం వరకు వడ్డీకి తెచ్చి ఆర్.టి.సి.ని నడపాలంటే సాధ్యం అయ్యేపని కాదు. ప్రభుత్వం లోన్ సౌకర్యం కల్పించే పద్ధతిలో లేదు. సబ్సిడీల రూపంలో ఆర్.టి.సి.కి ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బు చెల్లించకుండా దాదాపు 70 కోట్ల రూపాయలు దగ్గర పెట్టుకొని కూర్చున్న కారణంగా కూడా నష్టాలు రావడానికి ఒక కారణం. అది కాక 9 డివిజన్లు పెంచారు. అక్కడ ఎం.డి.లు కావాలి. వారికి కార్లు కావాలి. అసిస్టెంట్లు కావాలి. వారి సౌకర్యాలకు ఖర్చుపెడుతున్నారు. ఈ విధంగా ఖర్చుపెడుతూ డ్రైవర్లను, కండక్టర్లను నిందించి ఏమి లాభం? కార్పొరేషన్ చేస్తున్న ఇటువంటి పొరబాట్లపై బాధ్యత వారిపై రుద్దడం వలన వారు భద్రతలేని, గ్యారంటీలేని ఉద్యోగాలతో సతమతం అవుతున్నారు. రోడ్డు మీద డ్రైవర్ రోజుకు ఇన్ని కిలోమీటర్లు నడపాలనే పద్ధతి ఉంది. అంతకు తక్కువ ఎక్కువ అయితే పెనాల్టీ వేస్తారు. ఇంకో విషయం ఏమిటంటే, ప్రభుత్వం దీనికి ఇచ్చేంది ఏమీలేదు. కానీ ఈ సంస్థను వాడుకోడానికి మాత్రం ప్రయత్నం చేస్తున్నది. మన రాష్ట్రంలో ఆర్.టి.సి. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క వాహనానికి ప్రభుత్వం రూ. 1500 వసూలు చేయగా, మహారాష్ట్ర రూ. 900, గుజరాత్ రూ. 200, మధ్యప్రదేశ్ రూ. 200, ఢిల్లీ రూ. 100, పశ్చిమ బెంగాల్ 25 రూపాయలు వసూలుచేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఇంత ఎక్కువ ఎందుకు వసూలుచేస్తున్నారు. ఆర్.టి.సి. ఒక వ్యాపార సంస్థగా వ్యాపారం చేయడం తప్ప, ప్రజాస్వామ్యంలో ప్రజలకు సౌకర్యం కల్పించాలనే విచక్షణగా ఆలోచిస్తే ఈరకంగా పన్నులు ఎందుకు వేస్తారు? కండక్టర్లు ఉన్నారు అంటే రెండు టిక్కట్లు
6.30 సా. తేడావస్తే ఇండ్లకు వెళ్ళవలసి ఉంటుంది. ఉద్యోగులకు భద్రత లేదు. 8.10 గంటలు ప్రయాణము చేసినా సమయానికి చేరనటువంటి డొక్కు బస్సులతో

ప్రయాణము సాగించవలసినటువంటి దురవస్థ ఏర్పడింది. దురవస్థలపాలు చేస్తున్న ఈ వ్యవస్థను మార్పు చేయటానికి ఆలోచన చేయాలి కదా? అటువంటి ఆలోచన మనము చేసేది చాలా తక్కువ. అంతా వారి మీదనే వదిలిపెట్టి, వారిని వాడుకొనేది ఎక్కువ; మనము ఎంజాయి చేసే తీరు వేరు. ప్రజలకు సౌకర్యము కల్పించే తీరు చూస్తే, అది నాస్తిగా వుంది. ఇది చాలా జాగ్రత్తగా ఆలోచన చేయవలసిన అవసరముంది. నాకంటే ముందు మాట్లాడిన మిత్రులు చాలా డిటెయిల్స్ మాట్లాడారు. వాటిలోనికి వెళ్లడం లేదు. ఆ డిటెయిల్స్ ఒకసారి చూస్తే, మనము ఆలోచన చేయకుండానే ఏవో చేస్తున్నామంటే చేస్తున్నాము అని సరిపుచ్చుకొనే పద్ధతి మర్యాద కాదు అని విజ్ఞప్తి చేస్తున్నాను.

వైద్యము గురించి మాట్లాడతాను. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు పెద్దలు. ఆరోగ్యము లేకపోతే ఏ మానవుడైనా ముందుకు సాగలేడు. మనము కూడా ఈ పరిపాలనను సాగించలేము. అటువంటి ఆరోగ్య పరిస్థితి ఈనాడు చూస్తే, అందులో అనేక మైన వివక్షలతో కూడుకున్న ఆరోగ్యము నడుస్తున్నది. మిగిలిన వివరాలు చెప్పడం లేదు. మాధవరెడ్డిగారు చాలా అనుభవమున్న వారు. ఆయన మాతో అనేక సందర్భాలలో ప్రజల యొక్క కష్టసుఖాలను చూచిన వారు. ఆరోగ్య విషయంలో ఒక్క కుటుంబ నియంత్రణ తీసుకుందాము. సాధారణ వ్యక్తి ఆపరేషన్ చేసుకుంటే రూ. 125 లు ఒక స్త్రీ చేసు కుంటే రూ. 145 లు.

(ఇంటరప్షన్స్)

మామూలు వ్యక్తి అయితే రూ. 125 లు రూ. 145 లు, రూ. 180 లు ఇచ్చి చేతులు దులుపుకుంటారు. అదే ఉద్యోగస్థులైతే ఆయనకు వచ్చే ఇంక్రిమెంట్‌కు 5 ఇంక్రిమెంట్స్ కలిపి మొత్తం మూలవేతనములో కలిపితే, అతను తన జీవితాంతము లక్షల రూపాయల ఆదాయము పొందుతాడు. ఎందుకీ వివక్షత అని అడుగుతున్నాను. పేద వారికి ఒక చట్టము, వున్నవారికి ఒక చట్టము, జ్ఞానమున్న వారికి మరొక చట్టము, అమాయకులకు యింకొక చట్టము ఇక్కడ అమలు చేస్తున్నారనేది పరిశీలన చేస్తే నిజం బయట పడుతుంది. మంత్రిగారికి ఎపీల్ చేస్తున్నాను. ఏ ఉద్యోగి చేసుకొన్నా, ఏ మనిషి చేసుకొన్నా ఉద్యోగికి ఏ సౌకర్యము కలుగచేస్తున్నారో, అదే సౌకర్యాన్ని పేదవారికి కలుగచేయండి. దీనికి అనుగుణమైన చట్టాన్ని తీసుకొని రావలసిందిగా కోరుతున్నాను. అప్పుడే విజయ వంతమవుతుంది. మన రాష్ట్రములో నియంత్రణ చాలా వెనుకబడి వుంది. కేరళ, కర్నాటక చూస్తే వాళ్ళు చాలా ముందు వున్నారు. కేరళలో పూర్తిగా 13.95 శాతం వుంటే, కర్నాటకలో 20.68 శాతం వుంది. మన రాష్ట్రములో 24 శాతానికి ఎదొ వుంది. అంటే మనంతట మనము చేసుకునే దానికి సుముఖంగా లేము. కేరళ రాష్ట్రములో ఎడ్యుకేటెడ్ వారి సంఖ్య చాలా ఎక్కువ. అందువల్ల ఇక్కడ నామమాత్రంగా చేసుకొనే పద్ధతులలో కొనసాగుతున్నారు. ఆపరేషన్ చేసుకొన్న మనుషులు 2-3 కేసులు నేను చూసాను. వారు

మరే పనికిరానివారుగా అయిపోయారు. చనిపోయే స్థితికి దిగజారిపోయారు. ఆపరేషన్ ఫెయిల్ అయింది, వారి గతి అధోగతి అయింది. దానికి బాధ్యులు ఎవరు? దీనిని గురించి చట్టములో ఏమీ లేదు. దీనిని గురించి ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను.

ఈ మధ్య అవయవాల మార్పిడి జరిగింది. అంటే కిడ్నీల మార్పిడి చేసేటటువంటి దుర్మార్గమైన సంఘటన ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దీనిపైన ఒక చట్టాన్ని చేశాము. కిడ్నీల మార్పిడిలో మనుషులను మనుషులే అపహరించడం, ఆ మనుషులను తీసుకొని పోయి, కిడ్నీలను మార్చి చేస్తున్న ఘటనలు నిన్నటివరకు సాగింది. ఇప్పుడేమో చట్టము తీసుకొని వచ్చాము కానీ, మార్చుకోవలసిన వారు ప్రాణాలను కోల్పోయే పరిస్థితిలో వున్నారు. వారికి ఆల్టర్‌నేటివ్ చేయటానికి ప్రభుత్వము ఆలోచన చేసిన పాపాన పోలేదు. దానిని గురించి సవ్యంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అతిసార వ్యాధి రోగులను చూసాను. నేను వివరాల్లోకి పోను. ఈ అతిసార వ్యాధి ప్రబలి వందల మంది చచ్చిపోతున్నారు. అది ప్రబలకుండా వుండటానికి కట్టుదిట్టమైన చర్య తీసుకోవాలి. ఇప్పుడే డాక్టరుగారు మాట్లాడారు. రోగము రాకుండా, కాపాడే చర్యలలో వైఫల్యము చెందుతున్నాము. అటువంటి చర్యలు ఏమిటంటే, పారిశుధ్యము, ఆరోగ్యము. మొట్టమొదటగా దానికి కావలసిన ఏర్పాట్లు చేయడం లేదు. అధునాతన పద్ధతులు గురించి ఆలోచన చేయడం లేదు; అనుసరించలేదు, అనుకరించలేదు. ఈ అవసరాన్ని గుర్తించాలని మనవిచేస్తున్నాను.

మెదడు వాపు వ్యాధులు వస్తున్నాయి. అనేక సందర్భాలలో ఇవి వస్తున్నాయి. గుండెపోటు మాత్రమే కాదు; ఈనాడు క్యాన్సర్ వ్యాధులు పేద వారికి వస్తే, వాళ్లను ఎవరు కాపాడతారు? పేదవాడికి వస్తే, ఏ పి.ఎం. దగ్గరకో, సి.ఎం. దగ్గరకో ఎం.ఎల్.ఎ. లెటరుతోనో, లేదా తెల్ల కార్డుతతోనో వెళ్లి, వారిని ప్రాధేయపడి అడగడం వంటివి జరుగుతున్నాయి. వారి దయాదాక్షిణ్యాల మీద బ్రతకాలితప్ప, మరొక మార్గం లేదు. ఇక్కడ నిమ్స్ యొక్క పరిస్థితి చూస్తే రూ. 50 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇది సరిపోతుందా? పేదవారి గతేమి కావాలి? 50 లక్షలు, ఎం.ఎల్.ఏ.లకు మిగతావారికి ఎట్లా సరిపోతుంది? రూ. 50 లక్షలు కాదుకదా, ఒకటిన్నర కోటినో రెండు కోట్లునో బడ్జెటు. కేటాయింపు చేస్తే తప్ప, పేద వాడికి వైద్య సదుపాయం దొరకడం సాధ్యపడదు. ఇప్పుడు అనేక సెంటర్స్‌లో పి.హెచ్.సి.లున్నాయి. నా నియోజకవర్గములోని పి.హెచ్.సి.కి లేడీ డాక్టరు కావలసి వుంది. లేడీ డాక్టరును ఇవ్వకుండా, మగ డాక్టరును వేస్తున్నారు. మగ డాక్టరుకు, ఆడ డాక్టరుకు వున్న తేడా ఏమిటో నేను చెప్పనక్కరలేదు. అనేక మంది స్త్రీలు ఎన్నో యాతనలు పడుతున్నారు. వాటిని గురించి చెప్పనలవి కాదు. అటువంటి యమయాతనలుపడే స్త్రీలు – ఇక్కడ చదువుకొన్న మహిళలు చాలామంది వున్నారు. వారికి కావలసిన ప్రోత్సాహమిచ్చి, ఎంకరేజి చేసి, అక్కడ వేయించి, ఆ స్త్రీల బాధలను నివారించ డానికి ఇప్పుడు కూడా ఆలోచించకపోతే, ఇంకా పాత ఫక్కీలోనే మనము వెళ్లితే, మనకు వచ్చే ఇబ్బందులు ఎక్కువగా వుంటాయి.

లక్షల రూపాయలు పెట్టి ఎక్స్‌రే ప్లాంట్ కొంటే, 8 సంవత్సరాలు అయ్యేటప్పటికి రిపేర్స్ వస్తే, ఆ ప్లాంట్‌ని రిపేర్ చేయటానికి కావలసిన డబ్బులు కేటాయించలేదు. రిపేర్స్‌కు డబ్బులు కేటాయించనప్పుడు, ఆ ప్లాంటును ఎందుకు కొన్నారు? కొని ఎందుకు డబ్బులు దుబారా చేశారు? దానిమీద ప్రభుత్వము తీసుకొనే చర్యలు ఏమి? ప్రభుత్వము ఏమి చేస్తున్నది? అనే ప్రశ్న అక్కడకు వెళ్లితే మమ్మల్ని ప్రశ్నించే అలవాటుంది

(ఇంటరప్షన్స్)

అనేక నర్సుల పోస్టులు ఖాళీలుగా వున్నాయి. నర్సులను, కాంపౌండర్స్‌ను తయారు చేయటానికి ట్రెయినింగ్ స్కూలు పెట్టి అభ్యర్థులను తయారుచేయవచ్చు. అలాగే డాక్టర్లను తయారు చేయకుండా ఎంత కాలము మీరు కూర్చుండి పోతారు? 2 వేల సంవత్సరం నాటికి అందరికి ఆరోగ్యము కల్గిస్తామంటే అది అసాధ్యము. డబ్బులు సరిగ్గా కేటాయించడములో వైఫల్యము చెందుతున్నారు. ఖర్చు పెట్టవలసిన చోట్ల ఖర్చు పెట్టండి. లేకపోతే అభివృద్ధి కుంటుపడుతుంది.

మాతా శిశు సంరక్షణ - బిడ్డల ఆరోగ్యము కాపాడటానికి తల్లి మొట్టమొదటి పాత్ర వహిస్తుంది. బిడ్డలు కనే తల్లికి జనసత్వాలు లేనందువల్ల, అందుకుగాను రూ. 700 - 900 లు ఇస్తున్నాము. కనీసము ఆరు మాసాలవరకు తల్లి బిడ్డను పోషించాల్సిన అవసరం ఎంతయినా అవసరము. ఆ సమయంలో సరియైన పోషణ బిడ్డకు తల్లి అందించకపోతే బిడ్డలు బలహీనులుగా తయారువుతారు. దీనిపై పరిశోధన చేయ వలసిన అవసరము ఎంతయినా వుంది. శిశువును సరియైన సమయంలో సరియైన పోషణ ఇచ్చి రక్షించకపోతే శిశువులు అభివృద్ధి చెందలేరు. అనారోగ్యాలకు గురవుతారు. అటు వంటి ఆరోగ్యాన్ని కాపాడే పద్ధతి కొనసాగించాలని మనవిచేస్తున్నాను.

ఇక వృద్ధులు ఆరోగ్యము చూద్దాము. అనేకమంది వృద్ధులు అనేక రోగాలతో, ఈగలు ముసురుతున్న పదార్థాలు తింటూ, బజార్లలో అడుక్కుతినే పద్ధతిలో, ఆరోగ్యాన్ని చెడగొట్టుకొని, బజార్లే మకాములుగా ఎంచుకొని, వారి దుర్భర జీవితాలను గడుపు తున్నారు. దేశానికి సేవ చేసిన వృద్ధులు అనేకమంది వున్నారు. వారందరిని ఒక మకాం లోకి చేర్చి, వారికి కావలసిన సౌకర్యాలు అందించి, వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి, బికారులను కాపాడటానికి ప్రభుత్వము తీసుకొనే చర్యలు వైఫల్యము చెందుతున్నాయి. వైఫల్యము చెందకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఎంతయినా వుంది. అటువంటి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హుస్నాబాదు కరీంనగర్‌కు 50 కి.మీ. దూరములో వుంది. అక్కడ పోస్ట్‌మార్టమ్ సెంటరు లేదు. ఎవరో, ఎక్కడో పేద వాడు చనిపోతే అతనిని ఆసుపత్రికి పంపించి, పోస్ట్‌మార్టమ్ చేయించడానికి, హుస్నాబాద్‌నుండి కరీంనగర్‌కు రావటానికి, వారి శక్తికి

మించిన ఖర్చు అవడమే కాకుండా రెండు రోజులు ఆ కుటుంబ సభ్యులు ఆ శవాన్ని అక్కడ పెట్టుకొని తిండి తిప్పలులేక నిరాశ్రయులుగా అనేక బాధలుపడిన విషయాన్ని నేను అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. అయితే ఇంతవరకు ప్రభుత్వము పట్టించుకోలేదు. ఇటువంటి దానిపై వెంటనే పోస్ట్‌మార్టమ్ సెంటరును ఏర్పాటుచేసి, దానికి కాంపౌండు వుండేటట్లు ఏర్పాటుచేసి ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా ఈ సౌకర్యము పొందే వీలు కల్పించాలని కోరుతున్నాను. ముఖ్యంగా అక్కడ వెంటనే లేడీ డాక్టరును నియమించాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

6.40 సా. శ్రీ ఎస్. వెంకట వీరయ్య (వేలేరు):- అధ్యక్షా, ఆరోగ్య వైద్య శాఖామంత్రిగారి డిమాండ్ మీద నేను మాట్లాడబోతున్నాను. మనము 2000 సంవత్సరం నాటికి అందరికి ఆరోగ్యం అందించాలని ఒక లక్ష్యముగా పెట్టుకోవడం జరిగింది. అందరికి ఆరోగ్యం అందించాలని ఒక లక్ష్యముగా పెట్టుకోవడం జరిగింది. కాని ప్రభుత్వం ఆ లక్ష్యంలో భాగంగా ఈ రాష్ట్రములో గ్రామీణ ప్రాంతములో పేదప్రజాకీనం కోసం వైద్యం అందించే దానికోసం ఏ మేరకు ప్రయత్నాలు చేస్తోందనే విషయాన్ని ~~కూడా స్పష్టముగా~~ చెప్పవలసిన అవసరం ఉంది. ఈనాడు 'గాట్' ఒప్పందం ఫలితంగా మందుల ధరలు పెరుగుతూ ఉన్నాయి. మరి ఈ స్థితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డబ్బులు పెంచామని చెపుతున్నారు. మరి పెరిగిన ధరలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నామమాత్రమైన మందులు కొనుక్కునేదానికోసం ఈ డబ్బులు ఉపయోగపడుతున్నాయా లేదా అనే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సక్రమంగా డాక్టర్స్ లేరు. జిల్లా కేంద్రాల హాస్పిటల్స్‌లో కొన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్స్ లేరు. మరి ఈ రకంగా హాస్పిటల్ వ్యవస్థ ఉంటే 2000 సంవత్సరం నాటికి మనము ఏవిధంగా ప్రజలకు వైద్యం అందుబాటులోకి తెస్తామనేది మంత్రిగారు ఆలోచించుకోవాలని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రములో 1306 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉంటే 446 కేంద్రాలలో డాక్టర్స్ లేరు. 162 జిల్లా, తాలూకా హాస్పిటల్స్ ఉంటే అందులో 148 హాస్పిటల్స్‌కి డాక్టర్స్ లేరు. టీచింగ్ హాస్పిటల్స్ వివిధ డిపార్ట్‌మెంట్స్‌కి, 9 మెడికల్ కాలేజీల క్రింద ఉన్న 30 హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, జూనియర్ డాక్టర్స్ మొత్తం 180 పోస్టులు ఈనాడు ఖాళీగా వున్నాయి. ఈ రకంగా డాక్టర్స్ లేక మొత్తం గ్రామీణ ప్రాంతములో ఉన్న ప్రజలకు వైద్యం అందుబాటులో లేని స్థితిలో ధరలు పెరుగుతూ ఉంటే ఈ స్థితిలో 2000 సంవత్సరం నాటికి ఏవిధంగా వైద్య సౌకర్యం అందించగలుగుతాము అనే విషయాన్ని గౌరవ మంత్రి వర్యులను ఆలోచించుకోవలసిందిగా నేను కోరుతున్నాను. రెండవది, ప్రభుత్వం ఒక ఆలోచన చేస్తున్న విషయం, మరి ఫీజులు పెంచేదానికోసం, కొంచెము వైద్య రంగములో ప్రైవేటీకరణ చేసే దానికోసం కూడా ప్రయత్నాలు చేస్తున్నది. ఈ పథకం కొనసాగించి నట్లయితే గ్రామీణ ప్రాంతాలలో వైద్యరంగము కూడా ప్రైవేటుపరమైతే సామాన్య ప్రజలు ఏ మేరకు వైద్యం చేయించుకోగలుగుతారు అనే దానికి అవకాశం లేదని చెప్పి స్పష్టముగా మా పార్టీ అభిప్రాయంగా నేను తెలియచేస్తున్నాను. అదే విధంగా గ్రామీణ ప్రజలకు వైద్య

సౌకర్యం అందించాలని అంటే 1977 లో అనుకున్న మూడు అంచెల విధానాన్ని మనము కొనసాగించనట్లయితే గ్రామీణ ప్రాంతములోని ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని ఆనాడు అనుకోవడం జరిగింది. (1) గ్రామ స్థాయిలో వైద్యం ఉండాలని, (2) సబ్ సెంటర్స్ (3) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఈ మూడు రకాలుగా మనము గ్రామస్థాయిలోని ప్రజానీకానికి వైద్య సౌకర్యం అందించాలని అనుకోవడం జరిగింది. మరి ఈనాడు ఎ.ఎస్.ఎమ్.ఎస్. గ్రామ స్థాయిలోని ప్రజలలో చైతన్యం కల్పించే దానికోసం రోగాలు రాకుండా వారు ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా, మారుతున్న కాలానికి అనుగుణంగా రోగ నిర్ధారణ చేసి దానికోసం ప్రజలను చైతన్యవంతం చేసే దానికోసం, కలరా కానివ్వండి, మలేరియా కానివ్వండి, మెదడువాపు వ్యాధి, విషజ్వరాలు వస్తున్నప్పుడు వచ్చినప్పుడే శ్రద్ధవహిస్తున్నారు తప్ప రాకముందు వాటిని నిరోధించేదానికోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదని నేను స్పష్టముగా తెలియచేస్తున్నాను. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ముగ్గురు డాక్టర్స్ ఉండవలసిన అవసరం ఉంది. అందులో ఒక మహిళా డాక్టర్ ఉండాలి. ఈనాడు 1307 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ రకమైన నిష్పత్తిలో డాక్టర్స్ ఉన్నారనే విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేబరేటరీ టెస్ట్లు, చిన్న చిన్న ఆపరేషన్స్ చేసే దానికోసం సౌకర్యం కల్పించాల్సి ఉంది కాని ఏ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోను ఈ విధంగా లేదని ఈ సందర్భముగా నేను స్పష్టం చేస్తున్నాను. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో తప్పనిసరిగా డాక్టర్స్ అందుబాటులో ఉండవలసిన అవసరం ఉంది. కాని ఏ ఒక్క డాక్టరు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెడ్క్వార్టర్స్‌లో ఉండడం లేదు. బిల్డింగ్స్ సౌకర్యం లేదు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోను నామమాత్రమైన మందులు ఉంటున్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆర్.ఎమ్.పీలు, పి.ఎమ్.పీల మీదనే ఆధారపడవలసిన పరిస్థితి ఉంది తప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోయి వైద్యము చేయించుకొనే స్థితిలో లేరని ఈనాడు ఉన్న పరిస్థితిని ఈ సందర్భముగా స్పష్టం చేస్తున్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనుంచి గర్భిణీ స్త్రీలకు ఎలవెన్స్‌లలో కూడా అవకతవకలు జరుగుతున్నాయి. వారిని నిర్ధారించే విషయములో అవకతవకలు జరుగుతున్నాయి. ఏ రకంగా ఇస్తున్నారు, ఏ రకంగా నిర్ధారణ చేస్తున్నారన్న విషయాన్ని స్పష్టం చేయవలసిందిగా నేను కోరుతున్నాను. అందుకని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోను ఎన్ని పోస్టులు అయితే డాక్టర్స్, ఇతర పోస్టులు ఉన్నాయో వాటిని నింప వలసిన అవసరాన్ని ఈ సందర్భముగా స్పష్టం చేయదలచుకొన్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చే డబ్బుతో ఈనాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కానివ్వండి, సివిల్ హాస్పిటల్స్ కానివ్వండి, బిల్డింగ్స్ నిర్మాణం చేస్తామని మంత్రిగారు చెప్పారు. వాటిని సకాలంలో నిర్మించవలసిన అవసరం ఉందని మరి సకాలంలో వాటిని సద్వినియోగం చేసినప్పుడే ఈ రకంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజానీకానికి వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పి ఈ సందర్భముగా స్పష్టం చేయదలచుకొన్నాను. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాలుగు రకాల మందులు తప్పనిసరిగా ఉండాలని అనుకోవడం జరిగింది. అవి ఏమాత్రం లేవు. ఏంఫిసిలిన్, పెన్సిలిన్, టెట్రామైసిన్, విటమిన్-ఎ ఇలాంటివి తప్పనిసరిగా

ఉండాలని ఉన్నా ఈ మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేని పరిస్థితి ఉందని చెప్పి ఈ సందర్భముగా మీకు స్పష్టం చేయదలచుకొన్నాను· ఈనాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కాలం చెల్లిన మందులు సరఫరా చేస్తున్నారు· ప్రజలకు ఏవయితే అవసరమో, రోగ నిర్ధారణ చేసే దానికి ఏవి అవసరమో అవి కాకుండా కాలం చెల్లిన మందులు సరఫరా చేయడం వల్ల 10 రోజుల క్రితం ఒక పేషంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో చని పోయారని పేపర్స్‌లో రావడం జరిగింది· ఈ విషయం మీద కూడా శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉందని స్పష్టం చేయదలచుకొన్నాను· ఇక జిల్లా కేంద్రాల హాస్పిటల్స్ విషయానికి వచ్చేటప్పటికి కొన్ని జిల్లా కేంద్రాలలో ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ కోసం కేంద్రాలను నెలకొల్పడం జరిగింది· ఇప్పుడు ఖమ్మంలో ఒక కేంద్రము ఉన్నది· అయినప్పటికి డాక్టర్ లేడు· ఇంకా కొన్ని జిల్లా కేంద్రాలలో నెలకొల్పవలసిన అవసరం ఉంది· కుక్క కాటుకు సంబంధించిన మందు ఈనాడు జిల్లా కేంద్రాలలో దొరకడం లేదు· గతములో ప్రశ్న సదర్భముగా చెప్పడం జరిగింది· వెంటనే కుక్క కాటుకు సంబంధించిన మందులను కనీసం జిల్లా కేంద్రాలలో అయినా అందుబాటులో ఉండే విధముగా చేయవలసిన అవసరం ఉంది· ఈనాడు ఏజన్సీ ప్రాంతాలలో – భద్రాచలంనుంచి మారుమూల ప్రాంతాలకు పోవాలంటే 250 కిలోమీటర్స్ ఉంది· మరి ఏజన్సీ ప్రాంతములో పాము కాటుకు గరయితే మందు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది· ఈ విషయాన్ని మంత్రివర్యులు గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది· వీటికి సంబంధించి బడ్జెట్ కూడా నామమాత్రముగా కేటాయించారు· ఇక జిల్లా కేంద్రాల హాస్పిటల్స్ విషయానికి వచ్చేటప్పటికి అవి నరక కూపాలుగా తయారు అవుతున్నాయి· ఖమ్మం హాస్పిటల్ మాత్రం అందరి కృషివల్ల కొంత మెరుగైంది· మంత్రిగారు కూడా స్వయంగా రావడం జరిగింది· అయినప్పటికి మిగతా జిల్లా కేంద్రాలలో ఈనాడు ఉన్నటువంటి హాస్పిటల్స్ నరక కూపాలుగా అయినాయి· రోగి కనుక అందులోకి పోతే రోగం పెరగడం తప్ప తగ్గే దానికోసం ఏమాత్రం అవకాశం లేదు· డాక్టర్స్ ఈనాడు ప్రైవేటు వైద్యానికి ఇచ్చిన ప్రాధాన్యతను గవర్నమెంటు హాస్పిటల్స్‌కి ఇవ్వడం లేదు· తప్పనిసరిగా ఎవరైనా రోగి గవర్నమెంటు హాస్పిటల్‌లో చేరాలంటే ముందుగా డాక్టర్ ఇంటికి వెళ్ళి డబ్బు చెల్లిస్తేనే ఈనాడు వైద్యం జరుగుతుంది తప్ప గవర్నమెంటు హాస్పిటల్‌లో మానవ సేవ దృక్పథముతో చేయవలసిన ఈ వృత్తిని ఈనాడు వైద్యులు విస్మరిస్తున్నారన్న విషయాన్ని ఈ సందర్భముగా స్పష్టం చేస్తున్నాను· అదే విధంగా పేషంట్స్ ప్రక్కన వచ్చే అటెండర్స్‌కు షెడ్ కూడా జిల్లా కేంద్రాలలో కంపల్సరీగా ఉండవలసిన అవసరం ఉంది· ఇవి కూడా లేవు· కాంపౌండ్ వాల్ లేని కారణంగా ఖమ్మం హాస్పిటల్‌లో రోగి ప్రక్కన వచ్చిన ఒక అమ్మాయిని అక్కడ ఉన్న కొంతమంది రౌడీలు మానభంగంకు గురిచేయడం జరిగింది· ఈనాడు హాస్పిటల్స్‌లో భద్రతలేని పరిస్థితి ఉంది· ఇవన్నీ కూడా మంత్రిగారు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది·

కరంట్ కోత గవర్నమెంటు హాస్పిటల్‌లో కూడా ఉంది· ఖమ్మం శవ పరీక్ష గదిలో కరంట్ లేని కారణంగా ఎలుకలు శవాన్ని తింటే కూడా చూసే దిక్కు లేకుండా పోయింది· ఇది కూడా చాలా ఆందోళనకరంగా ఉంది· అన్ని హాస్పిటల్స్‌లో కూడా కరంట్ సౌకర్యం

కల్పించవలసిన అవసరం ఉంది. జిల్లా కేంద్రాలలో ఉన్న జనరేటర్స్ మరి ఈనాడు పని చేయడం లేదు. ఇవి సక్రమంగా పనిచేసేలా చూడవలసిన అవసరం ఉంది. ఏదో ఒక నియంత్రణ ప్రైవేటు ప్రాక్టీసు మీద కనుక మనము పెట్టకపోయినట్లయితే రానున్న కాలంలో గవర్నమెంటు హాస్పిటల్స్‌లో వైద్యం జరిగే దానికి వీలు లేదు. ఈ విషయములో తప్పనిసరిగా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఎక్స్‌రే లేబరేటరీ కూడా సక్రమంగా పని చేయడం లేదు. కొన్ని కీలక సమయాలలో ఎక్స్‌రే ఫిల్మ్స్ లేక కూడా రోగులు రెండు మూడు రోజులు హాస్పిటల్స్‌లో ఉండవలసిన పరిస్థితి కనపడుతూ ఉంది. అందుకని ఈ విషయాన్ని కూడా ఆలోచించుకోవలసి ఉందని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక 'నిమ్స్' విషయానికి వచ్చినప్పుడు వైట్ కార్డ్ మీద ఈనాడు 40 శాతం తగ్గింపు ధర ఇస్తున్నాము. తప్పకుండా 50 శాతం ఇవ్వాలని నేను కోరుతున్నాను. గత కాంగ్రెస్ గవర్నమెంటు హయాములో ఈ నకిలీ మందులు, కల్తీ మందులు నిరోధించేదానికోసం డ్రగ్స్ కంట్రోలు డిపార్టుమెంట్ సక్రమంగా పనిచేసే దానికోసం ఒక శాసనసభా కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు బుట్టదాఖలు చేయడం జరిగిందని నాకు అనిపిస్తోంది. ఆ కమిటీ రిపోర్టును పరిశీలించి ఆ కమిటీ ఏవయితే రిపోర్టులో అమలుచేయమని సూచించడం జరిగిందో దానికి అనుగుణ్యంగా తప్పకుండా పనిచేయవలసిన అవసరం ఉంది.

ఈనాడు గిరిజన ప్రాంతాలలో సంచార వైద్యశాలలు సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడో మారుమూల గ్రామాలలో ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోయినట్లయితే భద్రాచలంలో ఉన్న డివిజన్ కేంద్రానికి - 250 కిలోమీటర్ల గిరిజన ప్రాంతము ఉన్నది - తీసుకువచ్చి పోస్టుమార్టమ్ చేయాలంటే ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి రెండు మండల కేంద్రాలలో ఒక చోట పోస్టుమార్టమ్ కేంద్రాన్ని నెలకొల్పినట్లయితే బాగుంటుందని ఈ సందర్భముగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అదే విధంగా నర్సుల ట్రెయినింగ్‌కి సంబంధించిన గిరిజన యువతులకు ఆరు నెలలనుంచి ఉపకార వేతనం రావడం లేదు. ఈ విషయాన్ని కూడా మంత్రిగారు చూసి వెంటనే గిరిజన యువతులకు ఉపకార వేతనం మంజూరు చేయించవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. త్రిమూర్తులు (రామచంద్రాపురం):- అధ్యక్షా, మన రాష్ట్రములో ముఖ్యంగా ప్రజలకు ఉపయోగపడేటటువంటి సంస్థ ఏదయినా ఉంటే అది ఆర్.టి.సి. అని
6.50 ప్రజలందరి నమ్మకం. కాని ఆర్.టి.సి. సంస్థ ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉందో
సా. ఈ మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాలలో తిరిగే బస్సుల్ని చూస్తే అర్థమవుతుంది. ఆర్.టి.సి. సంస్థను ప్రైవేట్‌పరం చేస్తారనే వదంతి ప్రజల్లో వచ్చింది. ఆర్.టి.సి.లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు, వేలాది బస్సులు ఉన్నాయి, కోట్లాది రూపాయల విలువచేసే ఆస్థులు - డిపోలుగానే, బిల్డింగ్స్ గానే ఉన్నాయి. అలాంటప్పుడు ఆర్.టి.సి.ని ప్రైవేటుపరం చేస్తే ఉపయోగం లేదన్న విషయం గమనించాలని మనవిచేస్తున్నాను.

ఆర్.టి.సి. పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తిరిగే బస్సులు చాలా శోచనీయమైన పరిస్థితిలో ఉన్నాయి. ఏ పరిస్థితిలో గమ్యానికి చేరుకొంటామో డ్రైవర్లకే తెలియని పరిస్థితి. అందుకు కారణం రోడ్లు బాగాలేకపోవడమేనని ఆర్. అండ్ బి. మినిస్టరుగారికి తెలియచేస్తున్నాను. ఆర్. అండ్ బి. మంత్రిగారు రోడ్ల కోసం రూ. 25 కోట్లు కేటాయించడం జరిగింది. కాని ఆర్.టి.సి.నుంచి ట్రాన్స్‌పోర్ట్‌ద్వారా ఆర్. అండ్ బి.కి రూ. 250 కోట్ల రూపాయలమేరకు ఆదాయం వస్తోంది. అలాంటప్పుడు రోడ్ల కోసం రూ. 25 కోట్లు కేటాయించడమంటే అది చాలా తక్కువ, ఈ బడ్జెట్‌ను పెంచవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అట్లాగే బ్రిడ్జెస్ విషయానికివస్తే మా నియోజకవర్గంలో కాకినాడ – కోటిపల్లి రోడ్డులో ఎప్పుడో బ్రిటిష్ టైంలో వేసిన బ్రిడ్జెస్ తప్పితే కొత్తగా వేసిన బ్రిడ్జెస్ ఏమీలేవు. గంగవరం దగ్గర మూడు తూముల అనే బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జి అస్తవ్యస్థంగా తయారైంది. మొన్న ఒక యాక్సిడెంట్ అయి ఆ బ్రిడ్జి కూలిపోయే పరిస్థితులలో ఆర్.టి.సి. వారు, ఆర్. అండ్ బి. వారు వచ్చి వెల్డింగ్ చేశారు, అది ఏ క్షణంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉంది. ఆ బ్రిడ్జి కూలిపోవడం జరిగితే అక్కడ వున్న ప్రజలకు కోనసీమతో సంబంధాలు తెగిపోయే ప్రమాదం ఉంది. రావులపాలెం బ్రిడ్జెస్ రిపేర్ నిమిత్తం మూసివేస్తామంటున్నారు. ఆ బ్రిడ్జెస్ మూసివేస్తే కోనసీమకు వెళ్ళవలసిన రవాణా అంతా కోటిపల్లి – కాకినాడ రోడ్డు మీదే వెళ్ళాలి. అలాంటి పరిస్థితిలో ఆ బ్రిడ్జి ఏ నిమిషంలో కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉంది కాబట్టి ఆ బ్రిడ్జి విషయంలో తక్షణమే శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను.

ఇక ఆరోగ్య విషయానికి వస్తే ఆరోగ్య శాఖామంత్రిగారికి మేము హాస్పిటల్స్ గురించి చెప్పడం జరిగింది. రామచంద్రాపురం నియోజకవర్గంలోని రామచంద్రాపురం రూరల్ మండలంలో 67 వేలమంది జనాభా ఉన్నారు. మండలానికి ఒక హాస్పిటల్‌ను ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు ఉన్నాయి. కాని 67 వేలమంది జనాభా వున్న అక్కడ ఒక్క హాస్పిటల్‌కూడా లేని పరిస్థితి ఉంది. ద్రాక్షారామంలో ఒక హాస్పిటల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారి అయిన డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌కు ఆదేశాలు రావడం, అందుకు సంబంధించిన డిటెయిల్స్ కూడా పంపించడం జరిగింది. అయితే ఇక్కడ వున్న అధికారులను నేను హాస్పిటల్ విషయం ఏమైందని అడిగితే మీరు కాంట్రిబ్యూషన్ కడితే తొందరగా హాస్పిటల్‌ను శాంక్షన్ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. రెండు ఎకరాల భూమిగానీ, రెండు లక్షలు కేష్‌గానీ కట్టమని చెప్పారు. కాని అలాంటి పరిస్థితి లేనప్పుడు అక్కడ హాస్పిటల్‌ను కడతారో లేదో తెలియని పరిస్థితి ఉంది. ఆ మండలంలో 67 వేలమంది జనాభా ఉన్నారు, అక్కడి వారికి కాంట్రిబ్యూషన్ ఇచ్చే స్తోమత లేదు, భూమి ఇచ్చే స్తోమత లేదు కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు సంబంధిత అధికారులనుంచి రిపోర్టు తెప్పించుకొని అక్కడ హాస్పిటల్‌ను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మా తూర్పు గోదావరి జిల్లాకు కేంద్రమైన కాకినాడ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స యాక్సిడెంట్‌కు గురైన

వారు చేరితే వారిని చూడడానికని మొన్న ఇద్దరు మంత్రులు, స్పీకర్‌గారు, మేమంతా కలిసి అక్కడికి వెళ్లడం జరిగింది. హాస్పిటల్‌లో వారిని చూసి హాస్పిటల్‌నుంచి బయటకు వచ్చేసరికి మాకు కూడా రోగం వస్తుందేమోనని భయపడ్డాం, అంతటి దుర్భర పరిస్థితి ఉంది అక్కడ. ఎవర్కైనా సరే రోగం వస్తే చికిత్స నిమిత్తం అక్కడికి వెళ్లి ఇంకా ఎక్కువ రోగాలతో బయటకు వచ్చే అధ్వానమైన పరిస్థితి ఉంది అక్కడ. మంత్రిగారు ఎప్పుడైనా కాకినాడకు వస్తే ఆ హాస్పిటల్‌ను తప్పక సందర్శించాలని కోరుతున్నాను. అట్లాగే అమలాపురం ప్రాంతంలో ఒక జనరల్ హాస్పిటల్ ఉంది, కాని ఆ హాస్పిటల్‌లో ఏ విధమైన పరికరాలు లేవు. యాక్సిడెంట్ అయి పేషెంట్లు ఎవర్కైనా ఆ హాస్పిటల్‌కు వెడితే అక్కడి డాక్టర్లు ఏ విధమైన రెస్పాన్స్ ఇవ్వకుండా ప్రతిదానికీ కాకినాడకు వెళ్లమని వ్రాసి ఇవ్వడం జరుగుతోంది. దాని ఫలితంగా ప్రమాదానికి గురి అయినవారు కాకినాడకు వెడుతుంటే ట్రీట్‌మెంట్‌లేక మార్గమధ్యంలోనే చనిపోయిన సంఘటనలు జరిగాయి. కాబట్టి మంత్రిగారు ఆ హాస్పిటల్స్ విషయంలో శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సతీష్ పవార్ (నిజామాబాద్):- అధ్యక్షా, గౌరవ మంత్రులు ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను బలపరుస్తూ ముందుగా ట్రాన్స్‌పోర్ట్ విషయంలో మంత్రిగారిని కోరేది ఒకటే. 95 పర్సెంట్ బస్ రూట్స్‌ను నేషనలైజ్ చేశామన్నారు. 96 పర్సెంట్ నేషనలైజ్ చేశామని కేవలం పేపర్‌మీద ఉంది కాని నేషనలైజ్ చేసిన రూట్లలో ఆర్.టి.సి. బస్సులు నడవడం లేదు. ఏమైనా ఉంటే హైదరాబాద్, విజయవాడ వంటి మెయిన్ సిటీలలో ఆర్.టి.సి. బస్సులు చాలా ఉన్నాయి తప్ప గ్రామాలలోకి బస్సులు పోవడం లేదు. చిన్న చిన్న గ్రామాలలోకి, లంబాడీలు, తదితర బలహీనవర్గాలవారు ఉంటున్న గ్రామాలలోకి బస్సులు పోవడం లేదన్న అభిప్రాయం ఉంది. రెండు వేల బస్సుల్ని క్రొత్తగా తీసుకొంటున్నామని చెప్పారు కాని అందులో 1700 పాత బస్సుల్ని రిప్లేస్ చేయడం జరుగుతోంది, అంటే కొత్తగా ప్రవేశపెట్టేవి 300, 400 బస్సులు మాత్రమే. ఈరోజున రాష్ట్రంలో 89 వేల లారీలు ఉన్నాయి. ఈ లారీల ఆపరేటర్సుకు మరియు ట్రాన్స్‌పోర్ట్ ఫీల్డ్‌లో వున్న వారందరికీ ఆనందం కలిగించే విషయం ఒకటి ఉంది, అదేమిటంటే ఆర్.టి.సి. బస్సుల స్పేర్ పార్ట్సును దొంగతనంగా బయటకు తీసుకువచ్చి 10 వేల రూపాయల విలువచేసే వాటిని రూ. 500 లకు, వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారు. అది మార్కెట్లో చాలా ఈజీగా లభ్యమవుతున్నాయి. ఇక ఈనాడు ఆర్.టి.సి.కి, ప్రైవేట్ ఆపరేటర్స్‌కూ మధ్య కాంపిటేషన్ ఉంటేనే బాగుంటుంది, ఆర్.టి.సి. బస్సులు 60 పర్సెంట్ ఉంటే ప్రైవేట్ బస్సులు 40 పర్సెంట్ ఉండాలని మనవిచేస్తున్నాను. ఈనాడు తమిళనాడులోగానీ, కేరళలోగానీ, కర్నాటకలోగానీ, న్యూఢిల్లీలోగాని సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే పర్మిట్‌పై ప్రైవేటు బస్సులను నడిపించడం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా అలాంటి పద్ధతిని ప్రవేశపెడితే బాగుంటుంది. తమిళనాడులో చూసినట్లయితే ఒకే బస్ స్టాండ్‌నుంచి ప్రైవేట్ బస్సులు, ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నాయి. ప్రైవేటు బస్సులు, ఆర్.టి.సి. బస్సులు 40, 60 శాతం రేషియోలో నడుస్తున్నాయి. ఆ విధమైన కాంపిటేషన్ ఉంటే బాగుంటుంది. మన రాష్ట్రంలో గ్రామాలలోని రూట్లను నేషనలైజ్ చేసినా రోడ్లు బాగా లేవని ఆర్.టి.సి.

బస్సులను నడపడం లేదు. కాబట్టి నేను మనవిచేసేది అలాంటి రూట్లను మరొకసారి నోటిఫై చేయించి, ఆర్.టి.సి. బస్సులను వేసి, కొత్త ఏరియాస్‌ను ప్రైవేట్ వారికి ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అట్లాగే సెంట్రల్ గవర్నమెంట్‌నుంచి ఆల్ ఇండియా పర్మిషన్ తీసుకొని హైదరాబాద్–బొంబాయి, హైదరాబాద్–బెంగుళూరు, ఇలా అంతర్‌రాష్ట్ర బస్సుల్ని ప్రైవేట్ ఆపరేటర్స్ నడపడం జరుగుతోంది. ప్రైవేట్ బస్సులు చాలా బాగున్నాయని చాలామంది చెపుతున్నారు. మీరు లక్‌డీకపూల్‌కు వెళ్లి చూస్తే హైకోర్టు జడ్జెస్ కూడా ప్రైవేట్ బస్సుల్లో పోతున్నారు. ప్రైవేట్ బస్సులు ఇక్కడినుంచి ఈరోజు బయలుదేరి రేపు ఉదయం 5.00 గంటలకల్లా బెంగుళూరుకు చేరుకొంటే అదే సమయంలో ఇక్కడినుంచి బయలు

7.00 రా.

దేరిన 10, 11 గంటలకు కానీ అక్కడికి చేరుకోవడం లేదు. ఎందుకంటే దానికి లిమిట్ ఉంది. దానికి అప్రిసియేషన్ దొరుకుతుంది. మెడల్స్ దొరుకుతాయని 60 కి.మీ.కు లాక్‌చేసి బస్‌లు నడిస్తున్నారు. వాళ్లకు వచ్చే డీజిల్ కన్‌జంప్షన్ వల్ల ఇక్కడ ప్రైవేట్ ఆపరేటర్స్ కాంపిటీషన్ ఉండి చాలా పెద్ద ఎత్తున గెలుస్తున్నారు. దానికి మాత్రం మీ దృష్టికి తెస్తున్నాను. ఆల్ ఇండియా పర్మిట్ వాళ్లకు టాక్సెస్ ఎక్కువ ఉన్నా, ఆర్.టి.సి. వారికి టాక్సెస్ తక్కువ ఉన్నా వాళ్లు ఇల్లీగల్‌గా కూడా ఆపరేట్ చేస్తున్నారు. బొంబేలో చూసినట్లయితే బొంబే బస్‌స్టాండ్‌లో ఆర్.టి.సి. వాళ్లను రానివ్వడం లేదు. ఆర్.టి.సి. వారు బయట ఉంటున్నారు. బయట ఉండి కూలీ వారు అన్ని సీట్లు బుక్ చేసుకొని వాళ్లకు అవసరం ఉన్నప్పుడు బస్‌లు వస్తున్నాయి. అందుకని ఆర్ టి.సి.కి నష్టం వస్తున్నది. ఈరోజు మీరు బడ్జెటులో దీనికి రూ. 88 కోట్లు లాస్‌లో ఉందని చెప్పారు. ఆల్ ఇండియా పర్మిట్ హోల్డర్స్‌కి రోజుకు రూ. 1000 లు పెనాల్టీ కూడా వేస్తున్నారు. పెనాల్టీ వేసినా, కాంపిటీషన్ ఉన్నా రేట్లు కూడా అన్నిటికన్నా తక్కువ ఉండి ప్రైవేటు వారు బస్‌లను సక్సెస్‌ఫుల్‌గా నపుడుతున్నారు. హైటెక్ బస్‌లు ప్రవేశపెట్టారు. ఆల్విన్ ఇక్కడ ఫెయిల్యూర్ అయిపోయింది. ఆల్విన్ వారికే ఈ బస్‌లు ఇచ్చినట్లయితే హైటెక్‌లో ఉన్న సీట్లు పార్ట్స్ ఢిల్లీలో ప్రతి చోటా దొరుకుతున్నాయి. అదే బెంగుళూరులో తయారుచేసి ఏదయినా సామాను పోతే దొరకకుండా బస్‌లు ఇక్కడకు రావడం జరుగుతోంది. రాగానే మూడు నెలల్లో బస్‌ల అవతారం మారిపోతోంది. ముఖ్యంగా ప్రతి సంవత్సరం 15 శాతం ట్రాఫిక్ పెరుగుతోంది. ఆ ప్రకారంగా బస్‌లను పెంచకుండా 3, 4 శాతం పెంచుతున్నాము. దానివల్ల ట్రాఫిక్ పెరిగిపోయి లారీలలో, జీపులలో ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. ఏ మండలానికి పోయి చూసినా, ఏ ఊరిలో చూసినా సుమారు 100, 50 మహేంద్రా మహేంద్రా జీపులు నడుస్తున్నాయి. ఆర్.టి.సి.కి బస్‌లు తక్కువ ఉన్నాయి కనుక జీపుల మీద, ట్రాక్టర్ల మీద లారీల మీద తిరిగే పాసెంజర్స్ ఎక్కువ ఉన్నారు. ప్రతి సంవత్సరం 15 శాతం పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటైజేషన్ చేసినా బాగానే ఉంటుంది.

మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ విషయం – సర్కారీ దవాఖానాలంటే పేరుకు దవాఖానా ఉంది కాని అక్కడకు పోతే ట్రేడ్ యూనియన్స్ ఉంటాయి. అక్కడ పనిచేసే వర్కర్స్ ఎవరూ డాక్టర్లకు భయపడరు. డాక్టర్లే భయపడతారు. వర్కర్స్ పని చేయరు.

ఎవరయినా పనిచేస్తే పైసలు ఇస్తేనే బెడ్ ఇస్తారు, పేరు, రిజిస్టర్ చేసుకోవడం జరుగుతుంది. నిజామాబాద్ దవాఖానాలో అసలు డాక్టర్లు లేరు. ఉన్నా ఆ డాక్టర్లు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి. దవాఖానా ఎక్కడయినా కళకళలాడుతోంది అంటే రాడికల్స్ కాల్పులయితే పబ్లిక్ వస్తారు. యాక్సిడెంట్ అయితే రక్తం కోసం వచ్చే వాళ్లు కనిపిస్తారు. ఆ దవాఖానాకు మనుషులెవరూ పోరు. చూసే నాథుడు లేడు. అక్కడ అంబులెన్స్ లేదు. ఏదయినా యాక్సిడెంట్ అయితే ఎక్కడకయినా తీసుకుపోవాలంటే ఆల్విన్ నిస్సాన్ వ్యాన్ తెచ్చి 4 బస్తాల ఇసుక వేసి హైదరాబాద్ తీసుకువస్తే అతడు బ్రతుకుతాడు. లేకపోతే రావడానికి ఛాన్స్‌లేదు. గతంలో అన్నగారు శ్రీ ఎన్.టి. రామారావుగారు ఆంధ్ర ప్రదేశ్‌లో మూడు మెడికల్ కాలేజీలు శాంక్షన్ చేశారు. అందులో తెలంగాణాలో నిజామాబాద్‌లో ఆ కాలంలో 70 ఎకరాలను కూడా ఇవ్వడం జరిగింది. ఆ మెడికల్ కాలేజీ నిజామాబాద్‌కి ఏ స్టేజ్‌లో ఉంది? దీనిని తీసుకురావడానికి ఎంత టైం పడుతుంది? గత ప్రభుత్వం ఏహో ప్రైవేటు వాళ్లకు ఇచ్చేది రాకుండా చేశారు. ఈసారయినా వచ్చేటట్లుగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు:- డెప్యూటీ స్పీకర్ సార్ - ఈ రోజు ఆర్.టి.సి. డిమాండ్‌కు సంబంధించి చిన్న ఓడరేవులకు సంబంధించి, ఆరోగ్య శాఖకు సంబంధించి చంద్రశేఖర్‌గారు, అయ్యన్నపాత్రుడుగారు, శ్రీ మాధవరెడ్డిగారు 1995-96 సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన డిమాండ్లను పూర్తిగా బలపరుస్తున్నాను.

కాని ఈ ముగ్గురు మంత్రులు సమన్వయంగా వెళ్లకపోతే ప్రమాదాలు జరిగి ఆరోగ్య మంత్రిగారికి పని ఉంటుంది. రోడ్లు బాగుంటే ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. రోడ్లు బాగుంటే రవాణా శాఖ బాగుంటుంది. వైద్య ఆరోగ్యశాఖ వారికి మిగులు ఉంటుంది, అని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఆ వివరాలలోకి పోకుండా నా నియోజకవర్గ ~~పరిస్థితుల~~ గురించి మీ దృష్టికి తెస్తున్నాను. అందుకే విముక్తులను టైం అడిగాను.

ముఖ్యంగా ఆరోగ్య విషయానికి వస్తే మా ఏరియాలో చాలా తీర ప్రాంతాలున్నాయి. నా నియోజకవర్గం వద్ద కూడా సముద్రతీరం ఉంది. అక్కడ ఉప్పునీటి వల్ల మంచినీటి సౌకర్యం చాలా పాడైపోవడం వల్ల ఆరోగ్యాలు పాడైపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరయిన వసతులు లేక, డాక్టర్లు లేక, కట్టిన బిల్డింగులు సరయిన పరిస్థితుల్లో లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మా దగ్గరనుంచి ఉత్తరాలు తీసుకుని హైదరాబాదుకు వస్తున్నారు. ఆ ప్రాంతంలో మంచినీరు కలుషితం కావడానికి కారణం రాజమండ్రి గోదావరి పేపర్ మిల్లు ద్వారా వస్తున్న కలుషితం వల్లనే. కోనసీమ ప్రాంతం ఎంతో ఎఫెక్టయ్యి అండర్ గ్రౌండ్ వాటర్ పాడయ్యి మంచినీటికి చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కలుషిత నీటివల్ల రకరకాల వ్యాధులు అక్కడున్న ప్రజలకు రావడంవల్ల కూలీ నాలీ చేసుకునే వారు ఇక్కడకు వచ్చి ఆరోగ్యం బాగుచేసుకోలేని పరిస్థితిలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

అందువల్ల మంత్రిగారిని కోరేది మాకున్న హాస్పిటల్ అమలాపురం హెడ్ క్వార్టర్స్. ఇప్పుడు మా మిత్రులు త్రిమూర్తులుగారు చెప్పినట్లు అక్కడ సరయిన వసతులు లేవు. ఎవరికయినా యాక్సిడెంట్ అయితే కాకినాడకో, రాజమండ్రికో రాస్తున్నాము. అంబులెన్స్ లేదు. యాక్సిడెంట్ అయిన వారిని తీసుకుని కాకినాడకు వెళ్ళే పరిస్థితి లేదు. నాలుగు గంటలు పడుతుంది. అతను బ్రతుకుతాడో చస్తాడో తెలియని ప్రమాద పరిస్థితి ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యి చాలా కేసులు కూడా పోయిన పరిస్థితులున్నాయి. అన్ని వసతులు కలిగిన ఆరోగ్య కేంద్రాన్ని అమలాపురానికి గ్రాంటు ఇప్పించవలసిందిగా మీ ద్వారా ఆరోగ్య శాఖామంత్రిగారిని కోరుతున్నాను.

భీమునిపల్లి, బోడిలో పి.హెచ్.సి. కేంద్రాలున్నాయి. అక్కడకు డాక్టర్లను వేసినా ఎవరూ వెళ్ళని పరిస్థితి ఉంది. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడ ఒక లేడీ డాక్టర్‌ను, ఇతర డాక్టర్లను వేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే తీర ప్రాంత గ్రామాలకు అగ్నికుల క్షత్రియ ప్రాంతాలకు ఒకరోజు, రెండు రోజులు పబ్లిక్ హెల్త్ సెంటర్స్‌నుంచి డాక్టర్లను పంపి స్పెషల్‌గా హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఆర్.టి.సి. చాలా ముఖ్యమైనది మాకు బస్ సౌకర్యం తప్ప వేరే మార్గం కోనసీమ నుంచి లేదు. దీని గురించి ముఖ్యంగా ఆర్.టి.సి. మంత్రిగారిని కోరేది లాంగ్ డిస్టెన్స్ హైదరాబాద్‌కు రావాలంటే అక్కడ ప్రైవేటు బస్‌లు ఎక్కువగా ఉండి చాలా అందమైన బస్‌లను పెట్టి ప్రజలను ఆకర్షింప చేసుకుంటున్నారు. ఆ బస్‌లలో అరటి పళ్ళు, కూల్ డ్రింక్స్ అక్కడున్న ప్రయాణీకులకు ఇచ్చి బస్‌లలో ఎక్కించుకుని తీసుకుపోతున్నారు. మన బస్ స్టాండులలో ఉన్న వారిని పిలుచుకుని పోతుంటే కనీసం అబ్జెక్ట్ చేసే వారు పట్టించు కునే నాథుడు లేడు. దానివల్ల చాలా లాసెస్‌కు గురవుతున్నారు. ఖాళీగా బస్‌లు హైదరాబాదు వస్తున్నాయి. అందువల్ల మంత్రిగారిని మీద్వారా కోరేది పర్మిట్ లేకుండా నడిచే ప్రైవేటు బస్‌లను ఇమీడియట్‌గా కంట్రోల్ చేయాలని హైటెక్ బస్‌లను కోనసీమ ప్రాంతానికి వేయాలని దానిద్వారా దూర ప్రాంతాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రైవేటు బస్‌లకు ఆకర్షితులు కాకుండా ఉపయోగపడే విధంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

అదే రకంగా డిపోల పరిస్థితి చూస్తుంటే తాగడానికి మంచినీళ్ళు లేవు. పేరుకి మాత్రం ఉద్యోగస్థులుంటున్నారు. డబ్బాలో నీళ్ళు ఉన్నాయో, లేదో గ్లాసులు ఉన్నాయో, లేదో చూసే నాథుడు లేడు. శుభ్రత విషయంలో కూడా చాలా అధ్వాన్నంగా ఉండడం వల్ల డిపోలలో ప్రైవేటీకరణ చేసినా వారు త్వరలో చాలా అందంగా తయారుచేసే పరిస్థితు లుంటాయి. అలా చేసినవి మేము పేపర్లలో చూశాము. అలాగే మారుమూల ప్రాంతాలలో ఉన్న డిపోలు ప్రైవేటీకరణ చేసి నీట్‌గా చేసే పరిస్థితులు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పాత బస్‌లను పెట్టి ఎక్స్‌ప్రెస్‌లని ఈ డబ్బు ప్రజల దగ్గరనుంచే వసూలు చేస్తున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్సునుంచి కాకినాడ, రాజమండ్రి వెళ్ళాలంటే ఎంత అత్యవసరమయినా

కూడా మాకు ఉన్నది రోడ్డు మార్గమే. చిన్న ఎర్ర బస్సు ఒకటి పెట్టి అదే ఎక్స్‌ప్రెస్ అని జనాన్ని ఎక్కించి ఎక్స్‌ప్రెస్ బస్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. అక్కడ ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూర్చోవడానికి అవకాశం లేని పాత బస్‌లను వేసి ఎక్స్‌ప్రెస్ ఛార్జీలు వసూలుచేయడం చాలా దారుణమని మంత్రిగారు గమనించాలి. ఎప్పటినుంచో బస్‌లు కాలిపోయినవి ఉన్నాయి. విద్యార్థులకు కోపం వచ్చినా ఏమి వచ్చినా ఆ ప్రతాపం బస్‌ల మీద చూపించడంవల్ల మా డిపోకి ఎక్కువ నష్టం జరిగింది. అందువల్ల అక్కడ కొత్త బస్‌లను ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

షెల్టర్స్ కట్టుకోవడానికి చాలా చోట్లనుంచి అప్లికేషన్స్ వస్తున్నాయి. వారి స్వంత డబ్బులతో కడతామంటున్నారు. స్థలాలు ఇస్తామంటున్నారు. దానికి వారి ఆమోదం కావలసిన పరిస్థితి ఉంది. స్థలాలు ఇచ్చిన చోట మీరు కొంత డబ్బు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. కోనసీమ ప్రాంతంలో వీటికి త్వరగా ఆమోదం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

రోడ్లు-భవనాల శాఖకు వస్తే మా కోనసీమ ప్రాంతానికి రోడ్లు వేసే పరిస్థితి వేరు. ఇతర ప్రాంతాలకు రోడ్లు వేసే పరిస్థితి వేరు. మా దగ్గర లూజ్ సాయిల్ రోడ్డు వేసినా సంవత్సరానికి మరలా మరమత్తులు వచ్చే పరిస్థితులున్నాయి. మాకు వెడల్పాటి రోడ్లు కూడా ఉండవు. ఎందుకంటే మా దగ్గర ఖరీదయిన భూములుండడంవల్ల వైడెన్ చేయలేని పరిస్థితులలోను ఆర్. అండ్ బి. ఎదుర్కుంటున్నది. అక్కడ మాకు గ్రాంట్స్ ఏ రకంగా ఇచ్చినా కూడా కంట్రాక్టర్లు చేయలేని పరిస్థితి వల్ల రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉండడం వల్ల ఈ బస్‌లు వెళ్లే పరిస్థితి లేకుండా కొన్ని రూట్లలో బస్‌లు ఆపుచేసే పరిస్థితి కూడా ఉంది. అలా కాకుండా మా కోనసీమ ప్రాంతానికి కేటాయింపులు ఎక్కువ చేసి రోడ్లు వైడెన్ చేయాలని బలంగా వేయాలని కోరుతున్నాను.

అక్కడ రేవు ప్రాంతాలున్నాయి. రేవు పాటల వల్ల అటూ ఇటూ దాటడానికి బోట్లు ఉపయోగిస్తున్నారు. అక్కడ సరయిన సౌకర్యాలు లేక ప్రజలు అటూ ఇటూ వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏదయినా పాటదరుడికి ఇచ్చినట్లయితే సరయిన నిబంధనలు పెట్టి సరయిన పద్ధతిలో రేవు పాటలు పెట్టాలి. ప్రతి సంవత్సరం రేవు పాటలు పెడుతుంటే అక్కడ ఒక సంవత్సరమే కదా సౌకర్యాలు చూడకుండా వెళ్లిపోదాము అనే ఉద్దేశ్యంతో ఉంటున్నారు. అలా కాకుండా 3, 5 సంవత్సరాలకు ఒకసారి రేవు పాటలు పెడితే దాని ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చి అక్కడి ప్రజలకు సౌకర్యం కలుగచేయడానికి కంట్రాక్టర్‌కు అవకాశం ఉంటుంది ఆ రకంగా చేయాలని కోరుతున్నాను.

7.10 రా. అదే రకంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న బ్రిడ్జిల గురించి చెబుతాను. ఎదురులంక-యానాం బ్రిడ్జి, కోటిపల్లి-ముక్తేశ్వరం, పాశర్లపూడి-బోడసకుర్రు రేవుల మధ్యన బ్రిడ్జిల గురించి మంత్రిగారిని అడుగుతున్నాను. వాటి గురించి ఈ బడ్జెట్‌లో కనీసం తలంపు తీసుకురాలేదు. వీటి గురించి ప్రైవేటు వ్యక్తులనుంచి టెండర్లు పిలిచారని

చెప్పడం జరిగింది. అక్కడి ప్రజలు అయోమయంలో ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు శంకుస్థాపన చేస్తున్నారని అక్కడ ఎంతో హడావుడి చేశారు. ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదు. ఈ డిమాండ్లలో కూడా ప్రస్తావన లేదు. దీనిమీద కూడా ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, 5 నిముషాలు ఇవ్వండి. మెడికల్ అండ్ హెల్త్ గురించి మాట్లాడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఆల్‌రెడీ మాట్లాడారు. క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ కె. బొజ్జ (భద్రాచలం):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాధవరెడ్డిగారు అన్న దానికి సమాధానం చెప్పాలి. దయచేసి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్‌కు అవకాశం ఇస్తాను. లేకపోతే బొజ్జగారు మాట్లాడిన తరువాత అవకాశం ఇస్తాను.

శ్రీ పి. చంద్రశేఖర్:- బాల్‌రెడ్డిగారు ఆల్‌రెడీ మాట్లాడారు. మళ్లీ సపరేట్‌గా ఏమిటి? క్లారిఫికేషన్‌లో అడగమనండి. ఇప్పటికే 3 గంటలయింది.

శ్రీ కె. బొజ్జ:- అధ్యక్షా, మేము ఎప్పుడు లేచినా ఎదురుపోటీ రాకుండా ఉండరు వీరు. మన రాష్ట్రానికి ఆర్.టి.సి. చాలా ఆదాయం అనుకుంటున్నాము. బస్‌లకు మెటీరియల్ కొనేటప్పుడు డూప్లికేట్ కొంటున్నారు. అందువల్ల బస్‌లు రన్ కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నది. మిత్రులు ఇప్పుడే మాట్లాడారు. డీజెల్‌లో కిరసనాయిలు కలుపుతున్నారు. నట్లు తుప్పు పట్టి ఊడిపోతున్నాయి. రోడ్లు బాగాలేవు. స్పీడ్‌గా తోలాలంటే కుదరదు. డిపోకి టైంకు చేరకపోతే డ్రైవర్ల మీద నింద వేస్తారు. తక్కువ టైంలో వచ్చినా నింద వేస్తారు. బస్ స్పీడ్‌గా తోలితే నట్లు ఊడిపోతాయి. ఆ విధంగా ఆర్.టి.సి.కి అనేక రకాలుగా నష్టం వస్తున్నది. మెటీరియల్ కొనేటప్పుడు అనేక రకాలుగా కుంభకోణాలు జరుగుతున్నాయి. ఆర్.టి.సి. వారిని కూర్చోబెట్టి మాట్లాడిన సందర్భంలో సామానులు కొనడానికి కాంట్రాక్టర్లకు ఇస్తున్నాము. వారు డూప్లికేటు సామానులు కొని ఎక్కువ ఖరీదు తీసుకోవడం స్పష్టంగా తెలిసింది. రోడ్షు బాగు చేయడానికి దాదాపు రూ. 500 కోట్ల మెటీరియల్ కావలసి ఉంటుంది. రూ. 120 కోట్లు మాత్రమే ఇస్తున్నాము. రోడ్లు పూర్తిగా రిపేర్ కావడం లేదని స్పష్టంగా రిపోర్టులో తేలింది. రోడ్లు బాగుంటే ఆరోగ్యం బాగుండాలి.

హాస్పిటల్స్ గురించి రెండు విషయాలు చెబుతాను. నా నియోజకవర్గంలో మొత్తం 8 మండలాలున్నాయి. 8 మండలాల్లో మొత్తం సివిల్ సెంటర్స్ ఉన్నాయి అక్కడ డాక్టర్లు లేరు. బోర్డు మాత్రం ఉంది. అంతేకాని ఒక్క డాక్టరు లేరు. రియాపురం మండలం రేగపల్లిలో సివిల్ హాస్పిటల్ ఉంది. స్టాఫ్‌కు సంవత్సరానికి జీతభత్యాల క్రింద రూ. 3.00 లక్షలు ఇస్తున్నారు. ఆ హాస్పిటల్ ఖర్చులకు మూడు వేలిస్తున్నారు. అంటే నెలకు రూ. 300 లు. ఒక పేషెంటుకు కడుపు నొప్పి వచ్చిందంటేనే రూ. 300 ల బిళ్ళు రాస్తారు. అక్కడ 20 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. నెలకు రూ. 300 లు ట్రీట్ మెంట్ ఖర్చులకు ఇస్తుంటే అక్కడి ప్రజలు ఏ పద్ధతిలో ఆరోగ్యంగా ఉంటారు? మీరే తెలుసుకోవాలి. అక్కడ ఏ.ఎస్.ఎమ్. ఊర్మిళమ్మ ఉంది. 25 సంవత్సరాలుగా అక్కడే పని చేస్తున్నది. ఒక కాంగ్రెస్ నాయకుడు ఆమెను ఉంచుకున్నాడు. అక్కడ పెద్ద భార్యలాగా పరిపాలన చేస్తున్నది. ఒక డాక్టర్‌ని కూడా చంపింది. ఆమె చరిత్ర చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం లేదు. సబ్జెక్టుకు రండి.

శ్రీ కె. బొజ్జి:- ఆమెను ట్రంకి రాలేదంటే నాయకులను పిలిపించి రోడ్డుమీద డాక్టరును అభాసుపాలు చేస్తే అతను పురుగుమందు తాగి చచ్చిపోయాడు. ఆ ఎ.ఎన్.ఎమ్. మంచిది కాదు. ఆమె గురించి చాలామంది చెప్పినా కాని అక్కడనుంచి ఆమెను ట్రాన్స్‌ఫర్ చేయడం లేదు. ఆమెను ట్రాన్స్‌ఫర్ చేస్తే హాస్పిటల్ బాగుపడుతుంది. ట్రాన్స్‌ఫర్ చేయకపోతే రోగులను కాపాడలేరు. ఆ హాస్పిటల్‌కు గవర్నమెంటు ఇచ్చే గ్రాంటును పెంచాలి. ఇప్పుడు ఇచ్చేది సరిపోదు. ఎన్ని రూపాయలిస్తే జనాన్ని అంత చక్కగా కాపాడడానికి, హాస్పిటల్‌ను బాగుచేయడానికి ఉంటుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆరోగ్యమంత్రిగారి డిమాండ్ల మీద మాట్లాడు తున్నాను. ఆరోగ్యమే మహాభాగ్యం. అనారోగ్యమే మహా నరకం. పాపం మాధవరెడ్డిగారు ఆయన డిమాండ్ల మీద మాట్లాడమని కోరారు. మానవ సేవయే మాధవ సేవ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- బద్దం బాల్‌రెడ్డిగారు ఎప్పుడూ హైదరాబాదు పట్టణంలో మెడికల్ అండ్ హెల్త్ మీద మాట్లాడేవారు. ఈసారి మాట్లాడకుండా ట్రాన్స్‌పోర్టు మీద ఆర్. అండ్ బి. మీద మాట్లాడడం జరిగింది. అందుకని జ్ఞాపకం చేశారు. నేను వారు మాట్లాడకపోతే హైదరాబాదు, సికిందరాబాదు హాస్పిటల్స్ బాగున్నాయనుకున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మానవసేవయే మాధవ సేవ కాబట్టి మాధవరెడ్డిగారు ప్రజలను ఆరోగ్యవంతులుగా కాపాడాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో ఎయిడ్స్ ప్రబలి పోతున్నది. కొంతమంది రోగులను విజయవాడ, విశాఖపట్టణం, హైదరాబాదు పట్టణాలలో గుర్తించడం జరిగింది. ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా ఎయిడ్స్ రోగాన్ని అరికట్టడానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రూ. 350 కోట్లు ఇస్తామన్నారు. పరిశోధనా శాలలను

ప్రవేశపెట్టి ఎయిడ్స్ రాకుండా కాపాడాలని కోరుతున్నాను అదేరకంగా నకిలీ మందుల విషయంలో గతంలో హౌస్ కమిటీ వేశారు. విద్యాసాగరరావుగారు నేను అప్పుడు మీరు మాతో ఉన్నారు. హౌస్ కమిటీతో వెళ్ళడం జరిగింది ఆ హౌస్ కమిటీ ఇచ్చిన సూచనలు ప్రభుత్వంలో ఉన్న అధికారులు ఏమి చేస్తున్నారు? బుట్టదాఖలా చేసినట్లుగా ఉంది హౌసు కమిటీ ఇచ్చిన సూచనలపై శ్రద్ధ తీసుకోకుండా బుట్టదాఖలా చేయడం జరిగింది మీరు తప్పకుండా శ్రద్ధ తీసుకుని హౌస్ కమిటీ ఇచ్చిన సూచనలను అమలు చేయడానికి చర్యలు తీసుకోండి. నకిలీ మందుకు రాకుండా చూడాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆహారపదార్థాల కల్తీ నిరోధక చట్టం 20 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టింది. వాళ్ళే స్వయంగా ఒప్పుకుంటున్నారు. 1981 నుంచి మేము బాగా అమలు చేయలేకపోతున్నామన్నారు. ఈ రోజు వరకూ కూడా అమలు చేయడం లేదు ప్రతి వస్తువు కల్తీతో ఉంది. దీని వల్ల బీద ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. చనిపోయే పరిస్థితి కూడా ఏర్పడుతోంది. కాబట్టి ఈ యొక్క నిరోధక చట్టం క్రింద పని చేసేవారి సంఖ్య పెంచాలి. తక్కువ మంది ఉన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు కేవలం 48 మంది ఉన్నారు. గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు 22 మంది ఉన్నారు. ఈ సిబ్బందిని పెంచాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ కల్తీ ఆహారం నిరోధించడంలో మనం ముందు వుండాలి.
7.20 రా. ఆయుర్వేదిక్ విషయానికి వచ్చినప్పుడు మన భారతీయ హోమియోపతి శాఖలో ఈ క్రింది విభాగాలు వున్నాయని మనం గొప్పగా చెప్పుకుంటున్నాము. మన జాతీయత సంస్కృతిని మనం ఈనాడు పెంపొందించుకోవాలంటే ప్రజలను ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దాలంటే ఇవాళ ఈ వ్యవస్థ చాలా అవసరం. ఆయుర్వేదం, యూనాని, హోమియోపతి, అదేరకంగా ప్రకృతి వైద్యశాలలు, యోగా అవసరం. ఈ రకంగా చెప్పడానికే కాదు, ప్రతి జిల్లాలో ఈనాడు ఇవి వుండవలసిన అవసరం వున్నది. ఈ యూనిట్స్ లేనందువల్ల మనం చాలా అనారోగ్యాలకు గురి అవుతున్నాము. అందుచేత ఆయుర్వేద హాస్పటల్, యూనాని హాస్పటల్స్, హోమియోపతి హాస్పటల్స్, యోగ మరియు ప్రకృతి శాలలను కూడా పెంచు కోవాలి. ముఖ్యంగా ఆయుర్వేద ఆసుపత్రి ~~నిజాంప్రభుత్వం నుంచి~~ చార్మినార్‌లో వున్న దానిని షిఫ్ట్ చేస్తాము అంటున్నారు. ఎర్రగడ్డలో టీచింగ్ సెంటర్ వున్న చోట 180 పడకలు కలిగిన ఆయుర్వేద హాస్పటల్‌ను క్రొత్తగా పెట్టాలని కోరుతున్నాను. అక్కడ కేవలం వంద పడకలే వున్నాయి. క్రొత్తగా హాస్పటల్స్ పెడతామని ఉదయం జవాబులో చెప్పారు. ఛెస్ట్ హాస్పటల్, జనరల్ హాస్పటల్ పెడతాము అన్న వ్యక్తులు టీచింగ్ హాస్పటల్ లేదా ఆయుర్వేద హాస్పటల్ పెట్టడం తప్పా? ఈ ద్వంద్వ వైఖరి ఎందుకని అడుగుతున్నాను. కేవలం ఒక వర్గాన్ని సంతృప్తిపరచడానికి ఈ రకంగా చేయడం మంచిది కాదు. పాత పట్టణంలో వున్న హిందువులను, ముస్లింలను సమైక్యంగా వుంచడానికి జాతీయ భావాలను పెంపొందించుకోవాలి. అందుగురించి ఆయుర్వేద హాస్పటల్‌ను షిఫ్ట్ చేయవద్దు. ఇక్కడ ఇంకా ఆయుర్వేద హాస్పటల్స్‌కు డిమాండ్ వున్నది కాబట్టి క్రొత్తగా హాస్పటల్స్ పెట్టండి. 5 హాస్పటల్స్ పెట్టాలనే ఆలోచన వున్నది. వాటిని ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి. ఈనాడు హాస్పటల్స్‌లో మార్చురీస్ గతి ఏమిటో మనకు తెలుసు. ఎన్నో రోజుల నుంచి శవాలు పడి వున్నప్పటికీ కూడా అక్కడ ఏర్ కండిషన్ పని చేయక కోల్డ్ స్టోరేజ్ లేక శవాలు కుళ్ళిపోయి రోగాలు వచ్చే ప్రమాదం వున్నది. ముఖ్యంగా

ఉస్మానియా హాస్పటల్‌లో కానీ, గాంధీ హాస్పటల్‌లో కానీ ఈ మార్చురీస్‌ను మెరుగుపరచ వలసిన అవసరం వున్నది. దానికి కోల్డ్ స్టోరేజ్‌ని పెంచుకోవడం చాలా అవసరంగా వున్నది కాబట్టి త్వరలో పెంచాలని కోరుతున్నాను.

గోల్కొండ హాస్పటల్ ఒకప్పుడు మిలిటరీ హాస్పటల్. గోల్కొండ హాస్పటల్‌కు ఒక చరిత్ర వున్నది. 400 సంవత్సరాల చరిత్ర కలిగిన గోల్కొండ హాస్పటల్ నా నియోజక వర్గంలో వున్నది. అక్కడ ఆల్‌రెడీ వంద పడకలు వున్నాయి కాబట్టి దానిని 150 పడకల వరకు పెంచడానికి ప్రయత్నం చేయాలి. ఇవాళ 662 మురికివాడలకు ప్రపంచ హెల్త్ ఆర్గనైజేషన్ నుంచి డబ్బు యివ్వడానికి ముందుకు వస్తున్నారు. 662 మురికివాడలలో 200 మురికివాడలను ఇవాళ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ క్రింద తీసుకోవడం జరుగుతున్నది. వారు రూ. 35 కోట్లు ఇస్తామని చెబుతున్నారు. ఈనాడు వరల్డ్ హెల్త్ ఆర్గనైజెషన్ క్రింద వచ్చే డబ్బుతో మురికి వాడలలో పేద ప్రజానీకానికి ప్రైమరీ హెల్త్ సెంటర్సే గాకుండా 30 పడకల ఆసుపత్రిని పెంచడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఇక ఫ్యామిలీ ప్లానింగ్ విషయానికి వస్తే ప్రతి మండల్ సెంటర్స్‌లోనే గాకుండా కొన్ని పెద్ద గ్రామాలలో కూడా ఈ సెంటర్స్ అవసరం ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకుంటే డబ్బులు ఇస్తామని అనడం వలన 20 కిలో మీటర్లు, 50 కిలో మీటర్లు నడిచిపోతున్నారు. ఆపరేషన్ చేయించుకుంటే డబ్బులు ఇస్తామనే పద్ధతి మంచిది కాదు. ఫ్యామిలీ ప్లానింగ్ సెంటర్స్ గ్రామ స్థాయిలో పెంచాలి. కానీ ఈ ఫ్యామిలీ ప్లానింగ్‌ను అరి కట్టడానికి ముందుకు రావాలి.

ధూల్‌పేటలో లెప్రసీ ల్యాబ్ వున్నది. లెప్రసీ సెంటర్ క్రింద కూకట్‌పల్లిలో కూడా ఒకటి వున్నది. అక్కడ స్వచ్ఛమైన గాలి, విశాలమైన ప్రదేశం, లెప్రసీ బాధితులను అక్కడ కాపాడుకొంటున్నాము. ధూల్‌పేట మొదలే మురికి కొంప కావడం చేత అక్కడ వున్న లెప్రసీ బాధితులు అనారోగ్యానికి గురి అవుతున్నారు కాబట్టి ఈ లెప్రసీ ల్యాబ్‌ను కూకట్‌పల్లికి మార్చితే బాగుంటుంది. అందుచేత అక్కడ 30 పడకల ఆసుపత్రి పెట్టాలి. ఇప్పటికి అక్కడ ప్రైమరీ హెల్త్ సెంటర్ కొనసాగుతున్నది.

ఇవాళ హాస్పటల్స్ పరిస్థితి ఎలా వున్నదంటే అక్కడ కరెంట్ లేదు, నీరు లేదు. పరిశుభ్రత లేదు. మందులు లేవు. ఎన్నో రకాలుగా హాస్పటల్స్ దివాళా తీసే పరిస్థితి వున్నది. ఈనాడు చాలా మంది డాక్టర్స్‌కు ఉద్యోగాలు లేక విదేశాలకు వెళ్ళి ఉద్యోగం చేసి డబ్బు సంపాదిస్తున్నారు. ఖాళీ పోస్టులను నింపడం లేదు. మరి ఆ డాక్టర్స్‌ను ఏమి చేయదలచుకున్నారు? ఇవాళ ఉస్మానియా హాస్పటల్, గాంధీ హాస్పటల్, ఫివర్ హాస్పటల్స్‌లో వాటర్ లేదు. దీని విషయంలో శ్రద్ధ తీసుకుని మంత్రిగారు బోర్స్ వేయించాలని కోరు కుంటూ నాకు ఇచ్చిన సమయానికి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, ఆర్.టి.సి. విషయంలో దానిని ప్రైవేటైజేషన్ చేసే ఆలోచన ఏదయినా వుంటే అది చాలా ప్రమాదకరం. ఎందుకంటే అది ఒక ప్రైవేట్ ఆర్గనైజేషన్. దీనిలో ఏదయినా లోపాలు ఉంటే సరిచేయండి. దానిని ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేయించండి. ఈ రోజు ఆర్.టి.సి. వాళ్ళు గ్రామీణ సర్వీసులను క్రమంగా రద్దు చేసుకుంటూ పోతున్నారు. బహుశ అలాంటి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రభుత్వం ఇచ్చిందేమో మాకు తెలియదు కానీ ఆ విషయం ఏమయినా వుంటే మంత్రిగారు చెబితే బాగుంటుంది. ఆర్.టి.సి.లో జోనల్ సిస్టంను ప్రవేశపెట్టారు. అది కేవలం అధికారులు పదవులు పంపకం చేసుకోడానికి, వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా కేళీ విలాసాలలో తేలియాడడానికి మాత్రమే ఈ జోనల్ సిస్టం చేసుకున్నారు. దీని వలన ఆర్.టి.సి.కి అనవసర వృధా భారం. జోనల్ సిస్టం వలన భారం పెంచే బదులు, ప్రయాణీకులకు ప్రయోజనం కలిగే పద్ధతిలో ఏదయినా సంస్కరిస్తే మంచిది.

ఈ మధ్య కర్నూల్ రూట్‌లో వన్ మ్యాన్ సర్వీస్‌ను ప్రవేశపెడుతున్నారు. దీని వలన ఎంతో మంది సఫర్ అవుతున్నారు. ప్రయాణీకులు సరకులు తీసుకుని పోతూ వుంటారు. టికెట్ కంప్యూటర్స్ దగ్గరనే తీసుకోవాలి అంటారు. అలాంటప్పుడు ఈ సరకు ఎక్కడ పెట్టుకోవలయునో అర్థం కాదు. ప్రయాణీకుడు ఒక్కడే వుంటే సరకులు తీసుకుంటారా, టికెట్టు తీసుకుంటారా? కండక్టర్ వుండడు కాబట్టి టికెట్ తీసుకుని బస్సు ఎక్కలేని పరిస్థితిలో వుంటున్నారు. అందుచేత రోడ్డు మీద నిలబడి లారీలకు, మెటడోర్ వ్యాన్‌లకు కాళ్ళు, వేళ్ళు పడి ఎక్కవలసిన పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎందుకు కల్పిస్తున్నారు. కావాలని ఆర్.టి.సి.ని బదనాం చేయడం కోసం ఉద్దేశ్యపూర్వకంగా కుట్రతో చేస్తున్నట్లు కనపడుతున్నది. ఇది మంచిది కాదు. ఈ వన్ మ్యాన్ స్థానే కండక్టర్ సర్వీస్‌ను ప్రవేశ పెట్టండి. 10, 15 మంది ప్రయాణీకులు బస్సులో నిలబడి వెళ్ళే అవకాశం వుంటుంది. కెపాసిటీ మాత్రం తీసుకుపోతాము అనే పద్ధతిలో అయితే ఆర్.టి.సి.కి నష్టం వస్తుంది.

ఇక ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్‌లో అవినీతి అనేది ఇన్‌స్టిట్యూషనలైజ్ అయిపోయింది. ఆర్.టి.ఎ.లో ఏ పని కావాలన్నా డైరెక్ట్‌గా పోతే పని కాదు. ఏజెంట్స్ ద్వారా పోతే పని అవుతుంది. ఇలాంటి ఏజెన్సీ సిస్టాన్ని ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు? అలాగే వెహికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇచ్చేప్పుడు వెహికల్ ఏ కండిషన్‌లో వున్నదనేది కూడా చూడకుండా డబ్బులు తీసుకొని సర్టిఫికేట్ యివ్వడంతో నంబర్ ఆఫ్ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఇలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేప్పుడు ఆ ఎఫ్.సి. సెక్షన్ వాళ్ళు జాగ్రత్తగా చూడాలనే ఆదేశాలు ప్రభుత్వం యివ్వవలసిన అవసరం వున్నది. పెరుగుతున్న ట్రాఫిక్‌కు సంబంధించి పోలీసు డిపార్ట్‌మెంట్‌కు, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌కు మధ్య కోఆర్డినేషన్ లేకపోవడం వలన

7.30 రా. చాలా ఇబ్బందికరంగా వున్నది. రోడ్ల వెంట వెహికిల్ ఇన్‌స్పెక్టర్సు ద్వారా కలక్షన్ చేసే పద్ధతి గురించి నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మీరు ప్రభుత్వ కారులో కాకుండా మామూలుగా అనధికార పర్యటన చేయండి నేషనల్ హైవేస్‌లో ఎక్కడ చూసిన కనిపిస్తుంటారు ఎక్కువ డబ్బు వసూలు చేయడం జరుగుతున్నది. ప్రభుత్వం అవినీతిని నిర్మూలిస్తామని, పరిశుద్ధమైన ప్రభుత్వాన్ని యిస్తామని చెప్పారు బహుశ: యిప్పుడు అయినా చర్యలు తీసుకుని ఏర్పాటు చేయాలి. లైసెన్సులు యివ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఇక్కడ లైసెన్సులు కాకుండా యితర రాష్ట్రాలలో నుంచి తప్పుడు పద్ధతిలో లైసెన్సులు తీసుకువస్తున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేస్తారా? దానికి సంబంధించి ఆలోచిస్తారా? ట్రాఫిక్ ఎక్కువ కావడం వల్ల యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. నేషనల్ హైవేస్‌లో తెల్లవారుజామున యాక్సిడెంట్సు ఎక్కువ జరుగుతున్నాయి యాక్సిడెంట్సు జరగడానికి కేవలం డ్రైవర్సు కారణం కాదు. రోడ్సు ఎట్లా ఉన్నాయి? ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు యిచ్చిన లెక్కల్లో 1991 నుంచి 1994 వరకు 1491 జరిగాయి. 30 శాతం పెరిగాయి. ఎప్పుడు అయితే ట్రాఫిక్ పెరుగుతుందో అప్పుడు రోడ్సు పెరగడం లేదు. విపరీతంగా వాహనాలు పెరుగుతున్నాయి. రద్దీ పెరుగుతూ వున్నది. డ్రైవర్సు వరుసగా వారం రోజులు పనిచేసే పరిస్థితి వున్నది. మార్కెట్‌కు వేగంగా పోవలసిన పరిస్థితి వున్నది. దాని వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. దీనికి ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేసి యాక్సిడెంట్లను నివారించడానికి కృషి చేయాలి. దానిని ఆలోచించండి. తెల్లవారుజామున ఎక్కువ ట్రాఫిక్ వుంటుంది. దానిని కంట్రోలు చేసే విధంగా 2 – 3 గంటలు రెస్టు యిస్తే యాక్సిడెంట్సు పర్సెంటు తగ్గుతుంది. నేషనల్ హైవేస్ మీద ఎక్కడ అయినా పార్కింగు ప్లేసు ఏర్పాటు చేసి వారికి భద్రత కల్పిస్తే కొంత యాక్సిడెంట్సు రేటు తగ్గుతుంది. రోడ్సు డిపార్టుమెంటుకు సంబంధించిన అవినీతి గురించి

యాక్సిడెంట్సు రేటు తగ్గుతుంది. రోడ్సు డిపార్టుమెంటుకు సంబంధించిన అవినీతి గురించి

ఇంతకుముందు వెంగయ్యగారు చెప్పారు. పర్సెంటేజీలు పై నుంచి క్రిందిదాకా వస్తున్నాయి, అందరికి తెలిసినదే. మంత్రిగారికి కూడా తెలుసు. ఎట్లా కంట్రోలు చేస్తారు? ఎప్పుడు అయితే పర్సెంటేజ్ వ్యవహారం ఇంజనీర్లలో వుందో దానిని కంట్రోలు చేయకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. రోడ్లు అన్నీ అవినీతిమయం అవుతాయి. బ్రిడ్జెస్ మీద టోల్ గేటు వసూలు చేస్తున్నారు. ఎంత వసూలు అవుతున్నది? ఈ వచ్చిన టోల్‌గేటుతో ఇంకో బ్రిడ్జిని కట్టవచ్చు. అనంతపూర్‌లో పెన్నా నది మీద ఎప్పుడో బ్రిడ్జి వేశారు. దానిపై ఇప్పటికి కూడా వసూలు చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి వసూలు చేస్తున్నారు. యీ రకంగా భారం పెంచడంతోపాటు ప్రైవేటు కాంట్రాక్టర్ల కోసం తప్ప ఇంకొకటి కాదు. రాయలసీమలో ముఠా తగాదాల గురించి హోం మినిస్టరుగారు చెప్పారు. ముఠానాయకులే టెండర్లు వేసుకుంటూ టోల్‌గేటు పాడి తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి టోల్ గేటు మీద సిస్టమ్ ఏమిటి? దయచేసి మంత్రిగారు ఆలోచించాలి. ఎంతకాలం వసూలు చేస్తారు? హాస్పిటల్స్ గురించి చెప్పాలి. ఈ రోజు న్యూ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో ఒక పాంప్లెట్ మొత్తం ఎంఎల్ఏస్‌కు పంచారు మంత్రిగారి దృష్టికి తేవడం నా బాధ్యత. యిది మంత్రిగారిని ఉద్దేశిస్తూ డైరెక్టరేటులో జరిగిన అవినీతి గురించి, ఎన్నో లక్షలు ఏ రకంగా వసూలు చేస్తున్నారో యీ పాంప్లెట్‌లో వున్నది. నాసిరకం

మందులను కొంటున్నారు. పరువు ప్రతిష్ఠ అంతా బజారుపాలు అవుతోంది. ఆర్థిక పరిస్థితికి సంబంధించి, యీ డిపార్టుమెంటుకు సంబంధించి మంత్రిగారు జాగ్రత్త తీసుకోవాలి. మంత్రిగారి గురించి కూడా ప్రస్తావించారు. మంత్రిగారు యిప్పుడు అయినా జాగ్రత్త పడకపోతే అదే నిజం అనుకోవాలి. నాసిరకం మందుల విషయంలో చాలా పెద్ద ఎత్తున కుంభకోణం జరుగుతున్నది. కోటానుకోట్ల, రూపాయలు గోల్‌మాల్ అవుతున్నాయి. ప్రభుత్వ డబ్బును కొల్లగొట్టే పరిస్థితి వున్నది. రాయలసీమలో మహబూబునగర్, కర్నూలు ఈ రెండు జిల్లాలకు అందుబాటులో వుండే హాస్పిటల్ కర్నూలులో ఉంది. దాని డెవలప్‌మెంట్ గురించి మంత్రిగారు ఏమి చేస్తారు? ఎట్లాగూ సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ తిరుపతిలో వుంది, వెంకటేశ్వరస్వామి ఉన్నాడు కాబట్టి. పుట్టపర్తి సాయిబాబా వున్నాడు కాబట్టి పుట్టపర్తిలో ఒకటి పెట్టారు. కర్నూలు హాస్పిటల్ రాయలసీమలో మహబూబ్‌నగర్‌కు, కర్నూలుకు రెండింటికి సంబంధించినది కాబట్టి దానిని సూపర్ స్పెషాలిటీగా డెవలప్ చేయడానికి నిధులు కేటాయించాలి. డెంటల్ కాలేజీ కర్నూలులో ఏర్పాటు చేయాలని చాలా కాలంగా డిమాండు వున్నది. అట్లాంటి ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా? చివరకు ఒక విషయం - రాయలసీమలో ఒక యునాని కాలేజి ఉన్నది. యివి రాష్ట్రంలో రెండే వున్నాయి. ఒకటి హైదరాబాదులో, రెండవది కర్నూలులో. కర్నూలు కాలేజీ అవసరం లేదనే పేరుతో గ్రాంటును ఆపాలని ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి యునాని కాలేజీని కాపాడాలని ఆరోగ్య శాఖా మంత్రిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

రోడ్లు మరియు ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు) :- ప్రజా పనులు, చిన్న ఓడరేవుల అభివృద్ధి, రోడ్లు, వంతెనలు మొదలగు డిమాండ్ల పై అనేక శాసనసభ్యులు మాట్లాడుతూ అనేక సూచనలు యివ్వడం జరిగింది. వారిలో శ్రీ కె. బిక్షం, రంగారెడ్డి, గాదెబాబూరావు, వెంగయ్య, త్రిమూర్తి, బొజ్జి, బుచ్చి మహేశ్వరరావు, బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ అనేక సూచనలు యిచ్చారు. వారికి తమ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారు యిచ్చిన సూచనలను తప్పనిసరి పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను. యీ పద్దులో రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ భవనాల నిర్మాణం కోసం 1995-96 లో ప్లానులో 15.35 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. నాన్ ప్లానులో 70.25 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. 1995-96లో యీ ప్లానులో చేసే కార్యక్రమాలకుగాను యిక్కడ జుడిషియల్ బిల్డింగ్సు అంటే రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్‌కు రూ. 17.5 కోట్లు కేటాయించడం జరిగింది. హైదరాబాదులో ఆఫీసెస్ ఎకామిడేషన్ కోసం, సెక్రటేరియట్‌లో ఎ.టి.ఇ. బ్లాకుల నిర్మాణంకోసం రెవిన్యూ ఆఫీసెస్ కోసం 30 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. రూ. 30 కోట్లతో అంచనాలు తయారు చేయబడ్డాయి. త్వరలోనే యీ కార్యక్రమం కూడా ప్రారంభించడం జరుగుతుంది. నాన్ ప్లానులో భవనాల కోసం, రిపేర్లకోసం రూ. 19.4 కోట్లు, అలాగే మైనరు రిపేర్లకొరకు 4 కోట్ల రూపాయలు యీ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. యీ విధంగా భవనాల పద్దులో కేటాయించడం జరిగింది. అలాగే, చిన్నతరహా ఓడరేవుల అభివృద్ధికోసం

1995-96 యీ విధంగా వున్నాయి. రాష్ట్ర నియంత్రణలో వున్న మీడియం, చిన్నతరహా ఓడరేవుల పరిరక్షణ అభివృద్ధి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాదాపు ఒక వెయ్యి కి.మీ. మేరకు రాష్ట్రంలో సముద్రతీరము వుంది. రెండు మీడియం రేవులు; 8 చిన్న ఓడరేవులున్నాయి. ఇతర ప్రాంతాలనుంచి ఎగుమతులు దిగుమతులు చేయడానికి యీ రేవులు అవసరం. యీ రేవులలో సౌకర్యాలు కలుగచేయడం మా ఉద్దేశ్యం. కార్యకలాపాలు ప్రధానంగా దిగుమతి ఎగుమతులప్పై ఆధారపడి వుంటుంది. వీటిని అభివృద్ధి చేయడంవల్ల ఎంతోమంది కూలీలకు ఆధారం కలిగే అవకాశం వున్నది. అంతేకాకుండా యీ అభివృద్ధి వల్ల రోడ్డు రవాణా, రైల్వే రవాణాపై భారం తగ్గుతుంది. 1995-96 బడ్జెట్‌లో రేవుల అభివృద్ధికొరకు ప్లానులో రూ. 35 కోట్ల 34 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అలాగే, నాన్ ప్లానులో రూ. 4 కోట్ల 43 లక్షలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా మచిలీపట్నం ఓడరేవును అభివృద్ధి చేయడానికి రూ. 2 కోట్ల 50 లక్షలు కృష్ణపట్నం ఓడరేవుకు రూ. 2 లక్షల 50 వేలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మనకున్న ఓడరేవుల్లో ముఖ్యమైనది కాకినాడ ఓడరేవు. తీరపు ప్రాంతంలో వుండే ప్రకృతి సిద్ధమైన సురక్షితమైన రేవు యీ కాకినాడ రేవు. ఇక్కడ ఒకే సమయంలో 10 కన్నా ఎక్కువ ఓడలు నింపడం కార్యక్రమం చేయవచ్చు. అదేకాకుండా యీ రేవును ముఖ్యంగా చేపలు పట్టే కేంద్రంగా అభివృద్ధి పరచడానికి అవకాశం వున్నది. కాకినాడ ఓడరేవు ద్వారా మూడు మిలియన్ టన్నుల కార్గోను సేకరించడానికి పంపించడానికి అనువుగా వరల్డు బ్యాంకు ఋణ సహాయంతో కాకినాడవద్ద లోతునీటి రేవును అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ఎ.డి.బి. సహాయంతో 1989 లో రూ. 252 కోట్లు మంజూరుచేయడం జరిగింది. ఇప్పటివరకు రూ. 100 కోట్లు ఖర్చుచేశాము. 1996 మే నాటికి ముఖ్యమైన వాటికి యీ పని పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. 1994-95 సంవత్సరంలో యీ రేవు ద్వారా రూ. 5 కోట్ల 10 లక్షలు ఆదాయం రావడం జరిగింది. 1995-96 సంవత్సరానికి 6 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనా వేయడం జరిగింది. మిగిలిన పోర్టులు వున్నాయి. వాస్తవంగా ఆలోచిస్తే మేము త్వరలో చేసేది ఏమిటంటె మిగిలిన పోర్టులను ప్రైవేటైజేషన్ చేసి, ప్రైవేటువారికి అప్పగించి వారి ద్వారా అభివృద్ధి చేయించి ప్రభుత్వానికి లీజు యిచ్చే ఏర్పాటు చేయాలని ఒక ఆలోచన ప్రభుత్వానికి వన్నది. యీ విధంగా సక్సీడ్ అయితే ప్రతి సంవత్సరం యీ ప్రైవేటైజేషన్ చేయడం వల్ల 400 కోట్లు రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం వుంది. రోడ్లు, బ్రిడ్జి విషయానికి వచ్చినప్పుడు రోడ్లు అభివృద్ధికోసం 1995-96 బడ్జెట్‌లో రూ. 545 కోట్లు, నాన్ ప్లానులో రూ. 195 కోట్లు కేటాయించడం జరిగింది అని
7.40 మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కనీసం బస్సులు కానీ, ఇతర
రా. వెహికల్స్ కానీ వెళ్ళలేని అధ్వాన్న పరిస్థితులలో రోడ్లు వున్నాయని గౌరవ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన గుర్తించి గత సంవత్సరం నాన్ ప్లాన్‌లో కేవలం రూ. 132 కోట్లు పెడితే, ఈ సంవత్సరం నాన్ ప్లాన్‌లో రూ. 197 కోట్లు పెట్టడం జరిగింది. అంటే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 65 కోట్లు నాన్ ప్లాన్‌లో పెట్టడం జరిగింది. అధ్వాన్న పరిస్థితులలో వున్న రోడ్లను ఈ రూ. 65 కోట్లతో

మెరుగుపరచాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వున్నది. మన రాష్ట్రంలో జాతీయ రహదారులు 2,949 కిలోమీటర్లు వున్నాయి. అలాగే మన రాష్ట్ర రహదారులు 8,777 కిలో మీటర్లు వున్నాయి. మొత్తం పెద్దతరహా జిల్లా రోడ్లు 25,566 కిలోమీటర్లు. అలాగే జిల్లా పరిషత్‌నుంచి ఆర్. అండ్ బి.కి బదిలీ అయిన రోడ్లు 7,739 కిలోమీటర్లు. మొత్తం ఈ రోడ్లు అన్నీ కలిపి 45,031 కిలోమీటర్ల పొడవున ఆర్. అండ్ బి. రోడ్లు వున్నాయి. జడ్.పి. రోడ్ల మెటల్ పెరగడం లేదు, జడ్.పి. రోడ్లు ఆర్. అండ్ బి. తీసుకోవాలని చాలా మంది సభ్యులు చెప్పడం జరిగింది. గతంలో 7,739 కిలోమీటర్ల రోడ్లు జడ్.పి. నుంచి ఆర్. అండ్ బి. టేక్‌ఓవర్ చేయడం జరిగింది. ఈ 7,739 కిలో మీటర్లలో కేవలం 2,003 కిలోమీటర్లు మాత్రం బి.టి. చేయడం జరిగింది. మిగిలిన 5,736 కిలోమీటర్లు కూడా బి.టి. వేయకుండా వివిధ దశల్లో ఆగిపోవడం జరిగింది. ఈ 5,736 కిలోమీటర్లు బి.టి. చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 205 కోట్లు కేటాయింపు చేస్తే తప్ప ఈ 5,736 కిలోమీటర్లకు బి.టి. చేసే అవకాశం లేదు. జడ్.పి. రోడ్లు ఆర్. అండ్ బి.కి ఇస్తున్నాం తప్పించి జడ్.పి. రోడ్లతో బాటు జడ్.పి. నుంచి ఫండ్స్ రావడంలేదు. ఇవాళ మనకు వున్న ఫండ్స్‌తోటి త్వరితగతిన ముఖ్యమైన రోడ్లు తీసుకుని మెరుగుపరచాలనే ఆలోచనతో ప్రభుత్వం వున్నది. అదేవిధంగా ఇవాళ ఎ.డి.బి. వారి ఆర్థిక సహాయంతోటి మన రాష్ట్రంలోని స్టేట్ హైవే రోడ్లను డెవలప్ చేయాలని ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో హైదరాబాద్‌నుంచి రామగుండం రోడ్డువరకు అంటే 215 కిలోమీటర్లకు ఎ.డి.బి. వారు లోను శాంక్షన్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు మొత్తం మీద రూ. 118.70 కోట్లు ఎ.డి.బి. వారు శాంక్షన్ చేయడం జరిగింది. 1992వ సంవత్సరం మార్చి నెలలో పని మొదలు అయింది. మిగిలిన పని 1996వ సంవత్సరం నాటికి పూర్తి అవుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా కాకినాడ పోర్టును దృష్టిలో పెట్టుకుని ఎ.డి.బి. వారి సహాయం తోటి కాకినాడనుంచి రాజయ్యనగరం రోడ్డు వరకు సుమారు 56 కిలోమీటర్ల రోడ్డును ఎ.డి.బి. నార్మ్స్ ప్రకారం స్ట్రెంగ్తన్ చేయడం జరిగింది. దీని మొత్తం కాస్ట్ రూ. 3.42 కోట్లు. 1995వ సంవత్సరం మే నెల వరకు పని పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను. ఇవాళ మన రాష్ట్రంలో అనేకమైన పెద్ద బ్రిడ్జెస్‌ను, రోడ్లను మెరుగుపరచవలసిన అవసరం వున్నది. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుతో సంప్రదించి ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకుని రూ. 13 వందల 14 కోట్లు అడగడం జరిగింది. వారు కూడా దానికి అంగీకరించారు. త్వరలో ఆ డబ్బు తోటి మన రాష్ట్రంలో వున్న బ్రిడ్జెస్‌ను, రోడ్లను మెరుగుపరచడం జరుగుతుంది. ఇప్పుడున్న బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుంటే మనం ఏమీ చేయలేని పరిస్థితి వున్నది కాబట్టి జపాన్ వారిని ఆర్థిక సహాయం అర్థించడం జరిగింది. వారు కూడా అంగీకరించడం జరిగింది. వారు మన గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయడం కోసం రూ. 360 కోట్లు జపాన్ వారు ఇవ్వడం కోసం సంప్రదింపులు జరుగుతున్నాయి. వచ్చే సంవత్సరం ఈ పనులు చేపట్టడం జరుగుతుంది. ఇవాళ అనేక ముఖ్యమైన బ్రిడ్జెస్ వున్నాయి. యానాం బ్రిడ్జి త్వరలోనే పూర్తిచేయాలి. దానివలన అనేకమైన ఇబ్బందులు వున్నాయి. యానాం బ్రిడ్జి పూర్తి చేయాలంటే సుమారు రూ. 45 కోట్లు అవసరం వుంటుంది. కానీ ఇవాళ

మన బడ్జెట్ చూస్తే ప్లాన్‌లో రూ. 25 కోట్లు వున్నది. ఒక బ్రిడ్జి కోసం రూ. 45 కోట్లు ఖర్చుపెట్టే పరిస్థితిలో లేదు. అందుచేత ఇవాళ ప్రభుత్వపరంగా కొన్ని ముఖ్యమైన రోడ్లకు, బ్రిడ్జీలకు, బైపాస్ రోడ్లకు ప్రొవిజన్ చేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకురావడమే గాకుండా పోయిన నెల 17వ తారీఖున మొత్తం కొన్ని బ్రిడ్జెస్‌కు, బైపాస్ రోడ్లకు బిడ్స్ కాల్‌ఫార్ చేయడం జరిగింది. తొమ్మిది పనులకు బిడ్స్ రావడం జరిగింది. త్వరలో ఆ బిడ్స్‌ను ఫైనలైజ్ చేసి పనులు మొదలుపెట్టడం కోసం ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో కొన్ని తప్పుడు నిర్ణయాలు చేయడంవలన కొన్ని ప్రాంతాలకు బడ్జెట్ ఎలాట్‌మెంట్‌లో అన్యాయం జరిగిన మాట వాస్తవం. 1994-95 వ సంవత్సరంలో కేవలం ప్లాన్‌లో రూ. 25 కోట్లు మాత్రం వుంటే ఆ ప్రభుత్వంలో వున్న కొంతమంది పెద్దలు వాళ్ల ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించుకొని ప్లాన్‌లో రూ. 25 కోట్లు వుంటే వారు సుమారు రూ. 260 కోట్ల విలువ చేసే పనులు ప్లాన్‌తో సంబంధం లేకుండా శాంక్షన్ చేసి గ్రౌండ్ చేయడం జరిగింది. గత మూడు నెలలు నుంచీ కూడా గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడం కోసం, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం కోసం సరిపోయింది. రూ. 260 కోట్లతో 227 పనులు శాంక్షన్ చేసి వారికి కావలసిన స్థలాలు ఎక్కడయినా వున్నాయా, లేదా అనేది ఆలోచించకుండా ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించుకుని వారి, వారి ప్రాంతాలలో పనులు తీసుకుని తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వలన ఈ డిపార్ట్‌మెంట్‌కు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్ని జిల్లాల్లో లూజ్ సాయిల్ వుండడం వలన వెంట, వెంటనే రోడ్స్ రిపేరికి వచ్చే ప్రమాదం వున్నది. అందుచేత ఇలాంటి జిల్లాలను గుర్తించి ఆ రోడ్స్ మెయిన్‌టెనెన్స్ కోసం గ్రాంట్ ఎక్కువగా యివ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. రోడ్స్ వేసేటివి బాగానే వున్నాయి కానీ స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేయడం లేదని కొంతమంది సభ్యులు చెప్పారు. అది వాస్తవమే. స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేయడం కోసం క్వాలిటీ కంట్రోల్ వాళ్లను స్ట్రెంగ్త్‌న్ చేసి, వచ్చే నెలనుంచీ నేను కూడా కొన్ని, కొన్ని పనులను ఇన్‌స్పెక్ట్ చేసి రోడ్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

అలాగే టోల్‌గేట్ విషయం అడిగారు. టోల్‌గేట్ ఎన్నాళ్లు మెయిన్‌టెయిన్ చేస్తారు, ఎన్ని రోజులవరకు వసూలు చేస్తారని అడిగారు. ప్రభుత్వపరంగా కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ తీసుకున్న పాలసీ ఏమిటంటే బ్రిడ్జెస్‌కు రూ. 50 లక్షలు ఖర్చు పెడితే ఆ రూ. 50 లక్షలు వడ్డీతో వసూలు అయ్యేవరకు కూడా టోల్‌గేట్ వసూలు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా మేము, టోల్‌గేట్ విషయంలో నామినేషన్ వేయడం లేదు. పబ్లిసిటీ ఇస్తున్నాము. దీనిలో ఎవరయితే పాల్గొంటున్నారో, ఎవ్వరయితే హైయెస్ట్ టెండర్ ఇస్తారో వాళ్లకు యివ్వడం జరుగుతుందని తప్ప రాజకీయంగా కానీ, నామినేషన్ ద్వారా కానీ ఈ టోల్‌గేట్ నిర్ణయం చేయడం లేదనే విషయం గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అలాగే ఇంకా కొన్ని రోడ్లు మెరుగుపరచాలని గౌరవ సభ్యులు బాల్‌రెడ్డిగారు చెప్పారు. కొన్ని రోడ్లు ఆర్కిటెక్ట్ ద్వారా చేస్తే బాగుంటుందని వారు సూచన చేయడం జరిగింది. ఆర్కిటెక్ట్ ద్వారా అయితే ఆ రోడ్లు

స్టాండర్డ్సుగా వుంటాయనే ఉద్దేశ్యంతోటి ముఖ్యమైన ప్రతి రోడ్డు కూడా ఆర్కిటెక్ట్స్ ద్వారా చేయాలని ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

ట్రాన్స్‌పోర్ట్ వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందని కొంతమంది అడిగారు. దీనివలన ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 771 కోట్లు ఆదాయం వస్తుంది. ఇంత ఆదాయం వస్తున్నప్పుడు రోడ్ల కోసం ఎంత కేటాయింపు చేస్తున్నారని కొంతమంది గౌరవ సభ్యులు అడగడం జరిగింది. దీనిలో వాస్తవం ఒప్పుకోవాలంటే సభలో ఇప్పుడు ఫైనాన్స్ మినిస్టర్ లేరు. అశోక గజపతిరాజుగారు వున్నారు కాబట్టి మేమంతా
7.50 రా. కూడా ఆలోచన చేస్తాము. రోడ్లను మెరుగుపరచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే గాక, బడ్జెట్‌ను కూడ పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అరుణాచల్ ప్రదేశ్ టోటల్ బడ్జెట్‌లో 30 శాతం ఆర్. అండ్ బి. వారికి కేటాయిస్తున్నారు అట్లాగే హిమాచల్‌ప్రదేశ్‌లో టోటల్ బడ్జెట్‌లో 12.58 శాతం కేటాయిస్తూ ఉండగా, మన ఆంధ్ర ప్రదేశ్‌లో మాత్రం టోటల్ బడ్జెట్‌లో 1.98 శాతం మాత్రమే కేటాయిస్తున్నారు. దీనిని సరిదిద్దాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తప్పనిసరిగా రోడ్లను బాగుచేయాలనే ప్రభుత్వానికి ఉందని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తూ, వారు చేసిన సూచనలన్నింటిని పరిగణనలోకి తీసుకొంటామని కూడ చెబుతూ, ఈ పద్దులను గౌరవ సభ్యులందరూ కూడ ఆమోదించవలసిందిగా ఈ సందర్భంగా కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– ఎక్కువ శాతం బడ్జెట్‌లో కేటాయించడానికి ఎవరు అభ్యంతరం చెబుతారు? మీర పెంచుకోవచ్చు కదా!

రవాణా శాఖామంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):– అధ్యక్షా, 1932వ సంవత్సరంలో అప్పటి నిజాం ప్రభుత్వ కాలంలో 27 బస్సులతో, 166 మంది సిబ్బందితో మొదలుపెట్టిన రేయిల్–రోడ్ సంస్థ, 63 సంవత్సరాల తరువాత దాదాపు 15,500 బస్సులతో, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజా సేవ చేస్తున్నది. మన జనాభా ఏడు కోట్లు ఉంటే, దాదాపు ఒక కోటి, ఇరవై లక్షలమంది జనం ప్రతిరోజు 48 లక్షల కిలో మీటర్ల దూరం ప్రయాణం చేస్తున్నారు. ఇంతమంది ఎందుకు ప్రయాణం చేస్తున్నారంటే, వెనుకటి రోజుల్లో అవసరం ఉంటేనే బయటకు వెళ్ళేవారు. ఇప్పుడు ఏమి తోచకపోతే బయటకు వెళ్ళే అలవాటు ప్రజల్లో వచ్చింది. అందువల్లనే బస్సులో విపరీతమైన రద్దీ పెరిగింది. దానికి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అంటే ఛార్జీలు చెల్లించకుండా తిరుగుతున్నారా?

శ్రీమతి పి. భారతి.– ప్రయాణీకులు ఏమి తోచకపోయినా బస్సుల్లో తిరిగితే మీకే ఆదాయం వస్తుంది కదా?

శ్రీ పి. చంద్రశేఖర్:— ప్రజలకు ఇతోధిక సేవ చేయాలనే ఉద్దేశ్యంతో మా సంస్థ పనిచేస్తున్నది. ఈ 60 సంవత్సరాల్లో ఏ ప్రయివేట్ వాళ్ళు చేయని విధంగా, 2 వేల కోట్ల రూపాయల ఆస్థులను సంపాదించ పెట్టబడింది. ఏ ప్రయివేట్ వాడు సేవ చేసిన, తన స్వంతానికి సంపాదించుకొంటాడు కాని, ప్రజలకు ఉపయోగపడే విధంగా, రాబోయే తరాల వారికి ఉపయోగపడే విధంగా ఆస్థులు సంపాదించిపెట్టడు. కాబట్టి మేము ప్రజలకు సేవ చేస్తున్నామనే భావించాలి గాని, ఇంత పెద్ద సంస్థలో ఏవో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతూ ఉంటాయి. వాటిని చూచి సంస్థ స్వరూపాన్నే మార్చివేయాలని, వ్యవస్థను మార్చివేయాలని చెప్పడం భావ్యంకాదని సభ్యులకు మనవిచేసుకొంటున్నాను. ఆర్.టి.సి.లో పనిచేస్తున్న ఉద్యోగస్థుల ఉద్యోగ భద్రత గురించి చాలామంది సభ్యులు చెప్పారు. నేను మళ్ళీ మళ్ళీ చెపుతున్నాను – ఆర్.టి.సి.ని ప్రయివేట్‌పరం చేయాలనే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం దగ్గర లేదు. ఈ విషయంలో ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. ఇదివరకే నేను ఎన్నోసార్లు క్లియర్‌గా చెప్పాను. ప్రతిరోజు కనీసం పది స్టేట్‌మెంట్స్ ఇవ్వడం జరుగుతూ ఉన్నది. అయినా కూడ, నేను మళ్ళీ చెపుతున్నాను – ఆర్.టి.సి.ని ప్రయివేట్ పరం చేయం, ఉద్యోగస్థులు భయాందోళనలకు గురికావలసిన పని లేదు అని గౌరవ సభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. కార్మిక సంఘాలకు చెందిన సభ్యులు కూడ ఇక్కడ ఉన్నారు. మీరు కూడ మీ కార్మికులందరికీ చెప్పండి. ఈ సంస్థలో ప్రతి కార్మికుడు నమ్మకంగా, ధైర్యంగా పనిచేస్తేనే ఈ సంస్థ ఇంకా ఎక్కువగా ప్రజలకు ఉపయోగపడుతుంది. ఈ సంస్థద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టుతున్నది. దానికి అనుగుణంగానే ఈ సంవత్సరం 2 వేల కొత్త బస్సులను కొంటున్నాం. వాటికి సుమారు 160 కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. అంతేకాకుండా ఈ సంవత్సరం కొత్తగా దాదాపు 30 కోట్ల రూపాయల వ్యయంతో సివిల్ ఇంజనీరింగ్ వర్క్సను చేపట్టడం జరిగింది. ఈ విధంగా ఈ సంస్థ ప్రతి సంవత్సరం వస్తు రూపేణా కానివ్వండి, బస్సుల రూపేణా కానివ్వండి, ఆస్థుల రూపేణా కానివ్వండి, దాదాపు 200 కోట్ల రూపాయల ఖర్చు చేసి ఈ సంస్థను నడపడం జరుగుతున్నది. కాబట్టి ఇన్ని కార్యక్రమాలు మా సంస్థ చేపట్టుతున్నది కాబట్టి, ఇక ఉద్యోగస్థులు భయపడవలసిన అవసరం లేదు.

బస్ స్టేషన్స్ గురించి, బస్సుల గురించి చాలామంది గౌరవసభ్యులు చెప్పారు. భారత దేశం అంతటిలోకి మన ఆంధ్రప్రదేశ్‌లోనే మంచి బస్ స్టేషన్స్ ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఇమ్లీబన్ బస్ స్టేషన్ వంటి బస్‌స్టేషన్ ప్రపంచంలోనే ఎక్కడ లేదని సగర్వంగా మనవి చేస్తున్నాను. అటువంటి బస్ స్టేషన్స్ మన దగ్గర పెట్టుకొని, ఎక్కడో చిన్న చిన్న ఊర్లలో ఉండే బస్ స్టేషన్స్ బాగా లేవని చెప్పడం భావ్యం కాదు. ఇంతకుముందు ఊర్లనుండి ఏమి తోచక పట్టణం చూసి వద్దామని చెప్పి కూడ బస్ స్టేషన్స్‌కు రావడం, అక్కడ అంతా బేకార్లు రావడం, బస్ స్టేషన్స్ పాడు చేయడం, అంతుకాకుండా, ఏనాడో బస్ స్టాండ్‌లలో వేసిన బోర్లు ఇప్పుడు పెరిగిన ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా నీటి సరఫరాను అందించలేకపోవడం జరుగుతున్నది. అయినప్పటికీ, ట్యాంకర్స్ ద్వారా నీరు తెప్పించి,

ప్రయాణీకులకు సరఫరా చేయడం జరుగుతున్నది. ప్రయాణీకుల భద్రతకోసం, సౌకర్యాల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది.

గ్రామీణ రూట్లల్లో బస్సులు బాగా లేవని చాలమంది సభ్యులు చెప్పారు. ఒక విషయం మనవిచేస్తున్నాను. గ్రామీణ రూట్లలో బస్సుల్లో ప్రయాణించే వారు ఎట్లా ఉంటారో తెలుసు. దొంగ రూట్లు ఉంటాయి. గ్రామాల్లో బస్సులను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియదు. బస్సుల్లో నేను చాల తిరిగాను కాబట్టి నాకు తెలుసు. బస్సుల్లో ప్రయాణించే వారికి ఏమి తోచకపోతే, ముందు సీట్ల మీద తమ పేర్లు వ్రాసుకోవడం, అప్పుడూ తోచకపోతే, వారు కూర్చొన్న సీట్ల కుషన్స్ పీకుతూ ఉండటం జరుగుతుంది. అంతేకాకుండా, భార్యభర్తలు కొట్లాడుకొన్నా, కాలేజీల్లో గొడవ వచ్చినా, కార్మికులకు జీతాలు రాకపోయినా, ఉద్యోగస్తులకు కోపంవచ్చిన మొట్టమొదట బస్సుల మీదే పడి, అద్దాలు పగులకొట్టడం తగలబెట్టడం చేస్తూ ఉంటారు. 15 సంవత్సరాల క్రితం మన రాష్ట్రంలో ఇన్ని బస్సులు లేవు. అప్పట్లో ఏ విందుక్కైనా వెళ్ళినా ఇంటికి ఒకరు కాపున వెళ్ళేవారు. ఇప్పుడు ~~కుటుంబం అంతా,~~ ఇంటికి తాళంవేసి మరీ వెళ్ళుతున్నారు. దానివల్ల ప్రయాణీకుల సంఖ్య పెరిగిపోతున్నది. కార్మికుల యొక్క సహకారం, ప్రజల యొక్క సహకారంతోనూ ఈ సంస్థ ముందుకు సాగుతున్నదే కాని వేరే విధంగా ఏమి లేదని చెపుతున్నాను.

వై. సీతాదేవి:- అధ్యక్షా, రూరల్ పబ్లిక్ అంత అనాగరికతతో ఉన్నారా? బస్సులను రూరల్ పీపులే తగలబెడుతున్నారని చెప్పడం కరెక్టు కాదు. ఇట్ యీజ్ ఓన్లీ సిటీ పీపుల్, వారే తగలబెడుతున్నారు.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, బస్సుల్లో బేకార్లు తిరుగుతున్నారని కూడ మంత్రిగారు అంటున్నారు. అది కూడ తప్పు.

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, నేను అన్నదాంట్లో ఎక్కడ పొరపాటు లేదు. మీరు నాతో రండి చూపిస్తాను. ఈ రోజు చార్మినార్ దగ్గర బస్సు ఎక్కిన బిచ్చగాడు ఆబిడ్స్‌వరకు వచ్చి అదే బస్సులో వచ్చి అడుక్కొంటాడు. మీరు బస్‌స్టేషన్స్‌లో నిలబడి చూస్తే ఇవన్నీ కనబడతాయి. నేను వారిని ఇన్‌సల్ట్ చేయడం లేదు. బస్సుల్లో ప్రయాణీకుల సంఖ్య పెరిగిందని మాత్రమే చెపుతున్నాను.

(శ్రీమతి వై. సీతాదేవినుండి అభ్యంతరం)

అమ్మా మనం వచ్చింది అయిదు నెలలే. అప్పుడే అంత తొందర ఎందుకు? మనం కొత్తగా రెండు వేల బస్సులు వేస్తున్నాం.....

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):- అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది కరెక్టే. పల్లెటూర్ల నుండి బస్సులకు పని లేకుండా ప్రయాణించేవారు నూటికి 25 మంది దాకా ఉంటున్నారు మార్నింగ్ భోజనం చేసి, తిరిగి సాయంత్రానికి ఇంటికి చేరుకొనే వాళ్ళు నూటికి 25 మంది దాకా ఉన్నారు.

(శ్రీ ఎం.ఎ. గఫూర్ మరియు శ్రీ సిహెచ్. రాజిరెడ్డిలు అభ్యంతరం చెప్పారు)

శ్రీ పి. చంద్రశేఖర్:- ఇందులో కాంట్రవర్సీ ఏమీ అక్కరలేదు.

పి. భారతి:- ఊరికే ఎవరూ తిరగడం లేదు. మీ ప్రభుత్వం ఏ పనులు చేయకపోవడం వల్ల పైరవీలు కోసం వాళ్ళంతా తిరగవలసి వస్తున్నది.

8.00 రా. శ్రీ పి. చంద్రశేఖర్:- ప్రయాణీకుల భద్రత గురించి చెప్పాలంటే, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన ఆర్టీసీ బస్సులు సౌకర్యంగా వున్నాయి. ప్రమాదాల సంఖ్య 0.17 శాతం మాత్రమే. స్పీడు తగ్గించారు కాబట్టి ప్రమాదాలు తగ్గాయని కొందరన్నారు. అది నిజం కాదు. అధ్యక్షుల ద్వారా నేను మనవిచేసేదేమంటే, స్పీడు తగ్గించలేదు. ఏ బస్సుకు ఎంత స్పీడు వుండాలనేది మోటర్ వెహికిల్స్ యాక్టులోనే వుంది. స్పీడు రెండు రకాలుగా వుంటుంది. ఆర్డినరీ బస్సు గంటకి 55 కిలోమీటర్ల స్పీడుతో నడుపుతారు. అదే ఎక్స్‌ప్రెస్ అయితే 65 కి.మీ., డీలక్సు బస్సు 70 కి.మీ. బొంబాయికి, బెంగుళూరు వంటి ఇంటర్ స్టేట్స్‌కు పోయే బస్సులకు స్పీడ్ కంట్రోలు లేదు. కనుక భద్రతే ప్రధానంగా ఈ బస్సుల స్పీడును నియంత్రించడం జరిగింది. 10 లేక 15 నిముషాలు ఆలస్యం అయినా ఫరవాలేదు కానీ, ప్రయాణీకుడు క్షేమంగా చేరకపోతే ఆ కుటుంబం పడే బాధను, వాళ్ళ జీవితాలను దృష్టిలో వుంచుకుని 55 కి.మీ. మినిమం స్పీడు లిమిట్‌గా నిర్ణయించి కంట్రోల్ చేస్తున్నాం. మాగ్జిమం లిమిట్ లేదు. ఇంత కన్నా స్పీడు పెట్టే ఆస్కారం లేదు. ఇబ్బంది పెట్టడం కూడా లేదు.

ఆర్టీసీ నిర్వహణ గురించి చెప్పాలంటే, ప్రస్తుతం టైరు లైఫు 1 లక్షా 25 వేల కిలోమీటర్లు. నాసిరకం సామగ్రి ఆర్.టి.సి.లో కొనడం జరగదు. దానికి ఒక కమిటీనవి వేసి వారి సూచనల మేరకే కొనడం జరుగుతుంది. కాన్సిలేషను తీసుకుంటే 0.37 వుంది. బ్రేక్‌డౌను 0.1 శాతం కూడా లేదు. ప్రతి బస్సూ సక్రమంగానే పని చేస్తుంది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్, హైటెక్స్ ఇంటర్‌స్టేటు బస్సులన్నీ కూడా టైము కరెక్టుగా మెయిన్‌టెయిన్ చేస్తున్నాయి. ఆర్డినరీ బస్సుల విషయంలో గ్రామాలలో రోడ్ల పరిస్థితి మీకు తెలుసు. ఎడ్ల బండ్లో, లారీలో ఏవో అడ్డం వస్తూ వుంటాయి. అందువల్ల ఆలస్యం జరిగే అవకాశం వుంటుంది. ప్రతిబస్సూ ఎన్ని ట్రిప్పులు తిరగాలో నిర్ణయిస్తాం. ఆ ప్రకారంగా అన్ని ట్రిప్పులూ తిరుగుతుంది. ట్రిప్పులు తగ్గించడం లేదు.

ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో లారీల గురించి చెప్పారు. లారీల విషయంలో, ఈ రోజు 85 వేల వరకూ వేరే రాష్ట్రం లారీలు మన రాష్ట్రంలో రోడ్లు మీద తిరుగుతున్నాయి. మన రాష్ట్రం లారీలైతే ఆ విధంగా స్పీడు కంట్రోలు చేస్తున్నాం. బాంబే నుంచి మద్రాసు, ఢిల్లీనుంచి బెంగుళూరు వెళ్ళే వారు 15 వందలో రెండు వేలో కిలోమీటర్లు తిరిగి స్పీడుగా పెడుతూ వుంటారు. ఈ విషయమై కమీషనరుగారితో మాట్లాడేము. విదేశాలలోలాగా స్పీడు కంట్రోలు చేయాలంటే నేషనల్ హైవేస్ మీద స్క్వాడ్సును పెట్టే విషయం పరిశీలిస్తున్నాము. ఎక్కువ స్పీడు పోకుండా కంట్రోలు చేసి యాక్సిడెంట్సు తక్కువ చేయాలనుకుంటున్నాము. నేషనల్ హైవేస్ ఒకప్పుడు 24 అడుగుల వెడల్పుతో వుండేవి. తరువాత 32 అడుగులకు పెంచారు. వాటిని యింకా బాగా పెంచాల్సిన అవసరం వుంది. 4 వేస్ గురించి ఆలోచిస్తున్నాము., పోయే రోడ్డు, వచ్చే రోడ్డు విడివిడిగా వుంటే యాక్సిడెంట్సు నివారించవచ్చు. యాక్సిడెంట్సు అనేకరకాలుగా అవుతాయి. అజాగ్రత్త వల్లనూ; పశువులు, చిన్న పిల్లలు అడ్డం రావడం వల్లనూ, గోతులను తప్పించే ప్రయత్నంలోనూ, లేక వాహనాలు నిలిచిపున్నప్పుడు జరిగిపోకుండా వుంచడానికి వాడే రాళ్ళను రోడ్ల మీద నుంచి తొలగించకపోవడం వల్లనూ అనేక కారణాల వల్ల యాక్సిడెంట్సు జరగవచ్చును. అంతేగాని డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల మాత్రం కాదు. తప్పుడు ఫిట్‌నెస్ సర్టిఫికెట్సు కూడా యివ్వడం లేదు. కాని యాక్సిడెంట్సును తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రయాణీకుల ప్రాణాలు కాపాడడానికి తప్పకుండా ప్రయత్నాలు చేస్తున్నాము.

టాక్సులు వేస్తున్నామన్నారు. ఇవి ఎక్కువ వేయడం లేదని మనవిచేస్తున్నాం. ఉన్న దానిలోనే సౌకర్యంగా చేస్తున్నాము. 3 – 4 ఏళ్ళ నుంచి ఉన్నదానిని రివైజు చేస్తున్నాం. 5 నుంచి 7 శాతం చేయడం జరిగింది. ఈ విధానాన్ని సరళీకృతం చేస్తున్నాము. ధరలు బాగా పెరిగేయి. 15 వేలు వుండే స్కూటరు 40 వేలు అయింది. మారుతీకారు 5 – 1/2 లక్షలు వుంది. ధర ఎక్కువ వున్నప్పుడు టాక్సు వేసినప్పటికీ కట్టగలుగుతారు. మార్కెట్‌లో రూపాయి విలువ పడిపోయింది. టి.డి.పి. సభ్యులు యిద్దరు మాట్లాడేరు. బస్సు స్టేషనులో ప్రైవేటు బస్సులను అనుమతించాలన్నారు. ఆర్టీసి ప్రజల ఆస్తి. ప్రైవేటు వ్యాపారం చేసేవాళ్ళు ఈ సంస్థ మీద పెత్తందారీ చేస్తే బాగుండదు. అటువంటి వాళ్ళను ఆర్టీసి ప్రాంగణంలోకి అనుమతించడం జరగదు. ప్రైవేటు బస్సులు ఆర్టీసి కాంప్లెక్సుకు 100 మీటర్ల దూరంలో వుండాలి. స్థానికంగా వుంటే పోలీసులు, అధికార్ల సహాయంతో ప్రైవేటు బస్సుల వారిని దూరంగా వుండేలా చూస్తున్నాం.

ప్రైవేటు బస్సులు బాగుంటాయని అన్నారు. మేమొక బుక్‌లెట్ యిచ్చాము. దాని వెనుక బస్సు ఫోటోలు వేశాం. ఇంత అందమైన బస్సులు భారతదేశంలోనే ఎక్కడా లేవు. ప్రైవేటు వాళ్ళు కాంపిటీషనుకు వచ్చే అవకాశం లేదు. క్లైమటైజరు బస్సుకు రూ. 25 లక్షలు ఖర్చు పెడుతున్నాము. ప్రజలకు ఎక్కువ సౌకర్యం కల్పించాలన్నదే మా ఉద్దేశం. హైటెక్ లక్జరీ బస్సులన్నీ ప్రజల అవసరాలకు అనుగుణంగా వున్నాయి ఇంకా కొత్త కొత్త బస్సులు వేస్తున్నాము. రూ. 160 కోట్ల ఖర్చుతో 2000 బస్సులు యింకా

కొంటున్నాము. కేరళలోను, మద్రాసులోనూ కూడా నేను బస్సులలో తిరిగాను. అక్కడ బస్సులకు అద్దాలు వుండవు. టార్పాలిన్ గుడ్డలు వుంటాయి. ఎవరైనా రాళ్లతో కొట్టినా పగిలిపోయే ఆస్కారం లేదు. మనం ఎ.సి. కోచ్‌లకు కూలింగ్ గ్లాసెస్ పెడుతున్నాము. రిస్కు తీసుకుని ప్రయాణీకుల సౌకర్యం కోసం చేస్తున్నాము. హైదరాబాదులో మెట్రోలైనర్లను వేశాము. అందం కోసం కాదు. బస్సు చూసి మధ్యతరగతి ప్రజలు, స్కూటర్లపైన ఆఫీసులకు వెళ్లే వారు, కారు కన్నా కూడా ఎక్కువ సౌకర్యంగా వుండేలాగా ఈ మెట్రోలైనర్లను ఏర్పాటు చేశాము. వీటికి డిమాండు బాగా పెరిగింది. ఆర్డినరీ బస్సుకు ప్రతి కిలోమీటరుకు రూ. 5 వస్తే బస్సుకు రూ. 10 వస్తోంది. ప్రజలు వీటిని ఆమోదించారు. ఒప్పుకున్నారు.

బస్సు స్టేషన్సు క్లీనుగా వుండటం లేదంటున్నారు. ఈ క్లీన్ చేసే పనిని ప్రైవేటు వారికి అప్పజెప్పాము. ఆ పని సక్రమంగా చేయకపోతే వారిని నిలదీస్తాము.

సభ్యులు వెంగయ్యగారు చెప్పారు — ఆర్టీసి వారికి రెండుసార్లు ~~లెటర్సు వ్రాసినా~~ జవాబు రాలేదన్నారు. మేము క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము. ప్రజాప్రతినిధులెవరు ఉత్తరం వ్రాసినా వెంటనే జవాబు యివ్వాలని. బస్సుల కోసం అడిగితే సర్వే చేయించి ఆ పరిస్థితిని వారికి తెలియజేయాలని చెప్పాము. ప్రతి జిల్లాలో ఉండే రీజినల్ మేనేజర్సు

8.10 రా. కనీసం 3 నెలలకు ఒకసారి ఆ జిల్లాలో ఉండే ఎంఎల్‌ఏతో కూర్చొని ఒక మీటింగు పెట్టుకొని ప్రజలకు ఏమి సౌకర్యాలు కావాలో విని ఏమి చేస్తారు, ఏమి చేయాలి అనేది మాకు తెలియజేయడం జరుగుతుంది. ఇల్లీసిట్ ఆపరేషన్ — బస్సులు, లారీలు, జీపులు తిరుగుతున్నాయి. ఇవి అన్నీ కంట్రోలు చేయడానికి ఆర్‌టిసి అధికారులు, రీజనల్ మేనేజర్సు ఆర్‌టిఓస్ కూర్చొని ప్రతి 15 రోజులకు ఒకసారి మీటింగు పెట్టుకొని ఆ మీటింగు మినిట్సు కాపీని కమీషనర్‌కు, ఎండిగారికి, నాకు ఒక కాపీ పంపించమని చెప్పడం జరిగింది. తద్వారా ఆ జిల్లాలో ఏ రూట్లో ఏమి జరుగుతుందో ఆ సంఘటన మాకు ఎప్పటికప్పుడు తెలుస్తుంది దాని కొరకు చెప్పడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా ఆర్‌టిసికి ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటుకు సయోధ్య కలిపి ఇద్దరిని కలిపే దాని కొరకు పని చేస్తారని చెప్పి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇలిసిట్ ఆపరేషన్ జరుగుతా ఉంటే దానిని పట్టుకోవాలంటే కార్పొరేషన్ అధికారులకు అధికారం లేదు. దాని కొరకే కార్పొరేషన్ అధికారులు వాహనాలను ఇస్తారు. ఆర్‌టిఏ డిపార్టుమెంటు మోటరు ఇన్‌స్పెక్టర్సు కాని మిగతా ఆఫీసర్సు కాని దానిలో వెళ్లి ఎక్కడైనా ఇల్లీసిట్ ఆపరేషన్సు జరుగుతూ ఉంటే దానిని ఆపే ప్రయత్నం చేస్తారు. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఈ రోజు ప్రతి మనిషి కూడా కోర్టుకు వెళ్లి తప్పుడు సాక్ష్యాలు సృష్టించడం తప్పుడు సమాచారం అందించి అక్కడ నుంచి ఆర్డర్సు తెచ్చుకొంటున్నారు. కోర్టు ఆర్డర్సు మీకు ఎలాగు ఉన్నాయి అంటే లారీలపైన హెవీ లోడింగు ఈ మధ్యనే ఒక ఆర్డరు వచ్చింది. ఒక లారీ కెపాసిటీ 35,200 కేజిలు ఉంటే 43,500 కేజిల వరకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దీని వలన రెండు రకాల నష్టాలు జరుగుతున్నాయి. రోడ్లు చెడిపోవడం, బ్రిడ్జిలు కూలిపోవడం జరగవచ్చు. లేకపోతే యాక్సిల్ ఈ బరువును మోయలేక ఇరిగిపోతే దానికి ఎదురుగా వచ్చే

వాహనానికి తగిలి యాక్సిడెంటు కావడానికి ఆస్కారం ఉంది. దీని విషయంలో మా గవర్న మెంటు ప్లీడరు చెప్పడం జరిగింది. కోర్టుకు సరైన సమాచారం అందించండి. ఇలిసిట్ ఆపరేషన్ ఆర్డర్సును క్యాన్సిల్ చేయమని చెప్పడం జరిగింది. ప్రైవేటు బస్సు ఆపరేటర్సు కోర్టుకు వెళ్లి కాంట్రాక్టు క్యారేజి పేరుపైన వెళ్లి స్టేజీ క్యారేజీగా నడిపించుకొంటున్నారు. అటువంటి కొన్ని ఆర్డర్సు ఉన్నాయి అది ఒకటి చదివి వినిపిస్తాము. "The respondent herein and their subordinates are directed not to seize, detain or compound the buses for alleged misuse of contract carriages...." కాంట్రాక్టు క్యారేజి పర్మిట్ తీసుకొని దానిని స్టేజ్ క్యారేజిగా తిప్పడం జరుగుతున్నది. దానికి కోర్టు స్టే ఆర్డర్సు ఇవ్వడం వల్ల మాకు కొంత ఇబ్బంది ఏర్పడు తుంది. స్టే ఆర్డర్సు క్యాన్సిల్ చేయించే ప్రయత్నం చేస్తున్నాము దాదాపు మన రాష్ట్రంలో 800 పై చిలుకు కాంట్రాక్టు క్యారేజీలు తిరుగుతున్నాయి. వీటి అన్నిటిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము. ఏది ఏమైనా ఆర్టిసికి లాభాలు తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా చేయాలని తప్ప ఎక్కడా నెగ్లెక్టు చేయడం లేదు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటును పైకి స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. వాహనాలను రోడ్లపైన చెక్ చేస్తామంటున్నారు. రోడ్ల పైన చెక్ చేయకపోతే ఇలిసిట్‌గా తిరిగే లారీలు కాని లేకపోతే ఒవర్‌లోడ్ వాహనాలు, పర్మిట్ లేకుండా తిరిగే వాహనాలు సంఖ్య మాకు తెలియదు. అయ్యా నా వాహనానికి పర్మిట్ లేదని వచ్చి ఫైను కట్టే వారు ఎవరూ ఉండరు. ఒవర్‌లోడ్ మీద ఆఫీసుకు వచ్చి కాంపౌండు ఫీజు కట్టే వారు ఎవరూ ఉండరు. కనుక చెక్ చేసుకోవాలంటే రోడ్ల పైన నిలబడక తప్పదు. తప్పకుండా చెక్ చేయవలసిన అవసరం ఉంటుంది. కాని ఒకరో ఇద్దరో పొరపాటు చేస్తే మా దృష్టికి తీసుకురండి వారి పైన మేము చర్య తీసుకొంటాము. అది డ్యూటీలో ఒక భాగంగానే పరిగణించడం జరుగు తున్నది. సభ్యులు చాలా సూచనలు ఇచ్చారు. వాటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొంటామని మనవిచేస్తున్నాను. జోనల్ సిస్టమ్ గత కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది. పరిపాలన క్రింద స్థాయికి ~~తీసుకొని వెళ్లి అక్కడ ఉండే~~ ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది వరకు ఆర్ఎం అంటే 4, 5 జిల్లాలకు ఉండే వారు. హైదరాబాద్ నుంచి కాకుండా జిల్లాలో ఆర్ఎంను పెడితే అక్కడక్కడే నిర్ణయాలు తీసుకొని చేయడానికి అక్కడ పెట్టడం జరిగింది. జోనల్ సిస్టమ్‌లో ఉన్న సాదకబాధకాలను తిరిగి మేము పరిశీలన చేస్తాము. సక్రమంగా ఉన్నదో లేదో ఆలోచన చేస్తున్నాము. సభ్యుల సూచనలు అన్నీ పరిగణనలోకి తీసుకొంటామని మనవిచేస్తూ ట్రాన్సుపోర్టు పద్దును ఏకగ్రీవంగా ఆమోదించమని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

ఆరోగ్య, వైద్య విద్యాశాఖామంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ అమూల్యమైన సలహాలు అభిప్రాయాలు చెప్పినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. అదే విధంగా మెడికల్ అండ్ హెల్తు పద్దు క్రింద 1994-95 లో రూ.407 కోట్ల 57 లక్షల 43 వేలు, ప్లాన్‌లో రూ. 122 కోట్ల, 22 లక్షల 54 వేలు మొత్తం రూ. 529 కోట్ల, 80 లక్షల 70 వేలు ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా నాన్ ప్లాన్

క్రింద 1995-96లో రూ. 408 కోట్ల, 57 లక్షల 61 వేల రూపాయలు, ప్లాన్‌లో రూ. 135 కోట్ల, 73 లక్షల 30 వేలు మొత్తం రూ. 544 కోట్ల 30 లక్షల 91 వేలు మంజూరు కోసం మీ ముందు ఉంచడం జరిగింది. నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాము క్రింద ప్లాన్‌లో 222 లక్షల రూపాయలు, నాన్‌ప్లాన్ క్రింద 2646.27 లక్షల రూపాయలు మొత్తం 2868.27 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం క్రింద సుమారు రూ. 623.77 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుంది. గాయిటర్ వ్యాధి నివారణా కార్యక్రమం క్రింద 2.30 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం క్రింద 3020.13 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. జాతీయ క్షయనియంత్రణ కార్యక్రమం క్రింద 253.53 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది అదే విధంగా ఈ రోజు గ్రామీణ ప్రాంతాల సామాన్య ప్రజానీకానికి వైద్యం అందుబాటులోకి తీసుకురావలనే ఉద్దేశ్యంతో మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా చూసినట్లయితే 1,390 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అదేవిధంగా అప్‌గ్రేడెడ్ పిహెచ్‌సి ఈ రోజు 46, పిహెచ్‌సిలు 176, తాలుకా ఆసుపత్రులు 103 అదేవిధంగా డిస్‌పెన్సరీస్ 105 పనిచేయడం జరుగుతున్నది అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో సబ్ సెంటర్స్ 10 వేల 58 పనిచేయడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో పిహెచ్‌సిలలో డాక్టర్లు, మందులు లేవని చాలా వివరంగా చెప్పడం జరిగింది. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా మందులు విషయానికి వస్తే మీ అందరికి తెలుసు సబ్ సెంటర్సు విషయానికి వస్తే గత కొన్ని సంవత్సరాల క్రితం వరకు కేవలం 2 వేల రూపాయలు ఇచ్చేవారు దానిని ఇప్పుడు 5 వేల రూపాయలకు పెంచడం జరిగింది అదే విధంగా పిహెచ్‌సిలకు గతంలో 30 వేల రూపాయలు ఇచ్చేవారు ఈ సంవత్సరం 20 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఎంఎన్‌ఇపి ప్రోగ్రాము క్రింద ఈ సంవత్సరం 10 కోట్ల 28 లక్షల 10 వేల రూపాయలు ఖర్చు చేయబోతున్నాము. కొత్త పిహెచ్‌సిలు ప్రారంభించడం కోసం అయితేనేమీ పిహెచ్‌సిలను అప్‌గ్రేడు చేసుకోవాలని ఉద్దేశ్యంతోటి గత 6 1/2 సంవత్సరాలు తెలుగుదేశం పాలనలో శ్రీ ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో కేంద్రీకృత అధికారాలను వికేంద్రీకరణ చేయాలని ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లాలని ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతోనే మాండలిక రాజ్యాంగ వ్యవస్థను పెద్ద సంఖ్యలలో ఒకేసారి రాష్ట్రంలో 4050 ప్రైమరీ హెల్త్ సెంటర్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

8.20 రా. | అదే కాకుండా ఈనాడు ఇండియన్ మెడిసిన్ విషయానికి వచ్చినప్పుడు రాష్ట్రంలో 1,026 ఇండియన్ మెడిసిన్ హాస్పిటల్స్ పనిచేస్తున్నాయి. అందులో ముఖ్యంగా యునాని 283, ఆయుర్వేదిక్ 550, హోమియో 193 డిస్పెన్సరీలు రాష్ట్రంలో పని చేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. మండల వ్యవస్థ ఏర్పడ్డ తరువాత ఒకేసారి 451 ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించిన డిస్పెన్సరీలను మొదలు పెట్టడం జరిగింది 1987లో 200 ఆయుర్వేదిక్, 70 యూనాని, 181 హోమియో డిస్పెన్సరీలను

ప్రారంభించడం జరిగింది. గత 1989 నుంచి 1994 వరకు చూసినట్లయితే కేవలం 9 డిస్పెన్సరీలను మాత్రమే ప్రారంభించడం జరిగింది.

ఇదే కాకుండా ఈరోజు సామాన్య ప్రజానీకానికి ఇంకా వైద్యం అందుబాటులో ఉండాలి, ఉన్న హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేయాలి అనే ఆలోచనతో వైద్య విధాన పరిషత్తు క్రింద 150 హాస్పిటల్స్‌ను టేకప్ చేయడం జరిగింది. వైద్య విధాన పరిషత్తు విషయానికి వచ్చినప్పుడు 1994-95 సంవత్సరంలో రూ. 46,37,67,000 నాన్ ప్లాన్ క్రింద, 1,15,33,000 ప్లాన్ క్రింద, మొత్తం రూ. 47.43 కోట్లు గతంలో ఖర్చు చేయడం కూడా జరిగింది. 1995-96 లో ప్లాన్, నాన్ ప్లాన్ క్రింద రూ. 54,98,52,000 ఖర్చు చేయబోతున్నాము. వైద్యవిధాన పరిషత్తులో 150 హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేయబోతున్నాము. ఈ 150 హాస్పిటల్స్‌లో మొత్తం 9,651 బెడ్స్ ఉన్నాయి. ఈ అప్‌గ్రేడేషన్ ద్వారా, వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ద్వారా 14,000 బెడ్స్‌కు పెంచాలనే ఆలోచనతో పనిచేయడం జరుగుతున్నది. వరల్డ్ బ్యాంక్‌నుంచి 189 మిలియన్ డాలర్స్‌ను మనం తెచ్చుకుంటున్నాము. సుమారు 518,03,40,000 రూపాయలు తెచ్చుకుంటున్నాము. స్టేట్ షేర్ చూసినట్లయితే రూ. 84 కోట్లు ఖర్చు చేయబోతున్నాము. ఆ కార్యక్రమాన్ని కూడా ఈ సంవత్సరమే మొదలు పెట్టబోతున్నాము. డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ అయితేనేమి, ఏరియా హాస్పిటల్స్ అయితేనేమి, 30 బెడ్స్ క్రింద పైన ఉన్న హాస్పిటల్స్ 150 హాస్పిటల్స్‌ను అంచెలంచెలుగా రాబోయే 5, 6 సంవత్సరాల కాలంలో చేపట్టడం జరుగుతుంది. దాని క్రిందనే ఈ సంవత్సరం కొన్ని హాస్పిటల్స్‌ను చేపట్టబోతున్నాము. ఫామిలీ ప్లానింగ్ విషయానికి వచ్చినపుడు గౌరవ సభ్యులు చెప్పారు. 2000 సంవత్సరం నాటికి అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలి, ఆరోగ్యవంతులుగా చూడాలి అనే లక్ష్యంతో పని చేయడం జరుగుతున్నది. బర్త్ రేటు, డెత్ రేటు తగ్గించడం విషయంలో కృషి చేయవలసి వున్నది. 2,000 సంవత్సరం నాటికి బర్త్ రేటు, డెత్ రేటు తగ్గించవలసి వున్నది. 1994-95 లో ఫ్యామిలీ ప్లానింగ్ క్రింద రూ. 71.79 కోట్లు ఖర్చు చేయగా, 1995-96 లో రూ. 81.24 కోట్లు ఖర్చు చేయబోతున్నాము. బర్త్ రేటు ఈ రోజు 24.1 ఉండగా దానిని 2000 సంవత్సరం నాటికి 21కు తగ్గించవలసిన అవసరం ఉన్నది. డెత్ రేటు ఈరోజు 9 ఉండగా దానిని 8 కి తగ్గించవలసిన అవసరం ఉంది. ఒక సంవత్సరంలోపు పిల్లలు ఈరోజు ప్రతి 1000 మందికి 64 మంది చనిపోతున్నారు. దానిని 60 కి తగ్గించవలసిన అవసరం ఉంది. డెలివరీలో తల్లులు ప్రతి 1000 మందికి నలుగురు చనిపోతున్నారు. దానిని 2కు తగ్గించవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజానీకానికి వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాము. 13 మంది గౌరవ శాసనసభ్యులు వారి సమస్యలను, ఇబ్బందులను అన్నిటినీ నా దృష్టికి తీసుకువచ్చారు. వాస్తవానికి నేను కూడా ఒక శాసనసభ్యుడిగా మీరు చెప్పిన సమస్యలతో, వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను.

ఈరోజు ఎన్నో పి.హెచ్.సి.లు భవనాలు లేకుండా ఉండి, ఎంతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. చాలా పి.హెచ్.సి.లలో డాక్టర్లు లేక ఇబ్బంది పడుతున్న

పరిస్థితి ఉంది. మందుల విషయంలో కూడా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. ఇవి అన్నీ దృష్టిలో ఉంచుకుని, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్.టి. రామారావుగారి నాయకత్వంలో అన్నిటికి అన్నీ కాకున్నా, అంచెలంచెలుగా సమస్యల పరిష్కారం చేయాలన్న ఉద్దేశ్యంతో, తపనతో, ఆవేదనతో పనిచేయడం జరుగుతున్నది. దానిని దృష్టిలో ఉంచుకునే 5 సంవత్సరాల కాలంలో అన్ని మండల కేంద్రాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భవనాల ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఈరోజు సుమారు 83 హాస్పిటల్స్‌కు లోన్స్ తెచ్చుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం జె.ఆర్.వై. క్రింద సుమారు 217 హాస్పిటల్స్ కావాలి, రాష్ట్రంలో చాలా పి.హెచ్.సి.లకు భవనాలు లేవు అని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అడగడం జరిగింది. వారు ఒప్పుకున్నట్లయితే, ఈ సంవత్సరం సుమారు 300 పి.హెచ్.సి. భవనాలను కట్టించుకోవడం జరుగుతుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గౌరవనీయ ఎం.పి.లకు కూడా చాలామందికి నేను లెటర్స్ వ్రాసాను. మీకు నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ క్రింద కోటి రూపాయలు ఇచ్చారు. మీ నియోజకవర్గంలోని పి.హెచ్.సి.ల భవనాల నిర్మాణం చేయాలని కోరిన సందర్భంలో కొందరు ఎం.పి.లు ముందుకు వచ్చారు. అదే కాకుండా మన రాష్ట్రానికి చెందిన సుమారు 5,000 మంది డాక్టర్లు అమెరికాలో ఉన్నారు. మన ప్రాంతంలో ఇక్కడ చదువుకుని అక్కడ వారు సేవలు చేస్తూ, ఆర్థికంగా బాగా ఉన్న డాక్టర్లు ఉన్నారు. వారిని కూడా ఈమధ్య నేను రిక్వెస్టు చేయడం జరిగింది. మీరు ఏదైనా ఒక మండలంలోని ఒక గ్రామంలో ఉండే పి.హెచ్.సి.ని ఎడాప్ట్ చేసుకుని డొనేషన్లు ఇవ్వండి, బిల్డింగులు కట్టడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది. వారు కూడా ఒక సమావేశం ఏర్పాటుచేసుకుని, చర్చించుకుని సాధ్యమైనంత త్వరలో తెలియ చేస్తామని చెప్పడం జరిగింది.

ఇండియన్ మెడిసిన్ డిస్పెన్సరీల విషయానికి వచ్చినపుడు చాలా డిస్పెన్సరీలకు భవనాలు లేవు. ఈ మధ్యనే గ్రామ సర్పంచులకు లెటర్స్ ~~వ్రాశాను. అకామడేషన్ ఇవ్వండి~~, చాలా డిస్పెన్సరీలకు భవనాలు లేవు, భవనాలు ఉన్నచోట డాక్టర్లు లేరని కంప్లయింట్లు చేస్తున్నారు, కనీసం ఒక్క రూమ్ అయినా డిస్పెన్సరీకొరకు కట్టించడానికి సహకరించాలని కోరగా కొందరు సర్పంచులు ముందుకు రావడం జరిగింది. వైద్య విధాన పరిషత్తు క్రింద అయితేనేమి, మెడికల్ ఎడ్యుకేషన్ క్రింద అయితేనేమి, టీచింగు ఆసుపత్రుల అభివృద్ధి చేయడంలోనైతేనేమి కావలసిన అవసరాలను తీర్చడంలో కృషి చేయడం జరుగుతున్నది. పి.హెచ్.సి.లకే కాకుండా, కమీషనరేట్ హాస్పిటల్స్‌కు కూడా కొంతవరకు మెడిసిన్స్ తేవాలనే ఆలోచనతో ఎన్.టి. రామారావుగారు డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌కు పెర్ బెడ్, పెర్ ఇయర్ రూ. 3,300 ఉంటే, దానిని రూ. 7,500 చేయాలని ప్రతిపాదించడమైంది. తాలూకా హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్ విషయానికి వచ్చినపుడు పెర్ బెడ్, పెర్ ఇయర్ రూ. 3,000 ఉంటే కనీసం రూ. 6,000 కావాలని కూడా కోరడం జరిగింది. టీచింగు హాస్పిటల్స్ విషయానికి వచ్చినపుడు గతంలో పెర్ బెడ్ పెర్ ఇయర్ రూ. 6,000 ఉంటే, దానిని రూ. 10,500 కు పెంచడం కూడా జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఇండియన్ మెడిసిన్ డిస్పెన్సరీల విషయానికి వచ్చినపుడు గతంలో ఒక డిస్పెన్సరీకు కేవలం రూ· 3,000 ఉండేది· మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రకటించారు – గతంలో ఎన్నో కొన్ని సంవత్సరాలనుంచి ఇండియన్ మెడిసిన్ డిస్పెన్సరీలకు డబ్బు సరిపోవడంలేదు కాబట్టి దానిని దృష్టిలో ఉంచుకుని ఒక్కొక్క డిస్పెన్సరీకు సంవత్సరానికి రూ· 10,000 ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రకటించడం జరిగింది·

గౌరవ సభ్యులు డైట్ ఛార్జెస్ విషయం గురించి మాట్లాడినపుడు ఒక్క పేషెంటుకు కేవలం రూ· 5/– ఉంది, దానిని కూడా పెంచాలని అడిగినపుడు ముఖ్యమంత్రిగారు రూ· 10/– కు పెంచడానికి కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది· ఎంతోమంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ కనీసం కావలసిన మందులు కూడా దొరకక ఇబ్బందులు పడుతున్న విషయాలను చెప్పారు· కుక్క కాటు మందు గురించి చెప్పారు· సంబంధిత అధికారులతో మాట్లాడాను· మన రాష్ట్రంలో 60 లక్షల ఎం·ఎల్· మందుకు డిమాండు ఉండగా, 25 లక్షల ఎం·ఎల్· మందు మాత్రమే అందుబాటులో ఉంది· అంటే డిమాండుకు సరిపోయిన మందు మన దగ్గర లేదు కాబట్టి ఇతర రాష్ట్రాలనుంచి ~~ఇంపోర్ట్ చేసుకుని~~ అయినా డిస్ట్రిక్టు హాస్పిటల్స్‌కు తాలూకా హాస్పిటల్స్‌కు అందజేయాలనే ఆలోచనతో ఉన్నామని మనవిచేస్తున్నాను·

ఇంకా గౌరవ సభ్యులు ఎన్నో సలహాలు ఇచ్చారు· డి·ఎం·ఇ·ని వేసినా, ప్రిన్సిపాల్‌ను వేసినా, సూపరింటెండెంట్‌ను వేసినా – రహమాన్‌గారు చెబుతూ రిటైర్‌మెంట్‌కు 2 సంవత్సరాల సమయం ఉన్నవారిని వేస్తే బాగుంటుందని దృష్టికి తేవడం జరిగింది· అలాగే, ట్రైబల్ ఏరియాలలో మలేరియాతో బాధపడుతున్నారు· వారి గురించి భీక్షంగారు మాట్లాడారు· స్పెషల్‌గా ట్రైబల్ ఏరియాలలో మలేరియా నిర్మూలనకు ఒక పథకాన్ని చేపట్టడం జరుగుతున్నది· పెద్దలు చినమల్లయ్యగారు, బద్దం బాల్‌రెడ్డిగారు, రహమాన్‌గారు, రంగయ్యగారు, వెంకట నరసయ్యగారు, సతీష్ పవార్‌గారు, బుచ్చి మహేశ్వరరావుగారు, గఫూర్‌గారు, బొజ్జిగారు చాల విషయాల గురించి చెప్పారు· వాస్తవానికి మీరు చెప్పిన అభిప్రాయాలతోటి, సమస్యలతోటి నేను ఏకీభవిస్తున్నానని తెలియచేస్తున్నాను· ఎందుకంటే నేను కూడా మీలాగ ప్రజా ప్రతినిధిగా 10, 15 సంవత్సరాలు ఉన్నాను· గ్రామాలలో ఏ ఇబ్బంది ఉన్నా, ఏ సమస్య ఉన్నా, డాక్టర్ రాకున్నా, మందులు లేకున్నా, బిల్డింగులు లేకున్నా, రోడ్డు బాగా లేకపోయినా, బస్ రాకున్నా, ప్రజలు ప్రజా ప్రతినిధిని అడగగలుగుతున్నారు· ఆ సమస్యలన్నిటినీ మీద వేసుకుని పరిష్కరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నది· ప్రభుత్వం మొదటినుంచీ ప్రజా సమస్యల గురించి కృషి చేస్తున్న విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను·

ఇంక డాక్టర్లకు పోస్టింగు ఇస్తున్నాము· వారు పోలేని పరిస్థితిలో ఉన్నారు· డాక్టర్ల అసోసియేషను వారిని పిలిచి, సంబంధిత అధికారులను కూడా పిలిచి మాట్లాడడం జరిగింది· మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను, వేలాది మంది డాక్టర్లు ఈ రోజు పనిలేక,

ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా బజారులో తిరుగుతున్న మీరు ప్రభుత్వం సొమ్ముతో చదువుకున్న మీరు ప్రజలకు సేవ చేయాలి, ప్రభుత్వానికి సేవ చేయాలి అని ఎప్పటికప్పుడు కోరడం జరిగింది. సంబంధిత డాక్టర్ల అసోసియేషను వారిని కూడా పిలిచి వారి సమస్యలను కూడా అడిగాము. సాధ్యమైనంతవరకు ఏ పి.హెచ్.సి.లో వారు పనిచేస్తారో,

8.30 రా. వారిని అక్కడ రిక్రూట్ చేస్తాము. సంబంధిత డాక్టర్స్ అసోసియేషను వారిని పిలిచి సలహాలు అడిగాము. సాధ్యమయినంతవరకు పి.హెచ్.సి.లో ఎవరయితే పని చేయగలుగుతారో వారిని అక్కడే రిక్రూట్ చేస్తాము. కనీసం 3 సంవత్సరాల వరకూ అక్కడ పని చేస్తే రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది అని వారితో మాట్లాడడం జరిగింది. ఇవన్నీ ఎప్పటికప్పుడు చర్చించి గ్రామీణ ప్రాంతాలలోని సామాన్య ప్రజానీకానికి వైద్య సదుపాయం అందించాలనే ఆలోచనతో, తపనతో ప్రభుత్వం పనిచేస్తోంది. సమస్యలనన్నింటినీ అందరూ చెప్పారు. వాటిని అంచెలంచెలుగా పరిష్కారం చేయాలనే ఆలోచనతో ఉన్నాము. రెవిన్యూ డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో 30 పడకల హాస్పిటల్ లేదు. పోస్ట్‌మార్టం విషయంలో కూడా ఇబ్బందులు ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అంచెలంచెలుగా చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ఈనాడు ఉస్మానియా ఆస్పత్రి విషయానికి వస్తే, రూ. 25 కోట్ల ఎక్విప్‌మెంట్ జపాన్ వారు గ్రాంట్‌గా ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. డాక్టర్ రెహమాన్‌గారు మాట్లాడుతూ, మా ప్రాంతమయిన విశాఖపట్టణానికి ఇది విస్తరించాలి అని వారు కోరడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ అందరి సహకారం ఉండాలి. ప్రజలలో చైతన్యం రావాలి. అధికారులు పని చేయడానికి రానప్పుడు వారిని నిలదీసే చైతన్యం ప్రజలలో రావాలి. అప్పుడే అందరూ సక్రమంగా పని చేస్తారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సరయిన పద్ధతిలో అమలుకావాలంటే అధికారులు పనిచేయవలసిన అవసరం ఉంది. సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటిని శాయశక్తులా అధిగమించడానికి కృషి చేస్తామని మనవిచేస్తూ, దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Now the question is:

DEMAND No. IX TRANSPORT DEPARTMENT, Rs. 18,52,45,000/-

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Departmebt by Rs. 100/-.

For privatisation of A.P.S.R.T.C. thus causing concern to all employees of R.T.C.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Departmebt by Rs. 100/-.

For imposition of more taxes against Motor Vehicles including two wheelers.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Departmebt by Rs. 100/-.

For not starting the work on sanctioned Bus Depot (A.P. S.R.T.C.) at Inkollu Mandal (Head Quarters) in Prakasam District inspite of sanction of the work.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ టి.సి.ని ప్రైవేటైజేషన్ చేసేందుకు పూనుకున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

ఆచంట నుండి (వయా మార్టేరు, అత్తిలి, తాడేపల్లిగూడెం, ఏలూరు) హైదరాబాదు వరకు బస్సు నడుపమని కోరినని యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

మర్టేరు నుండి ఆచంట వరకు నడుపుచున్న బస్సును విద్యార్థులు అవసరాలరీత్యా కొడమంచిలి వరకు ఉదయం ఒక ట్రిప్పు నడపమనీ సాయంత్రము ఒక ట్రిప్పు నడపమని కోరినను యింతవరకు ఆర్.టి.సి. అధికారులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రావులపాలెం నుండి (వయా సిద్ధాంతం, ములపర్రు) ఆచంటకు ఒక బస్సును నడపమని ప్రజల అవసరాల రీత్యా కోరినను యింతవరకు ఆర్.టి.సి. అధికారులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

తాడేపల్లిగూడెం నుండి (వయా ఆచంట, పెనుమంచిలి) కంచు స్తంభం పాలెం వెళుతున్న బస్సును ఆపినందుకు వెంటనే పునరుద్ధరించమని అనేకసార్లు కోరినను ఆర్.టి.సి. అధికారులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

భీమవరం నుండి (వయా పాలకొల్లు, పెనుమంచిలి) కోడేరు వరకు నడుపుతున్న బస్సును అకస్మాత్తుగా ఆపిన బస్సును వెంటనే పునరుద్ధరించమని కోరినను ఆర్.టి.సి. అధికారులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి (వయా గుమ్మలూరు, వద్దిపర్రు) వల్లూరు వరకు నడుపుతున్న బస్సును అకస్మాత్తుగా నిలిపివేసినందున వెంటనే పునరుద్ధరించమని కోరినను ఆర్.టి.సి. అధికారులు యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి కరుగోరు మల్లి వరకు నడుపుతున్న బస్సు అకస్మాత్తుగా రద్దు చేయుచున్నందున తప్పని సరిగా నడుపాలని ఆర్.టి.సి. అధికారులను కోరినను యింత వరకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి (వయా యిలపకుర్రు, గుంపర్రు) వల్లూరు గ్రామము వరకు ఒక బస్సును నడుపమని అనేకసార్లు ఆర్.టి.సి. అధికారులను కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి (వయా జిన్నూరు) మట్టపర్రు గ్రామము రోజుకు రెండు ట్రిప్పులు నడపడానికి ప్రజల అవసరాలరీత్యా కోరినను ఆర్.టి.సి. అధికారులు యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి దొడ్డిపట్ల షటిల్ సర్వీసెస్ ప్రజల రద్దీ, అవసరాలరీత్యా నడప మని కోరినను యింతవరకు ఆర్.టి.సి. అధికారులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పాలకొల్లు నుండి (వయా పెనుమదం) ఆచంటకు షటిల్ సర్వీసెస్ ప్రజల రద్దీ, అవసరాల రీత్యా నడుపమని కోరినను ఆర్.టి.సి. అధికారులు యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుండి (వయా మార్టేరు) ఆచంటకు మధ్యాహ్నం సుమారు పన్నెండు లేక 1.00 గంటకు వచ్చే విధంగా అవసరాల రీత్యా బస్సును నడుపమని కోరినను యింతవరకు జిల్లా ఆర్.టి.సి. అధికారులు వేసియుండలేదు దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ ఆర్.టి.సి. డిపోకు అదనంగా బస్సులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము చిప్పలపల్లి ధన్నారము, పులిమామిడి, మారుమూల గ్రామానికి బస్సులు వేయనందుకు మరియు పై మూడు గ్రామాల ప్రజలకు రవాణాసౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములోని, మంఖాల్, ఆర్సీగూడ గ్రామాల ప్రజలు ఇబ్రాహింపటన్ కోర్టు మరియు రిజిస్టర్ ఆఫీసులకు రావడానికి కొంగరకలాన్ గ్రామం మీదుగా బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలము, పెండ్యాల గ్రామానికి బస్సు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ మండలము వెల్మినేడు గ్రామానికి, కొంగరకలాన్ పహాడీషరీఫ్ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు ప్రజలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ మండలములోని సాహెబ్‌గూడ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ ఆర్.టి.సి. డిపో కార్మికులకు హెచ్.ఆర్.ఏ. అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ మండలములోని వెల్మినేడు గ్రామ పంచాయితీ మెటీల గ్రామానికి బస్సు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములోని మారుమూల గ్రామాలకు విద్యార్థులకు, రైతులకు రవాణాసౌకర్యార్థం బస్సులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము కల్వకోలు గ్రామ ప్రజలు రవాణా సౌకర్యార్థము బస్సు ట్రిప్పులు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ సబర్బన్ పరిమితిలో ఉన్నా, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలము, కొనలగూడెం గ్రామప్రజలకు 40 సం తర్వాత కూడ, ప్రజలకు రవాణాసౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా కందుకూర్ మండలము బేగంపేట గ్రామ ప్రజలకు రాత్రి సమయంలో బస్సు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా యాచారం మండలము కొత్తపల్లి గ్రామానికి నడుచుచున్న బస్సును ఆపి ప్రజలకు అసౌకర్యము కలిగించుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి కందుకూరు మండలము లామలూర్ గ్రామానికి సబర్బన్ బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలము కోళ్లపడకల్ గ్రామానికి బి.టి. రోడ్డు ఉన్నప్పటికి బస్సు ట్రిప్పులను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గము మహేశ్వరము మండలం దుబ్బచెర్ల గ్రామానికి బస్సు సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

తణుకు నుండి కనూరు అగ్రహారము, ఉసులుమర్రు, అర్జునుడుపాలెం - కంతేరు కాకిలేరు గ్రామాలకు ఆర్.టి.సి. బస్సులు ఉపసంహరించుటను వ్యతిరేకిస్తూ

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ జిల్లా నకిరేకల్ నుండి శాలిగౌరారం వైపు టేకుమెట్ల బ్రిడ్జి నుండి మిర్యాలగూడెం వైపు మార్కెటు పల్లి నుండి అమ్మనబోలు వైపు వెళ్లే బస్సులపై కూర్చొని ప్రయాణం చేస్తూన్నా అదనపు బస్సులు వేయనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గములోని నార్కెటుపల్లిలో బస్సు స్టేషన్ నిర్మించి నేటి వరకు ప్రారంభించకుండా ఉంచి ప్రయాణికులకు అసౌకర్యము కలుగజేయుచున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

హుస్నాబాద్ మండల సెంటర్‌లో గత సంవత్సరము సెప్టెంబరు, అక్టోబరు మాసములలో ఆర్.టి.సి. బస్సు డిపోను శంఖుస్థాపన చేసినారు. ఆనాటి చైర్మను కేంద్ర మంత్రి శ్రీ వెంకటస్వామిగారలు ఈనాటికి ఆ డిపో పని ప్రారంభము కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గములోని 1. చిగురుమామిడి, 2. కోహెడ, 3. బెజ్జంకి మండలము సెంటర్లలో అదేవిధంగా ఇందుర్తి గ్రామము నియోజకవర్గములో స్థలాలు ఉన్నప్పటికి కూడా బస్‌స్టాండు నిర్మాణము మంజూరీ చేయబడుటలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

విజయవాడ నగరంలో ఆర్ టి సి ఆధ్వర్యాన బస్‌షెల్టర్‌లు ఏర్పాటు లేనందున మరియు బస్‌స్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థము ఆధునిక ఎస్కలేటర్‌లు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

భద్రాచలం నుండి చింతూరు, జాడిగువు వరకు రోడ్డు వేసినా సర్వే చేసి బస్సు వేయని దానికి నిరసనగా

To reduce the allotment of Rs. 18,52,45,000/- for Transport Department by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచిలో బస్‌స్టేషన్ నిర్మాణం జరుపనందుకు నిరసనగా.

DEMAND NO. XV - PUBLIC WORKS - Rs. 86,11,15,000/-

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా కానూరు అగ్రహారం ఉసులుమర్రు, తాపర్రు, కాకరపర్రు, ముక్కామల, ఓదురువారిపాలెం, ముత్యాలవారిపాలెం, ఖండవల్లి, మల్లేశ్వరం, అన్నవరపాడు, పి వేమవరం, సిద్ధాంత గ్రామాల పొడవునా వశిష్ట గోదావరిలోనున్న లంకలకోత నివారించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని శ్రీశైలము, నాగార్జునసాగర్ లింక్ రోడ్డు 24 కి.మీ. దూరము బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలోని కందుకూర్ మండలములోని గుమ్మడవెల్లి గ్రామం దగ్గర వున్న బ్రిడ్జి నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములోని శ్రీశైలం రోడ్డు లామలూర్ క్రాస్‌రోడ్డు నుండి, నాగార్జునసాగరు లింకు రోడ్డు 24 కి.మీ. అగపల్లి గ్రామం వరకు రిపేరు మరియు బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మంచాల మండలములోనే లోయపల్లి రోడ్డు మరమ్మత్తు 7 కి.మీ. చేపట్టనందుకు బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నుండి దండుమైలారం రోడ్డు 7 కి.మీ. బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నముగా ఉన్నా వాటికి తగినంత కేటాయింపులు చేసినా దాన్ని సక్రమంగా వినియోగించి రాకపోకల నిర్వహణకు వీలుగా చేయనివానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

గ్యాంగ్‌మెన్‌లను నియమించకుండా రోడ్లపై పడిన గుంతలు పూడ్చకుండా వుంటున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

నల్గొండ నియోజకవర్గములోని నార్కెటుపల్లి వయా బి. వెల్లంల నుండి మునుగోడు రోడ్డు, నల్గొండ నుండి నకిరేకల్ వయా సూరారం రోడ్డు, నల్గొండ నుండి ముషంపల్లి రోడ్డు, నార్కెటుపల్లి నుండి అమ్మనబోలు రోడ్డు, నల్గొండ నుండి వయా

ఎజ్యూలు ద్వారా తిప్పర్తి రోడ్డుకు అసంపూర్తిగా బి టి నివేసి మిగతా భాగమునకు బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

నల్గొండ నియోజకవర్గములోని నల్గొండ ముషంపల్లి, నల్గొండ చినమాదారం రోడ్డు బి.టి. వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

నల్గొండ పట్నంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అదనపు గదులు సకాలంలో పి-డబ్ల్యూ-డీ-వారు నిర్మించకుండా అశ్రద్ధ చేయుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

కరీంనగర్, హైదరాబాద్ అదే విధంగా ఇందుర్తి నియోజకవర్గములో కల పబ్లిక్కు వర్కు్స స్కీములను కంప్లీటు చేసి పబ్లిక్కు అందవలసిన మంచినీటి వసతులు సరిగా అందించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

విజయవాడ నగరంలో దెబ్బతిన్న రహదారులు రోడ్ల విస్తరణ చర్యకు ప్రత్యేక కేటాయింపులు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 86,11,15,000/- for Public works by Rs. 100/-

హైదరాబాద్ పాతపట్నంలో. మతసామరస్యం పెంపొందించడానికి పాతపట్నంలో ప్రభుత్వకార్యాలయములు మంత్రుల నివాసములను యింతవరకు నిర్మించనందుకు నిరసన తెల్పుచున్నాము.

DEMAND NO. XLIV - ROADS AND BRIDGES - Rs. 394,77,46,000/-

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం 1995-96వ సంవత్సరముల బడ్జెట్‌లో అధికంగా నిధులు విడుదల చేయుటలో చొరవ తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాలో జిన్నారము మండలములో లక్ష్మీపతివాగు పైన నిర్మించే వంతెనలకు మరియు మాదారము వాగు పైన నిర్మించే వంతెనలకు డబ్బులు విడుదల చేయనందున మధ్యలో ఆగిపోయే పరిస్థితులు కల్పించుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి మరియు వంతెన నిర్మాణములు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు పూనుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం నర్సాపూరు, జిన్నారము, శివంపేట మరియు కౌడిపల్లి మండల పరిధిలో రహదారుల అభివృద్ధి నిధులు కేటాయించుటలో మరియు అభివృద్ధి చేయుటలో స్థానిక ఆర్.అండ్.బి. అధికారులు నిర్లక్ష్యం చేయుటవలన తీవ్రమైన రాకపోకల సౌకర్యము కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం జిల్లా వైరా మండలము పి.డబ్ల్యు.డి. రోడ్డు వయా సిరిపురం రోడ్డు నుండి 3 కి.మీ. బి.టి మంజూరు కాబడి అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ వచ్చి కూడా, 4, 5 మసాలు గడిచిన ఇంతవరకు పని ప్రారంభము కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

పశ్చిమ గోదావరి ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆట స్థలము లేనందున ఉన్న గుంటను మట్టితో పూడ్చడానికి నియోజకవర్గ నిధుల నుండి గ్రాంటు యిచ్చినప్పటికి ఆర్. అండ్ బి. ఇ.ఇ. భీమవరం నిర్లక్ష్యం చేసి యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

మార్టేరు నుండి కోడేరు ఆర్. అండ్ బి. రోడ్డు బాగా పాడయినందున రోడ్డు వేయమని అనేకసార్లు కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

గౌతమీ గోదావరి ఎడమ గట్టు కొమ్మూరు నుండి నర్సాపురం వరకు రోడ్డు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

తాపర్రు - తాడిపర్రు, కాకరపర్రు - అజ్జరం, రావాక - ఏతాటిపాడు పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ నియోజకవర్గములో నర్సాపురం కాలువపై కాలిబాట వంతెనలను నిర్మించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడెం పట్టణమునకు బైపాస్ రోడ్డు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా హుజూర్ నగర్ పట్టణమునకు బైపాస్ రోడ్డు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

నల్గొండ పట్టణమునకు రింగురోడ్డు నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

నల్గొండజిల్లా మిర్యాలగూడెం నుంచి కోదాడ వరకు గల రోడ్డు పూర్తిగా దెబ్బతిని చాలా అసౌకర్యముగా ఉన్నది. రోడ్డు రిపేరు మరియు డబల్ రోడ్డు నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలో కూసుమంచి నుంచి నేలకొండపల్లి వరకు గల రోడ్డు వెడల్పు వేయనందుకు ~~కూసుమంచి~~ మండలము నాయకన్ గూడెం వద్ద జాతీయ రహదారిపై నున్న బ్రిడ్జిని వెడల్పు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గంలోని హుస్నాబాద్ అక్కన్నపేట రోడ్డు హుస్నాబాద్ రామవరం రోడ్డు సముద్రాల కోహెడ్ శనిగరం, కోహెడమలనూర్ రోడ్డు సుందరగిరి హుజూరాబాద్ రోడ్డులను ఆర్.అండ్ బి. లో చేర్పబడనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

హుస్నాబాదులో జూనియర్ కళాశాలలో అవసరమున్న 10 రూముల నిర్మాణము మరియు హుస్నాబాదులో గెస్టుహౌస్ నిర్మాణము చేపట్టబడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

కర్నూలు జిల్లా కర్నూలు మండలములోని దేవమాట్ గ్రామానికి రోడ్డు నిర్మాణములో జరుగుచున్న జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 394,77,46,000/- for Roads and Bridges by Rs. 100/-

విజయవాడ నగరంలో సింగనగర్ లెవెల్ క్రాసింగ్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక కేటాయింపులు లేనందున

DEMAND NO. XX - MEDICAL AND HEALTH SERVICES - Rs.544,75,91,000/-

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం 1995-96వ సంవత్సరపు బడ్జెట్‌లో 10 శాతము నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

ఖమ్మం జిల్లా బోనకల్లు మండలము గోవిందాపురం (లక్ష్మీపురం గ్రామములో ప్రభుత్వం హామీ యిచ్చిన మేరకు గ్రామస్థులు తమ స్వంత ఖర్చుతో బిల్డింగు నిర్మించారు. బోరు వేయించారు. కాంపౌండ్‌వాల్ నిర్మించారు. ఫర్నీచర్ కొనిపెట్టారు అయినా డాక్టరును వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గము వల్లూరు గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించమని కోరినను యింతవరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస అవసరాలైన మందులు రోగులకు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ ఒక వైపున ప్రహారీ గోడ నిర్మించాలని అనేకసార్లు కోరినను యింతవరకు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

పోడూరు మండలము పెనుమదం గ్రామములు మేడికల్ సబ్ సెంటర్ ప్రారంభించ మని కోరినను యింతవరకు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెరవలి మండలము, కానూరు పి.హెచ్.సి.లో మందులు లేకపోవడము డాక్టర్లు ఎవరూ ఈ గ్రామములో మకాము లేకపోవడం గురించి నిరసనగా

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీలో శ్రీ ముళ్ళపూడి ట్రస్టువారు 300 పడకలకు సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణము చేసి పల్లెగ్రామాలకు అధునాతన వైద్య సౌకర్యాలు అందించుచున్న సంస్థకు మెడికల్ కాలేజి అనుమతి నిరాకరించినందులకు.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

For not providing funds to the construction of P.H.C. at Daggubadu (Kemamchedu Mandal) Chinaganjam and Cherukur (Parchur Mandal) Inkollu and Santharavur Chinaganjam Mandal of Prakasam District.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములో ఉన్న ఆస్పత్రులలో స్టాఫ్ నర్సులను, ఏ.ఎన్.ఎమ్.ల నియామకము చేయునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో చిన్న పెద్ద ఆస్పత్రులకు మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడెంలో వుంచబడిన హాస్పటల్‌కు పెరిగిన జనాభాకు తగిన విధంగా 100 పడకల ఆస్పత్రి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

నల్గొండ జిల్లా ఆస్పత్రిలో 17 మంది డాక్టర్లు వుండవల్సినదానికి 7 మందే వున్నా మిగిలిన డాక్టర్లను నియమించని దానికి, ఆస్పత్రి, మరియు దాని పరికరాల మెయింటెనెన్స్ చేయని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

నల్గొండ జిల్లా నకిరేకల్ పూర్వపు తాలూకా కేంద్రంగా వుండి 4 మండలాల రూపంలో జాతీయ రహదారిపై వున్నా ప్రాథమిక ఆరోగ్య స్థాయిని పెంచకుండా ఎంతోమంది యాక్సిడెంటుకు గురైన వారి ప్రాణాలను హరిస్తున్న విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

రాష్ట్రంలోని ఖాళీ పోస్టులలో డాక్టర్లను నియమించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ల పోస్టులో డాక్టర్లు నియమించనందున నల్లగొండ నియోజకవర్గములోని రెగెట్ట, నర్సింగ్‌బట్ల గ్రామంలో ప్రాథమిక సబ్ సెంటర్ల భవనములు నిర్మించి రెండు సంవత్సరములు దాటినా నేటికి ఉపయోగములోనికి తీసుకొని రానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములోని పి.హెచ్ సి జనరల్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లకు అత్యవసర పనుల నిమిత్తము కనీసము ఒక జీపును యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గములోని తిప్పర్తి, నార్కటుపల్లి, చిట్యాలలో ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాలలో స్వంత భవనములు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

బద్రాచలం నియోజకవర్గములో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తగినన్ని మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

వైద్యం పేద ప్రజలకు అందుబాటు కాబడుటలేనందున పేదవారి ప్రాణాలకు ఆరోగ్య రక్షణ లేనందున డాక్టర్ల కొరత తీర్చలేనందుకు మందులు సరిగా ప్రజలకు అందించుట లేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు నిర్మించుట కేంద్రాలు ఏర్పాటు చేయుటకై ఈ కేటాయింపు సరిపోదు.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

విజయవాడ నగరంలో యూనివర్శిటీ జనరల్ హాస్పటల్‌లో అధనపు ప్రత్యేక సౌకర్యాల ఏర్పాట్ల పడకల పెంపుదలలకు కేటాయింపులు లేనందున.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని ఆర్యసమాజ్ కార్యాలయములో వున్న డిస్పెన్సరీని 30 పడకల హాస్పిటల్‌గా యింతవరకు మార్చనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములోని చారిత్రాత్మక గోల్కొండ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను 150 పడకల హాస్పిటల్‌గా అన్ని ఎక్విప్‌మెంట్స్‌తో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా యింతవరకు పూర్తి చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

హైదరాబాద్‌లో కార్వాన్ నియోజకవర్గములోని ధూల్‌పేట్‌లోని లెప్రసీ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌ను జనరల్ హాస్పిటల్ 30 పడకలుగా మార్చనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 544,75,91,000/- for Medical and Health Services by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గములో జియాగూడలో 30 బెడ్స్ హాస్పిటల్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

The cut motions were lost.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 86,11,15,000/- under Demand No. XV - Public Works."

"That the Government be granted a sum not exceeding Rs. 39,92,03,000/- under Demand No. XLIII - Minor Port Development."

"That the Gcvernmet be granted a sum not exceeding Rs. 394,77,46,000/- under Demand NO. XLIV - Roads and Bridges."

"That the Government be granted a sum not exceeding Rs. 18,52,45,000/- under Demand No. IX - Transport Department."

"That the Government be granted a sum not exceeding Rs. 544,75,91,000/- under Demand No. XX - Medical and Health Services."

(Pause)

The motion was adopted and the Demands were granted.

Mr. Deputy Speaker:- Now the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(Then the House adjourned at 8.36 P.M. to meet again at 8.30 A.M. on Wednesday, the 4th May, 1995.)

పేజి· నెం·

(2) ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, రాజు వారి లక్ష్మీపురంలోని సర్వే నెంబరు 55లో గెలాక్సీ గ్రానైట్ రాళ్లను వెలికితీయుటను గూర్చి· .. 405

9· సభాసమక్షములో ఉంచిన పత్రము· .. 406

10· ప్రభుత్వ తీర్మానము : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాపంపిణీ వ్యవస్థకొరకు విడుదల చేస్తున్న భారత ఆహారసంస్థ బియ్యం విడుదల ధరను భవిష్యత్తులో పెంచవలదని భారతప్రభుత్వాన్ని కోరుట గురించి· .. 406

11· 1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన: .. 407

అభ్యర్థన నెం· XX – వైద్య, ఆరోగ్య సేవలు·

(ప్రతిపాదించబడినది)

12· లఘుచర్చ : 1991 జనాభా లెక్కల ప్రకారం పట్టణ ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రాంతాలలో నివాస గృహముల రూపేణా జరిగిన ప్రభుత్వ భూముల ఆక్రమణను మార్కెట్ విలువ చెల్లింపు ద్వారా క్రమబద్ధం చేయుటపై· .. 413

13· 1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన· .. 432

అభ్యర్థన నెం· XV – ప్రజా పనులు·

అభ్యర్థన నెం· XLIII – చిన్నరేవుల అభివృద్ధి·

అభ్యర్థన నెం· XLIV – రోడ్లు మరియు వంతెనలు·

అభ్యర్థన నెం· IX – రవాణాశాఖ·

అభ్యర్థన నెం· XX – వైద్య ఆరోగ్య సేవలు·

(ఆమోదించబడినవి)·